సాహితీ
గత వారం రోజుల్లో పుస్తకాలు
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

సమృద్ధి ఎక్స్‌ప్రెస్‌వేపై
ప్రమాదం: 17మంది మృతి
5లో

ఆంగ్‌శాన్ సూకీకి
శిక్షతగ్గించిన ప్రభుత్వం

శ్రీకాకుళం f: fb.com/vaartha

PUBLISHED FROM VISAKHAPATNAM , VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

2-8-2023 బుధవారం సంపుటి : 29 సంచిక : 183, పేజీలు : 10+6 వెల : 6.50

# మణిపూర్‌లో చట్టాలు ఉన్నాయా?



## పోలీసులు, పాలనా యంత్రాంగంపై నిప్పులు చెరిగిన సుప్రీంకోర్టు

### కుకీ బాధిత మహిళల వాంగ్మూలం నమోదుచేయవద్దని ఆదేశం

### ఎఫ్ఐఆర్‌ల నమోదు, అరెస్టుల్లో పూర్తిగా నిర్లక్ష్యం

### వచ్చే విచారణకు డిజిపి హాజరుకావాల్సిందే

**న్యూఢిల్లీ, ఆగస్టు 1:** మణిపూర్‌లో జాతులమధ్య వైరం ప్రారంభంనుంచి ఈరెండునెలల్లో అసలు శాంతి భద్రతలు అమలవుతున్నాయా అని సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తంచేసింది. అక్కడ చట్టంలేదు. పోలీసులు కనీసం ఎఫ్ఐఆర్‌లు కూడా నమోదు చేయలేదు సరికదా ఎవ్వరినీ అరెస్టులు కూడాచేయలేదని సుప్రీం బెంచ్ సీరియస్ వార్నింగ్ ఇచ్చింది. ఈశాన్యరాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులపై సుప్రీం బెంచ్ లెక్కలేనని దాఖలయిన పిటిషన్ల విచారణచేపట్టింది. ఎఫ్ఐఆర్‌లు నమోదుచేయడంలోనే సుదీర్ఘ జాప్యం జరిగందని అన్నారు. ఇద్దరు కుకీ మహిళలను నగ్నంగా ఊరేగించి వారిని లైంగికంగా వేధించిన సంఘటనలపై సుప్రీం ఒక్కసారిగా సీరియస్ అయిన సంగతి తెలిసిందే. అసలు విచారణ,దర్యాప్తులే నిర్లక్ష్యంగా ఉన్నాయని, రాష్ట్రవ్యాప్తంగా అశాంతిని సృష్టించారని, ఒకటిరెండు కేసులు మినహా ఇప్పటివరకూ ఎలాంటి అరెస్టులు లేవని విచారణ మొత్తం సుదీర్ఘ నిర్లక్ష్యం జాప్యంతో కొనసాగిందని ఎఫ్ఐఆర్‌లు, వాంగ్మూలాలను కూడా రికార్డుచేయలేదని చీఫ్‌జస్టిస్ డా.డివైచంద్రచూడ్ ఆధ్వర్యంలోని బెంచ్ తీవ్రస్వరంతో ప్రశ్నించింది. జస్టిస్ జెబి పార్దీవాలా, జస్టిస్ మనోజ్‌మిశ్రాలు కూడా ఉన్న బెంచ్ మణిపూర్‌పై తీవ్ర స్థాయిలో సిబిఐని ప్రశ్నించింది. సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో పరిస్థితులు అధ్వాన్నంగా ఉన్న మాట వాస్తవమేనన్నారు. పోలీసులు ఇద్దరు గిరిజన మహిళల సంఘటనపై ఎఫ్ఐఆర్‌లు నమోదుచేసారని, విడియో వచ్చినతర్వాత మాత్రమే నమోదుచేసారని, మే 4వ తేదీ సంఘటన జరిగితే ఇపుడు నమోదుచేసారని బెంచ్ తీవ్రంగా ప్రశ్నించింది. ఈ సంఘటన ≫2

# రాష్ట్రంలో ఇక ఆరుజోన్‌లు!

**విజయవాడ.ఆగస్టు1, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో కొత్తగా ఆరు జోనుల వ్యవస్థను ఏపీ ప్రభుత్వం తీసుకుని వస్తోంది. ఉద్యోగ నియమకాలు,బదిలీలకు వీలుగా ఈ జోనల్ వ్యవస్థ రూపొందిసు_న్నారు.మొత్తం ఆరు జోన్లు రెండు మల్టీ జోను వ్యవస్థలు పరిదిలో ఉంటాయి.ఒక్కో మల్టీ జోనులో మూడు జోనులు ఉంటాయి.మల్టీ జోన్ ఒకటి జోన్ వన్‌లో శ్రీకాకుళం,విజయనగరం, పార్వతీపురం, మన్యం విశాఖపట్ట_ ్ణం,అనకాపల్లి జిల్లాలు, రెండవ జోన్‌లో అల్లూరి సీతారామరాజు, తూర్పుగోదావరి, కాకినాడ,బిఆర్ అంబే ద్కర్ కోనసీమ,మూడవ జోన్‌లో పశ్చిమగోదావరి, ఏలూరు, ఎన్టీ ఆర్, కృష్ణా,మూడవజోన్‌లో పశ్చిమగోదావరి, ఏలూరు, ఎన్టీఆర్, కృష్ణా జిల్లాలు ఉంటాయి.రెండవ మల్టీ జోన్‌లో నాలుగవ జోన్‌లో గుంటూరు,పల్నాడు,బాపట్ల, ప్రకాశం, నెల్లూరు,5వ జోన్‌లో తిరుపతి, చిత్తూరు,అన్నమయ్య,వైఎస్సా ఆర్ కడప,6వ జోన్‌లో నంద్యాల,అనంతపుకం,కర్నూలు, శ్రీసత్యసాయి జిల్లాలు ఉంటాయి. కొత్త జిల్లాలు ఏర్పాటు చేసినందున ప్రభుత్వం ఈ ఆరు జోన్లును ఏర్పాటు చేసింది.ఏపీ పబ్లిక్ పాంప్లాయిస్‌కు సంబంధించి రాష్ట్రపతి ఉత్తర్వులు-1975కు సవరణ ప్రతిపాదనపై సచివాలయంలో సాధారణ పరిపాలనశాఖ(జీఏడి) సర్వీసెస్ కార్యదర్శి భాస్కర అధ్యక్షతన నిన్న ఉద్యోగ సంఘాల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు.జోనల్, మల్టీజోనల్ వ్యవస్థ.పోస్టుల కేడర్ ఉద్యోగుల

> ## ఉద్యోగ నియామకాలు, బదలీలకు వీలుగా కొత్త జోనల్ వ్యవస్థ
> ### జోనల్ వ్యవస్థలోకి ఇరిగేషన్, ఉద్యోగ వ్యవస్థనూ చేర్చాలని ఉద్యోగుల డిమాండ్

సంఘాల నాయకులతో చర్చించింది.ఇందుకు సంబంధించిన వివరాలను మంగళవారం మీడియాకు విడుదల చేసారు, సమావేశంలో చర్చించిన అంశాలపై వచ్చే గురువారంలోపు లిఖిత పూర్వకంగా అభిప్రాయాలను తెలిపాలని జీఏడీ కార్యదర్శి భాస్కర్ ఉద్యోగుల సంఘాల నాయకులను కోరారు.జోనల్ వ్యవస్థ పరిధిలో ఇరిగేషన్ ఉద్యోగ వ్యవస్థను చేర్చాలని ఉద్యోగ సంఘాలు ప్రభుత్వాన్ని కోరుతున్నాయి.అయితే ఆరు జోన్లు వ్యవస్థపై ఉద్యోగసంఘాలు కొన్ని అంశాలపై కొన్ని సూచనలు చేస్తున్నాయి తప్పించి వాటిని ఆమోదించే విషయంలో పెద్దగా అభ్యంతరం తెలపడం లేదు.ఇదే సందర్భంలో అల్లూరి సీతారామరాజు జిల్లాను కాకినాడ జోన్‌లోకి తీసుకుని రావాలా? విశాఖపట్టణం ఉండే జోన్‌లో ఉంచాలా అనే దానిపైనా స్పష్ట_త రావాల్సి ఉంది. ప్రతిపాదిత జోన్‌ల వ్యవస్థలో అల్లూరి సీతారామరాజు జిల్లాను కాకినాడ జోన్‌లోకి తీసుకున్నారు.తిరుపతి జిల్లాను నెల్లూరుతో కలిపి జోన్‌లో ఉంచాలా?,వైఎస్సార్ జిల్లాతో కలిపి జోన్ ఏర్పాటు చేయాలా ? అనే అంశంపై ఉద్యోగ సంఘాల నాయకుల అభిప్రాయాలను ప్రభుత్వం కోరింది.ప్రతిపాదిత ఆరుజోన్‌ల వ్యవస్థలో తిరుపతి,చిత్తూరు, అన్నమయ్య,వైఎస్సార్ కడప జిల్లాలతో ఐదో జోన్ ఏర్పాటు చేసారు.ఆరు జోన్లుతో పాటు రెండు మల్టీజోనులు ఏర్పాటు చేసారు.ఈ క్రమంలో రాష్ట్ర స్థాయిలో కేడర్ ఉండే అవకాశం లేదంటున్నారు.రాష్ట్ర సచివాలయం, రాష్ట్ర విభాగాధిపతి, రాష్ట్రస్థాయి కార్యాలయం, రాజధాని ప్రాంతంలోని కమిషనరేట్‌ల్లో పోలీసు నియామకాలకు రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులు వర్తించవు. జూనియర్ అసిస్టెంట్ ఆపైన ఉండే అన్ని కేడర్లును జోనల్ స్థాయిగా ప్రభుత్వం ప్రతిపాదించింది. సూపరింటెండెంట్,డిప్యూటీ తహసీల్దార్ పోస్టులు జోనల్ స్థాయి,తహసీల్దార్ ఆపైన పోస్టులను మల్టీ జోన్లుగా స్పష్టం చేసింది.జిల్లా, జోన్, మల్టీ జోన్ నియమకాల్లో స్థానికులు 95శాతం, స్థానికేతరులకు అంటే ఓపేన్‌కోటా 5శాతం ఉండేటట్లు ప్రభుత్వం ప్రతిపాదించింది. ఉపా ధ్యాయులకు ఉమ్మడి సర్వీసు నిబంధనలు అమలు చేయనందున దీనిపై మరోసారి సమావేశం ఏర్పాటు చేయాలని ఉపాధ్యాయ సంఘాలు కోరినట్లు సమాచారం.జోనల్,మల్టీ జోనల్‌కు 80:20 నిష్పత్తి విధానం అమలు చేయాలని కొన్ని సంఘాల ప్రతినిధులు కోరారు,ఈ మాసాంతంలోపే అధికారికంగా నూతన జోన్లు అమలులోకి వచ్చే అవకాశం ఉంది.

# 10న మహిళలకు సున్నావడ్డీ రుణాలు

### స్వయం సహాయక సంఘాలకు ఇచ్చే వడ్డీ మేజర్‌పార్ట్ 9శాతానికి తగ్గింపు

### స్త్రీ నిధిపై ఇచ్చే వడ్డీరుణాలు కూడా 9శాతానికి పరిమితం: సిఎం జగన్

**విజయవాడ,ఆగస్టు1, ప్రభాతవార్తప్రతినిధి:** స్వయం ఉపాధి కార్యక్రమాల్లో మహిళలకు చేయూత నిచ్చి నడిపించడం అత్యంత కీలకంశంగా పరిగణించాలని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశించారు.ఆగస్టు10న మహిళలకు సున్నావడ్డీ కార్యక్రమాన్ని అమలు చేస్తామన్నారు.ఆయా సంక్షేమ పథకాల కింద రుణాలు తీసుకుని గడువు మీరకుండా వాటిని చెల్లించిన వారి ఆ రోజున సున్నా వడ్డీ మొత్తాలను జమచేస్తామన్నారు. ఆ మేరకు ఆయన అధికారులకు కీలకాదేశాలు జారీ చేసారు. మహిళలకు ఇచ్చే రుణాలపై వడ్డీలను తగ్గించేందుకు చర్యలు తీసుకున్నామన్నారు.ఎస్ఎల్బీసీ సమావేశంలో ఇదే అంశంపై పలు మార్లు బ్యాంకులపై ఒత్తిడి తీసుకు వచ్చి స్వయం సహాయసంఘాలకు ఇచ్చే వడ్డీ మేజర్ పార్ట్ 9శాతం వరకు తగ్గించగలిగామన్నారు. ఇప్పుడు స్త్రీ నిధి కింద ఇచ్చే రుణాలపై వడ్డీ కుడా 9శాతానికి పరిమితం చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.మహిళలంతా వాయిస్ లెస్ వర్గాని చెందిన వారని,వారి తరపున అధికారులే గట్టిగా మాట్లాడాలన్నారు.స్వయం సహాయక సంఘాలతో ఏర్పాటు చేసిన మహిళా మార్డులు సమర్ధవంతంగా పనిచేస్తున్నట్లు అధికారిక నివేదికలు చెబుతున్నాయన్నారు.స్వయం ఉపాధి పొందుతున్న మహిళలకు జగనన్నతోడు పథకం ప్రయోజనాలు వర్తింపు చేస్తామన్నారు. స్వయం సహాయక సంఘాలతో ఏర్పాటు చేసిన మహిళా మార్టులు సమర్ధవంతంగా పనిచేస్తాయన్నారు.ఇప్పటి వరకు 36 మార్టులు ఏర్పాటు చేసారు.ఇప్పటి వరకు రూ.32.44కోట్లు మహిళా మార్టులు వ్యాపారంచేసారు. రోజు రూ. 20.62లక్షల వ్యాపారం జరుగుతుంది. వైఎస్సార్ చేయూత లబ్దిదారులకు నాలుగేళ్ళ పాటు ప్రతిఏటా రూ.18,750లు ఇస్తునా ్నమన్నారు. అర్హత ఉన్న లబ్దిదారులకు వరుసగా నాలుగేళ్ళ పాటు ప్రభుత్వం అందిస్తున్నందున ఈ డబ్బును మహిళల ఆదాయ మార్గాలను అభివృద్ది చేయడానికి,స్వయం ఉపాధి కల్పనకు ≫2

## విశాఖలో భూమిపూజ చేసిన సిఎం జగన్

## దాదాపు 8వేలమందికి ఉద్యోగావకాశాలు



మంగళవారం విశాఖ కైలాసపురం ఇనార్బిట్ మాల్‌కు భూమి పూజ చేస్తున్న సిఎం జగన్

# రూ.600 కోట్లతో భారీ మాల్

**విశాఖపట్నం, ఆగస్టు 1, ప్రభాతవార్త:** ఇనార్బిట్ మాల్ శంకుస్థాపన కార్యక్రమాల్లో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పాల్గొని మాట్లాడుతూ ఆణియుత్యం లాంటి ప్రాజెక్టు దేవుడి దయతో మరో మంచి కార్యక్రమం ఇక్కడ ప్రారంభమవుతుంది. విశాఖ అభివృద్ధికి మరింత దోహదం చేస్తూ విశాఖపట్నంలో ఆణిముత్యంగా నిల్చిపోయే మంచి ప్రాజెక్టుకు శంకుస్థాపనతో శ్రీకారం చుట్టాం 17 ఎరాల స్థలానికిగాను 12-13 ఎకరాల పెద్ద విస్తీర్ణంలో మాల్ రావడం అన్నది కొన్ని చోట్లే ఉంటుంది. ఇదే రహేజా గ్రూపు హైదరాబాద్‌లో ఇనార్బిట్ మాల్ను 7-8 ఎకరాల్లోనే కడితే మనం 12-13 ఎకరాల విస్తీర్ణంతో పెద్ద మాల్కు ఇక్కడ శంకుస్థాపన చేసుకున్నాం ఈ కార్యక్రమాన్ని సాధ్యమయ్యేలా చేసిన నీల్ రహేజాకు సీఈఓ రజనీష్ మహాజన్కు సీఓఓ శ్రావణ్‌కుమార్‌తోపాటు మిగిలిన అందరికి రాష్ట్ర ప్రభుత్వం తరపున నా తరుపున హృదయ పూర్వకకృతజ్ఞతలు మారనున్న విశాఖ రూపురేఖలు ఈ రోజు ఇక్కడ కడుతున్న మాల్ నిర్మాణం ద్వారా విశాఖ మారడమే కాకుండా దక్షిణ భారతదేశంలోనే పెద్ద మాల్ కానుంది రూ.600 కోట్ల పెట్టుబడితో ఇంత పెద్ద విస్తీర్ణంలో మాల్ నిర్మాణం వల్ల 8వేల మందికి ప్రత్యక్షంగా పరోక్షంగా ఉద్యోగాలు లభిస్తాయి. ఫేజ్-2 లో ఐటీ స్పేష్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్ 12 నుంచి 13 ఎకరాల్లో మాల్ నిర్మాణం పూర్తయిన తర్వాత మిగిలిన భూమిలో రాబోయే రోజుల్లో రెండు దశ ప్రాజెక్టులో భాగంగా ఇక్కడ రెండున్నర లక్షల ఎస్ఎఫ్టీతో ఐటీ స్పేష్ కూడా రాబోతుంది. అంతర్జాతీయ స్థాయిలో ఒకకన్వెన్షన్ సెంటర్ను కూడా నిర్మించనున్నారు. వీటన్నింటి ద్వారా ఇంకా ఉద్యోగ అవకాశాలు మెరుగవుతాయి, 2.50లక్షల ఎస్ఎఫ్టీతో ఐటీ స్పేష్ రావడం ≫2



## అప్పలపై శ్వేతపత్రం ఏదీ?

### రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు పురందేశ్వరి

**విశాఖపట్నం, ఆగస్టు 1, ప్రభాతవార్త:** జగన్‌ప్రభుత్వం చేసిన అప్పులకు, తప్పులకు మల్లగుల్లాలు పడుతుందని దీనిపై రాష్ట్రప్రభుత్వం చేసిన అప్పులపై శ్వేతపత్రం ఎందుకు విడుదల చేయడం లేదని బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి పేర్కొన్నారు. జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత లక్షా 77 వేల 21 కోట్లు అని తెలుస్తుందన్నారు. గతంలో నేను ఎపి అప్పులు పది లక్షల కోట్లు ఉంటే ఏడు కోట్లు జగన్ ప్రభుత్వంచేసినట్టు చెప్పడం జరిగిందన్నారు. ఎఫ్ఆర్‌బిఎం పరిధిలో మాత్రమే లక్షా 77వేలకోట్లు అని నిర్మలా సీతారామన్ చెప్పారు. మరి ప్రభుత్వం ఆస్తులు తనఖా పెట్టి, మద్యం ఆదాయం చూపిఅప్పులు చాలా ఉన్నాయి. ఇవన్నీ కలిపి పదిలక్షల కోట్లు అప్పు ఉందన్న మాటకు ఇప్పటికి కట్టుబడి ఉన్నాను. వీటిని వివరిస్తూ నిర్మలా సీతారామన్‌కు రాతపూర్వకంగా ఇచ్చానని, కోవిడ్ వల్లనలబైవేలకోట్లు అప్ప చేసుకునే అవకాశం రాష్ట్ర ప్రభుత్వానికి వచ్చింది. ఇతరవనరులద్వారా అదనంగాఅప్పులు చేసారు. రాష్ట్రానికి ఎటువంటిపరిశ్రమలు రాలేదని ≫2

## రాయపాటి నివాసంలో ఇడి సోదాలు

**అమరావతి, (గుంటూరు లీగల్), ఆగస్టు 1, ప్రభాతవార్త ప్రతినిధి:** గుంటూరుకు చెందిన మాజీ ఎంపి రాయపాటి సాంబశివరావు ఇంట్లో మరోసారి సోదాలు జరిగాయి.మంగళవారం ఉదయం నుంచి ఏకకాలంలో ట్రాన్స్‌ట్రాయ్ కంపెనీ డైరెక్టర్లుగా ఉన్న మాజీ ఎంపి రాయపాటి సాంబశివరావు, మలినేని సాంబశివరావుతోపాటు ఇతర డైరెక్టర్ల ఇళ్లు, కార్యాలయాల్లో సోదాలు మొదలయ్యాయి. హైదరాబాద్, గుంటూరులోని ఇళ్లు, కార్యాలయాలు కలుపుకుని మొత్తం 9 ప్రాంతాల్లో అధికారులు ఒకేసారి సోదాలు నిర్వహించారు. సిబిఐ ఎఫ్ఐఆర్ ఆధారంగా ఈడీ అధికారుల మనీ లాండరింగ్ కింద కేసు నమోదు చేసిననేపథ్యంలో ఈసోదాలు చేపట్టారు. ట్రాన్స్ ట్రాయ్‌కంపెనీపై గతంలోనే ≫2

## టిటిడి చైర్మన్ పీఠం ఎవరికి?

### ఈసారి రేసులో ఆర్యవైశ్యలు!

**అమరావతి, ఆగస్టు 1, ప్రభాతవార్త:** తిరుమల తిరుపతి దేవస్థానం కొత్త చైర్మన్, పాలక మండలి నియామకం రాష్ట్రంలో ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. వచ్చేనెల 12వ తేదీతో ప్రస్తుత చైర్మన్ వైవీ సుబ్బారెడ్డితో పదవీకాలం పూర్తి కానుండడంతో కొత్త చైర్మన్ పదవిపై అనేకమంది ఆశలు పెట్టుకున్నారు. ప్రపంచ ప్రసిద్ధిగాంచిన టిటిడికి చైర్మన్ లేదా పాలకమండలి సభ్యులుగా పని చేయడమే గొప్పవరంగా భావిస్తారు. ఏ పార్టీ అధికారంలోఉన్నా ఈ పదవులకు విశేషమైన పోటీ ఉంటుంది. ఆధ్యాత్మిక ≫2

# 3వేల చిన్న ఆలయాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు




### ఆలయాలకు రూ.10లక్షల అభివృద్ధి నిధులు

### డిప్యూటీ సిఎం కొట్టు సత్యనారాయణ

**విజయవాడ,ఆగస్టు1,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో మూడు వేల చిన్న దేవాలయాలను ఒక్కోటి రూ.10లక్షలతో అభివృద్ధి చేస్తామని ఏపీ ఉపముఖ్యమంత్రి(దేవాదాయ మంత్రిత్వశాఖ) కొట్టు సత్యనారాయణ తెలిపారు. రాష్ట్రంలో 175 ఆలయాలను ఆన్‌లైన్ చేసామన్నారు.వీటి పర్యవేక్షణకు ఏర్పాటు చేసిన ఐటీ బృందంతో ఏ రోజు డేటా ఆ రోజు పరిశీలించేందుకు అవకాశం లభిసు_ందన్నారు.శ్రీశైలంలో ఆర్టీసీ డిపో నిర్మాణానికి 4 ఎకరాల కేటాయించామన్నారు.గదులు కట్టించడానికి దాతల సహకారం తీసు కుంటామన్నారు.స్థలం కేటాయిస్తే అన్నదాన సత్రాలు,భక్తులకు విశ్రాంతి గదులు నిర్మిస్తామని 18మంది ముందుకు వచ్చినట్లు చెప్పారు. దుర్గగుడిలో కేశఖండనశాల, దుర్గాఘాట్ అభివృద్ధికి శాశ్వత ప్రతినపాదికన చర్యలు తీసుకుంటామని తెలిపారు.రాష్ట్రంలోని ప్రతి దేవాలయంలో భక్తుల సౌక ర్యార్ధం ప్రత్యేక సదుపాయాలు అందుబాటులోకి తీసుకుని వస్తామన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ధార్మిక సంస్థల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారన్నారు.ప్రతి దేవాలయంలో భక్తులకు అన్ని సదుపాయాలు అందుబాటులో ఉంచాలన్నారు.రాష్ట్రంలో జీర్ణోద్ధరణ స్థితికి వచ్చిన ఆలయాలకు అభివృద్ధి చేస్తామన్నారు.:దేవస్థానాల్లో అన్న ప్రసాదం,దేవుని ప్రసాదం తయారీ సరుకుల నాణ్యత పరిశీలించేందుకు రాష్ట్రస్థాయిలో విజిలెన్స్ వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నామని దేవాదా ≫2

## చంద్రయాన్-3 ఆర్బిట్ రైజింగ్ ఆపరేషన్ విజయవంతం




2లో



మంగళవారం రోడ్‌షోలో ప్రజలకు అభివాదం చేస్తున్న చంద్రబాబు

## 2024లో అధికారం రాగానే విద్యుత్ చార్జీలు తగ్గిస్తాం

### రాయలసీమకు నీళ్లిచ్చిన ఘనత ఎన్టీఆర్‌దే: చంద్రబాబు

**నందికొట్కూరు,ఆగస్టు 1,ప్రభాతవార్త:** ఒక్కసారి అవకాశం ఇవ్వండి అంటూ వచ్చిన సైకో పాలనలో రాష్ట్ర సర్వనాశనం అయిందని తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారాచంద్ర బాబు నాయుడు అన్నారు. మంగళవారం రాయలసీమలో ప్రాజెక్టుల సందర్శనలో భాగంగా పగిడ్యాల మండలం ముచ్చుమర్రి లిఫ్ట్ఇరిగేషన్ ప్రాజెక్టును సందర్శించేందుకు వచ్చారు. మధ్యాహ్నం 1 గంటకు నందికొ ట్కూరుకు చేరుకున్న చంద్రబాబు ఆర్టీసీ బస్టాండు నుండి పటేల్ సెంటర్ వరకు అశేషజనం మధ్య రోడ్‌షో నిర్వహించారు. పటేల్ సెంటర్‌లో నాయకులు గజమాలతో సత్కరించారు. అనంతరం చంద్రబాబు మాట్లాడుతు శ్రీశైలం ప్రాజెక్టు నుండి రాయలసీమకు సాగునీరు, త్రాగునీరు సమస్య లేకుండా చేసి జాతికి అంకితం చేశానని, బానకచెర్ల సాగునీటికి త్రాగునీరుకు గేట్‌వే లాంటిదన్నారు. 83లో యన్.టి.ఆర్. కృష్ణానది శ్రీశైలం ప్రాజెక్టు ద్వారా ఎస్.ఆర్.బి.సి. తెచ్చి రాయలసీమను సస్యశ్యామలం చేశారని, సీమకు నీళ్ళు ఇస్తేనే మద్రాసు నీరు ఇస్తామని తేల్చిచెప్పిన వ్యక్తి ఎన్.టి.ఆర్.అని, గాలేరు, నగరి వరకు నీరు ఇవ్వాలని ఆయన తెలిపారన్నారు. రాష్ట్రంలో 69 నదులు ఉన్నాయని వెయ్యి టియంసిలనీటిని నిలబెట్టి మూడువేల టి.యం.సి.లతో ప్రతి ఎకరాకు సాగునీరు ఇవ్వాలని రూ.15,800 కోట్లు అప్పట్లో కేటాయించామన్నారు. 68వేల కోట్లు ఖర్చుపెట్టామని, వై.యస్.ఆర్.సి.పి.కేవలం రూ.22వేల కోట్లు ఖర్చుపెట్టిందన్నారు, రాయలసీమకు అన్యాయం చేసిన సి.యం.జగన్ ముక్కు నేలకు రాసి ప్రజలకు క్షమాపణ చెప్పాలన్నారు.10లక్షల కోట్లు అప్పు చేసి అవినీతికి పాల్పడ్డాడని, కర్నూలు నుండిపాతపట్నం వరకు 2500కి.మీ మీ బాధ్యతను తెలియజేసేందుకు వచ్చానని ≫2

2-08Pg2exHMNWJQE:Layout 1 1/1/02 6:33 AM Page 1





మంగళవారం లిఫ్ట్ఇరిగేషన్‌ను పరిశీలిస్తున్న చంద్రబాబు

## ముచ్చుమర్రి లిఫ్ట్ ఇరిగేషన్ పరిశీలించిన చంద్రబాబు

**నందికొట్కూరు,ఆగస్టు 1,ప్రభాతవార్త:** జిల్లాలో ప్రాజెక్టుల సందర్శనలో భాగంగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మంగళవారం ముచ్చుమర్రి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును సందర్శించారు. నందికొట్కూరులో బహిరంగ సభ అనంతరం ఆయన ముచ్చుమర్రి లిఫ్ట్ ఇరిగేషన్ పరిశీలించి అధికారులతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన బానకచెర్లహెడ్‌లెగ్యులేటర్‌కు వెళ్ళారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు దేవినేనిఉమ, భూమా అఃలప్రియ, కె.ఇ.ప్రభాకర్, మాజీ ఎమ్మెల్యేలు గౌరు చరితారెడ్డి, జయనాగేశ్వరరెడ్డి, మీనాక్షినాయుడు, బీసి. జనార్ధనరెడ్డి, కోట్ల సుజాతమ్మ, టిడిపి జిల్లా అధ్యక్షులు మల్లె రాజశేఖర్, నంద్యాల పార్లమెంట్ ఇన్‌చార్జ్ మాండ్ర శివానందరెడ్డి, నందికొట్కూరు ఇన్‌చార్జ్ గౌరు వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మణిపూర్‌లో చట్టాలున్నాయా?

తోనే ఈ ఘర్షణలు ప్రారంభం అయిన మేనెలనుంచి జులై చివరివరకూ కూడా మణిపూర్‌లో చట్టాలు అమలుకావడంలేదని తెలుస్తోందని, అధికార యంత్రాంగం పూర్తిగా అధ్వాన్నంగా వ్యవహరించిందని మందలించింది.ఏడవతేదీ జరిగే విచారణకు మణిపూర్ పోలీస్ డిజిపి కూడా హాజరుకావాలని బెంచ్ ఆదేశించింది. ఇక కార్‌వాష్ కంపెనీలో ఇద్దరు మహిళల రేప్‌పై తుషార్‌మెహతా మాట్లాడుతూ 37మంది సాక్షులను విచారించారని, 14 మంది కార్‌వాష్ ఉద్యోగులను కూడా విచారించినట్లు వెల్లడించారు. అంతేకాకుండా విచారణపూర్తి అయ్యేంతవరకూ సిబిఐ తన వాంగ్మూలాన్ని నమోదుచేయవద్దని సుప్రీం కోర్టు బెంచ్ ఆదేశించింది. ఇద్దరు గిరిజనయువతులనుంచి వాంగ్మూలాలు సేకరించవద్దని ఆదేశించింది. తుషార్ మెహతా మాట్లాడుతూ ఈకేసులో సిబిఐ సాక్ష్యాలు నమోదుచేయకపోతే మాజీ మంత్రి కపిల్ సిబాల్ వెంటనే తాము డ్యూటీ సక్రమంగా చేయడంలేదని ఆరోపిస్తారని ప్రస్తావించారు. ఇరుపక్షాల వాదనలు విన్న తర్వాత చీఫ్‌జస్టిస్ ఉత్తర్వులు జారీచేస్తూ సిబిఐ సుప్రీం బెంచ్ విచారణపూర్తి అయ్యేంతవరకూ వాంగ్మూలాలు నమోదుచేయవద్దని స్పష్టంచేసారు. సిబిఐ మంగళవారం బాధితమహిళలు ఇద్దరినుంచి వాంగ్మూలాలు నమోదుచేసేందుకు వెళ్లడంతో వారి తరపు న్యాయవాది నిజాముద్దీన్‌పాషా సుప్రీంబెంచ్ విచారణలో ప్రస్తావించారు.

## అభివృద్ధికి ప్రత్యేక చర్యలు

యశాఖను నిర్వహిస్తున్న రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ తెలిపారుదేవాలయాల్లో టెండర్ల నిర్వహణలో విమర్శలకు తావులేకుండా మార్పులు చేస్తా మన్నారు. గతంలో అన్ని కలిపి ఒకే టెండరు పిలిచేవారని తెలిపారు.ఇకపై పడితరం సామాగ్రికి రూ.కోటి టర్నోవరు,అన్న ప్రసాదం తయారీ సరకులు రూ.5కోట్లు టర్నోవరు ఉన్న కాంట్రాక్టర్లుకు టెండరులో పాల్గొనే అర్హత కల్పించామన్నారు.డీజీ స్థాయి అధికారి పర్యవేక్షణలో విజిలెన్స్‌వ్యవస్థ పనిచేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. విపక్షనేత చంద్రబాబు అసత్యాలతో జనాన్ని నమ్మించాలను కుంటున్నారన్నారు.ఆయన రాష్ట్రం నిలువెత్తు అప్పుల్లో ఉందని ప్రచారం చేసారన్నారు.ఆయన చెప్పిందంతా అబద్ధమని పార్లమెంటులో ఏపీ ప్రభుత్వం అప్పులు గురించి నివేదిక ద్వారా ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడించారన్నారు.ఈ కార్యక్రమం తరువాత కొట్టు సత్యనారాయణ ఇంద్రకీలాద్రి గిరి ప్రదక్షిణను చేసారు.

# రూ.600 కోట్లతో భారీ మాల్

వల్ల మరో 3వేల మందికి ఉద్యోగ అవకాశాలు కూడా రానున్నాయి. ఇవన్నీ రాబోయే రోజుల్లో విశాఖపట్నం అంతర్జాతీయ స్థాయి నిలబెట్టే కార్యక్రమాలు ఇంతకు ముందు వచ్చినప్పుడు ఆదానీ గ్రూపు ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న డేటా పార్కు ఐటీ స్పేస్కు శంకుస్థాపన చేసుకున్నాం అదేరోజు భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయ పనులకు కూడా శంకుస్థాపన చేశాం. అంతకన్నా ముందు శ్రీకాకుళంలో ఉత్తరాంధ్ర రూపురేఖలు మార్చే విధంగా మూలపేటలో పోర్టు నిర్మాణానికి శంకుస్థాపన చేసుకున్నాం ఇవన్నీ ఉత్తరాంధ్ర అభివృద్ధి రూపురేఖలను మార్చే గొప్ప అడుగులు ఇనార్బిట్ మాల్ కూడా అలాంటిదే. అదేవిధంగా హిందూపుర్లో కూడా 350ఎకరాల్లో ఎలక్ట్రానిక్స్ సంబంధించిన పార్కు రాబోతుంది. దానివల్ల మరో 15వేల ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉందని చెప్పారు. మీ అందరి ద్వారా రహేజా గ్రూపు అధ్యక్షుడు నీల్కు చెప్తున్నాను మేము మీకు ప్రతి అడుగులోనూ తోడుగా ఉంటాం కేవలం ఒక్క ఫోన్కాల్ దూరంలోనే మీకు అందుబాటులో ఉంటాం. తదుపరి ఏయూలో 130 రూ. కోట్లతో హై అండ్ ఇంక్యుబేషన్ సెంటర్తో పాటు పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవ కార్యక్రమాలు చేస్తున్నాం ఇవన్నీ రాబోయే రోజుల్లో విశాఖ అభివృద్ధికి దోహదపడతాయి అని ముఖ్యమంత్రి ప్రసంగం ముగించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు, జిల్లా ఇన్‌చార్జి మంత్రి రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజని, రాష్ట్ర మంత్రులు ఆదిమూలపు సురేష్‌బాబు, గుడివాడ అమర్నాధ్, టీటీడీ చైర్మన్ వై.వి సుబ్బారెడ్డి, జిల్లాపరిషత్ అధ్యక్షులు జె సుభద్ర, నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి, జిల్లా కలెక్టర్ మల్లికార్జున, కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ, ఎమ్మెల్సీ వరదు కళ్యాణి, ఎమ్మెల్సీ వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్, శాసనసభ్యులు ఆదీప్ రాజు, ముత్తంశెట్టి శ్రీనివాసరావు, ఉమాశంకర్ గణేష్, భాగ్యలక్ష్మీ, రెడ్డి శాంతి, నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు, డిసిసిబి చైర్మన్ కోలా గురువులు తదితరులు పాల్గొన్నారు.

## సున్నావడ్డీ రుణాలు

వినియోగించేలా ప్రత్యేక రుణాలు ఇప్పించి ఆ డబ్బును చేయూత డబ్బుతో జోడించి వారిలో స్వయం ఉపాధి పెంపొందించే మార్గాలపై దృష్టి పెట్టాలన్నారు.అధికారులు సమగ్ర పర్యవేక్షణ ద్వారానే ఇది సమర్ధవంతంగా అమలవుతుందన్నారు. పేదరిక నిర్మూలన కింద గత నెలలో 62,99,393 నెలవారి పెన్షన్లు కోసం విడుదల చేసిన మొత్తం రూ.1735.36కోట్లు, వైఎస్సార్ ఆసరా కింద మూడేళ్ళలో ఇప్పటి వరకు మొత్తం రూ.19,178,.17కోట్లు,వైఎస్సార్ సున్నా వడ్డీ కింద రూ.4,969.05 కోట్లు, వైఎస్సార్ చేయూత కింద మూడేళ్ళలో రూ.14,129.11 కోట్లు, గ్రామీణ ప్రాంతాల్లో 13లక్షల మందికి జీవనోపాధి కల్పన లభించిందన్నారు.జాతీయ ఉపాధి పథకంలో ఈ ఏడాది లక్ష్యం 24కోట్లు పనిదినాలుగా ప్రభుత్వం నిర్ణయించింది.ఇందులో జూలై నాటికి 19.90 కోట్లు పనిదినాలు పూర్తి చేసినట్లు తెలిపారు.జాతీయ స్థాయిలో రాష్ట్రం ఉత్తమ పనితీరు కనపరిచింది. మొత్తంగా రూ.9600కోట్లు ప్రభుత్వం ఖర్చు చేస్తుంది. ఇందులో వేతనాలు కింద చేయనున్న ఖర్చు రూ.3840కోట్లుగా నిర్ణయించారు. చేయూత కింద స్వయం ఉపాధి కార్యక్రమానికి అనుసంధానం చేస్తే ఆ మహిళకు పూర్తి స్థాయిలో మేలు జరుగుతుందన్నారు.

## చంద్రయాన్-3 ఆర్బిట్ రైజింగ్ ఆపరేషన్ విజయవంతం
### చంద్రుని వైపు వడివడిగా...

**శ్రీహరికోట (తడ), ఆగస్టు 1 ప్రభాతవార్త:** చంద్రయాన్-3 ఉపగ్రహం జాబిలి కక్ష్యకు వడివడిగా దూసుకెళ్తోంది. భూకేంద్రాల నుంచి ఇస్రో శాస్త్రవేత్తలు నిర్వహించిన 6వ రైజింగ్ ఆపరేషన్ సక్సెస్ అయ్యింది. భూకక్ష్యను వీడి ఈ ఉపగ్రహం చంద్రుని వైపు పయనిస్తోంది. మరో ఐదురోజుల్లో చంద్ర కక్ష్యను చేరి చంద్రుని చుట్టూ పరిభ్రమిస్తుంది. అనంతరం ఈ నెల 23న చంద్రునిపై సాఫ్ట్ ల్యాండింగ్ అవుతుంది. ఇస్రో శాస్త్రవేత్తలు అత్యంత క్లిష్టమైన రైజింగ్ ఆపరేషన్ నిర్వహించి ట్రాన్స్‌లూనార్ కక్ష్యలోకి చంద్రయాన్-3ని ప్రవేశపెట్టారు. ఈ నెల 5న లూనార్ ఆర్బిట్ ఇన్సర్షన్ (ఎల్ఓఐ) ఆపరేషన్ నిర్వహిస్తారు. అది విజయవంతమైతే చంద్ర కక్ష్యలోకి చంద్రయాన్-3 ప్రవేశిస్తుంది. బెంగళూరులోని ఇస్ట్రాక్ సెంటర్ నుంచి మంగళవారం తెల్లవారుజామున చంద్రయాన్-3ని శాస్త్రవేత్తలు అనుకున్న లక్ష్యం వైపు నడిపించడంలో సక్సెస్ అయ్యారు.



నరసాపురం వద్ద గోదావరి ఉధృతికి మునిగిన చేలు

## మహానదిగా మారిన మాగాణీలు

**నరసాపురం - ప్రభాతవార్త :** విజ్జేశ్వరం వద్ద వరద ఉధృతి తగ్గడంతో వశిష్ట, వైనతేయ, గౌతమిల వద్ద వరద తీవ్రత పెరిగింది. దీంతో మురుగు కాలువలు పొంగి ప్రవహిస్తున్నాయి. నరసాపురం, పాలకొల్లు, యలమంచిలి, పోడూరు, ఆచంట, పెరవలి మండలాల్లో గోదావరి పరివాహక ప్రాంతంలోని పలు గ్రామాల్లో చేలు ముంపు బారినపడ్డాయి. నరసాపురం వద్ద చినమామిడిపల్లి, మాధవాయపాలెం, నవరసపురం, కలగంపూడి, సరిపల్లి, కాజ, బాడవ ప్రాంతాల్లోని వరి మాగాణీలు పూర్తిగా మునిగి మహానదిలా కనబడుతున్నాయి. పలుచోట్ల వరి ఆకుమడులు మునిపోయాయి. నరసాపురం వద్ద సఃనేటిపల్లి వెళ్లే రేవులో పంటు రాకపోకలు గత ఆరు రోజులుగా నిలిచిపోవడంతో ప్రయాణికులు ఇబ్బందిపడుతున్నారు. కుడిగట్టు పొడవునా వరద ఉధృతికి పలు గ్రామాలు ముంపులోనేవున్నాయి. కనకాయలంక, మర్రిలంక, అయోధ్యలంక, పుచ్చలంకల్లో వరద నీటి ఉధృతికి ఇంకా పునరావాస కేంద్రాల్లోనేవున్నారు.

## విద్యుత్ చార్జీలు తగ్గిస్తాం

వైకాపాను శాశ్వతంగా భూస్థాపితం చేసేందుకు సిద్ధం కావాలన్నారు. నాలుగునర్ర ఏళ్ళు గడిచిపోయి ఆరు నెలలు మాత్రమే మిగిలాయని హామి ఇచ్చిన జాబ్ క్యాలెండర్, డియస్సీ, ఉద్యోగవకాశాలు ఏమయ్యాయని ఆయన ప్రశ్నించారు. ఉన్న రాజధానిని ధ్వంసం చేసి మూడు రాజధానులు, కర్నూలులో న్యాయ రాజధాని కడతానని మోసం చేశాడని, ఎక్కడ కూడా గంప మన్ను వేయలేదు కాని రాజధానులు కడుతాడంట ఈ సైకో అని ఆయన విమర్శించారు. విధ్యుత్ చార్జీలు 8సార్లు పెంచాడని గతంలో నేను మిగులు విధ్యుత్‌తో చార్జీలు పెంచకుండా చేశామని, తిరిగి అధికారం చేపట్టగానే విధ్యుత్ చార్జీలు తగ్గిస్తామన్నారు. సైకో పాలనలో పరిశ్రమలు పారిపోయాయని, విమానాశ్రమం నేను నిర్మించి ప్రారంభిస్తే మరల బటన్ నొక్కాడని ఎద్దేవ చేశారు. మద్యం అమ్మకాలలో బ్రాండులేకుండా అమ్మి సొమ్ము చేసుకుంటున్నాడని, బటన్ నొక్కుడులో ప్రజలకు రూ.10లు పడితే తాడెపల్లి క్యాంపులో రూ.100లు పడుతాయన్నారు. తాము అధికారం చేపట్టగానే సూపర్-6 పథకాలు 3వంట సిలెండర్లు, మహిళలకు ఉచిత బస్సుప ప్రయాణం, బిసి చట్టం, అమ్మకు వందనం, విద్యార్థులకు 1500లు, 20 లక్షల ఉద్యోగాలు ఖచ్చితంగా ఖచ్చితంగా చేస్తామని ఆయన చంద్రబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి దేవినేనిఉమ, మాండ్ర శివానందరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు గౌరుచరితారెడ్డి, మీనాక్షినాయుడు, జయనాగేశ్వర్‌రెడ్డి, భూమా అఖిలప్రియ, కె.ఇ.ప్రభాకర్, కోట్ల సుజాతమ్మ, నంద్యాల జిల్లా టిడిపి అధ్యక్షులు మల్లెలరాజశేఖర్, గౌరు వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాయపాటి నివాసంలో ఇడి సోదాలు

సిబిఐ కేసు నమోదు చేయగా, ప్రస్తుతం జూబ్లీహిల్స్ రోడ్ నెం 27లో ఉన్న రాయపాటి సాంబశివరావు ఇంట్లో ఈడీ సోదాలు చేపట్టారు..దాదాపు 13 బ్యాంకుల నుంచి 9వేల కోట్లకు పైగా రుణాలను ట్రాన్స్‌ట్రాయ్ కంపెనీ తీసుకుంది.. బ్యాంకుల నుంచి తీసుకున్న రుణాలను డొల్ల కంపెనీలకు మళ్లించినట్టు సిబిఐ కేసు నమోదు చేసింది.. ట్రాన్స్‌ట్రాయ్ కంపెనీకి చెందిన అయినట్టు ఈడీ అనుమానం వ్యక్తం చేస్తోంది.

SINGAM KUIL GREEN TUESDAY
DrawDate on:01/08/23

DAY - SINGAM SERIES Dr No:198
1st Prize Rs.100000/- 494837
2nd Prize Rs.7000/- 85623
3rd Prize Rs.3500/-
21847 35911 51244 59451 69805
70767 86601 88021 89528 92813
4th Prize Rs.200/-
0482 0564 1216 3882 4368 4526 4624
6272 7858 8881
5th Prize Rs.100/-
1055 2156 2703 4945 5552 5697 7310
7648 7966 8878
6th Prize Rs.50/-
0006 1575 3880 5338 6358 7459 9243
0033 2199 4199 5453 6447 7475 9309
0082 2331 4269 5475 6469 7783 9391
0109 2493 4438 5484 6494 8077 9477
0136 2640 4460 5507 6515 8284 9485
0154 2647 4699 5542 6590 8332 9546
0184 2809 4861 5584 6718 8566 9784
0368 2814 4887 5600 6843 8570 9813
0625 2929 4974 5775 6939 8660 9874
0666 2974 5064 5803 6983 8703 9994
0817 3262 5119 5838 7017 9145
0962 3285 5235 5891 7082 9150
1175 3302 5276 5892 7084 9165
1237 3306 5282 6029 7138 9176
1389 3739 5307 6291 7388 9208

DAY - KUIL SERIES Dr No:198
1st Prize Rs.100000/- 853496
2nd Prize Rs.7000/- 62083
3rd Prize Rs.3500/-
00414 01044 42505 48400 54335
62288 71865 82072 82513 95593
4th Prize Rs.200/-
0132 0440 0911 0969 1481 3118 4322
7906 8245 9904
5th Prize Rs.100/-
0616 0723 1036 2332 2616 2737 3833
6474 8687 9614
6th Prize Rs.50/-
0144 1699 3123 4326 5951 7348 8480
0328 1834 3206 4428 5995 7400 8903
0369 1840 3263 4724 6058 7514 9010
0479 1977 3299 4853 6371 7678 9030
0492 2204 3385 4872 6416 7769 9268
0619 2229 3487 5245 6543 7861 9393
0645 2324 3509 5257 6547 7908 9582
0775 2358 3652 5397 6619 7980 9674
1163 2422 3749 5401 6688 8005 9730
1335 2661 3770 5450 6740 8024 9982
1367 2664 3793 5659 6827 8040
1452 2941 3798 5694 6848 8045
1539 2955 3894 5786 6945 8241
1577 2963 4117 5858 7064 8311
1681 3099 4239 5904 7209 8473

ROSA DEAR SUPER TUESDAY
DrawDate on:01/08/23

DAY - ROSA SERIES Dr No:198
1st Prize Rs.100000/- 349715
2nd Prize Rs.7000/- 58504
3rd Prize Rs.3500/-
22512 32609 41042 41328 43347
54617 57410 70383 98995 99421
4th Prize Rs.200/-
2823 3225 3358 4350 5861 7007 7261
7658 7783 9949
5th Prize Rs.100/-
0197 0629 1848 2975 3121 5599 5740
6770 7278 7819
6th Prize Rs.50/-
0100 1549 3181 4581 6094 7376 9086
0167 1568 3254 4758 6397 7399 9092
0225 1591 3295 4941 6443 7407 9125
0420 1781 3489 5065 6531 7479 9227
0558 1970 3569 5160 6674 7599 9285
0687 2061 3649 5195 6709 7643 9430
0719 2096 3803 5245 6747 7771 9448
0778 2212 3876 5270 6841 8115 9530
0863 2323 3912 5309 6926 8122 9632
1046 2353 3956 5464 6980 8239 9738
1207 2423 4311 5531 7029 8359
1351 2466 4321 5838 7053 8475
1406 2570 4416 5946 7096 8647
1517 2780 4475 5990 7220 8779
1535 3035 4497 6068 7267 8953

DAY - DEAR SERIES Dr No:198
1st Prize Rs.100000/- 546928
2nd Prize Rs.7000/- 35449
3rd Prize Rs.3500/-
05694 12755 20905 70138 70542
85227 85983 86064 88602 97664
4th Prize Rs.200/-
0378 1007 3065 4126 5858 6334 6877
7447 8474 8629
5th Prize Rs.100/-
0051 2633 2646 5240 6099 6525 7493
8384 9317 9839
6th Prize Rs.50/-
0284 1793 2778 4204 5682 7341 8900
0438 1827 2850 4515 5703 7475 9093
0491 1950 3084 4566 5907 7487 9139
0566 2048 3271 4592 6065 7556 9165
0608 2120 3324 4640 6226 7563 9271
0654 2269 3426 4821 6231 7565 9284
0660 2305 3444 4947 6396 7654 9357
0799 2345 3561 5014 6492 7706 9405
1022 2409 3631 5035 6526 8039 9582
1030 2431 3817 5264 6552 8202 9766
1366 2477 3860 5290 6681 8450
1417 2507 4039 5362 6913 8548
1560 2595 4061 5369 7093 8584
1699 2649 4169 5379 7200 8672
1765 2711 4195 5506 7268 8700

THANGAM VAIRAM CHANCE TUESDAY
DrawDate on:01/08/23

DAY - THANGAM SERIES Dr No:198
1st Prize Rs.100000/- 167854
2nd Prize Rs.7000/- 28229
3rd Prize Rs.3500/-
02967 11321 32962 43611 56904
58142 62549 69377 77135 80313
4th Prize Rs.200/-
0342 2521 3882 6197 7634 7954 9485
9689 9789 9861
5th Prize Rs.100/-
0442 2480 3079 3903 3978 5700 6114
7669 8685 9797
6th Prize Rs.50/-
0005 1642 3150 4616 5956 7095 8781
0147 1672 3291 4752 6017 7584 9146
0243 1717 3435 4782 6043 7603 9309
0347 1815 3527 4899 6100 7733 9337
0458 1938 3583 5074 6112 7856 9465
0498 2124 3664 5085 6183 7865 9509
0681 2139 3755 5114 6398 8073 9595
0719 2331 3797 5191 6809 8290 9623
0779 2378 3802 5309 6815 8307 9668
0789 2487 3837 5397 6869 8331 9952
1220 2522 3988 5689 6881 8355
1273 2548 4054 5729 6920 8517
1288 2620 4068 5770 6957 8589
1296 2769 4331 5902 6985 8601
1641 2853 4512 5905 7087 8725

DAY - VAIRAM SERIES Dr No:57
1st Prize Rs.50000/- 859549
2nd Prize Rs.7000/- 30257
3rd Prize Rs.3500/-
01418 11143 30743 61065 61766
64369 69708 77881 81082 92121
4th Prize Rs.200/-
2392 2907 3245 3338 3730 5989 6721
7081 9915 9945
5th Prize Rs.100/-
0526 1898 2827 3329 4082 4636 5800
6009 7598 9649
6th Prize Rs.50/-
0014 1210 2720 4453 5855 7895 9250
0099 1237 2749 4490 6055 7905 9296
0139 1295 3239 4538 6107 7930 9299
0329 1377 3402 4554 6228 7960 9385
0416 1656 3418 4690 6238 7996 9599
0594 2153 3432 4694 6363 8034 9610
0753 2171 3564 4712 6499 8040 9750
0787 2281 3592 4891 6525 8433 9833
0830 2344 3815 4950 6981 8468 9846
0882 2431 3827 4951 6996 8505 9884
0941 2464 3882 4995 7055 8745
1024 2466 4058 5039 7125 8756
1044 2471 4071 5130 7387 8842
1142 2540 4251 5677 7551 9189
1161 2631 4366 5772 7888 9204

NALLANERAM MANI CHANCE TUESDAY
DrawDate on:01/08/23

DAY - NALLANERAM SERIES Dr No:198
1st Prize Rs.50000/- 578110
2nd Prize Rs.7000/- 73861
3rd Prize Rs.3500/-
13435 13806 14649 15082 27976
29991 40325 50931 73544 84342
4th Prize Rs.200/-
4484 4684 6866 7134 7212 7857 8219
8492 9117 9863
5th Prize Rs.100/-
1271 1818 2216 2782 3895 5280 8156
8290 9395 9791
6th Prize Rs.50/-
0132 1307 3318 5365 6724 7890 9199
0156 1411 3463 5392 6777 7987 9213
0330 1531 3629 5408 6863 7988 9319
0449 1697 3711 5448 6868 8183 9322
0603 1737 3766 5469 6910 8255 9429
0728 2097 3953 5574 6937 8312 9487
0745 2180 4018 5640 6970 8502 9556
0763 2271 4080 5655 7080 8721 9641
0801 2284 4114 5735 7101 8735 9729
0843 2295 4139 6027 7330 8859 9903
1055 2615 4455 6196 7367 8862
1100 2661 4914 6311 7520 8865
1153 2900 5259 6346 7603 8891
1167 2946 5269 6536 7721 9028
1177 3118 5301 6596 7835 9196

DAY - MANI SERIES Dr No:57
1st Prize Rs.50000/- 126483
2nd Prize Rs.7000/- 07729
3rd Prize Rs.3500/-
07617 13307 18600 32550 69839
73939 77296 81343 98942 99989
4th Prize Rs.200/-
0094 1099 2675 3324 5105 5240 7215
7835 8599 9429
5th Prize Rs.100/-
0925 1653 2439 3529 4403 5161 7115
7494 8717 9921
6th Prize Rs.50/-
0269 1935 3798 5070 7134 8157 9275
0318 2285 3851 5074 7147 8173 9390
0346 2292 4015 5469 7256 8199 9584
0489 2447 4068 5479 7292 8355 9614
0578 2471 4149 5484 7424 8393 9646
0723 2608 4242 5746 7463 8494 9718
0994 2616 4398 6063 7540 8653 9723
0997 2923 4454 6087 7565 8713 9813
1268 3298 4765 6193 7866 8727 9893
1408 3371 4868 6463 7906 8792 9944
1416 3439 4916 6652 7915 8855
1514 3448 4928 6666 7941 8914
1515 3518 4958 6715 8028 9054
1722 3618 4972 7032 8131 9187
1897 3671 5006 7083 8147 9227

KUMARAN VISHNU MOON TUESDAY
DrawDate on:01/08/23

DAY - KUMARAN SERIES Dr No:198
1st Prize Rs.50000/- 622277
2nd Prize Rs.7000/- 32673
3rd Prize Rs.3500/-
03803 24434 35790 40001 61404
77457 82247 86220 88972 94290
4th Prize Rs.200/-
0478 1400 1667 2180 2776 3659 6627
7792 8677 9982
5th Prize Rs.100/-
0605 1403 1925 2512 3140 4027 5816
6266 6988 8204
6th Prize Rs.50/-
0080 1678 3455 4730 5964 7573 8715
0484 1679 3531 4848 6002 7629 8875
0728 1815 3559 4885 6128 7651 9088
0780 1855 3665 4914 6201 7681 9229
0880 2061 3938 4987 6208 7726 9487
0947 2102 3994 5013 6280 7782 9539
1060 2181 4170 5123 6304 7815 9547
1167 2205 4175 5138 6388 7899 9582
1311 2215 4250 5246 6430 7909 9713
1317 2376 4291 5287 6694 7940 9887
1360 2398 4467 5462 6973 7995
1376 2489 4560 5543 7016 8203
1574 2582 4570 5695 7103 8257
1612 2754 4663 5774 7426 8644
1656 2830 4678 5931 7547 8697

DAY - VISHNU SERIES Dr No:198
1st Prize Rs.50000/- 176362
2nd Prize Rs.7000/- 65146
3rd Prize Rs.3500/-
04051 14983 17462 23830 35180
36301 57295 62754 81746 93004
4th Prize Rs.200/-
1191 1785 2433 2443 2588 3639 6990
7498 8086 9479
5th Prize Rs.100/-
0125 0676 1582 1737 3570 3623 4024
4092 6162 6693
6th Prize Rs.50/-
0028 1123 3145 4657 6325 7623 8782
0036 1349 3169 4902 6540 7683 8788
0082 1407 3217 5136 6619 7901 9304
0085 1432 3257 5321 6623 7947 9480
0216 1657 3714 5472 6713 7949 9493
0229 1739 3791 5538 7002 8128 9588
0242 2361 3837 5630 7055 8180 9733
0260 2462 3841 5704 7062 8198 9855
0305 2676 4048 5773 7101 8245 9916
0408 2845 4249 5870 7106 8419 9952
0428 2918 4315 5890 7173 8465
0498 2920 4406 6000 7292 8555
0518 2968 4552 6055 7428 8570
0875 3015 4565 6132 7444 8655
1118 3108 4643 6180 7454 8739

SWARNALAXMI LION CORAL TUESDAY
DrawDate on:01/08/23

SWARNALAXMI SERIES Dr No:198
1st Prize Rs.50000/- 262325
2nd Prize Rs.7000/- 49954
3rd Prize Rs.3500/-
16335 27188 38533 38939 49360
51460 62943 73924 84621 95731
4th Prize Rs.200/-
0117 0831 1204 3071 4058 4122 6081
6715 7367 8276
5th Prize Rs.100/-
0223 1527 2822 2969 3075 3314 4675
5177 7999 8815
6th Prize Rs.50/-
0107 1217 3076 4558 6056 7665 8943
0257 1316 3121 4671 6168 7723 9102
0279 1507 3171 4723 6289 7835 9175
0422 1534 3279 4835 6500 8074 9241
0479 1560 3355 4884 6721 8199 9322
0631 1779 3555 5026 6749 8322 9477
0639 1793 3610 5192 6783 8375 9507
0669 1838 3700 5251 7115 8376 9558
0676 2216 3802 5358 7139 8416 9830
0859 2432 3884 5533 7357 8517 9857
0919 2482 3943 5574 7393 8686
0938 2486 4119 5603 7463 8762
1086 2591 4140 5769 7519 8811
1092 2639 4276 5791 7533 8828
1212 2675 4324 5988 7651 8918

DAY - LION SERIES Dr No:57
1st Prize Rs.50000/- 315227
2nd Prize Rs.7000/- 37836
3rd Prize Rs.3500/-
15819 26670 37270 48275 48524
59264 61391 72354 83747 94493
4th Prize Rs.200/-
0209 0271 0734 2234 4812 5312 6528
6847 8343 9068
5th Prize Rs.100/-
0354 1524 4647 4773 5451 6705 6975
8454 8743 9121
6th Prize Rs.50/-
0064 1277 2812 4362 6232 7285 8857
0171 1544 3219 4417 6303 7329 8874
0206 1616 3228 4552 6327 7424 9150
0233 1620 3245 4614 6358 7507 9211
0278 1774 3445 4701 6373 7715 9399
0473 1958 3521 4835 6438 7749 9602
0477 2008 3603 4836 6456 7787 9645
0481 2060 3605 5387 6467 8015 9668
0596 2196 3633 5696 6539 8046 9695
0722 2309 4005 5719 6661 8059 9839
0814 2369 4082 5785 6689 8219
0908 2398 4092 5826 6857 8255
1045 2495 4211 5875 6895 8292
1093 2636 4223 5911 7005 8538
1275 2782 4278 6065 7063 8615

# తెలంగాణ విద్యుత్ బకాయిలను వసూలు చేస్తాం
### రాజ్యసభలో విజయసాయిరెడ్డి ప్రశ్నకు మంత్రి జవాబు

**విశాఖపట్నం, ఆగస్టు 1, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి చెల్లించాల్సిన 6 వేల కోట్లకుపైగా విద్యుత్ బకాయిలను తెలంగాణ నుంచి వసూలు చేసేందుకు చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నట్టు కేంద్ర విద్యుత్ శాఖ మంత్రి ఆర్‌కె సింగ్ ప్రకటించారు. రాష్ట్ర విభజన అనంతరం కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ సరఫరాచేసి విద్యుత్ చార్జీల కింద ఆరువేల కోట్ల రూపాయలకు పైగా తెలంగాణ ప్రభుత్వం బకాయిపడింది. ఎపికి బకాయిలు చెల్లించకుండా తెలగాణ ప్రభుత్వం ఏళ్ళ తరబడి జాప్యం చేస్తూ వస్తుంది. విద్యుత్ చార్జీల బకాయిలు చెల్లించేలా చూడాలంటూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేసిన విజ్ఞప్తుల మేరకు కేంద్ర ప్రభుత్వం పలు దఫాలు తెలంగాణ ప్రభుత్వంతో జరిపిన చర్యలు ఫలప్రదం కాలేదు. ఈ నేపథ్యంలో కేంద్రప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర వాటాకింద విడుదలచేసే కేంద్ర పన్నుల నుంచి మినహాయించి తమకు చెల్లించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేసిన విజ్ఞప్తిని కేంద్ర విద్యుత్, ఆర్థిక శాఖలు పరిగణలోకి తీసుకున్నాయా... తీసుకుంటే ఈ బకాయిల చెల్లింపు ఎప్పటిలోగా జరుగుతుందని మంగళవారం రాజ్యసభ ప్రశ్నోత్తరాల కార్యక్రమంలో విద్యత్ శాఖ మంత్రి ఆర్‌కె సింగ్‌ను విజయసాయిరెడ్డి ప్రశ్నించారు. దీనికి మంత్రి జవాబిస్తు రాష్ట్ర విభజన అనంతరం విద్యుత్ ఉత్పత్తికేంద్రాలు అత్యధికంగా ఆంధ్రప్రదేశ్ అత్యధికంగా ఆంధ్రప్రదేశ్ పరిదిలోకి వెళ్ళాయి.

ఫలితంగా కొత్తగా ఆవిర్భవించిన తెలంగాణ రాష్ట్రం తీవ్ర విద్యుత్ కొరతను ఎదుర్కొంది. పునర్విభజన చట్టంలో పేర్కొన్న నిబంధనలను అనుసరించి కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకుని తెలంగాణ రాష్ట్రానికి విద్యుత్ సరఫరా చేయాల్సిందిగా ఎపిని ఆదేశించిందని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ సరఫరా చేసిన విద్యుత్ నిమిత్తం కొంతకాలం సక్రమంగానే చార్జిలను చెల్లించిన తెలంగాణ ప్రభుత్వం తదనంతరంచెల్లింపులను నిలిపివేసింది.

ఫలితంగా తెలంగాణ చెల్లించాల్సిన విద్యుత్‌చార్జిల బకాయిల 6 వేలకోట్లకుపైగా పేరుకుపోయాయి. బకాయిల చెల్లింపుపై కేంద్రప్రభుత్వం ఉభయ రాష్ట్రాల అధికారులతో పలుమార్లు చర్చలు జరిపింది. కేంద్ర ఆధాశాల మేరకే ఆంధ్రప్రదేశ్ విద్యుత్ సరఫరా చేసినందున తెలంగాణ ప్రభుత్వం బకాయిలు చెల్లించేలా చర్యలు తీసుకోవాల్సిన భాధ్యత కూడా కేంద్ర ప్రభుత్వంపైనే ఉందని మంత్రి చెప్పారు. ఒక రాష్ట్రం బకాయిలు చెల్లించకుండా మొండికేసిన సందర్భంలో బకాయి చెల్లింపుకోసం కేంద్రం అనుసరించాల్సిన విధివిధానాలపై న్యాయమంత్రిత్వ శాఖతోను, ఆర్థిక మంత్రిత్వశాఖతోను చర్చలు జరుపుతున్నాం. రాష్ట్ర పన్నులలో వాటాకింద తెలంగాణకు ఇచ్చే నిధుల నుంచి ఈ బకాయిల మొత్తాన్ని మినహాయించాల్సిందిగా రిజర్వ్‌బ్యాంకును కోరే ప్రయత్నం చేస్తున్నామని మంత్రి ఆర్‌కె.సింగ్ తెలిపారు.

# టిటిడి చైర్మన్ పీఠం ఎవరికి?

భావజాలం ఉన్న నేతలు ఒక్కసారి టిటిడి చైర్మన్‌గా చేస్తే జన్మధన్యంగా భావిస్తారు. సాధారణంగా రెండేళ్ల కాలానికి చైర్మన్‌ను నియమించడం రివాజు. అలాంటిది ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక తన బాబాయ్ అయిన వైవీ సుబ్బారెడ్డికి రెండుసార్లు చైర్మన్‌గా అవకాశం కల్పించారు. ఈ పదవికి చాలామంది ఆశావహులు ఉన్నప్పటికీ వారందర్నీ కాదని రెండోసారి కూడా సుబ్బారెడ్డికే పదవి కట్టబెట్టడం అనేకమందికి మింగుడుపడలేదు. అయితే ఉత్తరాంధ్ర పార్టీ సమన్వయకర్తగా రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి స్థానంలో గత ఏడాది వైవీ సుబ్బారెడ్డిని నియమించినప్పటి నుంచి సుబ్బారెడ్డి చైర్మన్ గిరి మారుస్తారనే ప్రచారం నడుస్తూనే ఉంది. కానీ రెండోసారీ పూర్తికాలం వైవీనే కొనసాగించాలని జగన్మోహన్‌రెడ్డి నిర్ణయించుకోవడంతో ఆ ప్రచారం నిజం కాదని తేలిపోయింది. ప్రభుత్వ పదవీ కాలం ఇంకో 9నెలలే ఉన్నందున సుబ్బారెడ్డినే కొనసాగిస్తారని ఆయన సన్నిహితులు కొందరు చెబుతున్నప్పటికీ, సాంకేతికంగా రెండుసార్లు మించి వరుసగా కొనసాగడానికి నిబంధనలు అంగీకరించవని మరో వాదన కూడా నడుస్తోంది. ఇంకోవైపు సుబ్బారెడ్డి తన చైర్మన్ పదవి కొనసాగింపు గురించి అంత పట్టుపట్టడంలేదు. ఉత్తరాంధ్రలో పార్టీ బలోపేతంపై దృష్టి పెట్టడానికి టిటిడి చైర్మన్‌గా తప్పుకోవడానికి సిద్ధంగా ఉన్నట్టు సన్నిహితులతో చెబుతున్నారు. అయితే ఈసారి ఒంగోలు ఎంపీ టికెట్ తన కుమారుడికి ఇవ్వాలని ముఖ్యమంత్రిని కోరుతున్నారని అంటున్నారు. ఆగస్టు 12వ తేదీతో రెండో టర్మ్ గడువు కూడా పూర్తి కానుండడంతో కొత్త నియామకంపై ముఖ్యమంత్రి దృష్టి పెట్టాల్సి వచ్చింది. బీసీలను ఆకర్షించేందుకు అనేక ప్రయత్నాలు చేస్తున్న జగన్మోహన్‌రెడ్డి కొత్త చైర్మన్‌గా తనకు ఎంతో నమ్మకస్తుడైన బీసీ వర్గానికి చెందిన జంగా కృష్ణమూర్తిని ఎంపిక చేస్తారని విస్తృత ప్రచారం జరిగింది. అయితే మొదటి నాలుగేళ్లు సొంత మనిషికి పదవి కట్టబెట్టి ఆఖర్లో 9 నెలల కాలానికి బీసీని నియమిస్తే ఆ వర్గాలకు తప్పుడు సంకేతాలు ఇచ్చినట్టవుతుందని ఆయన ఆలోచనలో పడినట్టు సమాచారం. ఇలాంటి సమయంలో ఆధ్యాత్మికతకు భక్తిశ్రద్ధలతో కట్టుబడి ఉండే ఆర్యవైశ్యులు ఈసారి చైర్మన్ పదవి తమకు ఇవ్వాలని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేస్తున్నారు. తెలుగుదేశంప్రభుత్వంలో ఈ వర్గానికి చెందిన శిద్ధా రాఘవరావు అయిదేళ్ళు మంత్రిగా కొనసాగారు. వైసీపీ మొదటి రెండున్నరేళ్ల వెల్లంపల్లి శ్రీనివాస్‌కు అవకాశమిచ్చినప్పటికీ, ప్రస్తుత కేబినెట్‌లో ఆ సామాజిక వర్గానికి చోటు దక్కని కారణంగా టిటిడి చైర్మన్ పదవి తమ వర్గానికి కేటాయించాలని అడుగుతున్నారు.అలాగే టిటిడి మాజీ చైర్మన్, తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డి, టిటిడి సభ్యుడు,చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కరరెడ్డి కూడా చైర్మన్ పదవికి తమ పేర్లను కూడా పరిశీలనలోకి తీసుకోవాలని ముఖ్యమంత్రిని కోరుతున్నారు. అయితే మూడోసారి కూడా రెడ్డిసామాజిక వర్గానికి చైర్మన్‌పదవి కట్టబెట్టే అవకాశాలు తక్కువనిపార్టీవర్గాలు భావిస్తున్నాయి.

## అప్పులపై శ్వేతపత్రం ఏదీ?

పదిహేను లక్షల కోట్ల ఆదాయం ఆర్‌బిఐకి ఎలా చూపించారు. వాటిపై రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు సమాధానం చెప్పాలని పురందేశ్వరి డిమాండ్‌చేసారు. ఈవిధంగా చాలా అంశాలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు సమాధానం చెప్పాలని, ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం చేసిన అప్పులుపై శ్వేతపత్రం ఎందుకు విడుదల చేయడం లేదని పురందేశ్వరి ప్రశ్నించారు.

### వారం - వర్జ్యం

2-8-2023 బుధవారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం,
అధిక శ్రావణ మాసం, కృష్ణ పక్షం, కార్తి పుష్యమి
పాడ్యమి రా.10-07; శ్రవణం మ.03-17
వర్జ్యం రా.07-00 ల 08-29
రా.కా. మ.12-00 ల 1-30
యమగండం ఉ.7-30 ల 9-00 వ
దుర్ముహూర్తం ఉ.11-36 ల 12-24 వ

### వార్తాఫలం

**మేషం:** ఉద్యోగులకు, వ్యాపారులకు ఆర్థికంగా బాగుంటుంది.

**వృషభం:** అధిక ధనం ఖర్చు చేస్తారు. శారీరక, మానసిక వత్తిడికి లోనవుతారు.

**మిథునం:** ఉన్నతాధికారులను సందర్శిస్తారు. వృత్తి వ్యాపారులకు లాభం.

**కర్కాటకం:** ప్రశాంతత కరువవుతుంది. సామాన్య ధన లాభం పొందుతారు.

**సింహం:** బంధు, మిత్రులతో మనస్పర్ధలకు అవకాశం. ఉద్యోగులకు స్థాన చలనం.

**కన్య:** స్వల్ప ధన నష్ట సూచనలున్నాయి. దూర ప్రాంత ప్రయాణ సూచనలున్నాయి.

**తుల:** వ్యాపారులకు రుణాలు మంజూరవుతాయి. శుభ వార్తలు వింటారు.

**వృశ్చికం:** శుభ కార్య చర్చలు ఫలిస్తాయి. సామాన్య ధన లాభం.

**ధనస్సు:** రుణాలు తీరుస్తారు. వృత్తి వ్యాపారులకు లాభదాయకం.

**మకరం:** క్రయ-విక్రయాలు బాగుంటాయి. విద్యార్థులకు శుభ యోగం.

**కుంభం:** వృథా కాలక్షేపం చేస్తారు. ఆకస్మిక ధన లాభ సూచనలున్నాయి.

**మీనం:** ఉద్యోగులకు పదోన్నతి లభిస్తుంది. వృత్తి కళాకారులకు బాగుంటుంది.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# ఏడుకొండలవాని ఖజానా గలగల!

**పి.పద్మనాభమ్/తిరుమల**

కలియుగప్రత్యక్షదైవమ్ ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి అత్యంత సంపన్నవంతమైన దేవుడుగా ఖ్యాతిచెంద డమేకాదు...అందుకు తగ్గట్లు కానుకల ద్వారా హుండీ ఆదాయం కూడా రికార్డుస్థాయిలో నమోదవుతోంది. ఈ ఏడాది 2023 జనవరి నెలనుండి వరుసగా వందకోట్ల రూపాయలుపైగానే ఆదాయం చేకూరుతుండటంతో గత ఏడునెలల హుండీ ఆదాయం రికార్డుస్థాయిలో 826.9 కోట్లు రూపాయలు వెంకన్న ఖజానాకు చేరాయి. తాజాగా జులైనెలలో హుండీ ఆదాయం 129కోట్లు రూపాయలు చేకూరాయి. దీంతో వడ్డీకాసుల వెంకన్నకు వరుసగా 2023 జనవరి నెలనుండి పరిశీలిస్తే 123.07కోట్లు, ఫిబ్రవరినెలలో 114.29కోట్లు, మార్చిలో 120.29కోట్లు, ఏప్రిల్‌నెలలో 114.12కోట్లు, మేనెలలో 109.99కోట్లు రూపాయలు, జూన్‌నెలలో 116.14కోట్లు రూపాయలు ఆదాయం రికార్డుస్థాయిలో చేకూరింది. జులైనెలలో 129 కోట్లు రూపాయలు లభించింది. ఈ ఏడాది ఫిబ్రవరిలో టిటిడి వార్షిక బడ్జెట్ ప్రవేశపెట్టిన సమయంలో 4,411 కోట్ల రూపాయలతో పద్దును ఆమోదించారు. ఇందులో హుండీ కానుకల ద్వారానే 1,591కోట్లు రూపాయలు ఆదాయం గడించవచ్చని అంచనా వేశారు. 2023-24



**ఏడునెలల్లో రికార్డుస్థాయిలో హుండీ ఆదాయం రూ.826.9కోట్లు**

వార్షిక బడ్జెట్ ప్రవేశపెట్టిన తరువాత మార్చినెల నుండి జులై వరకు ఐదునెలల హుండీ ఆదాయం గమనిస్తే 589.54కోట్లు రూపాయలు చేకూరడం రికార్డులను అధిగమించింది. గత ఏడాది 2022వ సంవత్సరంలో టిటిడి వార్షిక బడ్జెట్ తరువాత నాలుగునెలల్లో రూ.508.86 కోట్లు హుండీ ఆదాయం లభించింది. 2022 మార్చినెలలో హుండీ ఆదాయం 128కోట్లు రూపాయలు లభించగా, ఏప్రిల్‌లో 127.05కోట్లు , మేనెలలో 130.5కోట్లు రూపాయలు ,జూన్‌నెలకు సంబంధించి 123.76కోట్లు రూపాయలు ,జులై నెలకు 139.45కోట్లు లభించింది. ఈ ఏడాది దేవదేవుడు ఏడుకొండలస్వామికి మరోనెలన్నరరోజుల్లో మొదలుకానున్న తిరుమలేశుని రెండు బ్రహ్మోత్సవాల మాసాల్లోనూ హుండీ ఆదాయం మరింత రెట్టింపయ్యే సూచనలు కనిపిస్తున్నట్లు టిటిడి వర్గాలు అంచనా . బడ్జెట్ అంచనాలకు తగ్గట్లు భక్తుల కానుకల ద్వారా హుండీ ఆదాయం కూడా రికార్డు స్థాయిలోనే లభిస్తోంది.

**భక్తుల కానుకలద్వారానే ఆదాయం:** దేశవిదేశాల్లోఉన్న కోట్లాదిమంది హిందూ భక్తులు నమ్మికొలిచే ఏడుకొండల వేంకటేశ్వరునికి ముడుపుకట్టి సమర్పించుకునే హుండీ కానుకల ద్వారానే వడ్డీకాసులవాని ఆదాయం గణనీయంగా రెట్టింపవుతుంది. టిటిడి ఉద్యోగుల వేతనాలు, భక్తులకు వసతి సౌకర్యాలు కల్పించడం,ఇతరత్రా అభివృద్ధిపనులు వంటివి చేపట్టడం హుండీ ఆదాయం ద్వారానే. అలాంటిది గత ఏడాది నుంచి భక్తులు మొక్కుబడుల రూపంలో హుండీకి సమర్పించే కానుకలు భారీగా చేకూరుతున్నాయి. ప్రపంచంలోనే అత్యంత సంపన్నవంతమైన దేవుడుగా ఖ్యాతిచెందిన, ఏటా 4,411 కోట్లరూపాయల వార్షికబడ్జెట్ లో 1,600కోట్లరూపాయలు హుండీ ఆదాయం రాబడిగా అంచనా వేశారు. ఈ నేపథ్యంలో గత ఐదునెలల కాలం లో వడ్డీకాసులవాడి హుండీకి కానుకల రూపంలో దాదాపు 589.54కోట్లు రూపాయలు ఖజానాకు చేరింది. రోజువారీగా సరాసరి 4కోట్ల రూపాయలు పైగా లభిస్తున్న వెం కన్న హుండీ ఆదాయం నెలవారీగా సుమారుగా 120కోట్ల రూపాయలు పైమాటగానే ఉంది. గత కొన్ని సంవత్సరాల నుంచి జూన్,జులై,ఆగస్టు నెలల్లో ఎప్పుడు వీలైతే అప్పుడు హుండీలో కొంత భారీ మొత్తంలో భక్తులు కానుకలు నగదు సమర్పించుకుంటున్నట్లు తెలుస్తోంది. జులైనెలకు సంబంధించి 129కోట్లు రూపాయలు ఆదాయం రాగా ఇందులో 31వతేదీ 5.21కోట్లు రూపాయలు లభించింది. 17వతేదీ 5.40కోట్లు రూపాయలు, 4వతేదీ 4.90కోట్లు, 24వతేదీ 5 కోట్లు రూపాయలు, 10వతేదీ 5.11కోట్లు రూపాయలు రెట్టింపు ఆదాయం లభించింది. మిగిలిన రోజుల్లో దాదాపు 4కోట్ల రూపాయలుపైగానే ఆదాయం చేకూరింది.

## నేటి నుంచి నూతన డబ్లింగ్ రైలు మార్గం మీదుగా రైళ్లు

### రాకపోకల నిర్వహణలో మార్పులు

**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 1 ప్రభాతవార్త:** దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ గుంతకల్లు-డోన్ సెక్షన్‌లో తాజాగా పూర్తి చేసిన డబ్లింగ్, విద్యుద్దీకరణ రైలు మార్గం మీదుగా నేటి (బుధవారం) నుంచి రైళ్ల రాకపోకలను ప్రారంభించనున్నట్లు రైల్వే అధికార వర్గాలు తెలిపాయి. గుంటూరు-గుంతకల్లు డబ్లింగ్, విద్యుద్దీకరణ ప్రాజెక్టులో అంతర్భాగమైన గుంతకల్లు-డోన్ సెక్షన్‌లో, చివరి రీచ్ అయిన మద్దికెర-మల్లప్ప గేట్‌ల మధ్య డబ్లింగ్, విద్యుద్దీకరణ పనులు పూర్తి కాగా, నూతనంగా నిర్మించిన 6.5కిలోమీటర్ల మల్లప్పగేట్-గుంతకల్లు మధ్య బై డైరెక్షన్( ట్విన్ సిగ్నల్) బైపాస్ లైన్‌ను రైల్వే భద్రతా కమిషనర్ ప్రంజన్ సక్సేనా బృందం జులై 25న విస్తృత తనిఖీలు నిర్వహించి పలుసలహా, సూచనలతో రైళ్ల రాకపోకలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీంతో కాచిగూడ-యలహంక కాచిగూడ మధ్య తిరిగే నెంబర్ 17603/04 ప్రశాంతి నిలయం ఎక్స్‌ప్రెస్‌కు, తాజాగా ఈ రైళ్లు బయల్దేరే రైల్వే స్టేషన్ నుంచి గమ్యస్థానం చేరే రైల్వేస్టేషన్ వరకు (ఎండ్ టు ఎండ్) పూర్తిస్థాయిలో విద్యుత్ రైలింజన్లతోనే రైల్వేశాఖ నడుపనుంది. ఇప్పటికే విద్యుత్ రైలింజన్లతో తిరుగుతున్న జైపూర్ బై వీక్లీ సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులకు సంబంధించి జైపూర్-మైసూర్‌ల మధ్య తిరిగే నెంబర్ 12976ఎక్స్‌ప్రెస్‌కు నేటి (బుధవారం) నుంచి, మైసూర్ నుంచి జైపూర్ వెళ్లే నెంబర్ 12975 ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులకు ఈ నెల 05 శనివారం నుంచి ఈ రైళ్లకు గుంతకల్లులో రైలింజన్ల తిరోగమనం లేకుండా నడుపుతున్నట్లు రైల్వే వర్గాల సమాచారం. కాచిగూడ-యలహంక మధ్య తిరిగే నెంబర్ 17603 ఎక్స్‌ప్రెస్‌కుగుంతకల్లు రైల్వే స్టేషన్లలో తిరోగమనం ఉండదు. యలహంక-కాచిగూడల మధ్య తిరిగే నెంబర్ 17604 ఎక్స్‌ప్రెస్ రైలుకు తిరోగమనంలో ఎలాంటి మార్పులేకపోయినా ఈ రైలుకు ఇకపై వాస్కోడిగామా/హుబ్లీల నుంచి కాచిగూడ వెళ్లే స్లిప్ బోగీలను ఇకపై గుంతకల్లులో ముందు భాగంలో జతచేస్తారు.



## వెంకన్న ఆశీస్సులతోనే భక్తులకు సేవచేసే భాగ్యం

### టిటిడి ఎక్స్‌అఫీషియోసభ్యుడు కరికాలవలవన్

**తిరుమల,ఆగస్టు 1ప్రభాతవార్తప్రతినిధి:** దేవదేవుడు శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతోనే భక్తులకు సేవచేసుకునే భాగ్యం లభించిందని, భక్తులకు మరింత మెరుగైన వసతులు కల్పించేందుకు తనవంతు కృషి చేస్తానని రాష్ట్రదేవాదాయశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి,టిటిడి బోర్డు ఎక్స్‌అఫిషియో సభ్యుడు కరికాలవలవన్ తెలిపారు. తనకు ఈ అవకాశం కల్పించిన తిరుమలేశునికి, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. తిరుమలలో భక్తులకు ఇప్పటికే మెరుగైన వసతులు ఉన్నాయని, సామాన్యభక్తులకు సంతృప్తికర సేవలందుతున్నాయన్నారు. టిటిడి బోర్డు ఎక్స్‌అఫిషియో సభ్యుడుగా నియమితులైన కరికాలవలవన్ మంగళవారం ఉదయం కుటుంబసభ్యులతో కలసి తిరుమలకు చేరుకుని ఉదయం ఆలయంలోకి వచ్చారు. టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథమ్ స్వాగతం పలికి తొలుత రంగనాయకుల మండపంలో ఆయన చేత ప్రమాణస్వీకారం చేయించారు. అనంతరం వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. ఆలయంలోనికి చేరుకుని మూలవిరాట్టును దర్శించుకుని కానుకలు సమర్పించారు. శ్రీవారి తీర్థప్రసాదాలు, చిత్రపటం అందుకున్నారు.



## పుష్కరిణి మరమ్మతు పనులు షురూ!

### నెలరోజులు భక్తులను అనుమతించరు

**తిరుమల,ఆగస్టు 1ప్రభాతవార్తప్రతినిధి:** ప్రతి ఏటా వార్షిక బ్రహ్మోత్సవాలకు ముందునెలరోజులు పవిత్రమైన పుణ్యతీర్థాల స్వామివారి పుష్కరిణి శుద్ధి,మరమ్మతులు చేయడం పరిపాటి. ఈ ఏడాది ఆగస్టు 1నుంచి నెలరోజులు పాటు పుష్కరిణి మరమ్మతు పనులు చేపట్టేందుకు టిటిడి అధికారులు నిర్ణయించారు. మంగళవారం ఉదయం నుండి భక్తులను పవిత్రమైన స్నానాలకు అనుమతించడం లేదు. తిరుమలలో దేవదేవుని ఆలయానికి ఉత్తరం వైపు ఉన్న పవిత్రపుష్కరిణి మరమ్మతులు, శుద్ధి పనులు చేపట్టేందుకు నెలరోజులపాటు పుష్కరిణిని తిరుమల తిరుపతి దేవస్థానం మూసివేసింది.నీటిని పూర్తిగా తొలగిస్తారు. పుష్కరిణిలోపల ఉన్న పైపులైన్ల మరమ్మతులు, పుష్కరిణి సివిల్ పనులు చేపడతారు. టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి ఇంజనీరింగ్, వాటర్‌వర్క్స్ విభాగం అధికారులకు జారీచేసిన ఆదేశాలతో మరమ్మతులు పనులకు శ్రీకారం చుట్టారు. నెలరోజులు పుష్కరిణి హారతి ఉండదు.భక్తుల స్నానాలకోసం వరాహస్వామి ఆలయం సమీపంలోనే స్నానఘట్టాలు,నీటికొళాయిలు ఏర్పాటు జరుగుతుంది. కొన్నివేల పుణ్యతీర్థాలు కలిసే గోవిందుని పుష్కరిణిలో సాధారణంగా నీరు నిల్వవుండే అవకాశం లేదు. పుష్కరిణిలో నీటిని ప్రతిరోజూ నిరంతరాయంగా శుద్ధిచేసి తిరిగి వినియోగించేందుకు అత్యుత్తమ రీసైక్లింగ్ వ్యవస్థ అందుబాటులో ఉంది. నిరంతరాయంగా కొంత శాతం నీటిని శుద్ధిచేసి తిరిగివినియోగిస్తారు. పుష్కరిణి మరమ్మతుల్లో భాగంగా మొదటి పదిరోజులు నీటినితొలగిస్తారు. ఆ తరువాత పదిరోజులు మరమ్మతులు ఏవైనా ఉంటే చేపడతారు. చివరి పదిరోజులు పుష్కరిణిలో నీటిని నింపిపూర్తిగా సిద్ధం చేస్తారు.

## మా బకాయిలు చెల్లించనిదే పుష్కరిణికి నీళ్లు ఇవ్వలేం!

### ఒప్పందాలు అమలు చేయని దేవస్థానం

### పార్కింగ్ ఫీజులు రూ.2.1కోట్లు బకాయి

**శ్రీకాళహస్తి,అగస్టు 1 ప్రభాతవార్త:** మున్సిపాలిటికి అధికారికంగా ఒప్పందం ప్రకారం చెల్లించాల్సిన కార్‌పార్కింగ్‌పీజు బకాయిలు రూ.2.1కోట్లు పేరుకు పోయాయి.ఎన్నిసార్లు దేవస్థానం అధికారులను అభ్యర్థిస్తున్నా పట్టించుకోవటం లేదు.కాబట్టి దేవస్థానం ఆడికృత్తికకు నిర్వహించే తెప్పొత్సవాలకు సంబందించి నారదపుష్కరిణిలోనీటిని నింపుటకు మున్సిపాలిటిని అభ్యర్థించగా కమిషనర్ తమకు చెల్లించాల్సిన సొమ్ములు చెల్లించనిదే నీటిని విడుదల చేయలేమంటూ పేచీ పెట్టారు.

**ఆడికృత్తిక తెప్పొత్సవాలు:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా ఉన్న ఆలయాల్లో జూలై ద్రౌపదీ సమేత ధర్మరాజుల తిరునాళ్ల బ్రహ్మోత్సవాల తరువాత ఆగస్టు మాసంలో ఆడికృత్తిక మహోత్సవాలు నిర్వహించటం ఆనవాయితి. పట్టణ నడిబొడ్డులో విజ్ఞాన గిరిపై వెలసిన సుబ్రమణ్యం స్వామి ఆలయంలో ఆడికృత్తిక నిర్వహిస్తారు. ఈ సందర్భంగా తెప్పొత్సవాలు నారద పుష్కరిణిలో నిర్వహిస్తారు.ఇక్కడి కోనేరులో నీరు అడుగింటింది. ప్రతి ఏడాది కోనేరును నింపుటకు కుమారస్వామి తిప్ప వద్ద ఏర్పాటు చేసిన మున్సిపల్ రిజర్వాయర్ నుంచి పైప్ లైన్ ద్వారా కోనేరులో నీటిని నింపే వారు. అయితే ఈ ఏడాది కూడా దేవస్థానం అభ్యర్థించగా మున్సిపల్ కమిషనర్ బాలాజి నాయక్ తిరస్కరించారు. మున్సిపాలిటికి ఒప్పందం మేరకు కార్‌పార్కింగ్ వేలం పాటల్లో వచ్చిన సొమ్ములో 40శాతం ఇవ్వటానికి ఒప్పందం ఉంది.ఈ మేరకు దేవస్థానం ఒప్పందం మీద సంతకాలు కూడా పెట్టిందని వివరించారు. 2016లో ఇక్కడ పని చేసిన ఇఒ భ్రమరాంబ ఏ కారణాల చేతనో అడ్డం పెట్టారు. కాంట్రాక్టర్ కోర్టుకు వెళ్ళారని మున్సిపాలిటికి ఇవ్వాల్సిన ఒప్పందం మేరకు వేలంపాటల్లో 40శాతం పెండింగ్ పెట్టారు.కానీ కార్‌పార్కింగ్ దేవస్థానమే సొంతంగా చేసుకుంటూ సొమ్ములు వసూలు చేసుకున్నారు. తరువాత టెండర్లు పెట్టి సొమ్ములు వసూలు చేసుకుంటూ మున్సిపాలిటికి ఇవ్వాల్సిన సొమ్ములు సుమారు.రూ.2.1కోట్లు ఇవ్వక ఇబ్బంది పెడుతున్నారని తమకు చెల్లించాల్సిన బకాయిలు చెల్లిస్తే తప్ప సహాకరించమంటూ స్పష్టం చేసారు.

**పాలకుల పంచాయతీ:** ఈ సమస్యతో దేవస్థానం అధికారులు పాలకుల దృష్టికి తెచ్చారు. కోనేరులో నీరు అడుగింటింది. ఒక వేళ వర్షాలు కురిసినా నిండే పరిస్తితి లేదు. తెప్పొత్సవం నిర్వహించాలంటే తప్పని సరిగా పది రోజులపాటు మున్సిపల్ రిజర్వాయర్ నుంచి నీటిని పంపింగ్ చేయక తప్పటం లేదు. అయితే కమిషనర్ తాము నీళ్ళు వదలిపెట్టడం లేదని చెప్ప లేదని తమకు చెల్లించాల్సిన బకాయిలను చెల్లించమంటున్నామని పాలకులకు స్పష్టం చేసినట్లు సమాచారం. దాంతో పాలకులు తాము పంచాయతీ చేసి మున్సిపాలిటికి రావాల్సిన సొమ్ములు చెల్లిస్తామని కమిషనర్‌కు భరోసా ఇచ్చారు. అయితే వారి వాగ్దానం ఎంత వరకు అమలు జరుగుతుందో వేచి చూడాలి.

## గిరిజనుల సంక్షేమానికి- హక్కుల పరిరక్షణకు ప్రాధాన్యం

### రాష్ట్ర ఎస్టీకమిషన్ చైర్మన్ డాక్టర్ డివిజి శంకరరావు



**విజయనగరం ఆగస్టు1ప్రభాతవార్త:** రాష్ట్రంలోని గిరిజనుల సంక్షేమానికి, హక్కుల పరిరక్షణకు ప్రాధాన్యం కల్పికల్పిస్తూ తన కర్తవ్యాన్ని,బాధ్యతలను నిర్వర్తిస్తానని రాజ్యాంగాస్ఫూర్తిని కాపాడుతూ వారిలో చైతన్యం నింపుతానని రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్‌డాక్టర్ డివిజి శంకరరావు అన్నారు. దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని గిరిజన ప్రజల నాగరికతకు, అభివృద్ధికి కృషి చేస్తూ మరింత చేరువ చేస్తానన్నారు.రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్‌గా బాధ్యతలు తీసుకొన్న తొలి సారిగా విలేకర్ల సమావేశంలో మాట్లాడారు.గిరిజన ప్రజలు దీర్ఘకాలిక సమస్యలు హక్కులు,చట్టాలపై అమలుపై వారిలో చైతన్యం కల్పిస్తామని అన్నారు. కమిషన్ తరుపున రాష్ట్రంలో అన్ని గిరిజన ప్రాంతాలలో విస్తృతంగా పర్యటిస్తానన్నారు. రాష్ట్రప్రభుత్వం గిరిజన సంక్షేమానికి ఇప్పటికే అనేక పథకాలు అమలు చేస్తుందని అన్నారు.ప్రభుత్వ పాలసీవిధానాలు రూపకల్పనలో భాగస్వా అవుతూ, నిష్పక్ష పాతంగా సేవలు అందిస్థానని అన్నారు. ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తు గిరిజన సమస్యలుపై ప్రభుత్వానికి నివేదిస్తాన్నారు.పరిష్కారంకు కృషి చేస్తా మన్నారు. చట్టాల ఉల్లంగన జరగకుండా చూస్తానని అన్నారు.

## ఏసిబికి చిక్కిన మున్సిపల్ ఆర్‌ఐ

### రూ.20వేలతో ఫిర్యాదు ఇంటి వద్ద చిక్కిన ఉద్యోగి



**శ్రీకాకుళం, ఆగస్టు 1 ప్రభాతవార్త:** నగరపాలక సంస్థ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ ఐతం గౌరీశంకర్‌ను రూ.20వేలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. ఏసీబీ డీఎస్పీ మూర్తి కథనం మేరకు బలగ హడ్కో కాలనీలోని భరత్ నగర్‌కు చెందిన తమ్మినేని పురుషోత్తమ రావు తన భార్య పేరుతో ఉన్న 293 చద రపు అడుగుల ఖాళీ స్థలంలో ఇల్లు నిర్మాణానికి నిర్ణయించారు. ఇందుకు ప్లాన్ రావాలంటే ముందుగా ఖాళీ స్థలానికి వేకెంట్ ల్యాండ్ టాక్స్ చెల్లించాల్సి ఉం డడంతో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ గౌరీశంకర్‌ను 15 రోజులు క్రితం కలిసి దరఖాస్తు చేసు కున్నారు. దరఖాస్తును పరిశీలించిన గౌరీశంకర్ మొదట రూ.30వేలు డిమాండ్ చేశారు.లంచం ఇవ్వకుండా ఫైల్ క్లియరెన్స్ చేయడం కుదరదని చెప్పడంతో పురుషోత్తమరావు రూ.20వేలు ఇవ్వడానికి అంగీకరించి ఏసీబి అధికారులకు సమా చారం చేరవేశారు. పురుషోత్తమరావు ఇటీవల కంటికి శస్త్రచికిత్స చేయించు కోవడంతో వివిఎల్‌టీ క్లియరెన్స్ కోసం రూ.20వేలు సిద్ధం చేసి హడ్కో కాలనీలో ఉన్న నివాసానికి రావాలని ఆర్‌ఐ గౌరీశంకర్‌కు సమాచారం పంపించారు. పురు షోత్తమరావు నుంచి గౌరీశంకర్ లంచం తీసుకుంటుండగా అప్పటికే అక్కడ మాటు వేసిన ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. అనంతరం ఆయన నివా సంలోను, కార్పొరేషన్ కార్యాలయంలోను సోదాలు నిర్వహించారు. ఈ దాడిలో సీఐలు హరి, భాస్కరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

## కుమారస్వామి దర్శనానికి బారులు తీరిన భక్తులు

### అభిషేకాలతో పునీతం

**శ్రీకాళహస్తి,ఆగస్టు 1 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలోని సుబ్రమణ్యం స్వామి ఆలయాలు భక్తులతో కిట కిట లాడాయి. అలాగే అభిషేకాలు ప్రత్యేక అలంకారాలతో పునీతమయ్యాయి.మంగళవారం సుబ్రమణ్యం స్వామికి విశే షంగా పూజలు నిర్వహిస్తారు. అరిషడ్ వర్గాలకు ప్రతీకగా ఇక్కడ సుబ్రమణ్యం స్వామి ఆరుముఖాలుగా వెలసి భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన చెంగల్వరాయస్వామి వల్లి,దేవసేనలతో కలసి ఉన్న విగ్రహం ఉంది.అలాగే రంగుల గోపురం పక్కన ఉన్న ఆలయంలో వెలసిన స్వామి కూడా ఆరుముఖాలతో వెలసి దర్శనమిస్తున్నారు. తేరువీధిలో వెలసిన స్వామి కూడా షణ్ముఖుడుగా దర్శనమిస్తూ భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తూ భక్తుల సేవలందుకుంటున్నారు.విశేష అభిషేకాలు, అలంకారాలతో అలరారుతున్నారు.నిత్యం అభిషేకాలతో కుమారస్వామి ఆలయాలు పునీతమౌతున్నాయి. ఇక శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా ఉన్న విజ్ఞాన గిరిపై వెలసిన కుమారస్వామి కొండపైకి కూడా భక్తులు విశేషంగా హాజరౌ తున్నారు. ముఖ్యంగా మంగళవారం సుబ్రమణ్యం స్వామికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహిస్తున్నారు. ఎక్కడికక్కడ భక్తులు హాజరై తమ మొక్కులను తీర్చుకుం టున్నారు.ఇందులో ప్రధానంగా తేరువీధిలో వెలసిన షణ్ముఖునికి పట్టణంలోని ప్రజలు మంగళవారం,అడికృత్తిక,కృత్తిక రోజుల్లో వందలాది పాలు, పెరుగు,పన్నీరు ఇతర సుగంధ ద్రవ్యాలతో పూజలు నిర్వహిస్తున్నారు.

**చెంగల్వరాయునిగా . .** శ్రీకాళహస్తీశ్వరాలయంలో అడుగుపెడితే ఆధ్యాత్మిక చింతనతోపాటు ఎనలేని అనుభూతి కల్గుతుంది.ముక్కోటి దేవతలను దర్శించుకునే అవకాశం లభిస్తుంది.ఈ ఆలయం అప్రదక్షిణ క్షేత్రంగా ప్రసిద్ధి చెందింది.కాబట్టి పూర్వ కాలం నుంచి ఆలయంలోనికి బిక్షాలగాలిగోపురం నుంచి ప్రవేశించే వారు. నాలుగు గోపురాలు దారులున్నా బిక్షాలగాలిగోపురం నుంచి ప్రవేశించే వారు.ఆలయంలోపల అప్రదక్షిణంగా దర్శనం చేసుకుంటున్నారు.ఆలయంలోని కంచుగడప వద్ద నుంచి ప్రవేశిస్తే మొదట ఆకాశ వినాయకుని దర్శించుకుంటారు.తరువాత చెంగల్వరాయ స్వామిని దర్శించుకుంటారు.ఇక్కడ చెంగల్వరాయస్వామి వల్లిదేవసేన సమేతుడై నిలువెత్తు విగ్రహంగా వెలసి భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్నారు.ఇక్కడ ఆడికృత్తిక సందర్భంగా ఉత్సవాలు జరపటం ఆనవాయితి. ఈ నెల 4న ఇక్కడ బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ జరుగుతుంది. అలాగే ధ్వజారోహణం నిర్వహిస్తారు. ఇందుకు ఏర్పాట్లును పర్యవేక్షిస్తున్నారు.

**తేరువీధిలోని షణ్ముఖునికి ప్రత్యేకాభిషేకాలు:** తేరువీధిలో ఆలయప్రధానార్చ కులు స్వర్గీయ బాబు గురుకుల్స్‌కు చెందిన ఆలయం షణ్ముఖ స్వామి ఆలయం. ఇక్కడ సుబ్రమణ్యం స్వామి ఆరుముఖాలతో వెలసి దర్శనమిస్తున్నారు.ఈ ఆలయం పట్టణ నడిబొడ్డులో ఉండటంతో ఇక్కడకు పట్టణ నలు మూలల నుంచి భక్తులు తండోపతండాలుగా కదలి వస్తున్నారు. భక్తులు ప్రతి ఒక్కరు పాలను, పెరుగును అందిస్తున్నారు. వాటితో అభిషేకాలు నిర్వహిస్తున్నారు.

CSB Bank

**PUBLIC NOTICE ON AUCTION OF PLEDGED GOLD ORNAMENTS**

The borrower/s in specific and interested bidders, in general, are hereby informed that on account of non-repayment of the Bank's dues by the borrowers as under despite the payment notice and recall/auction notice issued by the Bank, the gold ornaments pledged with the bank as security by the respective borrowers for the loans availed by them will be sold in public auction on "as is where is" and "non-recourse" basis through e-auction portal http://csbgold.auctiontiger.net on 10th August 2023 at 11 AM. The auction may be adjourned to any other later date at the discretion of the bank upon publication of the same in the Bank's notice board. The borrowers are hereby further informed that the gold ornaments will be disposed of by private sale if the public auction is not successful and if there is a further balance to be recovered thereafter, legal action will be initiated against the borrower/s for recovery of the balance amounts due to the bank.

| S.No. | Branch Name | Account Name | Client ID | No. of Acc. | Bal. Outstanding as on 01-08-2023 | Weight (grams) |
|---|---|---|---|---|---|---|
| 1 | RAJAM | ABOTHULA SIVA PRASAD | 4361745 | 1 | 219894.4 | 50.88 |
| 2 | RAJAM | ALLADA PRABHU KUMAR | 7422197 | 1 | 556729.03 | 128.32 |
| 3 | RAJAM | AMARAPU CHANDINI | 7519422 | 1 | 417207.88 | 105.6 |
| 4 | RAJAM | AMARAPU KRISHNA MURTHY | 4456778 | 1 | 59635.17 | 13.51 |
| 5 | RAJAM | BANTUPALLI ADINARAYANA | 4431032 | 1 | 109922.95 | 25 |
| 6 | RAJAM | BENDU SRINU | 4373779 | 1 | 378645.06 | 86.41 |
| 7 | RAJAM | BHARATH KUMAR CHOWDARI | 4490844 | 1 | 172509.09 | 43.8 |
| 8 | RAJAM | CHALLA SRINU | 4313220 | 1 | 40060.08 | 9.36 |
| 9 | RAJAM | CHEVURI GOWTAMI | 4342638 | 2 | 561154.98 | 128.5 |
| 10 | RAJAM | CHEVURI VENKATA GIRIBABU | 4312618 | 1 | 422581.74 | 96.6 |
| 11 | RAJAM | CHEVVURI MURLIKRISHNA | 4342758 | 2 | 563550.85 | 128.69 |
| 12 | RAJAM | CHILAKALAPALLI NEELAYYA | 4305575 | 1 | 43427.1 | 10.84 |
| 13 | RAJAM | CHINNI RAMBABU | 4498182 | 1 | 47912.24 | 11.3 |
| 14 | RAJAM | CHOURU MOHANA RAO | 7416759 | 1 | 557326.29 | 126.25 |
| 15 | RAJAM | DANNANA LAXMANA RAO | 4329652 | 1 | 79933.12 | 18.21 |
| 16 | RAJAM | GARA SATEESH | 4524447 | 1 | 211552.77 | 50 |
| 17 | RAJAM | GEDALA GANAPATHI NAIDU | 4493797 | 2 | 166567.27 | 38.98 |
| 18 | RAJAM | JAMMANA MANGA | 7544595 | 1 | 180669.92 | 41.64 |
| 19 | RAJAM | KADARI SRINIVASARAO | 7495850 | 1 | 304644.67 | 68.8 |
| 20 | RAJAM | KALAMATI SAMBHAMURTHY | 4367427 | 1 | 80999.14 | 19.39 |
| 21 | RAJAM | Konna Ramachandrarao | 4427194 | 1 | 148085.7 | 34.33 |
| 22 | RAJAM | KONNA RAMARAO | 4391313 | 1 | 188584.6 | 43.58 |
| 23 | RAJAM | KORADA KOTESWARA RAO | 4517553 | 1 | 179610.51 | 41.5 |
| 24 | RAJAM | LOCHARLA GAVARAYYA | 7569657 | 1 | 556737.09 | 124.68 |
| 25 | RAJAM | MAMIDIPAKA GOVINDARAO | 4506845 | 1 | 53283.71 | 12.28 |
| 26 | RAJAM | PADALA SRIKANTH | 4370086 | 1 | 23133.68 | 6.03 |
| 27 | RAJAM | PEDDI CHAITANYA | 4312621 | 2 | 406072.64 | 94.1 |
| 28 | RAJAM | RAYAPUREDDY RAMESH | 7425343 | 1 | 557326.29 | 126.7 |
| 29 | RAJAM | ROUTHU DURGA PRASAD | 4489088 | 1 | 88380.03 | 20.68 |
| 30 | RAJAM | SAMATAM VENKANNA | 4371378 | 1 | 57071.42 | 14.57 |
| 31 | RAJAM | SASAPU ESWARARAO | 4387552 | 1 | 84049.42 | 21.2 |
| 32 | RAJAM | SASAPU VENKATARAMANA | 7329094 | 1 | 227447.33 | 52.49 |
| 33 | RAJAM | SHEIK ANEEF | 4388770 | 1 | 179122.22 | 40.26 |
| 34 | RAJAM | UNGATI RAMANA | 7346598 | 1 | 154687.8 | 35.29 |
| 35 | RAJAM | VUPPALAPATI VENKATA SRINIVASA RAO | 4436619 | 1 | 71282.15 | 16.8 |
| 36 | RAJAM | YAKALA SHANKARARAO | 4496093 | 2 | 111981.66 | 25.73 |
| 37 | SRIKAKULAM | BASA DURGARAO | 4528758 | 1 | 93637.66 | 23.87 |
| 38 | SRIKAKULAM | GADADHAR TUMMIDI | 7366129 | 1 | 17197.77 | 4.09 |
| 39 | SRIKAKULAM | GADILI SINDHUJA | 4523816 | 1 | 112170.24 | 30 |
| 40 | SRIKAKULAM | GURUVU MURALIMOHAN | 4417404 | 1 | 122888.89 | 38 |
| 41 | SRIKAKULAM | KIRAN KUMAR VALLA | 7413818 | 1 | 435508.07 | 102.6 |
| 42 | SRIKAKULAM | KURITI APPLANAIDU | 4521723 | 1 | 80666.28 | 20.3 |
| 43 | SRIKAKULAM | LOLUGU VENKATESH | 4388190 | 1 | 542076.53 | 134.7 |
| 44 | SRIKAKULAM | MOYILI DHANALAXMI | 7541853 | 3 | 535132.75 | 133.6 |
| 45 | SRIKAKULAM | MUDDADA HEMALATHA | 7579922 | 1 | 546949.46 | 132.2 |
| 46 | SRIKAKULAM | MUDDADA YUGANDHAR | 4521799 | 1 | 49154.17 | 11.4 |
| 47 | SRIKAKULAM | MULA SANTOSH KUMAR | 7596148 | 1 | 507466.96 | 123.23 |
| 48 | SRIKAKULAM | MURAKALA NATARAJU | 4516967 | 1 | 153856.64 | 44.75 |
| 49 | SRIKAKULAM | NAKKA KALPANA | 4497481 | 1 | 15935.55 | 4.4 |
| 50 | SRIKAKULAM | NANDURI VEERA BHADRARAO | 4505982 | 1 | 5824.57 | 1.58 |
| 51 | SRIKAKULAM | NARIVI RAMESH | 4403414 | 1 | 11155.31 | 3.1 |
| 52 | SRIKAKULAM | PAPPALA VENKATESH | 4519158 | 1 | 56196.57 | 15.98 |
| 53 | SRIKAKULAM | RAVADA KEERTHIKA | 7382196 | 1 | 241759.07 | 59.8 |
| 54 | SRIKAKULAM | RAVADA SUNEETHA | 4529688 | 1 | 169846.82 | 41 |
| 55 | SRIKAKULAM | SADHU MOHANA RAO | 4409491 | 1 | 434750.97 | 105.4 |
| 56 | SRIKAKULAM | TANGI BHASKARA RAO | 4390660 | 1 | 82386.65 | 19 |
| 57 | SRIKAKULAM | VALLI PRASAD | 7582378 | 1 | 553472.71 | 131.96 |
| 58 | SRIKAKULAM | VATAPALLI AMMALA | 4505346 | 1 | 208451.12 | 49.3 |
| 59 | SRIKAKULAM | VUTAPALLI LAKSHMANARAO | 4392839 | 1 | 144380.59 | 37.2 |
| 60 | AMADAVALSALA | GARA SRINIVASA RAO | 4501161 | 1 | 145986.61 | 33.5 |
| 61 | AMADAVALSALA | KURITI SREENU | 4501148 | 1 | 84240.35 | 21 |
| 62 | VIZIANAGARAM | BATTULA SURESH | 4507757 | 2 | 159393.86 | 41 |
| 63 | VIZIANAGARAM | BIJAYA KUMAR MEHATHA | 4374477 | 1 | 55777.1 | 15 |
| 64 | VIZIANAGARAM | BOBBADI PYDIRAJU | 7404971 | 1 | 65807.45 | 17.3 |
| 65 | VIZIANAGARAM | BORA SIVAPRASAD | 4520203 | 1 | 67347.48 | 16 |
| 66 | VIZIANAGARAM | CHELLURI PRASADU | 4474090 | 1 | 267471.41 | 63.4 |
| 67 | VIZIANAGARAM | DUMPA PURNACHANDRARAO | 4468027 | 1 | 229856.39 | 60.8 |
| 68 | VIZIANAGARAM | GEDDAM ESWARARAO | 4487996 | 1 | 226231.75 | 60.7 |
| 69 | VIZIANAGARAM | GUTTIMUKKALA MURALI | 7555470 | 2 | 165979.01 | 39.8 |
| 70 | VIZIANAGARAM | ITIKA VAMSI KRISHNA | 7588452 | 1 | 233688.09 | 56 |
| 71 | VIZIANAGARAM | KAMESWARA SANYASI RAO M | 4466413 | 1 | 121219.01 | 28.5 |
| 72 | VIZIANAGARAM | KANDI GOWRI | 4363791 | 1 | 33922.73 | 8.9 |
| 73 | VIZIANAGARAM | KAPU BHUVANAMRUTHA | 4474402 | 2 | 171615.7 | 44.4 |
| 74 | VIZIANAGARAM | KUSUMANCHI SURESH | 7521958 | 1 | 260174.84 | 70.1 |
| 75 | VIZIANAGARAM | MADDILA GOWRI | 7392981 | 1 | 42640.56 | 10.9 |
| 76 | VIZIANAGARAM | MAHAMOODA BEGUM | 7409623 | 2 | 1093589.62 | 253.8 |
| 77 | VIZIANAGARAM | MAHANTHI GANAPATHI | 4468044 | 1 | 162483.03 | 41.2 |
| 78 | VIZIANAGARAM | MAHANTHI RAMAKRISHNA | 4468063 | 1 | 191225.8 | 49.1 |
| 79 | VIZIANAGARAM | MAHANTHI SRINU | 4523207 | 1 | 78961.28 | 20.2 |
| 80 | VIZIANAGARAM | MANDALA NAGAMANI | 4377558 | 1 | 35993.9 | 9.6 |
| 81 | VIZIANAGARAM | MOHAMMAD NAZEEM | 7398216 | 2 | 368553.66 | 91.2 |
| 82 | VIZIANAGARAM | MOHAMMED NAYEEM | 3848682 | 2 | 286487.72 | 69.7 |
| 83 | VIZIANAGARAM | PABBI REDDI GOWRI | 7398794 | 2 | 300433.75 | 82.8 |
| 84 | VIZIANAGARAM | PATAN KHADAR | 4460397 | 1 | 41196.95 | 21.1 |
| 85 | VIZIANAGARAM | POTNURU MADHAVI | 7460662 | 1 | 97515.03 | 27.4 |
| 86 | VIZIANAGARAM | REDDI BANGARAMMA | 4428489 | 1 | 56341.98 | 16.9 |
| 87 | VIZIANAGARAM | SRINADU SURESH KUMAR | 4375228 | 3 | 151471.66 | 37.6 |
| 88 | VIZIANAGARAM | VELLA SATYANARAYANA | 4421841 | 1 | 86358.73 | 19.9 |
| 89 | VIZIANAGARAM | VIJAYA SAILADA | 4388973 | 1 | 68431.23 | 23.9 |
| 90 | VIZIANAGARAM | YALAGADA PAIDIRAJU | 4527592 | 1 | 19728.53 | 5.6 |
| 91 | VIZIANAGARAM | YASHWANTH MANIKANTA ITLA | 4502430 | 1 | 109198.62 | 28.3 |
| 92 | VIZIANAGARAM | YELLANKI PAVAN KALYAN | 4417176 | 1 | 45938.76 | 11.5 |

For more details/account wise information borrowers/interested bidders may contact respective branches and for participating in the auction, please visit/login to the e-auction portal http://csbgold.auctiontiger.net

Authorised Officer
CSB Bank

SRIKAKULAM | 2nd August 2023

## రాష్ట్రాన్ని దిగజార్చేలా పాలక, ప్రతిపక్షపార్టీల తీరు

### ఎపి కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ గౌతమ్

**అంబాజీపేట,ఆగస్టు 1,ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ ఆత్మ గౌరవాన్ని దిగజార్చేలా పాలక,ప్రతిపక్షాల (వైసీపీ,టీడీపీ, జనసేన) తీరు కనిపిస్తుందని ఏపీ కాంగ్రెస్ వర్కిగ్ కమిటీ ప్రెసిడెంట్ జంగా గౌతమ్ ఎద్దేవా చేసారు.డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా అంబాజీపేటలో ఏపీసీసీ మెం బర్ ములపర్తి మోహన్‌రావు స్వగృహం వద్ద విలేకరుల సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు.ఈ సందర్భంగా గౌతమ్ మాట్లాడుతూ కేంద్రం లోని ఎన్డీయే ప్రభు త్వం అడగకుండానే మాపార్టీ మద్దతు మీకే ఉంటుందని ఎవరికివారే పోటీపడడాన్ని చూస్తుంటే రాష్ట్రంలోని ఈ మూడు పార్టీలు కేంద్ర ప్రభుత్వానికి ఊడిగం చేస్తున్నా యానిపిస్తుందని విమర్శించారు.బీజేపీ అధికారంలో ఉన్న మణిపూర్ రాష్ట్రంలో మహిళలు, బాలికలు, క్రైస్తవులపై జరుగుతున్న దాడులను ప్రపంచ దేశాలు ముక్త కంఠంతో ఖండిస్తుంటే రాష్ట్రంలోని ఈ మూడు పార్టీలు కనీసం స్పందించక పోవడం దారుణమన్నారు. రాష్ట్రంలోని అధికార వైసీపీ కేంద్ర ప్రభుత్వానికి, బీజేపీ పెద్దలకు దాసోహమ య్యిందని,రాష్ట్ర విభజన హామీలు, హక్కులను సాధించడంలో పూర్తిగా విఫలమైందన్నారు. ఢిల్లీలోని బీజేపీ పెద్దలు స్నేహ హస్తం అందించేందుకు ఎప్పుడు పిలుస్తారాని టీడీపీ జాతీయ అద్యక్షుడు నారా చంద్ర బాబు నాయుడు ఎదురుచూస్తున్నారని, ప్రశ్నించడం కోసమే పార్టీ పెట్టానన్న జనసేనాని పవన్ కళ్యాణ్ ఏమయ్యారని గౌతమ్ ప్రశ్నించారు. ఎన్డీయే కూటమి సమావేశానికి హాజరైన పవన్ కళ్యాణ్ ప్రధానమంత్రి మోడీని పొగుడు తున్నారని ఆక్షేపించారు. మణిపూర్‌లో కుకీ తెగల ప్రజలు, చర్చిలపై జరిగిన విధ్వంసకర దాడులను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని,పార్లమెంట్‌లో భారత ప్రధాని మాట్లాడాలని ఇండియా కూటమి డిమాండ్ చేసిందన్నారు. రెండు రోజుల క్రితం ఇండియా కూటమికి చెందిన 20 మంది పార్లమెంటు సభ్యులు మణిపూర్‌లో పర్యటించి, అక్కడ వాస్తవ పరిస్థితులను తెలుసుకుని వచ్చారని గౌతమ్ తెలిపారు.ప్రధాని నరేంద్రమోదీ మణిపూర్ ఘటనపై స్పందించకపోవడంతో కేంద్రప్రభుత్వంపై ఇండియా కూటమి అవిశ్వాస తీర్మానం పెట్టిందన్నారు. మణిపూర్ ఘటనపై స్పందించకపోగా కేంద్రప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానం ఎందుకని వైసీపీ నాయకులు ప్రశ్నిస్తు న్నారంటే ఆ పార్టీ నాయకులు బీజేపీకి ఎంతగా లొంగిపో యారో అర్థమవుతుందన్నారు. ఐక్యరాజ్య సమితి, అంత ర్జాతీయ వేదికలు,పలు దేశాలు మణిపూర్ ఘటనను ఖండించాయని గౌతమ్ తెలిపారు.దేశానికి సమాధానం చెప్పలేని స్థితిలో ప్రధానమంత్రి ఉన్నారన్నారు. మణిపూర్ ఘటనను చాలా తీవ్రంగా పరిగణించిన సుప్రీంకోర్టు సిట్‌ను ఏర్పాటు చేసిందన్నారు. బీజేపీ నినాదం డబుల్ ఇంజన్ సర్కార్ విఫలమైందన్నారు. మణిపూర్‌లో మే 4న మహిళలను నగ్నంగా ఊరేగిస్తే 14 వరకు కేసు కూడా నమోదు కాలేదన్నారు. ఈ సమావేశంలో పార్టీ మండలశాఖ అద్యక్షులు నెల్లి వెంకటరమణ, మాచవరపు శివన్నారాయణ, ఎండీ.ఆరీఫ్.ఆదుర్తి నారా యణమూర్తి, పుచ్చకాయల సాయి,దీపాటి శివప్రసాద్, ముత్తాబత్తుల శ్యామలరావు తదితరులు ఉన్నారు.

వార్త


అవినీతి అనేది ఊబి వంటిది, అంటుకుంటే వదలదు.

-ఛార్లెస్ కాలెబ్ కాల్టన్

# ధరల మంటలు!

'పదాల కన్నా గొప్పది వాక్‌శక్తి, వాక్‌శక్తి కన్నా గొప్పది మనసు, మనసుకన్నా గొప్పది సంకల్పం'. మన పాలకుల్లో ఆ సంకల్ప లోపం కారణంగానే ప్రజలకు ఇక్కట్ల మీద ఇక్కట్లు వచ్చిపడుతున్నాయేమోననిపిస్తున్నది. వరదలు, కరవులు, ఒకదానిమీద ఒకటి వచ్చిపడుతున్నాయి. ఈ సమస్యల మాట ఎలా ఉన్నా వీటిని అదునుగా తీసుకొని రోజురోజుకు పెరిగిపోతూ ప్రజాజీవితాలను నరకప్రాయంగా మారుస్తున్న నిత్యావసర వస్తువుల ధరలు ప్రజలను అతలాకుతలం చేస్తున్నాయి. ప్రజాజీవితాలను నరకప్రాయంగా మారుస్తున్న ఈ నిత్యావసర వస్తువుల ధరలను అదుపు చేసే ఆలోచనకానీ, ప్రయత్నం కానీ త్రికరణశుద్ధిగా జరగడం లేదేమోననిపిస్తున్నది. ధరల నియంత్రణకు సమీక్షలు, సమావేశాలకు కొరతలేదు. పెరుగుతున్న ధరలపై ఉక్కుపాదం మోపుతాం, అవసరమైతే ఎస్మా చట్టాన్ని ప్రయోగిస్తామంటూ హెచ్చరికలు జారీ చేస్తున్నారు. కానీ అవి ఏమీ పట్టించుకునే పరిస్థితుల్లో దళారులు లేరు. ఏపార్టీ అధికారంలో ఉన్నా ధరలు పెరగడం, వాటిని నియంత్రిస్తామని చెప్పడం అక్రమ నిల్వలు చేసేవారిపై చర్యలు తీసుకొని జైళ్లకు పంపుతామని బెదిరించడం రివాజుగా మారిపోయింది. ఈ విషయంలో గతంలో ఎప్పుడూ చర్యలు తీసుకోలేదని చెప్పడం లేదు. రకరకాల చట్టాలు తెచ్చారు. బ్లాక్‌మార్కెటీరియన్లను జైళ్లకు పంపారు. ప్రభుత్వమన్నా, అందులో పనిచేసే అధికారులన్నా గడగడలాడిన సందర్భాలు లేకపోలేదు. కానీ రానురాను తగ్గిపోతున్నాయి. అధికారులను వారివారి విధులను స్వేచ్ఛగా చేయనివ్వడం లేదేమోననిపిస్తున్నది. అన్నింటిలోనూ మితిమీరిన రాజకీయజోక్యం, తమ సిఫారసులకు రాజకీయ ఒత్తిడిలకులొంగని సమర్థులైన అధికారులను బదలీ వేటుతో శంకరగిరిమాన్యాలు పట్టించడం ఏనాటి నుంచో ఆరంభమయింది. అందుకే అప్పటి భయభక్తులు ఇప్పుడు లేవు. అధికారుల్లో కూడా అంకితభావం తగ్గిందనే చెప్పొచ్చు. బిల్లు, బెల్లు అనే తీరులోనే వ్యవహరించే వారు ఎక్కువైపోయారు. దీనికితోడు రాజకీయాల్లో కీలక పాత్ర వహిస్తున్న కొందరు పెద్దలు మరికొందరు అక్రమ వ్యాపారులతో మమేకమవుతున్నారన్నా ఆరోపణలు కూడా ఉన్నాయి. కొన్ని ప్రాంతాల్లో నాయకులే వారి కుటుంబ సభ్యుల పేరుతో స్వయంగా వ్యాపారాలు చేస్తున్నవారు ఉన్నారు. ఇదేమీ కొత్త విషయం కాదు. ఇప్పటికిప్పుడు ప్రారంభమైనది కాదు. కానీ ఈ సంప్రదాయం రానురాను పెరిగిపోతుండడం ఆందోళన కలిగించే అంశం. రాజకీయమే వ్యాపకంగా జీవనం సాగించేవారి సంఖ్య దాదాపు తగ్గిపోయిందనే చెప్పొచ్చు. డబ్బు సంపాదనే ధ్యేయంగా మారుతున్నది. ఎన్నికలు కూడా అలారూపాంతరం చెందుతున్నాయి. ఇందులో ప్రజల బాధ్యత కూడా కొంతవరకు ఉందని చెప్పకతప్పదు. కొందరు బడావ్యాపారులతో మరికొందరు రాజకీయ నాయకులు అవినాభావ సంబంధాలు ఏర్పర్చుకుంటున్నారు. చివరకు ఈభారమంతా ప్రజలు భరించకతప్పడం లేదు. దీంతో ఎన్నికేకలుపెట్టినా, మరెన్ని హెచ్చరికలు చేసినా తమను ఏమీ చేయలేవనే ధీమా అక్రమవ్యాపారుల్లో పెరిగిపోయింది. ధరలు పెరగడానికి ముఖ్యకారణాల్లో ఇదొకటి. ఇక ద్రవ్యోల్బణంతో పాటు మార్కెట్ మాయాజాలం కూడా ఉందనేది నిర్వివాదం. ప్రస్తుతం ఉప్పు, పప్పు, కారం, నూనెలు, ఒకటేమిటి అన్నింటి ధరలు పెరిగిపోయాయి. మూడు నెలల క్రితం ఉన్న ధరలు ఇప్పుడు ఒక్కసారిగా అమాంతంగా పెరిగాయి. పప్పుదినుసులే కాదు అన్నిరకాల వస్తువుల ధరలను అందుకోలేకపోతున్నారు. నియంత్రణ కమిటీలు పెట్టినా సమీక్షలతో కాలం గడుపుతున్నారు. పప్పుదినుసుల సాగు వివిధ కారణాలతో తగ్గిపోతున్నమాట వాస్తవమేకావొచ్చు. కానీ ముందుగా పంటల దిగుబడులను అంచనా వేసి కొరతను అధిగమించేందుకు తీసుకోవాల్సిన చర్యలు తీసుకోవడంలేదు. కొందరు దళారులు దీన్ని సొమ్ము చేసుకునేందుకు పావులు కదుపుతున్నారు. ఇక కూరగాయల ధరలు అందుకోలేనంతగా పెరిగిపోయాయి. బహుశా భారతదేశ చరిత్రలోనే ఎప్పుడూలేని విధంగా టమోట కిలో రూ.200 దాటిపోయింది. ఏ కూరగాయలు కూడా ఎనభైరూపాయలకు తక్కువ లేవు. టమోట ధరలను నియంత్రించేందుకు అటుకేంద్రం, ఇటురాష్ట్ర ప్రభుత్వాలు కొంత ప్రయత్నంచేసినా ఆశించిన ఫలితం రావడం లేదు. కిలో ఎనభై, వంద రూపాయలు ఉండేలా చర్యలు చేపట్టారు. ఒకటి, రెండు రోజులున్నాయి. మళ్లీ రూ.200 దాటిపోయింది. టమోట ధర మార్కెట్లో ఇంత పెరుగుతున్నా రైతులకు కిలో యాభై, అరవై రూపాయలకు మించి రావడం లేదు. రైతులు నేరుగా తమ ఉత్పత్తులను వినియోగదారులకు అమ్ముకునేందుకు ప్రత్యేకంగా ప్రవేశపెట్టినరైతు బజారులు దళారు లపరమైపోయాయి. దళారులే తమ పేర్లపై నాలుగైదు గుంటల భూమి ఉన్నట్లు రికార్డులు తయారుచేసి రైతుల అవతారం ఎత్తి రైతుబజార్లను ఆక్రమించారు. ఇదంతా అధికారులకు తెలిసినా ఏమీ చేయలేని నిస్సహాయస్థితి. రైతులకోసం మార్కెట్‌యార్డుల్లో కట్టిన గోదాములు కొందరు దళారులకుకల్పతరువుగా మారాయి. రైతుల పేరుమీదనే ఆ గోదాముల్లో రైతుల సరుకులను నిల్వచేసి బ్యాంకునుండి రుణాలు తీసుకొనిధరలు పెంచుకున్న తర్వాత అమ్ముకుంటున్న సంఘటనలు కోకొల్లలు. ఉన్న డబ్బును ఎలా ఖర్చుపెట్టాలో తోచని నల్ల ధనస్వాములకు ఏవస్తువు ధరఎంత పెరిగినా చీకూ చింత ఉండకపోవచ్చు. కానీ కూలీనాలి చేసుకునేవారు, రెక్కాడితే డొక్కాడని వారు, నెలజీతం మీదనే ఆధారపడి జీవనం సాగించే మధ్యతరగతి, పరిమితి ఆదాయ వర్గాలదే సమస్యంతా. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్రపాలకులు ధరలవిషయంలో నిర్దిష్టమైన చర్యలుతీసుకోవాల్సిన అవసరం ఉంది.

శాస్త్ర పండితుడైనప్పటికి లోకజ్ఞానం లేకుంటే మూర్ఖునితో సమానమే.



చాణక్యుడు

భోగాలు పెరిగితే నరుడు రోగాలపాలై కన్నీరు కార్చక తప్పదు.



సత్యసాయి బాబా

# ప్రజావాక్కు



## మణిపూర్‌పై సుప్రీం కోర్టు చొరవ

సభ్య సమాజం తలదించుకునే ఘటనతో యావత్ భారతదేశం తలదించుకునేలా చేసినమణిపూర్ ఘటనకు పరిష్కారం దిశగా సుప్రీంకోర్టు అడుగులు వేయడం అభినందనీయం. పార్లమెంటులో ఈ ఘటనపై చర్చజరగాలని ప్రతిపక్షాలు పట్టుబడుతుంటే పాలకపక్షం మౌనం వహిస్తోంది. ఇది ఎంత మాత్రం సరైందికాదు. మణిపూర్ సమస్య ప్రతిష్టంభనతో కొట్టుమిట్టాడుతున్న తరుణంలో సర్వోన్నతన్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తి మణిపూర్ దుర్ఘటనల మీద విచారణకు కమిటీ వేస్తామని ముందుకు రావడం జనులకు ఊరటనిస్తోంది. జరిగిన ఘటనకు బాధ్యులను శిక్షించడం, అటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడడం ప్రభుత్వబాధ్యత. పాలక ప్రతిపక్షాలు పట్టువిడుపులు పక్కన పెట్టిసమస్య పరిష్కారందిశగా అడుగులువేయాలని యావత్ భారతదేశంఆశతో ఎదురుచూస్తోంది.

-చల్లాచంద్రశేఖర్‌రెడ్డి, నెల్లూరుజిల్లా

## అనాథ పిల్లలను బడిబాట పట్టించాలి

పిల్లలను పనికి పంపితే తప్ప కుటుంబం గడవని స్థితిలో దేశంలో లక్షలాదిమంది బాలకార్మికులుగా బతుకులు వెళ్లతీస్తున్నారు. ప్రాథమిక పాఠశాల ఒక కిలోమీటర్ పరిధిలోనే ఉండాలని విద్యాహక్కు చట్టం పేర్కొన్నాగిరిజన, మారుమూల వెనుకబడిన ప్రాంతాల్లో అటువంటి పరిస్థితిలేదు. అలాఉన్న వాటిని కూడాపాఠశాలలు విలీనంపేరుతో ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం పిల్లలకు దూరంచేయడం దారుణం. ప్రస్తుత విద్యాసంవత్సరంలో సుమారుగా ఎనిమిది వందల పాఠశాలలను విలీనం చేయబోతున్నట్లు విద్యాశాఖ ప్రకటించడంబాధాకరం. ఇది పేద విద్యార్థినీ విద్యార్థుల పాలిటశాపంగా మారనున్నది. దళిత, గిరిజన, ఒబిసి, మైనార్టీల్లో డ్రాపౌట్స్ అధికంగా ఉన్నాయి. ఈ డ్రాపౌట్లను అధిగమించాలి.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

## వేతనాలు పెంచాలి

గ్రామీణ ప్రాంతాల్లో పారిశుధ్య కార్మికులుగా సేవలందిస్తున్న సఫాయి కార్మికుల వేతనాలు పెంచాలి. అలాగే వారు పనులు చేసే క్రమంలో విషపురుగులు కరువొచ్చు లేదా ఏదైనా ప్రమాదం జరగవచ్చు. వీటిని దృష్టిలో ఉంచుకొని వారికి జీవిత బీమా అందచేయాలి. వారి కుటుంబాలను ఆదుకోవాలి. పారిశుధ్య పనులు చేయాలంటేనే చాలా మంది వెనుకాడుతారు. ఆ పనిచేవారికి మాత్రం ఎక్కువ మొత్తంలో వేతనాలు చెల్లించాలి. పారిశుధ్య కార్మికులకు అన్ని వసతులు కల్పించాలి.

-ముక్కపల్లిసాగర్, సిద్ధిపేట జిల్లా

## మాటే మంత్రం

కొందరు మాటల మాంత్రికులు తమ మాటలతో ఎదుటివారిపై మంత్రం వేయగలరు. వారి మోసపూరిత మాటలు, కల్లబొల్లి కబుర్లతో ఎదుటివారిని కట్టిపడేస్తారు. పొగడ్తలతో ముంచెత్తుతారు. తాను చెప్పేదే వేదమని నమ్మిస్తారు. వారి చెప్పుడు మాటలు వింటే మనమే మోసపోతాం. అత్యంత శక్తివంతమైన ఆయుధం మోసపూరిత మాట. ఇది అన్ని రంగాలలో కనిపించే విషబీజం. ఈ మోసపూరిత మాటల వలన ఎంతో మంది అమాయకులు బలైపోతున్నారు. నిజాన్నిమాట్లాడే వారిపై నిందలు మోపడం, నిజాన్ని నిర్భయంగామాట్లాడే వారిని కించపరుస్తూ అవమానపరచడం వీరి నైజం. లోకులు కాకులు, వ్యక్తిత్వాన్ని చూడరు. చెప్పుడు మాటల్ని మాత్రం గుడ్డిగా నమ్మేస్తుంటారు. మన ముందు ఒక మాట, మన వెనుక ఒక మాట మాట్లాడే వీరితో భౌతికంగా దూరం పాటించాలి. మాటలు చాలా పదునైనవి కాబట్టి జాగ్రత్తగా ఉండాలి. మోసపూరిత మాటలు చెప్పేవారిపట్ల అప్రమత్తంగా ఉండాలి.

-కాయల నాగేంద్ర, హైదరాబాద్

## విద్యారంగంలో మార్పులు

విద్యాశాఖపై ప్రభుత్వాలు వింత ప్రయోగాలు చేస్తూనే ఉన్నాయి. ఎపిలో జగన్మోహన్‌రెడ్డి ప్రయోగాలు కూడా కొన్ని ఉండడం బాధాకరం. భారతదేశంలో ఏ రాష్ట్రంలో కూడా ప్రాథమిక పాఠశాలలో ప్రజలందరూ కోరుకుంటున్న ఎల్‌కెజి, యూకెజిలతో కూడిన ఇంగ్లీష్ మీడియం ఎలిమెంటరీ పాఠశాలలో ఎందుకు నెలకొల్పడం లేదు. ప్రైవేట్ పాఠశాలలకు ప్రభుత్వ పాఠశాలలకు పాఠ్యాంశాల్లో, పాఠ్యపుస్తకాల్లో వ్యత్యాసం ఎందుకు కనిపిస్తూ ఉంది? విద్యార్థినీ విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలలో వైయుక్తిక బేధాలు ఉంటాయనే విషయం ఎందుకు మరిచిపోతున్నారు. మారుతున్న కాలంతో మనమూ మారాలి. విద్యార్థిని విద్యార్థులు అనునిత్యం స్మార్ట్‌ఫోన్లో ఉపాధ్యాయులతో కాంటాక్ట్ అయ్యేలాంటి చర్యలు చేపట్టాలి.

-వీరగంట భాస్కర్ రావు, బొబ్బిలి

## కులాంతర వివాహాలు

ఈ మధ్యకాలంలో యువత ఎక్కువగా కులాంతర వివాహాలు చేసుకునేందుకు ఆసక్తి చూపుతున్నారు. లింగ నిష్పత్తి కారణం అబ్బాయిల సంఖ్య కంటే అమ్మాయిల సంఖ్య తక్కువగా ఉండటం వలన కులాంతర వివాహాలపై చూపుపడింది. అలాగే ప్రేమలో ఉన్నవారిలో ఎక్కువశాతం కులాంతర వివాహాలే చేసుకోవడం జరుగుతుంది. ఇదికులనిర్మూలనకు దోహదపడుతుంది. కులాంతర వివాహాలను ప్రోత్సహించాలి.

- రంగు శశిగౌడ్, సిద్దిపేట జిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# బియ్యం ఎగుమతులపై నిషేధం పాక్షికమే!

**వాస్తవానికి భారత్ నిషేధం విధించినది బాస్మతీయేతర బియ్యం ఎగుమతులను మాత్రమే. బాస్మతి బియ్యం ఎగుమతులపై ఎటువంటి నిషేధం లేదు. బాస్మతీ బియ్యం ఎగుమతుల విషయంలో ఎటువంటి ఆంక్షలూ లేవని భారత ప్రభుత్వం స్పష్టం చేసినా అమెరికాలోని ఉన్నత విద్యావంతులైన ఎన్నారైల్లో ఈ స్థాయిలో ఆందోళన వ్యక్తమవుతుండటం ఆశ్చర్యం కలిగించే విషయం. అంతర్జాతీయంగా ఏర్పడే ప్రభావాలను పక్కనపెడితే దేశీయంగా రైతులపై ప్రతికూల ప్రభావాలు సంభవిస్తాయని కొందరు నిపుణులు భావిస్తున్నారు. వారి ప్రకారం భారత్ నుంచి విదేశాలకు బియ్యం ఎగుమతి చేసే ప్రైవేట్ వ్యాపారులు రైతుల నుంచి అధిక ధరలకు ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నారు. దీంతో రైతులకు మద్దతు ధర కంటే ఎక్కువ ధర లభిస్తున్నది. అదే ఎగుమతులు నిలిపివేస్తే రైతులకు గిట్టుబాటు ధరలు లభించే అవకాశాలు తగ్గిపోయే ప్రమాదం కూడా పొంచి ఉంటుందని చివరకు నష్టపోయేది రైతేనని అభిప్రాయపడుతున్నారు.**



రుద్రరాజు

ప్రపంచ బియ్యంఎగుమతుల్లో భారత్ వాటా 40శాతానికి పైగా ఉంది. ప్రపంచవ్యాప్తంగా చూస్తే 140 దేశాలకుపైగా మనమే బియ్యాన్ని ఎగుమతి చేస్తున్నాం. మన తర్వాత అత్యధికంగా బియ్యం ఎగుమతి చేస్తున్న థాయ్‌లాండ్, వియత్నాం, పాకిస్థాన్, అమెరికా దేశాలు ఉన్నాయి. మన దేశంనుంచి ఎగుమతి అయ్యే బాస్మతీయేతర బియ్యాన్ని ఎక్కువగా బెనిన్, బంగ్లాదేశ్, అంగోలా, కామెరూన్, జిబౌటి, గినియా, ఐవరీకోస్ట్, కెన్యా నేపాల్ కొనుగోలు చేస్తున్నాయి. ఇరాన్, ఇరాక్, సౌదీ అరేబియా మాత్రం బాస్మతి బియ్యాన్ని ఎక్కువగా కొనుగోలు చేస్తాయి. 2022లో మనదేశం రికార్డుస్థాయిలో 22.2 మిలియన్ టన్నుల బియ్యాన్ని ఎగుమతి చేసింది. ఇది థాయ్‌లాండ్, వియత్నాం, పాకిస్థాన్, అమెరికా దేశాలు ఎగుమతి చేసిన మొత్తం కంటే ఎక్కువ కావడం గమనార్హం. అయితే భారత ప్రభుత్వం తాజాగా బాస్మతీయేతర బియ్యం ఎగుతులు నిషేధిస్తూ ప్రకటన జారీ చేసింది. నైరుతి రుతుపవనాలు ఆలస్యంగా రావడం, దాని అసమాన వ్యాప్తి, అతివృష్టి, అనావృష్టి కారణంగా దేశవ్యాప్తంగా ఖరీఫ్ వరి పంట విస్తీర్ణం తగ్గే ప్రమాదం పొంచి ఉండటం, ముఖ్యంగా దేశంలో వరి అధికంగా పండించే పశ్చిమ బెంగాల్, బీహార్, యూపీతోపాటు పంజాబ్‌లలో కూడా భారీ వర్షాల వలన పంటలు తీవ్రంగా నష్టపోయాయి. దక్షిణాదిలో సకాలంలో వర్షాలు పడక వరి విస్తీర్ణం తగ్గింది. వేరొకపక్క ఎన్‌లినో ప్రభావం వలన ఈ సంవత్సరం వర్షపాతం సాధారణం కన్నా తక్కువగా ఉంటుందని వాతావరణ శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. దీంతో ఇప్పటికే దేశీయంగా బియ్యం ధరలు పెరిగాయి. గత సంవత్సర కాలంలో పరిశీలిస్తే బియ్యం ధరలు 11 శాతం పెరిగాయి. అయితే మూడు శాతం మేర గడిచిన ఒక్క నెలలోనే పెరగడం వలన వినియోగదారుల ధరల సూచీ ఆధారిత ద్రవ్యోల్బణం పెరిగింది. దీనికితోడు అంతర్జాతీయ మార్కెట్లో కూడా బియ్యం ధరలు పెరగడంతో రాబోయే కాలంలో దేశంలో బియ్యం ధరలు మరింత పెరిగి దేశ ఆహార భద్రతకు ముప్పువాటిల్లే ప్రమాదం ఉందని కేంద్ర ఆహార మంత్రిత్వశాఖ గుర్తించింది. ఈ సమయంలో దేశ ఆహార భద్రతను కాపాడటం అనేది ప్రధాన లక్ష్యంగా ప్రజల అవసరాలకు కావాల్సిన నిల్వలు సిద్ధం చేసుకునే దిశగా తాజాగా బాస్మతీయేతర బియ్యం ఎగుమతులపై నిషేధం విధిస్తూ నిర్ణయం తీసుకుంది. అయితే ఎగుమతులు తగ్గించడానికి ఎగుమతి సుంకం పెంపు కూడా ఓ మార్గం. అయితే గత సంవత్సరం ఇదే పంథాలో దేశీయంగా బియ్యం ధరల పెరుగుదలను కట్టడి చేయడానికి బియ్యం ఎగుమతులపై 20 శాతం సుంకాన్ని కూడా కేంద్రం విధించింది. అయినా ఎగుమతులు తగ్గకపోగా గతం కన్నా ఎగుమతులు మరింత పెరిగాయి. ఈ తరుణంలో దేశీయంగా వరిని సాగు చేసే విస్తీర్ణం తగ్గిపోనున్న దృష్ట్యా ఎగుమతులపై నిషేధం ఒక్కటే ప్రత్యామ్నాయ మార్గంగా ప్రభుత్వం భావించి ఎగుమతులపై నిషేధం ప్రకటించింది. దీనివలన దేశంలో బియ్యం లభ్యత పెరిగి ధరలు తగ్గుతాయి. ప్రధానంగా వచ్చే యేడాది సార్వత్రిక




ఎన్నికలు కూడా ఉండటంతో బియ్యం ధరలు పెరిగితే ప్రభుత్వంపై ప్రజల్లో ప్రతికూల ప్రభావం పడుతుందని కూడా భావించి కేంద్రం ఈ నిర్ణయం తీసుకుని ఉండవచ్చు. అయితే ప్రభుత్వం విధించిన ఈ నిషేధంలో ఉప్పుడు బియ్యం, బాస్మతీ బియ్యానికి మాత్రం మినహాయింపు కొనసాగుతుంది. కేవలం పాక్షికంగా మరపట్టిన, పూర్తిగా మరపట్టిన, తెల్లటి బియ్యంపై మాత్రమే ఈ నిషేధం వర్తిస్తుంది. నోటిఫికేషన్‌కు ముందే ఓడల్లోకి బియ్యాన్ని లోడ్ చేసి ఉంటే అలాంటి వాటిని కూడా అనుమతి ఇస్తామని ప్రభుత్వం తెలిపింది. అంతేకాకుండా ఆహార భద్రత కింద కేంద్ర ప్రభుత్వం అనుమతించిన దేశాలకు మాత్రం ఈ బియ్యం ఎగుమతులు యధావిధిగా జరుగుతాయని స్పష్టం చేసింది. ఇవిపోగా మిగిలిన వాటిపైనే నిషేధం కొనసాగుతుందని ప్రభుత్వం స్పష్టం చేసింది. వాస్తవంగా మనదేశ మొత్తం బియ్యం ఎగుమతుల్లో బాస్మతి బియ్యం వాటా అధికం కాగా, బాస్మతీయేతర తెల్లబియ్యం వాటా కేవలం 25శాతం మాత్రమే. అయితే దేశీయంగా బియ్యం ధరలు పెరగడానికి ఎగుమతులు కారణం కాదని వాదించే వాళ్లు ఉన్నారు. వారి అభిప్రాయంలో వరి సాగు విస్తీర్ణాన్ని పెంచడానికి కేంద్రం కనీస మద్దతు ధరను క్వింటాల్‌కు ఏడు శాతం పెంచి రూ. 2,183గా నిర్ణయించింది. దీనివలన కూడా ధరలు పెరిగే పరిస్థితి ఏర్పడింది. దానితో పాటు నేడు రుతుపవన వర్షపాతం అస్తవ్యస్తంగా ఉన్నందున వరిసాగు విస్తీర్ణం స్వల్పంగా తగ్గుతుందనే ఆందోళనల నడుమ ధరలు పెరిగే అవకాశం ఏర్పడింది తప్ప ఎగుమతుల వలన కాదని భావిస్తున్నారు. దానితోపాటు ఇప్పటికే సంక్షేమ పథకాలకు అవసరమైన దానికన్నా ఎక్కువ బియ్యాన్ని ప్రభుత్వం నిల్వ చేసింది. అలాంటప్పుడు ఎగుమతుల్ని నిషేధించాల్సిన అవసరమే లేదని ఎగుమతుల నిషేధాన్ని విమర్శిస్తున్నారు. ప్రధానంగా ఈ నిర్ణయం వలన ఎగుమతులు నిలిచిపోయి వ్యాపారస్తులు రైతుల నుండి చాలా తక్కువ ధరకు కొనుగోలు చేయడం వలన చివరికి రైతులే నష్టపోవడం మాత్రం ఖాయం. కేంద్రప్రభుత్వ తాజా నిర్ణయంతో మనదేశంలో బియ్యం ధరలు అదుపులోకి వచ్చే అవకాశం ఉన్నప్పటికీ భారత్‌పై ఆధారపడిన దేశాల్లో ఆహార సంక్షోభం ఏర్పడవచ్చన్న ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. అంతర్జాతీయ బియ్యం వ్యాపారంలో 40 శాతం వాటాను కలిగి ఉన్న భారత్ నుంచి బంగ్లాదేశ్, చైనా, నేపాల్, ఆఫ్రికన్ దేశాలు పెద్ద మొత్తంలో బియ్యం దిగుమతి చేసుకుంటున్నాయి. ఈ నిషేధం ఎక్కువ కాలం కొనసాగితే ఈ దేశాల్లో బియ్యం కొరత ఏర్పడి ఆహార భద్రతకు ముప్పు ఏర్పడవచ్చు. ఈ నిషేధం ప్రకటించిన వెంటనే అమెరికాలో ఎన్నారైలలో ఒక్కసారిగా గాభరా మొదలయింది. ఇక్కడ ఇలా నిషేధ ప్రకటన వెలువడిందో లేదో అమెరికాలోని ఎన్నారైలు బియ్యం కోసం దుకాణాల ముందు బారులు తీరారు. భారత్‌లో నిషేధం ప్రకటన వెలువడగానే డిమాండ్‌ను ఊహించిన వ్యాపారులు అమెరికాలో బియ్యం ధరలను ఒక్కసారిగా పెంచేశారు. ఈ మేరకు ఆయా దుకాణాల వద్ద నో స్టాక్ బోర్డులు దర్శనమిస్తున్నాయి. అయితే వాస్తవానికి భారత్ నిషేధం విధించినది బాస్మతీయేతర బియ్యం ఎగుమతులను మాత్రమే. బాస్మతి బియ్యం ఎగుమతులపై ఎటువంటి నిషేధం లేదు. బాస్మతీ బియ్యం ఎగుమతుల విషయంలో ఎటువంటి ఆంక్షలూ లేవని భారత ప్రభుత్వం స్పష్టం చేసినా అమెరికాలోని ఉన్నత విద్యావంతులైన ఎన్నారైల్లో ఈ స్థాయిలో ఆందోళన వ్యక్తమవుతుండటం ఆశ్చర్యం కలిగించే విషయం. అంతర్జాతీయంగా ఏర్పడే ప్రభావాలను పక్కనపెడితే దేశీయంగా రైతులపై ప్రతికూల ప్రభావాలు సంభవిస్తాయని కొందరు నిపుణులు భావిస్తున్నారు. వారి ప్రకారం భారత్ నుంచి విదేశాలకు బియ్యం ఎగుమతి చేసే ప్రైవేట్ వ్యాపారులు రైతుల నుంచి అధిక ధరలకు ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నారు. దీంతో రైతులకు మద్దతు ధర కంటే ఎక్కువ ధర లభిస్తున్నది. అదే ఎగుమతులు నిలిపివేస్తే రైతులకు గిట్టుబాటు ధరలు లభించే అవకాశాలు తగ్గిపోయే ప్రమాదం కూడా పొంచి ఉంటుందని చివరకు నష్టపోయేది రైతేనని అభిప్రాయపడుతున్నారు. ●

# సమస్య తీవ్రతను తెలియచేయడానికే 'అవిశ్వాసం'!



ఫిరోజ్‌ఖాన్

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వంపై 'ఇండియా' కూటమి ఇటీవల అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టింది. దీన్ని అనుమతించిన లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా అన్నిపార్టీల నేతలతో చర్చించి తీర్మానంపై చర్చిస్తామని వెల్లడించారు. అయితే సర్కారును కూల్చివేసే బలం ప్రతిపక్షానికి లేనప్పుడు ఈ అవిశ్వాసానికి అర్థం లేదని అధికారపక్ష నేతలు వాదిస్తున్నారు. ఇదంతా రాజకీయం మాత్రమే అని కొట్టిపారేస్తున్నారు. అయితే అవిశ్వాసం అంటే ప్రభుత్వాన్ని కూల్చివేయడం మాత్రమే కాదని, అతి తీవ్రమైన సమస్యలపై ప్రభుత్వం చర్చించకుండా నిర్లిప్తంగా, నిష్క్రియాత్మక ధోరణిలో ఉన్నప్పుడు 'నో కాన్ఫిడెన్స్ మోషన్' ద్వారా సర్కారును తట్టిలేపడమే కాకుండా సమస్య తీవ్రతను తెలియచేయవచ్చని దాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లవచ్చని విపక్ష నేతలు అభిప్రాయపడుతున్నారు. పార్లమెంటులో సంఖ్యాబలాన్ని చూస్తే అవిశ్వాసం వీగిపోతుందని ఇట్టే తెలిసిపోతుంది. ఆ విషయం 'ఇండియా కూటమి'కి సైతం అవగతమే. 543 మంది సభ్యులు గల లోక్‌సభలో ప్రస్తుతం ఆరు స్థానాలు ఖాళీగా ఉన్నాయి. బిజెపి నేతృత్వంలోని ఎన్డీయే కూటమికి 330 మంది ఎంపిలు ఉన్నారు. కాంగ్రెస్‌తో కూడిన విపక్ష కూటమికి సుమారు 140 మంది ఎంపిల మద్దతు ఉన్నది. ఈ రెండు గ్రూపుల్లో లేని ఇతర పార్టీలకు 60 మంది ఎంపిలు ఉంటారు. అంటే ఈ అవిశ్వాసం నుంచి అధికార పక్షం ఈజీగా గట్టెక్కవచ్చు. ఈ పరిస్థితుల్లో మోడీ ప్రభుత్వం మీద అవిశ్వాస తీర్మానం నెగ్గుతుందని, ప్రభుత్వం కూలిపోతుందని ఊహించేవారు ఎవరూ ఉండరు. అయితే మణిపూర్ అంశంపై చర్చ జరిగేలా విపక్షం ఈ అవిశ్వాస తీర్మానాన్ని ఆయుధంగా చేసుకుంటున్నది. మణిపూర్ రాష్ట్రంలో దాదాపు రెండు నెలలుగా అంతర్యుద్ధమే జరుగుతున్నది. తెగలమధ్య తలెత్తిన వివాదం మూకుమ్మడిదాడులు, గృహదహనాలు, లూటీల వరకు వెళ్లింది. ఇద్దరు మహిళలను నగ్నంగా ఊరేగించిన ఘటన యావత్‌దేశాన్ని సిగ్గుపడేలా చేసింది. సోషల్ మీడియా ద్వారా వెలుగులోకి వచ్చిన ఈ ఘటన ప్రపంచం దృష్టిని ఆకర్షించింది. ఈ విషయంపై యూరోపియన్ పార్లమెంట్ సైతం చర్చించింది. అయినా దేశంలో చర్చించకుండా చేయడాన్ని, ప్రధాని మౌనం వహిస్తుండటాన్ని ప్రతిపక్షం తప్పుపడుతున్నది. దీంతో మణిపూర్‌లో జరిగిన హింసాకాండతో సహా పలు అంశాలకు సంబంధించి ప్రధాని నుంచి సమాధానాలు రాబట్టేందుకు అవిశ్వాస తీర్మాన మార్గాన్ని ఎంచుకున్నట్లు తెలుస్తున్నది. ప్రజాస్వామ్యం మనుగడకు అవిశ్వాస తీర్మానాలు అవసరం. వాటిని స్వాగతించాలి. ఇలాంటి తీర్మానాలు పీరియాడిక్‌గా రావాలి. ప్రభుత్వాలు వాటిని ఎదుర్కొనితీరాలి. (తన ప్రభుత్వంపై ఆచార్య జెపి కృపలాని ప్రతిపాదించిన అవిశ్వాస తీర్మానంపై పార్లమెంటులో అప్పటి ప్రధాని జవహర్‌లాల్‌నెహ్రూ చేసిన వ్యాఖ్యలివి) ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టాలనుకున్నా, కొన్ని కీలక అంశాలపై చర్చ జరగాలని భావించినా, విపక్ష పార్టీలు అరుదుగా అవిశ్వాస తీర్మానంపై స్పీకర్‌కు నోటీసు ఇస్తాయి. పార్లమెంటరీ ప్రజాస్వామ్య ప్రక్రియలో ఇదో కీలక ఘట్టం. చరిత్రను పరిశీలిస్తే కేంద్ర ప్రభుత్వంపై 27 సార్లు అవిశ్వాస తీర్మానాలను ప్రవేశపెట్టారు. తాజా అవిశ్వాస తీర్మానం 28వది. 1962లో చైనాతో యుద్ధంలో భారత్ ఓడిపోవడంతో అప్పటి నెహ్రూ ప్రభుత్వంపై ఆచార కృపలానీ 1963లో మొదటిసారిగా అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టారు. ఆ తీర్మానం వీగిపోయినా, నాలుగు రోజులపాటు 21 గంటలు చర్చ జరిగింది. సభలో బలాన్ని నిరూపించుకునే క్రమంలో విశ్వాస తీర్మానంపై జరిగిన ఓటింగ్‌లో ఓడిపోయి వీపిసింగ్, వాజపేయి ప్రభుత్వాలు మాత్రమే కూలిపోయాయి. మాజీప్రధాని ఇందిరా గాంధీ అత్యధికంగా 15సార్లు అవిశ్వాస తీర్మానాన్ని ఎదుర్కొన్నారు. 1979లోఅవిశ్వాస తీర్మానంపై ఓటింగ్ జరగకుండా ప్రధాని మొరార్జీ దేశాయ్ ముందుగానే రాజీనామా చేశారు. పివి నరసింహారావు సైతం మూడుసార్లు ఈ గండం నుంచి గట్టెక్కారు. భారతదేశానికి ఇప్పటి వరకు 14 మంది ప్రధానమంత్రులు పనిచేయగా, ఒక్క చౌదరి చరణ్‌సింగ్ మాత్రమే అవిశ్వాస తీర్మానాన్ని ఎదుర్కోలేదు. మణిపూర్‌పై పార్లమెంటులో చర్చ జరిగేందుకు గల అన్ని మార్గాలను పరిశీలించామని, అవిశ్వాసం అనేది అత్యుత్తమ మార్గంగా కనిపించిందని విపక్ష కూటమి నేతలు చెబుతున్నారు. ఎన్డీయేను గద్దెదించడం కన్నా ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలన్నదే తమ లక్ష్యమని పేర్కొంటున్నారు. చర్చల్లో మణిపూర్‌లో అల్లర్లకు కారణాలు, ప్రభుత్వ వైఫల్యం, ఘటనల వాస్తవాలు అంటే అనేక అంశాలు తెరమీదకి వస్తాయని చెబుతున్నారు. అవిశ్వాస తీర్మానం వల్ల ఓటింగ్‌లో ప్రభుత్వానికి వచ్చే నష్టమేమీలేదు. కాకపోతే చర్చల సందర్భంగా మోడీ వ్యవహారశైలిని, ఫెయిల్యూర్స్‌ను ప్రతిపక్షాలు ఎండగట్టడం ఖాయంగా కనిపిస్తున్నది. ●

# జీవవైవిధ్య సంరక్షణతోనే మానవ మనుగడ

నేదునూరి కనకయ్య

జనాభా పెరుగుదల అభివృద్ధి పేరున వనరులను మితిమీరి వినియోగించడం విచక్షణారహిత పారిశ్రామికీకరణ ఆధునిక సాంకేతిక విజ్ఞానం వినియోగించిన ఫలితంగా జీవవైవిధ్య పరిరక్షణ ఒక సంక్లిష్ట సవాల్‌గా పరిణమించింది. భారీ ప్రాజెక్టుల నిర్మాణం పరిశ్రమల ఏర్పాటు కొరకు అడవుల నరికివేత యధేచ్ఛగా, గనుల తవ్వకం ప్రణాళికారహిత నగరీకరణ అణువిద్యుత్ కేంద్రాలు ప్లాస్టిక్ వినియోగం వ్యవసాయంలో మితిమీరి వాడుతున్న రసాయనిక ఎరువులు క్రిమిసంహారక మందుల వినియోగం మున్నగు తదితర అంశాలు జీవవైవిధ్యాన్ని దెబ్బతీస్తున్నాయి. ఫలితంగా భూమిపై జీవిస్తున్న కోట్లాది జీవరాశుల్లో మూడింట రెండువంతులు అంతరించే ప్రమాదం ఉందని సర్వేలో తేలింది. ప్రకృతి మానవాళికి జీవనాధారం. మానవ ఆరోగ్యం, ఆహారం, ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి శ్రేయస్సు ప్రకృతిపై ఆధారపడిఉంది. జీవవైవిధ్యం ప్రపంచీకరణ కార్పొరేటీకరణ ప్రభావం వల్ల ప్రకృతి సంక్షోభంలో పడింది. తత్ఫలితంగా ప్రపంచంలో 80లక్షల వృక్ష, 10లక్షల జంతుజాతులు అంతరించిపోయే ప్రమాదంఉందని అంతర్జాతీయ పరిశోధనలు వెల్లడిస్తున్నాయి. పర్యావరణ రక్షణ పేదరిక నిర్మూలన సుస్థిర జీవనోపాధి సమాన అభివృద్ధి సాధించాలంటే జీవవైవిధ్యం బహుముఖ పాత్ర పోషిస్తుంది. భూగోళంపై ఉన్న వివిధ జీవుల మధ్యఉన్న భేదాన్ని జీవవైవిధ్యం అంటారు. నేడుమన భూమిపై అనేక మిలియన్ల వివిధజాతుల మీద జీవవైవిధ్యం సుమారు 3.5 బిలియన్ సంవత్సరాలు పరిమాణం. మనజీవన శైలితో పర్యావరణ కాలుష్యం పెరిగి భూగోళం వేడెక్కిపోతుంది. దాదాపు 20ఏళ్లలో ప్రకృతి వైపరీత్యాల వల్ల కలిగే నష్టాలు 150 శాతం మేర పెరిగాయని పర్యావరణ పరిశోధకులు వెల్లడించారు. వాతావరణ భూ భౌతిక వైపరీత్యాల వల్ల 13 లక్షల మంది మరణించారు. సముద్ర మట్టాలు సాగరాల ఆమ్లత పెరుగుతుంది. రికార్డుస్థాయిలో ఉష్ణోగ్రతలు పెరిగి దాదాపు 10 లక్షల మొక్కలు జీవజాతులు కనుమరుగయ్యే స్థితిపొంచి ఉంది. భూమి ఏర్పడి 350కోట్ల సంవత్సరాలైంది. ప్రపంచవ్యాప్తంగా కోటి 40 లక్షల జీవరాశులు ఉన్నాయి. వీటిల్లో 80 లక్షలు మాత్రమే గుర్తించాం. మనదేశంలో కేవలం 17 లక్షల జీవరాశుల సమాచారం మాత్రమే ఉంది. ప్రపంచవ్యాప్తంగా అధిక వృక్ష జలజీవరాశులు ఉన్న దేశాల్లో భారత్ 12వ స్థానంలో ఉంది. ఇప్పటికీ మనదేశంలో జీవవైవిధ్యంపై 60శాతం మంది ఆధారపడి జీవిస్తున్నారు. ప్రభుత్వాలు అవలంబించిన విధానాల వల్ల గత దశాబ్దాల్లో దేశంలో 50 శాతంపైగా అడవులు 70 శాతంపైగా జలవనరులు తగ్గిపోయినాయి. దీనితో జీవవైవిధ్యం దెబ్బతిని ఎన్నో జాతులు అంతరించిపోతున్నాయి. పిచ్చుక ప్రతి ఇంటిలో



కనిపించేది రానురాను అవి కనుమరుగైపోతున్నాయి. జీవులన్నీ బతకాలి. భూమిపై ఉన్న ప్రాణులన్నీ బతకాలి మిగతా ప్రాణుల మీద జీవవైవిధ్యం ఆధారపడి ఉంది. అన్ని ప్రాణులకు ఆహారం దొరకాలంటే జీవులన్నీ బతకాలి. మహాత్మాగాంధీ చెప్పినట్లు మనిషిలో దురాశ లాభాపేక్ష వల్ల ప్రకృతి విధ్వంసానికి గురవుతుంది. లాభాల వేటలో పర్యావరణానికి హానిచేసే పారిశ్రామిక ఉత్పత్తులకు పారిశ్రామిక వేత్తలు పాల్పడటం కొనసాగుతుంది. గ్రామీణ ప్రాంతాల్లో వన్యప్రాణుల వేట గ్రామీణ ప్రాంతాల్లో పంటల రక్షణ కొరకు రైతులు వాడుతున్న కరెంటు కంచెలు వేటగాళ్ల విద్యుత్ తీగలు ఏర్పాటు చేసి వన్యప్రాణులను వేటాడుతున్నారు. మైనింగ్ 'క్వారీ పేలుళ్ల వల్ల వన్యప్రాణులు మరణిస్తున్నాయి. అడవుల నరికివేత అక్రమ కలప రవాణావల్ల జీవ వైవిధ్యం దెబ్బతింటుంది. అంతరించిపోతున్న జీవ జాతులు అడవుల్లో వన్యప్రాణుల వేట సముద్రాలలో జలచరాలు వేటాడటం చిత్తడి నేలలు మాయం కావడం వల్ల జీవ వైవిధ్యం ప్రమాదంలో పడింది. నేటి వరకు భూమి మీద 14.36 లక్షల జాతులకు చెందిన జీవరాశులు ఉన్నట్లుగుర్తించారు. ప్రతియేటా 1.6కోట్ల ఎకరాల్లో అడవులు అంతరిస్తున్నాయి. 20వేల జాతులు కనుమరుగవుతున్నాయి. 75 శాతం పంటలు 24 శాతం క్షీరదాలు 12 శాతం పక్షి జాతులు అంతరించే దశలో ఉన్నాయి. ప్రపంచ భూభాగంలో 2.4 శాతం భూభాగం ఉన్న భారతదేశంలో జీవవైవిధ్యం 8.1శాతంఉంది. జీవవైవిధ్యం రక్షణలో ప్రభుత్వనిర్లక్ష్యం రాజ్యమేలడం శోచనీయం. భారత రాజ్యాంగ అధికరణ 48(ఎ)ప్రకారం ఆదేశిక సూత్రాల్లో పేర్కొన్న పర్యావరణ పరిరక్షణ చట్టాలను ప్రభుత్వం అమలుచేయాలి. ప్రకృతి పర్యావరణానికి నష్టంజరిగితే పౌరులు ప్రభుత్వానికి తెలియచేయాలి. పర్యావరణ రక్షణ సామాజిక బాధ్యత రాజ్యాంగంలోని 21వ అధికరణం ప్రతి పౌరునికి జీవించే హక్కును ఇచ్చింది. జీవించేహక్కు భాగంగా మంచిగాలి, నీరు ఆరోగ్యకరమైన వాతావరణంలో బతికే హక్కు కూడా ఉంది. పౌరులు పర్యావరణ రక్షణ తమ విధిగా సామాజిక బాధ్యతగా గుర్తించాలి. ఆదివాసీల సంస్కృతి రక్షణ జీవ వైవిధ్యం భారతదేశంలో 53మిలియన్స్ ఆదివాసీలు కొండ జాతి గిరిజనులు నివసించే ప్రాంతాలలో జీవవైవిధ్యం రక్షణవారి సంస్కృతిలో భాగమైంది. దేశంలో 53 తెగలున్నాయి. అరుణాచల్‌ప్రదేశ్, మేఘాలయ మిజోరం నాగాలాండ్ ప్రాంతాలలో 80శాతం గిరిజనులు ఉన్నారు. జీవావరణం పర్యావరణం ప్రకృతి రక్షణమధ్య సంతులిత విధానాలను అమలుచేయాలి. జంతువులను, పక్షులను మొక్కలను రక్షించాలి. జంతు చర్మాలతో తయారుచేసిన వస్తువులను వాడకూడదు. ప్రభుత్వం అభివృద్ధి పేరుతో ఒక చెట్టును నరికితే 10చెట్లు నాటాలి. అన్న నిబంధనలను కచ్చితంగా అమలుచేయాలి. జీవవైవిధ్య వనరుల పరిరక్షణలో పౌరులు అందరూ భాగస్వాములు కావాలి. అటవీ వినాశనాన్ని అరికట్టాలి. ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలి. ప్రకృతి సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించాలి. నేలకాలుష్యాన్ని భూమికోతను అరికట్టాలి. పారిశ్రామిక వ్యర్థాలను అరికట్టాలి. జీవ వైవిధ్యం సంరక్షణే ధ్యేయంగా ప్రభుత్వం ఆర్థికపాలనవిధానాలను రూపొందించి అమలు చేయాలి. ●

# పిల్లలను తాకట్టు పెట్టి టమాటాలతో పరార్, ఒడిశాలో నయా మోసం



**భువనేశ్వర్, ఆగస్టు 1:** టమాటా ధరలు విపరీతంగా పెరగడంతో చాలా మంది వాటిని కొనడం మానేశారు. కొంతమంది మాత్రం కొత్తరకం మోసాలకు పాల్పడుతూ టమాటాలను ఎత్తుకెళుతున్నారు. టమాట లారీ బోల్తా పడడంతో పోలీసులు కాపలాగా ఉన్నారని వాహనం బోల్తా పడడంతో గాయపడిన డ్రైవర్‌ను పట్టించుకోకుండా టమాటాలు తీసుకెళ్లిన జనం వంటి వార్తలు చూస్తూనే ఉన్నాం. ఒడిశాలో మాత్రం ఓ కొత్త రకం మోసం బయటపడింది. టామాటా వ్యాపారిని ఓ వ్యక్తి బురిడీ కొట్టించాడు. తనతో వచ్చిన ఇద్దరు పిల్లలను షాపు దగ్గర కూచోబెట్టి నాలుగు కిలోల టమాటాలతో పరారయ్యాడు. కటక్‌లోని ఛత్రబజార్ ఏరియాలో ఉన్న ఓ కూరగాలయల దుకాణంలో ఈ ఘటన జరిగింది. ఇద్దరు పిల్లలతో కలిసి వచ్చిన ఓ వ్యక్తి నాలుగు కిలోల టమాటాలు తీసుకున్నాడు. మరో పది కిలోలు కూడా కావాలని చెప్పాడు. ఆపై బ్యాగు తీసుకొస్తానని అప్పటి వరకు తన పిల్లలు ఇక్కడే ఉంటారని నాలుగు కిలోల టమాటాలతో వెళ్లిపోయాడు. ఎంతసేపటికి తిరిగి రాలేదు. దాంతో వ్యాపారి అనుమానించాడు. పిల్లలను విచారించడంతో తన అనుమానం నిజమేనని నిర్ధారణ అయింది. తమను తీసుకొచ్చిన వ్యక్తి ఎవరో అసలు తమకు తెలియదని ఆ పిల్లలు చెప్పారు. పని ఇప్పిస్తానని చెరో రూ.300 ఇస్తానని చెప్పడంతో ఆయనతో కలిసి వచ్చామని వివరించారు. తమను ఇక్కడ కూర్చోబెట్టి వెళ్లిపోయాడని చిన్నారులు బోరుమన్నారు.

## దేశంలో కరోనా తాజా కేసులు - 36

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, జులై31:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 36 కేసులు నమోదయ్యాయి. మృతి ఒకరు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,95,665కు చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,62,274మంది కోలుకోగా 1474 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,917కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,70,155కి చేరగా, 80,21,524మంది వరకు కోలుకున్నారు. 1,48,556 మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,07,109కి చేరింది. అందులో 68,34,149మంది కోలుకున్నారు. 71,946 మంది మరణించారు.

## ప్రధాని మోడీకి లోకమాన్యతిలక్ పురస్కారం

### అభివృద్ధిని నిర్లక్ష్యం చేసిన కాంగ్రెస్ రాష్ట్రాలు :పిఎం

**పూణె, ఆగస్టు 1:** దేశంలోని రెండు కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలు అభివృద్ధిని నిర్లక్ష్యంచేసాయని ప్రధానిమోడీ ధ్వజమెత్తారు. కర్ణాటక, రాజస్థాన్ రాష్ట్రాలప్రభుత్వాలు అభివృద్ధిపట్ల ఏమాత్రం శ్రద్ధచూసపించలేదన్నారు. పూణెలో



లోకమాన్యతిలక్ పురస్కారం సీక్వకరించిన తర్వాత మోడీ రెండు పూణె మెట్రోరైళ్లను ప్రారంభించారు. 15వేల కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపనచేసారు. కర్ణాటక ప్రభుత్వం తమవద్ద అభివృద్ధికి నిధుల్లేవని అంగీకరించిందని, రాజస్థాన్‌లో కూడా అదేపరిస్థితి ఉందని, ఈ రాష్ట్రాలు భారీ రుణభారంతో సతమతం అవుతున్నాయని, అందువల్లనే అభివృద్ధి ప్రాజెక్టులు నిలిచిపోయాయయన్నారు. బెంగళూరు వాస్తవానికిగ్లోబల్ ఇన్వెస్టర్లకు కేంద్రం అని ఐటిహబ్ అని రాష్ట్రప్రభుత్వ నిష్క్రియ కార్యాచరణవల్లనే ఈపరిస్థితి దాపురించిందన్నారు. ఏపార్టీ అయినా తన స్వార్థ ప్రయోజనాలకోసం రాష్ట్ర ఖరూనాలను ఖాళీచేస్తే ప్రజలపైనే ఆభారం పడుతుందని మోడీ పేర్కొన్నారు. ఇపుడు అదేపరిస్థితి రాజస్థాన్‌లో మనంచూస్తున్నామని, అక్కడ అభివృద్ధి ప్రాజెక్టులన్నీ స్తంభించిపోయాయయన్నారు. గవర్నర్ రమేష్‌బైస్, ముఖ్యమంత్రి ఏక్‌నాథ్‌షిండేతో కలిసి రెండు మెట్రో ప్రాజెక్టులనుప్రారంభించారు. డిప్యూటిసిఎంలు దేవేంద్ర ఫడ్నవిస్, అజిత్‌పవార్, శాసనమండలి డిప్యూటీఛైర్మన్‌న ఈలమ్ గోర్హే, మంత్రులు చంద్రకాంత్ పాటిల్, దిలీప్ వాల్సే పాటిల్ తదితరులు ఈకార్యక్రమంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా డిప్యూటి ఫడ్నవిస్ మాట్లాడుతూ గతేడాది మార్చిలో వచ్చినపుడు పూణె మెట్రోను ప్రధాని మోడీ ప్రారంభించారని, ఇపుడు హాజరయిన మేం ముగ్గురం కూడా విభిన్న హోదాల్లో వచ్చామని, తాను ప్రతిపక్ష నేతగా ఉన్నానని, అజిత్‌పవార్ డిప్యూటి సిఎంగా ఉన్నారని, ఏక్‌నాథ్‌షిండే పట్టణాభివృద్ధి మంత్రిగా ఉన్నారని గుర్తుచేసారు. ఇపుడు ముగ్గురం కూడా సమిష్టిగా కలిసి వచ్చామని, పూణె ప్రజల కలల సాకారంచేసేందుకు సమిష్టికృషితో ఉన్నట్లు తెలిపారు.

## ఢిల్లీపాలన సేవల నియంత్రణ బిల్లు ప్రవేశపెట్టిన కేంద్రం

**న్యూఢిల్లీ, ఆగస్టు 1:** దేశ రాజధాని ఢిల్లీలో ప్రభుత్వ అధికారుల బదిలీలు, నియామకాల విషయంలో తీసుకొచ్చిన ఆర్డినెన్స్ స్థానంలో రూపొందించిన ది గవర్నమెంట్ ఆఫ్ నేషనల్ కేపిటల్ టెర్రిటోరీ ఆఫ్ ఢిల్లీ 2023' బిల్లును కేంద్రం లోక్‌సభలో ప్రవేశపెట్టింది. ఓవైపు మణిపూర్ అంశంలో ఉభయసభల్లోనూ ప్రతిష్టంభన పరిస్థితులు కొనసాగుతుండగా, కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా బిల్లును సభలో ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఢిల్లీకి సంబంధించిన ఏ చట్టాన్నైనా రూపొందించే అధికారాన్ని లోక్‌సభకు రాజ్యాంగం కల్పించిందని అన్నారు. అంతేకాకుండా



చట్టాన్ని తీసుకొచ్చే అధికారం కేంద్రానికి ఉందని సుప్రీంకోర్టు కూడా గతంలో స్పష్టం చేసిందని చెప్పారు. కేవలం రాజకీయ దురుద్దేశంతోనే ఢిల్లీ ప్రభుత్వం బిల్లును అడ్డుకునేందుకు ప్రయత్నిస్తోందని, ఈ బిల్లును తీసు కొచ్చేందుకు అనుమతించాలని స్పీకర్‌ను కోరారు. దీనిపై విపక్షాలు తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పిస్తున్నాయి. ఈ బిల్లును తీసుకురావడాన్ని సమాఖ్య విధానంపై దాడిగా కాంగ్రెస్ అభివర్ణించింది. 'ఢిల్లీ సర్వీసెస్ బిల్లు' అప్రజాస్వామికమని, సమాఖ్య విధానానికి విరుద్ధమని కాంగ్రెస్ ప్రధాని కార్యదర్శి, రాజ్యసభ ఎంపీ కెసి వేణుగోపాల్ విమర్శించారు. కేంద్రం తీసుకొచ్చిన బిల్లు రాజ్యాంగ విరుద్ధమని, సుప్రీంకోర్టు ఆదేశాలను ధిక్కరించి ఈ బిల్లును తీసుకొచ్చారని కాంగ్రెస్ ఎంపి శశిథరూర్ అన్నారు. దేశంలో సమాఖ్య విధానంపై దాడి ఆమోదయోగ్యం కాదని, రాష్ట్రీయ జనతాదళ్ ఎంపీ మనోజ్ ఝా మండిపడ్డారు. ఇవాళ ఈ ఢిల్లీపై దాడి జరుగుతోందని, రేపు ఏ రాష్ట్రంలోనైనా జరగొచ్చని ఆయన వ్యాఖ్యానించారు. దేశ రాజధానిలోని పరిపాలన సేవలపై నియంత్రణను లెఫ్టినెంట్ గవర్నర్‌కి అప్పగించేలా కేంద్రం ఆర్డినెన్స్ తీసుకొచ్చినప్పటి నుంచి ఢిల్లీ ప్రభుత్వం దానిని తీవ్రంగా వ్యతిరేకిస్తూనే ఉంది. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి కేజ్రీవాల్ విపక్షాలను కూటగట్టే ప్రయత్నం చేశారు. ఈ విషయంలో కాంగ్రెస్ సహా పలు విపక్షపార్టీలు అతడికి మద్దతు తెలిపాయి. ఢిల్లీ పరిపాలన సేవల బిల్లు లోక్‌సభకు చేరిన నేపథ్యంలో ఏం జరుగుతుందో చూడాలి. ఢిల్లీలో గ్రూపు-ఎ అధికారుల బదిలీలు, నియామకాలు, క్రమశిక్షణ చర్యలకుగానూ నేషనల్ కేపిటల్ సివిల్ సర్వీస్ అథారిటీ' ఏర్పాటు చేయాలని కేంద్రం ప్రతిపాదిస్తోంది. ఆప్ సర్కారు సుప్రీంకోర్టును ఆశ్రయించడంతో ఢిల్లీలో ప్రభుత్వ ఉద్యోగుల నియామకాలు, బదిలీలపై నియంత్రణాధికారం ఆ రాష్ట్ర ప్రభుత్వానిదేనని మే 11న తీర్పు వెలువడింది. ఆ నేపథ్యంలో అదే నెల 19న కేంద్రం ఆర్డినెన్స్ జారీచేసింది. ఇప్పుడు పార్లమెంటు సమావేశాలు జరుగుతుండడంతో దానిని బిల్లు రూపంలో కేంద్రం ప్రవేశపెట్టింది.



## ఢిల్లీలోని ఆజాద్‌పూర్ మండికి రాహుల్

**న్యూఢిల్లీ, ఆగస్టు 1:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మంగళవారం తెల్లవారుజామున 4 గంటల సమయంలో ఢిల్లీలోని ఆజాద్‌పూర్ మండికి వెళ్లారు. ఇది దేశంలోనే అతిపెద్ద కూరగాయల హోల్‌సేల్ మార్కెట్. అక్కడ కూరగాయలు, పండ్ల వ్యాపారులు, స్థానికులతో రాహుల్ ముచ్చటించారు. ఈ సందర్భంగా కూరగాయల ధరలపై రాహుల్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇందుకు సంబంధించిన విడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. రాహుల్ గాంధీ గత శనివారం ట్విట్టర్ ఖాతాలో ఆజాద్‌పూర్ మార్కెట్‌కు సంబంధించిన ఓ విడియోను పంచుకున్న తర్వాత ఆ ఆకస్మిక పర్యటన చోటు చేసుకుంది. ఆయన పంచుకున్న విడియోలో ఓ వ్యక్తి కన్నీటి పర్యంతమైన దృశ్యం కనిపిస్తోంది. 'దేశాన్ని రెండు వర్గాలుగా చీల్చారు. ఒకవైపు అధికారాన్ని కాపాడుకునే వాళ్లు. మరోవైపు సాధారణ వ్యక్తి. ఎవరి సలహాలతో దేశ విధానాలను రూపొందిస్తున్నారు. కూరగాయలు, నిత్యావసరాలు కనీస ధరలలో సామాన్యులకు అందడం లేదు. పేద, ధనిక మధ్య తారతమ్యం లేకుండా చూడాలి. సామాన్యుల కన్నీళ్లను తుడవాలి' అన్నారు.

## సమృద్ధి ఎక్స్‌ప్రెస్‌వేపై ప్రమాదం

### 17 మందిమృతి

### మరికొందరికి తీవ్రగాయాలు

**థాణే,ఆగస్టు 1:** నిర్మాణపనుల్లో వినియోగించిన గర్డర్ లాంచింగ్‌మెషిన్ కూలిపోవడంతో రిగిన ప్రనమాదంలో కనీసం 17 మంది చనిపోయారు. మరికొందరు తీవ్రంగా గాయపడ్డారు. థాణేలోని షాపూర్‌లో ఈ సంఘటన నమోదయింది. సమృద్ధి ఎక్స్‌ప్రెస్‌హైవే మూడోఓదశ నిర్మాణపనులకోసం ఈ గర్డర్‌ను వినియోగించారు. ఈ ప్రమాదం మంగళవారం తెల్లవారుఝామున జరిగింది. షాపూర్ తహసీల్‌లోని సార్లాంబే గ్రామంలో ఈ



ప్రమాదంజరిగిందని పోలీసులు తెలిపారు. మహా రాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే ఈ ప్రమాదంపై దిగ్భ్రాంతిని వ్యక్తంచేసారు. మృతుల కుటుంబాలు ఒక్కొక్కరికి ఐదు లక్షలచొప్పున పరిహారం ప్రకటించారు. తీవ్రంగా గాయపడినవారికి చికిత్స ఖర్చులు పూర్తిగా ప్రభుత్వమే భరిస్తుందని అన్నారు. మంగళవారం తాను ప్రధాని కార్యక్రమం కారణంగాప ఊణెలో ఉన్నానని, ఈ వార్త తెలిసిన వెంటనే అవాక్కయినట్లు పేర్కొన్నారు. ప్రధాని నరేంద్రమోడీ కూడా ఈసంఘటనపై ప్రగాఢ సంతాపం ప్రకటించారు. మృతుల కుటుంబాలకు రెండులక్షలపరిహారం గాయపడినవారికి 50 వేల రూపాయలు చొప్పున పరిహారం అందిస్తున్నట్లు వెల్లడించారు. ప్రస్తుతంప్రమాద స్థలంలో ఎన్‌డిఆర్‌ఎఫ్ స్థానిక యంత్రాంగం పనిచేస్తోంది. ప్రత్యేక పనులకోసం వినియోగించే మొబైల్ గాంట్రీ క్రేన్‌ను కేవలం వంతెలన నిర్మాణప్రాజెక్టుల్లోనే వినియోగిస్తారు.

పోలీసులు, ఫైర్‌బ్రిగేడ్ సిబ్బంది స్పాట్‌కువెళ్లి రక్షణ చర్యల్లో పాల్గొన్నట్లు అధికారులు తెలిపారు. అయితే ఈ ప్రమాదంలోమృతుల సంఖ్య మరింతగా పెరుగుతుందని ప్రమాద స్థలంలో ఉన్న అధికారులు పేర్కొంటున్నారు.




## బిఎసి మీటింగ్ బాయ్‌కాట్ చేసిన ఇండియా కూటమి

**న్యూఢిల్లీ, ఆగస్టు 1:** విపక్ష ఐక్యకూటమి ఇండియా లోక్‌సభ బిజినెస్ సలహా కమిటీ సమావేశంనుంచి వాకౌట్ చేసింది. స్పీకర్ ఓంబిర్లా అధ్యక్షతన జరిగినీ బిఎసి సమావేశంనుంచి వాకౌట్‌చేస్తూ వెంటనే అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టాలని డిమాండ్‌చేసింది. ఈనెల 8, పది తేదీల్లో లోక్‌సభల్లో అవిశ్వాసంపై ,చర్చను ప్రవేశపెడతామని ఇప్పటికేస్పీకర్‌ప్రకటించారు. ప్రధాని నరేంద్రమోడీకూడా ఈ అవిశ్వాసంప్రతిపాదనపై తన సమాధానం అదేరోజు ఇస్తారు. ఈ నిర్ణయం లోక్‌సభ బిఎసి సమావేశంలో తీసుకున్నారు. లోక్‌సభలో కాంగ్రెస్ విప్ మాణిక్కం ఠాగూర్ మాట్లాడుతూ ఇండియా కూటమి పార్టీలు ప్రధాని నరేంద్రమోడీ సభలో ఉండాలని డిమాండ్‌చేస్తూ తాము సభలో నిరసన తెలపడంతో సభ వాయిదాపడిందని, మణిపూర్ అల్లర్లపై ప్రధాని నేరుగా సమాధానం ఇవ్వాలని విపక్ష కూటమి పట్టుబట్టింది. 16వ లోక్‌సభలో ఆనాడు తెలుగుదేశం పార్టీ అవిశ్వాస తీర్మానం ప్రతిపాదించిందని, ఆతర్వాతరోజే ఈప్రతిపాదనను అజెండాలో ,చేర్చారని అన్నారు. ఇపుడు కావాలని జాప్యంచేస్తున్నారని, ఇది సమంజసం కాదని అన్నారు. అందువల్లనే ఇండియా భాగస్వామ్య పార్టీలన్నీ కూడా ఈ కమిటీ సమావేశాన్ని వాకౌట్‌చేసినట్లు కాంగ్రెస్ ఠాకూర్ తెలిపారు. డిఎంకె నాయకుడు టిఆర్‌బాలు మాట్లాడుతూ ప్రభుత్వం అవిశ్వాసంపై తీర్మానం చర్చను ఎనిమిదవ తేదీకి మార్చిందని జాప్యంపైనే విపక్ష కూటమి ఇనరసన తెలిపిందన్నారు. అవిశ్వాసం ప్రతిపాదనను అన్నింటికంటే ముందుగానే చేపట్టి చర్చకు ప్రవేశపెట్టాలని విపక్ష కూటమి డిమాండ్‌చేస్తోంది. ఇతర అన్ని అంశాలను పక్కనపెట్టి అవిశ్వాసంపైనే చర్చ నిర్వహించాలన్నారు. అయితే అవిశ్వాస తీర్మానంపై చర్చను పదిరోజుల్లోపు అనుమతించవచ్చని ప్రభుత్వం వాదిస్తోంది. కాంగ్రెస్ సభ్యుడు గౌరవ్ గగోయ్ గతవారంలో ప్రభుత్వంపై ఈ అవిశ్వాస తీర్మానాన్ని ప్రతిపాదించారు.



## డిపాజిట్ల రూపంలో బ్యాంకులకు చేరిన రెండువేల నోట్లు!


### 88శాతం జమ అయ్యాయని ఆర్బీఐ వెల్లడి

**ముంబయి,ఆగస్టు 1:** రద్దుచేసిన 2వేల రూపాయల కరెన్సీ నోట్లలో 88శాతం డిపాజిట్లరూపంలో బ్యాంకులకు చేరినట్లు రిజర్వుబ్యాంకు ప్రకటించింది. గడచిన మేనెలలో రెండువేల నోట్ల చెలామణిని నిలిపివేస్తున్నట్లు బ్యాంకుప్రకటించిన తర్వాత సెప్టెంబరు 30వ తేదీలోపు ఈ నోట్లను మార్పిడిచేసుకోవాలని ఆర్బీఐ వెల్లడించిన సంగతి తెలిసిందే. దేశవ్యాప్తంగా రెండువేల నోట్లు సుమారు 42 వేల కోట్లవిలువైనవి చెలామణిలో ఉన్నాయి. ఆర్బీఐ గణాంకాలను పరిశీలిస్తే ఈ మొత్తంలో 88శాతం విలువైన రెండువేల కరెన్సీ నోట్లు బ్యాంకులకు డిపాజిట్లరూపంలో అందాయని వెల్లడించింది. మొత్తం రెండువేల రూపాయల కరెన్సీనోట్ల విలువలు 3.56 లక్షల కోట్ల వరకూ ఉనాఙ్నాయి. అదే మార్చినెలాఖరు వరకూ ఉన్న చెలామణిని పరిశీలిస్తే 3.62 లక్షలకోట్లవరకూ ఉన్నట్లు తెలిపింది. ఈ వివరాలను బట్టిచూస్తే నోట్ల చెలామణి గణనీయంగా తగ్గిపోయింది. అంతేకాకుండా ఇక స్వల్ప మొత్తం మాత్రమే ఉన్నట్లు కూడా ఆర్బీఐ నివేదికను బట్టి తెలుస్తోంది. గత మే 19వ తేదీనుంచి రెండువేలరూపాయల నోట్లను చెలామణి నిలతిపివేస్తున్నట్లు ప్రకటించింది. వివిధ బ్యాంకులనుంచి అందిన నివేదికలను బట్టిచూస్తే మొత్తం జులై 31వ తేదీలోపు బ్యాంకులకు 3.14 లక్షలకోట్లు జమ అయ్యాయని, అదే జులై 31వ తేదీనాటికి 0.42 లక్షలకోట్లుగా ఉన్నట్లు వెల్లడించింది. దీన్ని బట్టిచూస్తే 88శాతం రెండువేల నోట్లు డిపాజిట్లరూపంలో బ్యాంకులకు అందినట్లు రిజర్వుబ్యాంకు వివరించింది. 87శాతం డిపాజిట్లు, మిగిలిన 3శాతం ఇతర చిన్న డినా మినేషన్ నోట్లకు మార్పిడిచేసుకున్నట్లు తెలుస్తోంది. వచ్చే రెండునెలలను కూడా కస్టమర్లు వినియోగించుకుని తమ వద్ద ఉన్న రెండువేల బ్యాంకు నోట్లను మార్పిడిచేసుకోవాలని, సెప్టెంబరు 30వ తేదీవరకే గడువు ఉన్నట్లు స్పష్టం చేసింది.చ మార్చి 2017కు ముందు రెండువేల డినామినేషన్ బ్యాంకనోట్లను నాలుగైదేళ్లపాటు మాత్రమే కాలపరిమితి ఉంటుందని కూడా స్పష్టంచేసింది. లాంటి నోట్లు చెలామణిలో ఉన్నవి రానురాను తగ్గడం ప్రారంభించాయి. 2018 మార్చి 31వ తేదీనాటికి 6.73 లక్షలనోట్లు చెఆమణిలో ఉన్నాయి. అప్పటినుంచి చూస్తే ఈ ఏడాది మార్చి 31వ తేదీనాటికి 3.62 లక్షలకోట్లకు తగ్గిపోయాయి. మొత్తం కరెన్సీ చెలామణిలో 10.8శాతం మాత్రమే రెండువేల నోట్ల వాటా ఉంది. ఆనాడు ఆర్థిక వ్యవస్థలోని కరెన్సీ అవసరాలకు అనుగుణంగా ఈ ఎక్కువ డినామినేషన్ కరెన్సీ నోట్లు ప్రచురించి విడుదల చేసారు. ఈనోటు విడుదలతోపాటే రూ.500, రూ.1000 బ్యాంక్ నోట్లను నిలిపివేసిందిఙ. ఆతర్వాత సంవత్సరాల్లో ఈ రెండువేల నోట్లను ఎక్కువగా లావాదేవీలకు వినియోగించడంలేదని తేలింది. ఇతర డినామినేషన్లు ఉన్న కరెన్సీ నోట్లు అంటే 500, 200,100 నోట్లు చెలామణి ఎక్కువ అవుతున్నట్లు గుర్తించింది. దీనితో ఆర్బీఐ 2000 రూపాయలనోట్లను చెలామణినుంచి విత్‌డ్రా చేయాలని నిర్ణయించింది. మే 19వ తేదీ నోటిఫికేషన్ జారీ చేసింది. డిపాజిట్లు చేసుకోవడం లేదా చిన్న నోట్లకు మార్చుకోవడం వంటి సెప్టెంబరు 30 గడువు తేదీగా నిర్ణయించింది.

## మూడు రాష్ట్రాల్లోని 79 ఎస్సీ స్థానాలపై బిజెపి ఫోకస్

### ఎస్సీ ఓటుబ్యాంకు రాబట్టేందుకు కమలం పెద్దల వ్యూహం

**రాయ్‌పూర్,ఆగస్టు 1:** ఎన్నికలు జరగనున్న మూడు రాష్ట్రాల్లోని 79 ఎస్సీ స్థానాలపై బిజెపి దళితమోర్చా ప్రత్యేక వ్యూహం సిద్ధంచేస్తోంది. ఛత్తీస్‌ఘర్ రాజధానిలో మంగళవారం ఇందుకోసం వ్యూహాత్మక భేటీ నిర్వహించింది. ఛత్తీస్‌ఘర్; మధ్యప్రదేశ్, రాజస్థాన్‌లలో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో ఎస్సీ మోర్చా వచ్చే ఏడాది జరిగే లోక్‌సభ ఎన్నికలపైనా ఫోకస్ పెంచింది. మొత్తం 79 స్థానాలు ఈమూడు రాష్ట్రాల్లో ఉన్నాయి. ఛత్తీస్‌ఘర్‌లో 10, మధ్యప్రదేశ్‌లో 35, రాజస్థాన్‌లో 34స్థానాలు ఎస్సీలకు రిజర్వు అయి ఉన్నాయి. బిజెపి నాయకుల అంచనాలప్రకారం 80 మంది సీనియర్ ఎస్సీ బిజెపి నాయకులు దేశవ్యాప్తంగా ఈ సదస్సుకు హాజరవుతున్నట్లు తెలిపారు. బిజెపి సంస్థాగత వ్యవహారాల కార్యదర్శి బిఎల్ సంతోష్, జాతీయ నిర్వాహకులు వి.సతీష్, జాతీయ బిజెపి ఎస్సీ మోర్చా అధ్యక్షుడు లాల్‌సింగ్ ఆర్య, ఎస్సీ మోర్చా 35 రాష్ట్రాల ఇన్‌ఛార్జిలు కూడా వస్తున్నట్లు ప్రకటించారు. తొమ్మిదేళ్లపాటు అధికారంలో ఉన్న బిజెపి చేపట్టిన అభివృద్ధి, కీలక నిర్ణయాలను విస్తృత ప్రచారంచేయాలని, ఎస్సీ సంక్షేమానికి చేసిన కృషిని కూడా ప్రజలకు వివరించాలని, బలంగాప్రజల్లోకి తీసుకెళ్లాలనినిర్ణయించారు. అలాగే ఎస్సీ వర్గీయులు ఎదుర్కొన్న అరాచకాలను, దళిత మహిళలపై జరిగిన లైంగిక హింస కేసులు కూడా ప్రస్తావించాలని నిర్ణయించింది. కాంగ్రెస్ పాలిత ఈ మూడు రాష్ట్రాల్లో ఎస్సీ మోర్చా ప్రత్యేకించి వీటినే ప్రచార అజెండాగా తీసుకుంటున్నదని మాజీ ఎమ్మెల్యే రాజస్థాన్ బిజెపి ఎస్సీ మోర్చా అధ్యక్షుడు నవిన్ మార్కెండేయ్ అన్నారు. 2018 ఎన్నికల్లో పార్టీ పనితీరు అధ్వాన్నంగా ఉందని, కేవలం రెండు ఎస్సీ రిజర్వుడు అసెంబ్లీ స్థానాలను గెలుచుకుందని, అధికారంలోని కాంగ్రెస్ ఏడుస్థానాలు గెలిచిందని నేతలు గుర్తుచేసారు. 2013లో బిజెపి మొత్తం తొమ్మిది ఎస్సీ రిజర్వుడుస్థానాలను గెలిచింది. మాయావతి బహుజన్‌సమాజ్‌పార్టీ ఛత్తీస్‌ఘర్, పొరుగుననే ఉన్న మధ్యప్రదేశ్‌లలో తన ఉనికిని కోల్పోతున్నదని, ఆ పార్టీ కేడర్ మద్దతును మనం చూరగొనాలని పార్టీనేతలు



పేర్కొంటున్నారు. బిఎస్‌పి, కాంగ్రెస్ ఎస్సీ ఓట్ల మద్దతును సాధించేందుకు ఇపుడు బిజెపి కసరత్తులు షురూచేసిందని రాజకీయ విశ్లేషకులు అశోక్ తోమర్ అన్నారు. ఈ సమావేశం ప్రత్యేకించి ఛత్తీస్‌ఘర్ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రభావంచూపిస్తుందని పార్టీకి వేలంచేనస్తుందని చెపుతున్నారు. రాజస్థాన్‌లో అయితే రాష్ట్రజనాభాలో 18శాతం ఎస్సీ వర్గీయు లున్నారు. మధ్యప్రదేశ్‌లో కూడా 16శాతం ఎస్సీ జనాభా ఉన్నారు. మధ్యప్రదేశ్‌లో బిజెపి ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా సంత్ రవిదాస్ సమరస్థాయాత్రను ప్రారంభించింది. 2018 ఎన్నికల్లో బిజెపి 35 ఎస్‌సి రిజర్వుడు స్థానాల్లో 20స్థానాలను గెలుచుకోగలిగింది. ఇపుడు ఈమూడు రాష్ట్రాల్లోని 79స్థానాలపైనే బిజెపి కన్నేసింది.

## ఆంగ్ సాన్ సూకీకి క్షమాభిక్ష: శిక్ష తగ్గించిన సైనిక ప్రభుత్వం

**బ్యాంకాంక్, ఆగస్టు 1:** మయన్మార్ కీలక నేత, నోబెల్ బహుమతి విజేత ఆంగ్ సాన్ సూకీకి స్వల్ప ఊరట లభించింది. ఆ దేశ సైనిక ప్రభుత్వం ఆమెకు క్షమాభిక్షను ప్రసాదించింది. దీంతో ఆమెకు ఆరేళ్ల జైలు శిక్ష తగ్గనుందని ఆ దేశ అధికార ప్రతినిధి జామిన్ తెలిపారు. గత వారం సూకీని జైలు నుంచి గృహనిర్బంధానికి తరలించారు. మయన్మార్‌లో దేశవ్యాప్తంగా నిర్వహించే బౌద్ధ పండుగ సందర్భంగా సూకీ, మాజీ అధ్యక్షుడు విన్ మైంట్ సహా ఏడు వేల మంది ఖైదీలకు అక్కడి సైనిక ప్రభుత్వం క్షమాభిక్ష ప్రసాదించింది. ఇందులో భాగంగా విన్ మైంట్‌కు నాలుగేళ్ల జైలు శిక్ష తగ్గనుంది. ఆంగ్ సాన్ సూకీని 19కిపైగా కేసుల్లో దోషిగా తేలుస్తూ మయన్మార్ కోర్టు ఆమెకు 33యేళ్ల జైలు శిక్ష విధించింది. తాజా క్షమాభిక్షలో భాగంగా వీటిలో నాలుగు కేసుల్ని రద్దు చేశారు. తొలిసారిగా 1989లో సైనిక పాలనకు వ్యతిరేకంగా నిరసనలు చేపట్టినందుకు ఆమెను గృహనిర్బంధంలో ఉంచారు. 1991లో ప్రజాస్వామ్య స్థాపనకు కృషి చేసినందుకు ఆమెకు నోబెల్ బహుమతి వరించింది. 2010లో ఆమెకు గృహనిర్బంధం నుంచి విముక్తి లభించింది. 2015లో మయన్మార్‌లో జరిగిన ఎన్నికల్లో ఆమె పార్టీ విజయం సాధించడంతో ప్రజాస్వామ్య ప్రభుత్వం ఏర్పాటైంది. తర్వాత 2020లో జరిగిన ఎన్నికల్లో ఆమె పార్టీ మరోసారి విజయం సాధించింది. 2021లో సూకీ నేతృత్వంలోని ప్రజాస్వామ్య ప్రభుత్వాన్ని కూలదోసి సైన్యం బాధ్యతలు చేపట్టింది. అప్పటి నుంచి మయన్మార్‌లో సైనిక పాలన సాగుతోంది. ఆ తర్వాత సూకీతో పాటు ఆమె అనుచరులపై ఎన్నికల్లో అవకతవకలకు పాల్పడ్డారనే ఆరోపణలతో కోర్టు జైలు శిక్ష విధించింది. దాంతోపాటు మరికొన్ని కేసుల్లో కోర్టు ఆమెను దోషిగా






## నైగర్ సంక్షోభం.. తమ పౌరులను తరలించనున్న ఫ్రాన్స్!

**నియామి, ఆగస్టు 1:** పశ్చిమ ఆఫ్రికాలోని నైగర్‌లో అధ్యక్షుడు మహ్మద్ బజోమ్‌కు వ్యతిరేకంగా సైన్యం తిరుగుబాటు చేసిన విషయం విదితమే. ప్రభుత్వాన్ని కూలదోసినట్లు సైన్యం ప్రకటించింది. ఈ క్రమంలోనే ఇటీవల రాజధాని 'నియామి'లో సైనిక ప్రభుత్వ మద్దతుదారులు భారీ ర్యాలీ నిర్వహించారు. గతంలో తమను పాలించిన ఫ్రాన్స్‌పై మండిపడుతూ, ఫ్రాన్స్ రాయబార కార్యాలయానికి నిప్పటించారు. ఈ పరిణామాల మధ్య ఫ్రాన్స్ ప్రభుత్వం అప్రమత్తమైంది. నైగర్‌లో నివాసం ఉంటున్న ఫ్రాన్స్ పౌరులను తరలించేందుకు సిద్ధమైంది. ఈ మేరకు అక్కడి రాయబార కార్యాలయం ఓ ప్రకటన చేసింది. 'నైగర్ భద్రతా పరిస్థితులు క్షీణిస్తున్నాయి. ఇటీవల మన దౌత్య కార్యాలయంపై దాడి జరిగింది. గగనతలం మూసివేశారు. ఈ పరిణామాల నేపథ్యంలో ఫ్రాన్స్ పౌరులను, ఐరోపావాసులను ఇక్కడి నుంచి తరలించేందుకు ఏర్పాట్లు చేశాం. నియామి నుంచి విమానాల ద్వారా ఈ తరలింపు ప్రక్రియను ప్రారంభిస్తాం' అని ఫ్రాన్స్ రాయబార కార్యాలయం పేర్కొంది. ఇదిలా ఉండగా, ఫ్రాన్స్ రాయబార కార్యాలయం, తమ దేశ ప్రయోజనాలపై దాడులను ఉపేక్షించబోమని ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మెక్రాన్ ఇప్పటికే స్పష్టం చేశారు. ఫ్రాన్స్ పౌరులు, సైన్యం, రాయబారులు, ఫ్రాన్స్ అధికారులపై ఎవరైనా దాడికి పాల్పడితే తక్షణం ప్రతిస్పందనను చవిచూస్తారని హెచ్చరించారు. ఈ పరిణామాల మధ్య పౌరుల తరలింపు ప్రక్రియ చేపడుతున్నట్లు ఫ్రాన్స్ ప్రకటించింది.

## మూసేవాలా హత్య కేసు భారత్‌కు మరో నిందితుడు!

**న్యూఢిల్లీ, ఆగస్టు 1:** ప్రముఖ పంజాబీ గాయకుడు, కాంగ్రెస్ నేత సిద్ధూ మూసేవాలా హత్య కేసులో మరో కీలక నిందితుడిని భారత్‌కు తీసుకువచ్చారు. సచిన్ బిష్ణోయ్ అనే వ్యక్తిని ఢిల్లీ పోలీస్ ప్రత్యేక సెల్ మంగళవారం అజర్‌బైజాన్ నుంచి దేశానికి రప్పించింది. ఈ మేరకు ఢిల్లీ



పోలీసు ఉన్నతాధి కారులు వెల్లడించారు. గతేడాది మే 29న సిద్ధూ మూసేవాలా దారుణ హత్యకు గురైన విషయం విదితమే. స్నేహితులతో కలిసి సిద్ధూ మాన్సా జిల్లాల్లోని తన స్వగ్రామానికి వెళ్తుండగా, కొందరు అడ్డగించి కాల్పులు జరిపారు. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన సిద్ధూ అక్కడికక్కడే మృతి చెందారు. అతడి హత్య వెనుక గ్యాంగ్‌స్టర్ లారెన్స్ బిష్ణోయ్ హస్తం ఉన్నట్లు పోలీసులు ప్రకటించారు. ఈ కేసులో ఇప్పటి వరకు పోలీసులు పలువురిని అరెస్టు చేశారు. వారిలో ఇద్దరు గతేడాది జరిగిన ఎన్‌కౌంటర్‌లో మృతి చెందగా, మరో ఇద్దరు జైలులో జరిగిన ఘర్షణలో మరణించారు. హత్యతో సంబంధ మున్న సచిన్ బిష్ణోయ్‌ని ఢిల్లీ భారత్‌కు రప్పించింది.

## ఆత్మాహుతిదాడుల్లో 200 మంది మృతి



### 450మందికిపైగా తీవ్రగాయాలు

### పాక్‌లోని 'పిక్స్' నివేదిక వెల్లడి

**ఇస్లామాబాద్, ఆగస్టు 1:** పాకిస్థాన్‌లో ఈ ఏడాది మొదటి ఊఏడునెలల్లో మొత్తం 18సార్లు ఆత్మాహుతి దాడులు జరిగాయని దేశంలోని ఒక మేధావుల మండలి ఆందళన వ్యక్తంచేసింది. ఈ దాడుల్లో సుమారు 200 మంది మృతిచెందగా 450 మందికిపైగా తీవ్ర గాయాలపాలయ్యారని, మేధోమథన మండలి వెల్లడించింది. పాకిస్థాన్ రక్షణ రంగ వివాదాలు, అధ్యయనసంస్థ (పిక్స్) వెలువరించిన నివేదికలో ఆసక్తికర అంశాలు వెలుగులోకి వచ్చాయి. ఉగ్రవాద సంస్థ ఇస్లామిక్‌స్టేట్ ఆత్మాహుతి బాంబర్ నిర్వహించిన దాడిలో 54 మంది చనిపోయిన సంఘటన తర్వాతమరుసటిరోజే పిక్స్ సంస్థ ఈ వివరాలను ప్రకటించింది. ఖైబర్ ఫఖ్తూన్‌కర్వా ప్రాదేశిక ప్రాంతంలో జరిగిన ఒకకార్యక్రమంలో ఐఎస్ ఆత్మాహుతి బాంబర్ చేసిన దాడివల్ల ఈఘోరం జరిగింది. 2022లో పాకిస్థాన్‌లో 15 ఆత్మాహుతి దాడులుజరిగాయి. 2023 మొదటి ఏడునెలలోజరిగిన దాడులతోపోలిస్తే గత ఏడాది తక్కువ జరిగినట్లు ఈ పిక్స్ అధ్యయనంలో తేలింది. ఖైబర్ ఫఖ్తూన్‌క్వాప్రాదేశిక ప్రాంతంలోని గిరిజన జిల్లాల్లోనే ఈ దాడులు ఎక్కువజరిగాయి. తొమ్మిది దాడుల్లో 60 మందిప్రాణాలు కోల్పోగా 150 మంది తీవ్రంగా గాయపడినట్లు వెల్లడి అయింది. అయితే ఆదివారం జామియల్ ఉలేమా ఇస్లామ్, ఫాజిల్, జెయుఐ ఎఫ్ సంయుక్త సమావేశం నిర్వహిస్తుండగా ఈ దారుణ ఆత్మాహుతి దాడిజరిగింది. ఈ దాడికి తామే బాధ్యులమని ఇస్లామిక్ స్టేట్‌కూడాప్రకటించింది. ఖైబర్ ఫఖ్తూన్‌క్వా ప్రధాన ప్రాంతంలో నాలుగుసార్లు ఆత్మాహుతి దాడులుజరిగాయి. 110 మంది చనిపోగా 245 మంది తీవ్రంగా గాయపడ్డారు. బెలూచిస్తాన్‌ప్రాంతంలో హింస మరింతగా రగులుతున్నది. మొదటి ఏడునెలల్లో నాలుగుసార్లు ఆత్మాహుతి దాడులు జరిగాయి. 14 మంది చనిపోగా 27 మంది తీవ్ర గాయాలపాలయ్యారు. సింధ్‌ప్రావిన్స్‌లో జరిగిన ఆత్మాహుతి దాడిలో ఐదుగురు చనిపోగా 18 మంది గాయపడినట్లు పిక్స్‌సంస్థ తన అధ్యయన నివేదికలో ప్రకటించింది.

# టిడిపి పాలనలోనే సీమకు అన్యాయం




**- ప్రాజెక్టులను అడ్డుకున్న వారే వాటి సందర్శనానికి రావడం సిగ్గుచేటు**

**- ఉప ముఖ్యమంత్రి అంజాద్‌బాషా, ఎమ్మెల్యేలు రఘురామిరెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి**

**కడప కార్పొరేషన్, ఆగస్టు 1, ప్రభాతవార్త:** మాజీ సీఎం చంద్రబాబునాయుడు రాయలసీమకు పూర్తిగా అన్యాయం చేశారని, సాగునీటి ప్రాజెక్టులను పూర్తిగా నిర్లక్ష్యం చేశారని ఉపముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్‌బాషా, ఎమ్మెల్యేలు రఘురామిరెడ్డి, గడికోట శ్రీకాంత్‌రెడ్డిలు మండిపడ్డారు. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్‌ను 44వేల క్యూసెక్కుల సామర్థ్యాన్ని ఆనాడు వైఎస్ఆర్ పెంచే క్రమంలో చంద్రబాబునాయుడు అడ్డుకునే ప్రయత్నం చేశారన్నారు. రాయలసీమ ప్రాంతానికి తీరని ద్రోహం చేశారని మండిపడ్డారు. ఇప్పుడు ప్రాజెక్టుల సందర్శన యాత్ర పేరుతో రాయలసీమ జిల్లా పర్యటకు ఎలా వస్తారని ప్రశ్నించారు. రాయలసీమ ప్రజలకు చంద్రబాబు క్షమాపణ చెప్పి రావాలన్నారు. మంగళవారం కడప వైకాపా కార్యాలయంలో పాత్రికేయులతో వారు మాట్లాడారు. చంద్రబాబు నాయుడు ఏ రోజూ ప్రాజెక్టు గురించి మాట్లాడని వ్యక్తి ఇప్పుడు ప్రాజెక్టుల గురించి చెప్పడం ఏంటని ప్రశ్నించారు. గాలేరు-నగరి, హంద్రీ నివా ప్రాజెక్టులను పదేళ్ల పాలనలో టీడీపీ నిర్లక్ష్యం చేయడం వల్ల నేడు నష్టపోయింది వాస్తవం కాదా అన్నారు. తెలుగు గంగ 1984లో రూపకల్పన చేస్తే సుదీర్ఘ కాలంలో రూ.1700 కోట్లు ఖర్చు చేస్తే 2004-09 మధ్య కాలంలో రూ.2500 కోట్లు వైఎస్ఆర్ ఖర్చు చేశారు. వెలిగొండ, తెలుగు గంగ పనులు పూర్తి చేసి నీళ్లిచ్చిన ఘనత వైఎస్ఆర్‌దే అన్నారు. గాలేరు-నగరి, హంద్రీనివా ప్రాజెక్టుకు ఒక్క పైసా కూడా టీడీపీ హయాంలో ఖర్చు పెట్టలేదని విమర్శించారు. రాయలసీమకు ఉపయోగపడే ప్రాజెక్టులను గాలికి వదిలేసి ద్రోహం చేశారని విమర్శించారు. ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేయడం వల్లే బ్రిజేష్ మిశ్రా ట్రిబ్యునల్‌లో నికర జలాల కేటాయింపులు జరగలేదన్నారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి రాయలసీమ ప్రాజెక్టుల కోసం రూ.5600 కోట్లు ఖర్చు చేశారని తెలిపారు. ఆర్అండ్ఆర్ ప్యాకేజీ కింద రూ.వెయ్యి కోట్లు ఇచ్చి గండికోట ప్రాజెక్టులో 26 టీఎంసీలు నీటిని నిల్వ ఉంచారని కొనియాడారు. 17.9 టీఎంసీల నీటిని బ్రహ్మసాగర్‌లో నిల్వ ఉంచారని తెలిపారు. ఎన్నడూ లేని విధంగా ఖరీఫ్, రబీ సీజన్లకు సాగునీరు అందించిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. కేసీ కెనాల్‌కు ఆగస్టు అయినా నీటి విడుదల చేస్తున్నారని సంతోషాన్ని వ్యక్తం చేశారు. రాయలసీమ సాగునీటి ప్రాజెక్టుల ఆయకట్టు ప్రాంతానికి సాగునీరు అందించి సస్యశ్యామలం చేశారని కీర్తించారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా 44వేల నుంచి 80వేల క్యూసెక్కుల సామర్థ్యం వరకు పెంచుతున్నట్లు వెల్లడించారు. గుండ్రేవుల, సిద్దేశ్వరం, రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులను పూర్తి చేస్తామని చెప్పారు. గాలేరు-నగరి, హంద్రీనివాలను అనుసంధానం చేస్తామని గంతాపథంగా పేర్కొన్నారు. వ్యవసాయం దండగ అని చెప్పిన చంద్రబాబు వైసీపీని విమర్శించే అర్హత లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డా.సుధా, కడప మేయర్ సురేష్‌బాబు, సోషల్ వెల్ఫేర్ కార్పొరేషన్ ఛైర్మన్ పులి సునీల్, వైకాపా సీనియర్ నాయకుడు అఫ్జల్‌ఖాన్, నగర అధ్యక్షుడు సుబ్బారెడ్డి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ మియా, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

# పిల్ల కాలువలు, లక్షల ఎకరాలకు సాగునీరు ఏది? ఎక్కడ..

# కనీసం ఒక్క కాలువ తవ్వలేదు , ఒక్క ఎకరాకైనా నీళ్లివ్వలేదు

**- వినేవాడు ఉంటే పేరూరు ప్రాజెక్టు కూడా నేనే కట్టానంటావ్..**

**- ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి వ్యాఖ్యలపై మాజీ మంత్రి పరిటాల సునీత స్ట్రాంగ్ కౌంటర్**



మాట్లాడుతున్న మాజీ మంత్రి పరిటాల సునీత

**అనంతపురం, ఆగస్టు 1 ప్రభాతవార్త బ్యూరో** మేము అధికారంలోకి వచ్చాక రాప్తాడు నియోజకవర్గంలో పిల్ల కాలువలు తవ్వుతాం, లక్ష ఎకరాలకు నీరు అందిస్తామని ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి గొప్పలు చెప్పారని, కానీ ఇప్పటి వరకు ఒక్క కాలువైనా తవ్వారా, ఒక్క ఎకరాకైనా అదనంగా నీరు ఇచ్చారా అని మాజీ మంత్రి పరిటాల సునీత నిలదీశారు. ఈ నెల 3వ తేది టిడిపి అధినేత చంద్రబాబునాయుడు ఆత్మకూరు మండలంలో పర్యటిస్తున్న నేపథ్యంలో ఆమె పార్టీ శ్రేణులతో సమావేశం నిర్వహించారు. తన క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన సమావేశానికి రాప్తాడు నియోజకవర్గానికి చెందిన మండల కన్వీనర్లు ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు. చంద్రబాబు పర్యటనలో కొన్ని మార్పులు చోటు చేసుకున్నట్లు సునీత వివరించారు. మొదట ఎంవైఆర్ కళ్యాణ మండం నుంచి ఆత్మకూరు మండలంలోని సింగనగుట్ట రెండవ పంప్ హౌస్‌ను, అసంపూర్తిగా ఉన్న కాలువను పరిశీలించి, అక్కడి నుంచి ఆత్మకూరులో రైతులు, ప్రజలను ఉద్దేశించి బహిరంగ సభ నిర్వహించాలని నిర్ణయించారు. అయితే ఈ పర్యటనలో కొన్ని మార్పులు చేసినట్లు సునీత తెలిపారు. ఎంవైఆర్ కళ్యాణ మండపం నుంచి ఉదయం ఆత్మకూరు సమీపంలోని సింగనగుట్ట దగ్గర పంప్ హౌస్ నిర్మాణ పనులను అలాగే కాలువ అర్ధాంతరంగా నిలిపివేయడాన్ని చంద్రబాబు పరిశీలిస్తారన్నారు. ఆ తర్వాత అక్కడే రైతులతో, భూములు ఇచ్చిన నిర్వాసితులతో సమావేశం అవుతారని చెప్పారు. అక్కడి నుంచి నేరుగా కియా, గొల్లపల్లి రిజార్వాయర్‌ను సందర్శించేందుదకు వె ళ్తారని వివరించారు. ఆత్మకూరు మండల కేంద్రంలో ఎలాంటి సభ ఉండదని చెప్పారు. ఈ పర్యటనలో టీడీపీ శ్రేణులు రైతులు పెద్ద ఎత్తున పాల్గొనాలని సునీత పిలుపునిచ్చారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి తీరు చూస్తుంటే వినేవాడు ఉంటే పేరూరు ప్రాజెక్టు కూడా నేనే కట్టానని చెప్తారని అన్నారు. పేరూరు ప్రాజెక్టుకు 10 కోట్లతో నీరు తెస్తానని చెప్పి ప్రగల్బాలు పలికారని, అందుకోసం కాలువలు కూడా తవ్వించారని ఇప్పుడు ఆ కాలువలు ఏమయ్యాయో ఒకసారి ప్రకాష్‌రెడ్డి వెళ్లి చూడొచ్చన్నారు. కోట్ల రూపాయలు వంకల పాలు చేసిన ఘనత ప్రకాష్‌రెడ్డికే దక్కుతుందన్నారు. వర్షాధారంగా నీరు వస్తే అధినేత తెచ్చానని చెప్పుకునే గ్లోబెల్ ప్రచారం చేసుకుంటున్నారని విమర్శించారు. మేము శాశ్వత ప్రతిపాదికన నియోజకవర్గానికి నిలిచిపోయేలా ప్రాజెక్టులు నిర్మించాలని భావించామని అందుకే 803 కోట్ల రూపాయలు నిధులుకూడా మంజూరు చేయించినట్లు తెలిపారు. ఇందుకు సంబంధజంచిన పనులు కూడామొదలు పెట్టామని అయతే దురదృష్ట వశాత్తు అధికారం పోవడంతో మీరు వచ్చారన్నారు. నియోజకవర్గంలో పిల్ల కాలువలు తవ్వుతాం, లక్ష ఎకరాలకు నీరు అందించి సస్యశ్యామలం చేస్తామని చెబుతున్నారని నాలుగున్నర సంవత్సరాలు పూర్తయిన మీరు ఒక్క ఎకరాకైనా అదనంగా నీరు ఇచ్చారా అని నిలదీశారు. ఆ రోజు చంద్రబాబు గొల్లపల్లి రిజర్వాయర్ నిర్మించకపోయి ఉంటే కియా పరిశ్రమ కూడా వచ్చేది కాదని అన్నారు. నాలుగేళ్లుగా మీరు చేసింది ఏంటో చెప్పకుండా వైఎస్ హయాంలో ఇంత చేశాము అత చేశామంటున్నారని.. కానీ ఆ రోజుల్లో మీరు చేసింది కేకు మీద క్రీములు తిని బ్రెడ్‌ను వదిలి వేసినట్టు మట్టి పనులు మాత్రమే చేసి ఫారెస్ట్ క్లియర్స్‌లు తేవడం చేతకాక జలయజ్ఞాన్ని ధనయజ్ఞం చేసి దోపిడి చేశారన్నారు. కనీసం పనులు చేసిన సబ్ కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించ కుండా వారిని బెదించి డబ్బులు ఎగ్గొటారు. మీ ఈ నాలుగున్నరేళ్ల పాలన ప్రజలకు ఒక శాపం లాంటిదని పరిటాల సునీత విమర్శించారు. మీరు చేసిన నిర్వాకాన్ని ప్రజలకు చూపించేందుకు టీడీపీ అధినేత చంద్రబాబు క్షేత్రస్థాయి పర్యటన చేస్తున్నారని సునీత వివరించారు.

# కార్పొరేషన్ ద్వారా తెచ్చిన అప్పులు దోచేశారు మద్యం మీద తెచ్చిన అప్పులు దాచేశారు

**: ట్విట్టర్ వేదికగా ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు**



**విశాఖపట్నం, ఆగస్టు 1, ప్రభాతవార్త** రా ష్ట్రంలో పరిమితికి మించి అడ్డదారుల్లో ఆర్థిక అవకత వకలకు పాల్పడి 10 లక్షల కోట్లు పైగా రుణాలు, బకాయిలు చేసి ఇప్పుడు 4 లక్షల కోట్లుగా మీ ప్రభుత్వం చూపిస్తుంది... రాష్ట్రం 'ఎఫ్ఆర్‌బిఎం'లో చెప్పిన లెక్కలు, రిజర్వుబ్యాంక్ రూపొం దించిన రాష్ట్రో జీఎస్‌డిపి'లో 32.95 శాతం రుణాలు మాత్రమే నిర్మలా సీతారామన్ పార్లమెంట్‌లో తెలిపారు... వాస్తవంగా ఎఫ్ఆర్‌బిఎం చట్టఅమలును రాష్ట్ర శాసనవ్యవస్థనే పృవేక్షిస్తుంది. దీనిని తప్పులు తడకలుగా రూపొందించి కేంద్రానికి పంపింది ఈ గారడి ప్రభుత్వం...కారొ ్పరేషన్ల ద్వారా, మద్యం ద్వారా, ప్రభుత్వం ఆస్తుల తాకట్టు ద్వారా తెచ్చిన అప్పులను లెక్కలు చెప్పడంలేదంటూ నాలుగేళ్ళుగా 'కాగ్' మొత్తుకుంటూనే ఉంది. అయినా ఈ అడ్డదారుల అప్పుల లెక్కలను రాష్ట్ర ప్రభుత్వం 'కాగ్'కు చూపించలేదు... సామాన్యులకు సైతం అర్థమయ్యేలా కనిపిస్తున్నాయి. మీ అప్పుల తప్పుల తడకలుకానీ మీ బ్లూ మీడియా ఆం ధ్రప్రదేశ్ ప్రభుత్వం పరిమితులకు లోబడే అప్పులు చేస్తున్నట్టు కేంద్రం సర్టిఫికేట్ ఇచ్చినట్టుగా...రెండు రోజులుగా సెల్ఫ్ డబ్బా కొట్టుకోవడం మీకు మాత్రమే సాధ్యం జగన్మోహనరెడ్డిగారు...మీకు నిజంగా నిజాయితీ చిత్తశుద్ధి ఉంటే, కార్పొరేషన్ ద్వారా, మద్యం మీద, ప్రభుత్వ భూములు, ఆస్తులు తాకట్టు ద్వారా అప్పులు తీసుకురాలేదని చెప్పగలరా...? ఇవన్నీ వాస్తవాలు కాదనిచెప్పగలరా...? ఇవన్నీ అప్పులు కాకా మరేమంఠారో మీరే చెప్పండి...? ఎందుకు మీరు ప్రతి దానిని మసిపూసి మారేడికాయ చేస్తూ. అవాస్తవాలు చెప్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు...మీరు చేస్తున్న ప్రతి అవినీతి, చెబుతున్నా అవాస్తవాలు ప్రజా కోర్ట్‌లో నిరూపితమై దోషిగా నిలబడే రోజులు దగ్గరలోనే ఉన్నాయి జగన్మోహనరెడ్డిగారు.

# మీ రాక ప్రభావం మేఘాల మీద పడకూడదని భగవంతుని కోరుకుంటాం

- పేరూరు డ్యాంకు హంద్రీనీవా నీటిని ఇవ్వాలని ఉద్యమాన్ని తీసుకొచ్చింది నేను.. - డ్యాంకు నీటిని కేటాయిస్తూ జిఒ తెచ్చింది మా జగనన్న - రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి



**అనంతపురం, ఆగస్టు 1 ప్రభాతవార్త బ్యూరో** మీ కుమారుడు జిల్లాలో పర్యటించినప్పుడు మేఘాలు పారిపోయాయి. ఆయన రాయలసీమ దాటిన తర్వాత మేఘాలు తిరిగి వచ్చాయి. మళ్లీ మీరు ప్రాజెక్టుల సందర్శన పేరుతో రాయలసీమ పర్యటన పెట్టుకున్నారు. రైతులందరూ ఆందోళన చెందుతున్నారు. మీరాకు ప్రభావం మేఘాల మీద పడకూడదని భగవంతుడిని కోరుకుంటాం అని రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి చంద్రబాబునాయుడు పర్యటనను ఉద్దేశించి అన్నారు. సోమవారం అనంతపురంలోని ఆర్అండ్‌బి అతిథి గృహంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. చంద్రబాబునాయుడు జిల్లాకు రావద్దని మేము చేసిన విజ్ఞప్తిని మన్నించి పూర్తిగా రాకపోయినా అరకొరగా కళ్యాణదుర్గం నియోజకవర్గం, జీడిపల్లి రిజర్వాయర్ల పర్యటనను రద్దు చేసుకున్నందుకు ధన్యవాదాలు, ఆత్మకూరు వద్ద జీడిపల్లి-పేరూరు ప్రాజెక్టు పనుల పరిశీలన పర్యటన కూడా రద్దు చేసుకుంటే మంచిదన్నారు. తాగునీటి ప్రాజెక్టులపై మీకు చిత్తశుద్ధి ఉందంటే నమ్మడానికి ఎవరు చెవిలో పూలు పెట్టుకోలేదు. హంద్రీనీవా ప్రాజెక్టు రూపకల్పన స్వర్గీయ శివరామకృష్ణయ్య చేతుల మీదుగా స్వర్గీయ రామారావు హయాంలో జరిగింది. రామారావు మరణానంతరం 1998లో ఆత్మకూరు వద్ద శిలాఫలకం వేశారు. హంద్రీనీవా సాగునీటి ప్రాజెక్టును కర్నూలు, అనంతపురం, చిత్తూరు జిల్లాకు తాగునీటి ప్రాజెక్టుగా, భూ గర్భ జలాలు పెంపుదల చేసే ప్రాజెక్టుగా, చెరువులకు నీళ్లిచ్చే ప్రాజెక్టుగా మార్చారు. ఇక్కడ కూడా మీ చిత్తశుద్ధి ప్రశ్నార్థకమే. శ్రీశైలం రిజర్వాయర్ వద్ద పంపుహౌస్ నిర్మాణానికి మీరిచ్చిన 68 జీఓలో ఎక్కడా లేదు. 128 కిలోమీటర్ల పొడవు చూపించారు. శ్రీశైలం నుంచి చిత్తూరు జిల్లాకు 560 కిలోమీటర్లు ఉంది. ఇలాంటిది కేవలం 128 కిలోమీటర్ల కాలవతో మూడు జిల్లాలకు తాగునీరు ఇస్తామని చెప్పడం పచ్చి మోసం, బూటకం. ఆత్మకూరు వద్ద శిలాఫలకం వేశారు. 50 మీటర్లు, తగరకుంట వద్ద 50 మీటర్లు క ఆలువ తవ్వారు, జీడిపల్లి-పేరూరు ప్రాజెక్టు అనేది పచ్చి మోసం, దగా, ఎందుకంటే ఈ ప్రాజెక్టుకు సోర్స్ లేదు. వైఎస్.రాజశేఖర్‌రెడ్డి వచ్చిన తర్వాత హంద్రీనీవా-నీవాను 40 టీఎంసీల సాగునీటి ప్రాజెక్టుగా మార్చి మొదటి విడతగా జీడిపల్లి రిజర్వాయర్ వరకు పనులు పూర్తి చేశారు. ఆయన మరణానంతరం కాంగ్రెస్ పార్టీ హయాంలో 2012లో జీడిపల్లి రిజర్వాయర్‌కు నీళ్లు కూడా వచ్చాయి. ఫేజ్-2 కూడా 70 శాతం పనులు పూర్తి చేశారు. జిల్లాలో 10 నియోజకవర్గాల్లో తాగునీటి ప్రాజెక్టులు ఏర్పాటు చేయించారు. పేరూరు జల సాధన సమితి పేరుతో పేరూరు డ్యాంకు హంద్రీనీవా-నీటిని ఇవ్వాలని ఉద్యమాన్ని తీసుకొచ్చింది నేను. దైరుతలతో కలిసి పోరాటాలు చేశాం. 2007లో పడమటి యాలేరు బహిరంగ సభలో డాక్టర్ వైఎస్ఆర్ రాజశేఖర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. 2008లో అనంత వెంకటరామిరెడ్డి వర్ధంతి సభలోను విజ్ఞాపన పత్రం అందజేశామన్నారు.



# ఆలయంలో ఉన్నామనే అనుభూతి కలగాలి

-ఎస్వీమ్యూజియం అభివృద్ధిపై ఇఒ ధర్మారెడ్డి

**తిరుమల,ఆగస్టు 1ప్రభాతవార్తప్రతినిధి:** ప్రతిరోజూ లక్షమందివరకు భక్తులు తిరుమలకు చేరుకుని ఏడుకొండలవేంకటేశ్వరస్వామిని దర్శించుకుంటున్నారని, వీరంతా స్వామివారి దర్శనానంతరం ఎస్వీమ్యూజియం సందర్శన సమయంలో ఆలయంలో ఉన్న అనుభూతి కలిగించేలా అభివృద్ధిపనులు వేగవంతం చేయాలని టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి కోరారు. మ్యూజియంలోని ఒకటవ జోన్‌లో ఆలయ అనుభూతి కల్పించే పనులు, రెండోజోన్‌లో అన్నమయ్యగ్యాలరీ,స్వామివారి ఆభరణాలు, నాణేలు,పురాతన వస్తువులు హోలోగ్రామ్ టెక్నాలజీతో ప్రదర్శించే ఏర్పాట్లు చేయాలన్నారు. ఆభరణాల 3డి ఇమేజింగ్ ద్వారా భక్తులు తాము స్వామివారి నిజమైన ఆభరణాలు చూస్తున్నామనే అనుభూతి కలగాలన్నారు. మూడోజోన్‌లో సాక్షాత్తు శ్రీమహావిష్ణువు కళ్లకు కట్టినట్లు కనిపించేలా అందరూ సమిష్టికృషి చేయాలన్నారు. టిసిఎస్ ప్రతినిధులు మ్యూజియం అభివృద్ధికి సంబంధించి డిజైన్లపై పవర్‌పాయింట్ ప్రజంటేషన్ చేశారు. మంగళవారం సాయంత్రం తిరుపతిలోని పరిపాలన భవనంలో ఇఒ ధర్మారెడ్డి టిసిఎస్, మ్యాప్ సంస్థల అధికారులతో సమీక్షలో వేదవర్సిటీ ఉపకులపతి ఆచార్య రాణిసదాశివమూర్తి, ఎస్వీబిసి సిఇఒ షణ్ముఖకుమార్, ఎస్ఇ 2 జగదీశ్వర్‌రెడ్డి, శ్రీవారి ఆలయ అర్చకులు రామకృష్ణదీక్షితులు, మ్యూజియం నిపుణుడు ఆచార్యకులకర్ణి, శివనాగిరెడ్డి, ఏవిఎస్‌రెడ్డి, మ్యూజియం అర్కిటెక్ శరత్ తదితరులు పాల్గొన్నారు.

# తెనాలిలో జనసేన జెండా ఎగురుతుంది

**నాదెండ్ల చిత్తశుద్ధిని తెనాలి వాసులు మరువలేరు**

**జనసేన అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్**

**అమరావతి, ఆగస్టు 1, ప్రభాతవార్త ప్రతినిధి:** తెనాలి అసెంబ్లీ నియోజకవరగనంలో 2024 ఎన్నికల్లో కచ్చితంగా జనసేన జెండా ఎగురుతుందని, అక్కడ సీటూ, గెలుపూ మనేద అని జనసేన అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్ వ్యాఖ్యానించారు.. తెనాలి నుంచి నాదెండ్ల మనోహర్‌ను గెలిపించటం కోసం ప్రస్తుత పరిస్థితుల్లో ఎంతో అవసరం అని అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో క్లిష్టమైన సమయంలో నాదెండ్ల మనోహర్ అసెంబ్లీని ఎంతో సమర్థంగా నడిపించిన విధానం, ఆయనలోని నాయకత్వ పటిమను రాష్ట్రంపట్ల ఆయనకున్న నిబద్ధతను వెల్లడించాయని అన్నారు.. అలాంటి సమర్థనాయకుడిని ఎన్నుకున్న నియోజకవర్గం అభివృద్ధి పట్ల ఉన్న చిత్తశుద్ధిని తెనాలి ప్రజలు ఎప్పటికీ మరచిపోరు అని అన్నారు.. మంగళవారం సాయంత్రం మంగళగిరిలోని జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో తెనాలి నియోజకవర్గ పార్టీ నేతలతో పవన్‌కళ్యాణ్ , పార్టీ పిఏసీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ ఆత్మీయంగా సమావేశమయ్యారు.. నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన నాయకులను ఒక్కొక్కరినీ మనోహర్ పరిచయం చేశారు.. అనంతరం పవన్‌కళ్యాణ్ మాట్లాడారు.. మనోహర్ తన హయాంలో చేసిన సేవలను తెనాలి నియోజకవర్గం ప్రజలు విస్మరించలేదని అన్నారు. ఇప్పటికీ నియోజకవర్గం అభ్యున్నతి కోసం తపిస్తారని అన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో తెనాలికి ఆయన అవసరం అన్నారు. జనసేన ఎపుడూ ప్రజల సంక్షేమం, అభ్యున్నతి కోసం ఆలోచనలు చేస్తూ ఉంటుందన్నారు. అనంతరం పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ, పార్టీలో నిజాయితీనే బలంగా చేసుకున్న నాయకులే కన్పిస్తారని అన్నారు. అమరమరికలు లేకుండా అందరూ కలుపుకుని పనిచేయాలన్నారు.

అందరినీ సమన్వయం చేసుకోవాలని అన్నారు. ప్రస్తుతం కొత్త ఓటర్ల చేర్పులు, మార్పులు జరుగుతున్నాయని, ప్రతి ఒకొక్కరూ ఆయా నియోజకవర్గాల్లో ఓట్లర్లను, ఓట్లను తనిఖీ చేయాలని అన్నారు. ఇంటింటి తనిఖీ అవసరం ఉందన్నారు. ఈసందర్భంగా నియోజకవర్గ పార్టీ నేతలు వివిధ అంశాలను పవన్‌కు దృష్టికి తీసుకొచ్చారు. వైకాపా ప్రభుత్వం వచ్చిన తర్వాత ఏ వర్గానికి మనశ్శాంతి లేదని అన్నారు.

# నిడదవోలు, అనపర్తి రైల్వే స్టేషన్లకు మహర్దశ

**- మీడియాకు వివరాలు వెల్లడించిన ఎంపి భరత్**

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో,ఆగస్టు 1, (ప్రభాతవార్త):** రాజమహేంద్రవరం పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో గల నిడదవోలు, అనపర్తి రైల్వే స్టేషన్లకు మహర్దశ. ఈ రెండు స్టేషన్లను అభివృద్ధి చేసేందుకు రూ.47 కోట్లను కేంద్ర ప్రభుత్వం వెచి ్చంచనున్నట్లు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంటరీ చీఫ్ విప్, రాజమహేంద్రవరం ఎంపి మార్గాని భరత్‌రామ్ తెలిపారు.



సోమవారం రాత్రి ఆయన ఢీల్లీ నుంచి రాజమహేంద్రవరం మీడియాకు ఇందుకు సంబంధించిన వివరాలు తెలిపారు.' అమృత్ భారత్ పథకంలో భాగంగా నిడదవోలు రైల్వే స్టేషన్‌ను అభివృద్ధి చేసేందుకు రూ.27 కోట్లు, అలాగే అనపర్తి రైల్వే స్టేషన్‌ను అభివృద్ధికి రూ.20కోట్లు రైల్వే శాఖ శాంక్షన్ చేసిందన్నారు. ఈ పనులకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈనెల 6న వర్చువల్ విధానంలో శంకుస్థాపన చేసి, అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టనున్నారని ఎంపి భరత్ తెలిపారు. రైల్వే శాఖకు ఈ రైల్వే స్టేషన్ల అభివృద్ధి చేయాలని కోరుతూ నేను రాసిన లేఖలపై స్పందిస్తూ ఇటీవలే రైల్వే శాఖ ఉన్నతాధికారులు నిడదవోలు, అనపర్తి రైల్వే స్టేషన్లను సందర్శించారన్నారు. వారికి ఆయా రైల్వే స్టేషన్లలోని సమస్యలు, ప్రయాణికులకు కావాల్సిన సౌకర్యాలు తదితర విషయాలను సవివరంగా తెలియజేశానన్నారు. ఈ నేపథ్యంలో నిడదవోలు, అనపర్తి రైల్వే స్టేషన్ల అభివృద్ధికి' అమృత్ భారత్' పథకంలో నిధులు మంజూరు కావడమే కాకుండా ప్రధాని మోదీ చేతుల మీదుగా శంకుస్థాపన జరగడం చాలా సంతోషకరమని ఎంపి భరత్ తెలిపారు.

# రాష్ట్రానికి ప్రత్యేక హోదాకోసం పోరాడతాం

**తెలుగు రాజ్యాధికార సమితి పార్టీ అధ్యక్షుడు జై భీమ్**



**విజయవాడ, ఆగస్టు 1, ప్రభాతవార్త** హైకోర్టు, సుప్రీం కోర్టు న్యాయ వాది మరియు తెలుగు రాజ్యాధికార సమితి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు జై భీమ్ ఆధ్వర్యంలో మంగళవారం విజయవాడ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏపి ప్రత్యేక హోదాకి పోరాడతాం... గెలుస్తాం.. 2024లో రాబోయే ఎన్నికల్లో 15 అసెంబ్లీ స్థానాల్లో మరియు 25 పార్లమెంట్ స్థానాల్లో గెలిపించడమే మా లక్ష్యమని వక్కాణించారు. ఆంధ్రప్రదేశ్‌లో బహుజనులైన ఎస్సీలు బిసిలు ఎస్టీలు మైనార్టీలు మరియు పేద ప్రజలు ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా వెనుకబడి ఉన్నారన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రత్యేక హోదా కావాలంటూ న్యాయ పోరాటం చేసే ఏకైక పార్టీ ఏదైనా ఉందంటే తెలుగు రాజ్యాధికార పార్టీ మాత్రమేనని ఆయన అన్నారు. పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించి అసెంబ్లీకి, ఎంపి అభ్యర్థులను పార్లమెంటుకు పంపించవలసినదిగా కోరారు. ఆంధ్ర ప్రజల హక్కుల కోసం సమస్యల పరిష్కారం కోసం 24/7 ప్రజా క్షేత్రం, న్యాయ క్షేత్రంలోను అన్నివైపుల పోరాటం చేయడానికి పార్టీ ముందుంటుందని జైభీమ్ శ్రీనివాస్ అన్నారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు జల్ది అనిల్‌కుమార్, ధృవ తదితర రాష్ట్ర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిండుపున్నమిన గరుడునిపై శ్రీనివాసుడు



**తిరుమల,ఆగస్టు 1ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండలవేంకటేశ్వరస్వామి ఉత్సవమూర్తి మలయప్పస్వామి విశేషాలంకారభూషితుడై తనకెంతో ఇష్టమైన గరుడుని వాహనంగా చేసుకుని ఆలయ నాలుగుమాఢ వీధుల్లో విహరించారు. మంగళవారం నిండుపున్నమివేళ చల్లనికాంతుల్లో దేవదేవుడు రాత్రి 7గంటలకు ఆలయం సమీపంలోని వాహనమండపం వద్ద గరుడునిపై వేంచేపుచేశారు. అక్కడ ఆలయ అర్చకులు కర్పూరహారతులిచ్చి స్వామివారి వాహనసేవను ఊరేగించారు. భక్తులు గోవిందనామస్మరణలతో గరుడవాహనం కదిలింది. 108 దివ్యదేశాల్లో గరుడసేవ ఎంతో ప్రాముఖ్యత ఉంది. భక్తులు గరుడునిపై గోవిందుని దర్శనంతో పులకించారు. ఈ వాహనసేవలో టిటిడి ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథమ్, ఆలయ అర్చకులు, అధికారులు పాల్గొన్నారు.

# చంద్రబాబు పర్యటనకు భద్రత కల్పించండి

**-డిజిపికి తెదేపా పొలిట్ బ్యూరో సభ్యుడు వర్లరామయ్య లేఖ**

**అమరావతి, ఆగస్టు 1, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టుల సందర్శనకు తెదేపా జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు పర్యటిస్తున్నారని, కావున ఆయా పర్యటనలకు తగిన భద్రతా ఏర్పాట్లు చేయాలని డిజిపికి తెదేపా పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య లేఖలో పేర్కొన్నారు. గతంలో చంద్రబాబునాయుడు భద్రతలో అనేక వైఫల్యాలుచోటుచేసు కున్నాయని తెలిపారు.. కొంతమంది పోలీసు అధికారులు కొన్ని దురుద్ధేశాలతో భద్రతా ఏర్పాట్లను సరిగా చేయటం లేదని పేర్కొన్నారు. అలాంటి అధికారులు తన విధులు సక్రమంగా నిర్వహించేలా ఆదేశాలు ఇవ్వండి అంటూ పేర్కొన్నారు. పర్యటనలోఎలాంటి భద్రతా వైఫల్యాలు చోటుచేసుకున్నా పరిణామాలు తీవ్రంగా ఉంటాయన్నారు. ఈమేరకు చంద్రబాబు పర్యటన షెడ్యూల్‌ను లేఖకు జతచేసి డిజిపి పంపించారు.

# రాయలసీమ వాసులు చంద్రబాబు జిమ్మిక్కులను నమ్మరు

**రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి**

**తిరుపతిరూరల్, ఆగస్టు 01 ప్రభాతవార్త:** రాయలసీమ ప్రాజెక్టులపై అర్హత చంద్రబాబునాయుడుకు లేదని, రాయలసీమ ప్రజలు చంద్రబాబు జిమ్మిక్కులను నమ్మరని రాష్ట్ర అటవీ,ఇంధనపర్యావరణ, శాస్త్రసాంకేతిక, భూగర్భ గనుల శాఖ మంత్రి పెద్దిరెడి రామచంద్రారెడ్డి అన్నారు. మంగళవారం తిరుపతిలో మంత్రి స్వగృహంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రి పెద్దిరెడ్డి మాట్లాడుతూ 14 సంవత్సరాలుగా ముఖ్యమంత్రిగా స్వంత నియోజకవర్గం కుప్పంకు నీరు అందించలేని అసమర్ధుడు చంద్రబాబునాయుడు అని ఏద్దేవ చేసారు. రాయలసీమకు చంద్రబాబు ఏం చేశాడో....వైయస్సార్ , వైయస్.జగన్ ఏం చేసారో కుప్పంలో చర్చకు రావాలని సవాల్ విసిరారు. గండికోట ద్వారా పుంగనూరు, తంబళ్లపల్లి, పీలేరు, మదనపల్లికి నీరు అందించేందుకు సి.ఎం. వైయస్. జగన్మోహన్‌రెడ్డి సిద్దమైనారని, ఆవులపల్లి, నేతిగుంట్లపల్లి, ముదిపేడు ప్రాజెక్టులు నిర్మిస్తుంటే సుప్రీమ్ కోర్టుకు వెళ్ళి ఆ పనులు అడ్డుకుంది చంద్రబాబు కాదా అని ప్రశ్నించారు. హంద్రీ-నీవాకు దివగంత ముఖ్యమంత్రి వైయస్.రాజశేఖర్‌రెడ్డి 5సంవత్సరాల కాలంలో 95శాతం పూర్తి చేస్తే, ఆ తర్వాత సి.ఎం.గా చంద్రబాబు మిగిలిన 5శాతం పనులు కూడా పూర్తి చేయలేదని ఆరోపించారు. కమీషన్లకు కక్కుర్తిపడి కుప్పం బ్రాంచ్ కెనాల్‌ను పూర్తి చేయలేదని, రూ.200 కోట్ల అంఛనా వ్యయాన్ని రూ.440 కోట్లకు పెంచి, సి.యం. రమేష్‌కు పనులు కట్ట బెట్టింది చంద్రబాబు కాదా అని ప్రశ్నించారు. కుప్పం నియోజకవర్గానికి మేలు చేసే పాలెం రిజర్వాయర్‌పై స్టే తేవడానికి చంద్రబాబే సుత్రధారని పెద్దిరెడ్డి విరుచుకుపడ్డారు. అనాడు వైయస్సార్...నేడు వైయస్. జగన్ వల్లే రాయలసీమకు నీళ్ళు రాయలసీమకు ప్రాంతానికి చంద్రబాబు ఏం చేశాడో...అనాడు వైయస్సార్ హయాంలోను...నేడు ముఖ్యమంత్రి వైయస్. జగన్మోహన్‌రెడ్డి ఏం చేసారో చర్చిందేందుకు సిద్దమా అని సవాల్ విసిరారు. రాయలసీమ ప్రాజెక్టుల కోసం చంద్రబాబు తలపెట్టిన యాత్ర కేవలం సి.ఎం. వైయస్. జగన్మోహన్‌రెడ్డి రాయలసీమకు చేస్తున్న మంచిని చూసి ఓర్వలేక చేసే ఏడు యాత్ర' అని ఏద్దేవ చేసారు. 14 సంవత్సరాలుగా ముఖ్యమంత్రి ఉన్న చంద్రబాబు రాయలసీమకు, కుప్పాకి ఏమి చేయకపోగా ఇటీవల కుప్పానికి వచ్చిన సమయంలో 6నెలలు సమయం ఇస్తే చాలు హంద్రీ-నీవా పూర్తి చేస్తానని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. శ్రీశైలంకు వరద నీరు వస్తుంటే...వరదలు తగ్గన తర్వాత సిఎం. వైయస్.జగన్మోహన్‌రెడ్డి ఆలోచన చేసి 60 రోజుల్లో 40 టిఎంసిల హంద్రీ-నీవాకు తరలించేందుకు కాలువలను వెడల్పు చేసి, నీరు అందించేందుకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. రాయలసీమ, నెల్లూరు ప్రాంతానికి 59 టిఎంసిల నీరు అందించేందుకు తెలుగు గంగ ప్రాజెక్టును చేపట్టినట్లు తెలిపారు. 1985 నుండి 2004 వరకు ఈ ప్రాజెక్టు కోసం ఖర్చు చేసింది 1788.75 కోట్ల రుపాయాలన్నారు.

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
వార్త
బుధవారం, 2 ఆగస్టు 2023


# ఘనంగా దామా సుబ్బారావు జన్మదిన వేడుకలు

అనంతరం వృద్ధులకు నిత్యావసర సరుకుల పంపిణీ




11లో

# విశాఖలో పర్యటించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి

కైలాసపురంలో ఇనార్బిట్ మాల్ నిర్మాణ పనులకు భూమి పూజ






11లో

## తెలంగాణ విద్యుత్ బకాయిలను వసూలు చేస్తాం



రాజ్యసభలో విజయసాయిరెడ్డి ప్రశ్నకు మంత్రి జవాబు 11లో

# మార్పా.. కొనసాగింపా..!

- టిటిడి చైర్మన్ పీఠం ఎవరికో! - ఆఖర్లో బీసీలకిస్తే తప్పదు సంకేతాలకు ఆస్కారమని వెనకంజ -ఈసారి రేసులో ఆర్యవైశ్యలు

విశాఖపట్నం, ఆగస్టు 1, ప్రభాతవార్త

తిరుమల తిరుపతి దేవస్థానం కొత్త చైర్మన్, పాలకమండలి నియామకం రాష్ట్రంలో ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. వచ్చేనెల 12వ తేదీతో ప్రస్తుత చైర్మన్ వైవీ సుబ్బారెడ్డితో పదవీకాలం పూర్తి కానుండడంతో కొత్త చైర్మన్ పదవిపై అనేకమంది ఆశలు పెట్టుకున్నారు. ప్రపంచ మిగతా 11లో

# ఏయూలో కొత్తగా హాబ్ ఏర్పాటు

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి






11లో

# సేవలు అందించడమే ప్రధాన లక్ష్యం : హెటిరో ప్రతినిధులు

- జిల్లా పంచాయితీ కార్యాలయానికి కంప్యూటర్ల వితరణ - అభినందించిన డిపిఓ




11లో

## రాష్ట్ర ముఖ్యమంత్రికి ఘనస్వాగతం పలికిన ఆడారి



11లో

## కార్పొరేషన్ ద్వారా తెచ్చిన అప్పులను దాచేశారు...

- మద్యం మీద తెచ్చిన అప్పులు దాచేశారు... - ప్రభుత్వ భూములు, ఆస్తులు తాకట్టులోను, ఇతర మార్గాల ద్వారా తెచ్చిన అప్పులు దాచేశారు - రాష్ట్రాన్ని అప్పుల సుడిగుండంలో నెట్టేసిన మీరు గడచిన నాలుగున్నరేళ్ళలో ఏ ఒక్క నెలలోనైనా అప్పు చెయ్యని నెల ఒక్కటైనా ఉందా చెప్పండి జగన్‌మోహన్‌రెడ్డి గారు..? : ట్విట్టర్ వేదికగా ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు 11లో





## రాష్ట్ర ప్రభుత్వం చేసిన అప్పులపై శ్వేతపత్రం ఎందుకు విడుదల చేయడం లేదు

బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి 11లో

# రాష్ట్ర ముఖ్యమంత్రికి ఘన స్వాగతం పలికిన అతిరథ మహారథులు



9లో

# మహిళలపై జరుగుతున్న హింసను అరికట్టాలి

నక్కపల్లి, ఆగస్టు 1 ప్రభాతవార్త



మహిళలపై జరుగుతున్న హింసను అరికట్టాలని ఐద్వా ఆధ్వర్యంలో బస్సు యాత్రగడచిన రాత్రి మండలంలో రాజయ్యపేటకు చేరుకుంది. ఈ సంధర్భంగా రాజయ్యపేట గ్రామంలో కళాకారులు కళాప్రదర్శనలు పాటలు గ్రామస్థులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఐద్వారాష్ట్రఅధ్యక్షులు బీప్రభావతి, సత్యవతి, రమణి, పూర్ణ, మాణిక్యం, చంద్రకళ, ఎంఅప్పలరాజు, ఎంసత్యనారాయణ, ఎంమహేష్‌బాబు, ఎంరాంబాబు, జి.సోమేశ్వరరావు, సిహెచ్‌సోమేష్, పిశ్రీను, ఎం.జాన్, ఎంభయ్యన్న, పిరమణ, కెభూలోక, కెకాశీరావు తదితరులు పాల్గొన్నారు.

# 108 సేవలు వినియోగించుకోండి



నక్కపల్లి, ఆగస్టు 1 ప్రభాతవార్త

అచ్చుతాపురం మండలంలోగల 108 వాహనాలను అనకాపల్లి డివిజన్ అధికారి నాగేష్ ఆకస్మాత్తుగా తనిఖీచేశారు. వాహనంలో ఉన్న బయోమెడికల్ ఎక్విప్మెంట్ గురించి అడిగి తెలుసుకున్నారు. స్థానిక మండలి పరిధిలో గల గ్రామాల మహిళలు బాలింతలు గర్భిణులు అలాగే ప్రతినెల 9వ తేదీన గర్భిణులకు చికిత్స నిమిత్తం హాస్పిటల్‌కు వెళ్ళేందుకు ఈ 108 సేవలను వినియోగించుకోవాలని కోరారు. అదేవిధంగా శిశుమరణాలు రేటు తగ్గించే చర్యల్లో భాగంగా ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన నవజాతిశిశు అంబులెన్సు అనకాపల్లి ఏరియా హాస్పిటల్‌లో పెట్టారని ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధికారి నాగేష్‌తో పాటుగా స్థానిక 108 సిబ్బంది ఈఎంటి అప్పలనాయుడు, ఫైలట్ రామకృష్ణరాజు పాల్గొన్నారు.

# నాణ్యతలేని రోడ్డు నామరూపాలు లేకుండా పోయింది

## రివిట్‌మెంట్ -బిటితో కలిపి రూ. 96 లక్షలు

చింతూరు ఆగస్టు 1 ప్రభాతవార్త



చింతూరు చట్టి మద్య గత ఏడాది వరదల తరువాత దాదాపు రూ॥96లక్షలతో నిర్మించిన బిటి రోడ్డు దాదాపు 8నెలల కాలానికే నామరూపాలు లేకుండా పోయింది. గోదావరి-శబరి నదులకు వరదలు సంభవించి చింతూరు శబరి నది వంతెనను కలిపే అప్రోచ్ రెండు వైపుల వరద ప్రవాహ వేగానికి ఒక వైపు కొట్టుకోని పోయింది. చింతూరు బార్‌షాపు నుండి సంతపాకల రోడ్డు వరకు రోడ్డు గోతులు పడింది. చట్టి వైపు శబరి వంతెన అప్రోచ్ రోడ్డు చివరి నుండి గిరిజన సీమ కార్యాలయం వరకు రోడ్డు అక్కడక్కడ లేచిపోయి అప్రోచ్‌కు గండిపడింది. దాంతో స్పందించిన అప్పటి రోడ్లు భవనాల శాఖ అధికారులు దాదాపు రూ॥96 లక్షల అంచనాతో రోడ్డుకు మరమత్తులు, అప్రోచ్‌కు మరమత్తులు, రివిట్‌మెంట్ చేయించారు. ఈ ఏడాది జూన్ వర్షాల నాటికే రోడ్డు అక్కడక్కడ లేచిపోయి మళ్ళి గుంతలు పడ్డాయి. జూన్‌లో కుంభ వృష్టికి రోడ్డు మొత్తం అద్వాన్నంగా తయారైంది. మరి లక్షలు వెచ్చించారు, కనీసం రెండు సంవత్సరాల మెంటినెన్స్ ఉంటుంది కాబట్టి తక్షణం మరమత్తులు చేసి బిటి రోడ్డును పునరుద్దరించాలి. ఆ దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుకుంటూ..

# కుమ్మూరు గ్రామాన్ని 41.15 కాంటూరు చేర్చాలి



చింతూరు ఆగస్టు 1 ప్రభాతవార్త

కుమ్మూరు గ్రామాన్ని 41.15 కాంటూరులో చేర్చాలని కోరుతూ కుమ్మూరు గ్రామస్తులు మంళవారం చింతూరు ఐటిడిఎ కార్యాలయంలో జిల్లా కలెక్టర్‌ను కల్సి వినతి పత్రం అందించారు. తమ గ్రామములోని 1100 ఎకరాల సాగుభూమి పోలవరం వరదలో మునిగిపోతుందని, తక్షణం తమ గ్రామాన్ని 41.15కాంటూరులో కలిపి ప్రతి ఎకరానికి 2013 భూసేకరణ చట్ట ప్రకారం రూ॥1050000 ఇవ్వాలని, 18సం॥ నిండిన ప్రతి ఒక్కరికి కుటుంబంగా గుర్తించి ఆర్ అండ్ ఆర్ ఇవ్వాలని, నిత్యం వరదలతో ఇబ్బంది పడే కంటె ప్రభుత్వం కల్పించే పునరావాసనికి వెళ్ళటానికి తాము సిద్దంగా ఉన్నట్టు గ్రామస్తులు వినతిపత్రంలో కలెక్టర్‌కు వివరించారు. ఈ కార్యక్రమములో కుర్సం వెంకన్నబాబు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఎన్.హెచ్.326కు తాత్కాలిక మరమ్మత్తులు





చింతూరు ఆగస్టు 1 ప్రభాతవార్త

చింతూరు నుంచి ఒడిశాను కలిపే జాతీయ రహదారి యన్.హెచ్.326కు ఎర్రంపేట డిపో మలుపు బిటి రోడ్డుపై రెండు పెద్ద పెద్ద గోతులు ఏర్పడ్డాయి. అయినా సంబంధిత అధికారులు చాలా నెలలుగా దానికి ఎటువంటి మరమత్తులు చేయకపోవటంతో రోజు రోజుకు గోతులు పెద్దగా అవుతున్నాయి. వర్షాలకు ఆ గోతుల్లో మోకాలు లోతు నీళ్ళు నిలబడి ప్రమాదకరంగా మారాయి. దాంతో స్పందించి చింతూరు యంపిడివో వెంకటరత్నం ఆధ్వర్యంలో ట్రాక్టర్లతో గ్రావెల్ తెప్పించి జేసిబితో గోతులు బూడ్చి తత్కలిక మరమత్తులు చేయించారు. దాంతో కాస్త ఇబ్బంది తప్పినట్టు అయ్యింది.

# శాంతినెలకొల్పబడాలి.. హింస తొలగిపోవాలి

## 'మణిపూర్'పై మండల కేంద్రంలో పాస్టర్ల శాంతి ర్యాలీ

కొయ్యూరు, ఆగస్టు 1, ప్రభాతవార్త



మణిపూర్‌లో శాంతి నెలకొల్పబడాలని, హింస తొలగింపబడాలని కోరుతూ మంగళవారం మండల కేంద్రంలో పాస్టర్లు, క్రైస్తవవిశ్వాసులు శాంతిర్యాలీ నిర్వహించారు. మండలపాస్టర్ల యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించబడిన ఈ ర్యాలీలో పాస్టర్లు, విశ్వాసులు శాంతికై పెద్దఎత్తున నినాదాలు చేశారు. మణిపూర్‌లో హింసకు కారకులైనవారు శిక్షించబడాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లయూనియన్ జిల్లాఅధ్యక్షులు వి.తిమోతి, జిల్లా వర్కింగ్‌ప్రెసిడెంట్ డి.గాబ్రియేలు, థామస్, మండలాధ్యక్షులు బి.మోషె, సీనియర్‌పాస్టర్లు భూషణం, విల్సన్, డి.మోసెస్, మండలంలోని క్రైస్తవసమాజం, బిఎస్ఎన్ఎల్ అడ్వయిజరీకమిటి సభ్యులు నర్సికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు నూతన టెక్‌హోమ్ రేషన్ ప్రారంభ కార్యక్రమం : రాజవొమ్మంగి సిడిపిఓ : ఎల్.దేవమణి

రాజవొమ్మంగి, ఆగష్టు 1, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు వై.యస్.జగన్మోహన్‌రెడ్డి ఆగష్టు రెండో తేదీన నూతనంగా ప్రారంబిస్తున్న టేక్‌హోమ్ రేషన్ కార్యక్రమ అనంతరం అదే కార్యక్రమాన్ని రాజవొమ్మంగి మండలపరిషత్ కార్యాలయంలో యంపిపి, జెడ్‌పిటిసి, మండలస్థాయి ప్రజాప్రతినిధులు చేతులు మీదుగా యంపిడిఓ యల్.యాదగిరేశ్వరరావు సమక్షంలో ప్రారంబించడం జరుగుతుందని రాజవొమ్మంగి సిడిపిఓ ఎల్.దేవమణి తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాలు పరిధిలో గర్భవతులు, బాలింతలకు టేక్ హోమ్ రేషన్ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఇప్పుడు వారి ఇంటికి వెళ్ళి టేక్ హోమ్ రేషన్ ఇస్తామన్నారు. ప్రస్తుతం గర్భిణీలు 285 మంది, బాలింతలు 273 మంది ఉన్నారన్నారు.

# 72వ వార్డులో పర్యటించిన సిరట్ల వాసు

గాజువాక, ఆగస్టు 1, ప్రభాతవార్త



జీవీఎంసీ 72వ వార్డు సంద్రానిపాలెంలో కాలనీ వాసులను వార్డు ఇంచార్జి సిరట్ల శ్రీనివాస్(వాసు) కలిసి అక్కడ వారు చెప్పిన సమస్యల గురించి తెలుసుకోవడం జరిగింది. వినాయక ఆవాస్ అపార్టుమెంట్‌కు మున్సిపల్ వాటర్ సమకూర్చమని, రోడ్డు చాలా అధ్వానంగా ఉందని అక్కడ చెత్త అంతా అదే రోడ్డు మీద పోగు వేస్తున్నారని చెప్పారు. ఆయన వెంటనే స్పందించి శానిటరీ ఇన్స్పెక్టర్ ఈశ్వరరావు, సూపర్‌వైజర్ దేవుడు, సచివాలయం ఇమునిటీస్ సెక్రటరీ వంశీ, వాలంటీర్ కుమారి, వాటర్ వర్క్ ఇన్స్పెక్టర్ శేఖర్‌ని పిలిపించి సమస్యల మీద తగిన చర్యలు తీసుకోవల్సిందిగా చెప్పారు. సమస్యలన్నీ అతి త్వరలోనే పరిష్కరిస్తామని వాసు చెప్పారు. కార్యక్రమంలో విజయ, రమ్య, మణి, కావ్య, శ్యామల తదితరులు పాల్గొన్నారు.

# ర్యాలీగా ముఖ్యమంత్రికి స్వాగతం పలికిన నాయకులు



గాజువాక, ఆగస్టు 1, ప్రభాతవార్త

ఇనార్బిట్‌మాల్ శంకుస్థాపన కోసం విశాఖపట్నం విచ్చేసిన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి స్వాగతం పలకడానికి 59వ వార్డు వైసీపీ అధ్యక్షులు పశ్చిమ నియోజకవర్గ ట్రేడ్ యూనియన్ ఇంచార్జి పుర్రె సురేష్‌యాదవ్ ఆధ్వర్యంలో భారీగా తరలివెళ్లడం జరిగింది. కార్యక్రమంలో సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, అభిమానులు పాల్గొన్నారు. సుమారు 150కు పైగా బైకులతో ర్యాలీగా వెళ్లారు.

# అభివృద్ధి పనులకు శంకుస్థాపన

గాజువాక, ఆగస్టు 1, ప్రభాతవార్త



జీవీఎంసీ 67వ వార్డులో రోడ్లు, డ్రైనులకు గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన జరిగింది. 36లక్షలతో లక్ష్మీకాంత్ థియేటర్ వెనుక ఉన్న శంకర్‌నగర్ రోడ్డు, సీసీ రోడ్డు, కాలువలకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గాజువాక నియోజకవర్గంలో ఉన్న ప్రతీ వార్డు అభివృద్ధి పూర్తిగా చేస్తామన్నారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ పల్లా చినతల్లి, వార్డు కార్పొరేటర్ పల్లా శ్రీనివాస్, నాయకులు పల్లా పెంటారావు, అచ్చెంనాయుడు, లక్ష్మీ, అన్నపూర్ణ, ఈశ్వరమ్మ, వార్డు మహిళలు, పెద్దలు పాల్గొన్నారు.

# విద్యార్థులల్లో ప్రతిభ ఉన్నతస్థాయికి దోహదం : జెడ్డంగి ఎస్ఐ టి.రఘునాధరావు



రాజవొమ్మంగి, ఆగష్టు 1, ప్రభాతవార్త

పదోతరగతి పరీక్షల్లో అత్యున్నత మార్కులు ఉన్నతస్థాయికి దోహద పడతాయని జెడ్డంగి ఎస్ఐ టి.రఘునాధరావు అన్నారు. అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండలం చెరుకుంపాలెం పంచాయతీ బోర్నగూడెం గ్రామ గిరిజన సంక్షేమ ఆశ్రమోన్నత పాఠశాలలో ప్రధానోపాద్యాయులు బొంకు ఎజ్రాశాస్త్రి అద్యక్షతన మంగళవారం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఈఏడాది పదోతరగతి పరీక్షల్లో ప్రతిభ చాటిన యాట్ల నిఖిల్‌రెడ్డి, ముర్ల రామచరణ్, దుంపా సన్నిబాబులను ఎస్ఐ అభినందించి బహుమతులను అందించి ప్రసంశించారు. ఈసందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఎస్ఐ మాట్లాడుతూ విద్యార్థులకు పదోతరగతి మార్కులే కీలకమని అన్నారు. ఈవిద్యార్థులు స్పూర్తితో ప్రతీ విద్యార్థి అత్యున్నత మార్కులను సాదించాలన్నారు. అనంతరం ఎస్ఐని ఉపాద్యాయులు పూలమాలలు వేసి శాలువాలను కప్పి సత్కరించారు. కార్యక్రమంలో ప్రధానోపాద్యాయులు బొంకు ఎజ్రాశాస్త్రి, కానిస్టేబుల్‌లు ప్రసాద్‌రెడ్డి, కుమార్, ఉపాద్యాయులు దుంపా వరప్రసాద్, బొడారపు కృష్ణ, పి.గంగన్నదొర, ఏ.సతీష్, జె.నాయకులు, కె.రాంబాబు, జి.ధర్మరాజు, కె.విజయబాబు, పి.విశ్వనాధ్‌రెడ్డి, పి.శివప్రసాద్, ఎల్.పాండు, విద్యార్థులు పాల్గొన్నారు.

# బుషికొండ బీచ్‌లో గుర్తుతెలియని మృతదేహం

ఆరిలోవ, జూలై 1, ప్రభాతవార్త



ఆరిలోవ పోలీస్‌స్టేషన్ పరిధిలోగల బుషికొండ బీచ్‌లో మంగళవారం గుర్తు తెలియని మృతదేహం లభ్యమయింది. శాంతి భద్రతల ఎస్.ఐ.జి. అప్పారావు తెలిపిన వివరాలు మేరకు బుషికొండ బీచ్ వొద్దున ఉన్న రాళ్ళపై ఓ యువకుడి మృతదేహం ఉండడంతో స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం అందజేశారు. దీంతో పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం కె.జి.హెచ్‌కు తరలించినట్లు తెలిపారు. మృతుడు కూడి చేతిపై గణేష్ అనే పేరుతో పచ్చబొట్టు ఉన్నట్లు తెలిపారు. ఎవరైన మృతదేహాన్ని గుర్తించినట్లుయితే ఆరిలోవ పోలీసులకు సంప్రదించాలని సీఐ తెలిపారు. ఈ కేసు సీ.ఐ. సోమశేఖర్ ఆధ్వర్యంలో కేసు నమోదు చేసి ఎస్.ఐ. అప్పారావు ధర్యాప్తి చేస్తున్నారు.

# జెడ్డంగి పిహెచ్‌సిలో ఆశవర్కర్ల సమావేశం



రాజవొమ్మంగి, అగష్టు 1, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలం జెడ్డంగి పిహెచ్‌సిలో మంగళవారం ఆశవర్కర్లు సమావేశం జరిగింది. ఈసందర్భంగా డా.యామినిప్రియ మాట్లాడుతూ కొత్తగా యూవిన్ యాప్‌లో ప్రతీ గర్భిణీ స్త్రీ, 5సం.లోపు చిన్నారుల వ్యాక్సినేషన్ వివరాలను నమోదు చేసి ఆన్‌లైన్‌లో పంపాలన్నారు. సీజనల్ వ్యాధులు, కళ్ళకలకలు, విషజ్వరాలు వంటి వ్యాధులను గృహసందర్శనలో గుర్తించి పిహెచ్‌సికి పంపించాలన్నారు. ఆన్‌లైన్ పనులు జాప్యం లేకుండా ఎప్పటిపనులు అప్పుడే పూర్తి చేయాలని సూచించారు. ఆశవర్కర్లు మెడికల్ కిట్లను అందించారు. జాతీయ రహదారి పనుల కోసం వలస వచ్చిన కూలీలకు జ్వరపీడితులను గుర్తించి డా.యామిని ప్రియ వైద్యపరీక్షలను చేసి మందులను అందించారు. వలస కూలీలకు దోమతెరలను కూడా డా.యామిని ప్రియ అందించారు. దోమలు నివారణలో భాగంగా యాంటీలార్వా కార్యక్రమంపై మలేరియా టెక్నికల్ సూపర్‌వైజర్ పల్లాల సోమరాజురెడ్డి అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో డా.యామిని ప్రియ, హెల్త్‌ఎడ్యుకేటర్ సుధాకర్, హెఛ్‌వి వెంకటరమణ, హెల్త్‌అసిస్టెంట్లు కంచెం శ్యామూల్, శింగిరెడ్డి పద్ధరాజు, ఎల్‌టి సత్యనారాయణ, యం.టి.యస్ సోమరాజురెడ్డి, ఎఎన్ఎమ్‌లు, ఆశవర్కర్లు పాల్గొన్నారు.

# గింజర్తిలో వరుసక్రమంలో వరినాట్లపై శిక్షణ

రాజవొమ్మంగి, అగష్టు 1, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం తంటికొండ పంచాయతీ గింజర్తి గ్రామంలో మంగళవారం విజయవాహిని చారిటబుల్ ఫౌండేషన్ శాంకేతిక నిపుణులు డా.అప్పలరాజు ఆద్వర్యంలో రైతులకు వరినాట్లపై శిక్షణ కార్యక్రమం జరిగింది. వరి నాట్లు వరుస క్రమంలో (లైన్ ఊడుపు) వలన అధిక దిగుబడి, చీడపీడలు నివారణ జరుగుతుందని వివరించారు. పొలాల్లో కలుపు నివారణ, పిచికారీ చేయడానికి లైన్ ఊడుపు చాలా ఉపయోగకరమని అన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ ఆగూరి శుభలక్ష్మి, డా.అప్పలరాజు, గింజర్తి గ్రామరైతులు, ఫీల్డ్‌కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.

# దూసరపాములో పారిశుద్ధ్య నిర్మూలనా కార్యక్రమాలు

రాజవొమ్మంగి, అగష్టు 1, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండలం దూసరపాము గ్రామ ఎస్సీ కాలనీలో మంగళవారం సర్పంచ్ చీడి శివ పర్యవేక్షణలో పారిశుద్ధ్య నిర్మూలనలో భాగంగా డ్రెయిన్లలో పూడికతీత పనులు చేసారు. వీధి రోడ్లకు ఇరుప్రక్కల డ్రెయిన్లలో చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలు వేయకూడదని సర్పంచ్ సూచించారు. డ్రెయిన్లలో ఎప్పటి నీరు అప్పుడే దిగువ ప్రాంతాలకు వెళ్ళిపోయేలా ప్రతీ ఒక్కరూ బాధ్యత వ్యవహరించాలని సర్పంచ్ శివ అన్నారు. డ్రెయన్లలో నీరు నిల్వ ఉంటే దోమలు పెరిగి వ్యాధులు బారినపడే అవకాశం ఉంటుందన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ చీడి శివ, ఉపసర్పంచ్ అధికారి సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి, ఇన్‌చార్జి ఇఓపిఆర్డీ శ్రీనివాస సుబ్రమణ్యం, జెఇ లోవప్రసాద్, కలవలపల్లి రాంబాబు, మంతెన ముసలయ్య, కనిగిరి రాజబాబు, వార్డుమెంబరు చీడి గంగ పాల్గొన్నారు.

# ముగ్గురు బైకు దొంగలు అరెస్ట్

## 10 ద్విచక్రవాహనాలు స్వాధీనం : పాడేరు ఎఎస్పీ కె.ధీరజ్

పాడేరు, ఆగస్టు 1, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు, జి.మాడుగుల, చింతపల్లి అలాగే చుట్టు ప్రక్కల గ్రామాల్లో గత మూడు నెలలువ్యవధిలో ధ్వీఛక్రవాహనాలు తరుచూ దొంగతనాలు జరుగుతుండటం వలన పాడేరు ఎఎస్పీ కె.ధీరజ్ ధ్వీఛక్రవాహనాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసారు. ఇందులో భాగంగా పాడేరు పోలీస్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బి.సుధాకర్ ఆధ్వర్యంలో సిసిఎస్ మరియు పాడేరు పోలీస్ సిబ్బందిని ప్రత్యేక బృంధాలుగా ఏర్పాటు చేసి బైక్ దొంగతనాలకు పాల్పడుతున్న దొంగలపై ప్రత్యేక నిఘా పెట్టారు. ఇందులో భాగంగా బైక్ దొంగతనాలకు పాల్పడుతున్న ముగ్గురు నిందితుల్ని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి సుమారు రూ/- 7లక్షల, 80 వేల రూపాయలు విలువ గల పది ధ్వీఛక్రవాహనాలను స్వాధీనం చేసుకున్నారు. బైక్ దొంగలు పల్సర్ బైకులను టార్గెట్ గా చేసుకుని వాటిని దొంగతనం చేసి వాటిని మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలైన ఒడిస్సా సరిహద్దు గ్రామాల్లో అమ్మడానికి సిద్ధంగా ఉంచారని స్థానిక విలేకరుల సమావేశంలో పాడేరు ఎఎస్పీ కె.ధీరజ్ వెల్లడించారు. పాడేరు, జి.మాడుగుల, చింతపల్లి మరియు కొత్తవలస పోలీస్ స్టేషన్ లో అదుపులోకి తీసుకున్న ముగ్గురు నిందితులపై కేసులు నమోదు అయి ఉన్నాయన్నారు. బైక్ దొంగతనాలకు పాల్పడిన ముగ్గురు నిందితులపై కేసు నమోదు చేసి అరెస్టు చేసి పాడేరు కోర్టులో హాజరు పరచగా రిమాండ్‌కు ఆదేశించడంతో జైలుకు పంపించడం జరిగిందని ఎఎస్పీ ధీరజ్ తెలిపారు. బైక్ దొంగతనాలకు పాల్పడిన వారి వివరాలు ఈవిధంగా ఉన్నాయి. జి.మాడుగుల మండలం కె.కోడాపల్లి పంచాయితీ కొత్తూరు గ్రామానికి చెందిన చిక్కుడు కామేశ్వరరావు(21), అలాగే జి.మాడుగుల మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన సీదరి మహేష్(20), జికెవీధి మండలం మొండిగెడ్డ పంచాయితీ కొత్తవాడ గ్రామానికి చెందిన కొర్రా శ్రీను(20) అనే ముగ్గురు బైక్ దొంగలను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్టు ఎఎస్పీ ధీరజ్ తెలిపారు. బైక్ దొంగతనాలకు పాల్పడుతున్న చిక్కుడు కామేశ్వరరావుపై గతంలో నెల్లూరు జిల్లాలో రెండు హత్య కేసులు, రెండు బైక్ దొంగతనం, ఒక కారు దొంగతనం కేసులో అరెస్టు అయి జువైనల్ హోంకి వెళ్లి తిరిగి వచ్చిన తర్వాత కూడా మళ్లీ దింగతనాలు చేయడం మొదలు పెట్టాడని ఎఎస్పీ ధీరజ్ తెలిపారు. ఈ సమావేశంలో పాడేరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బి, సుధాకర్, పాడేరు పోలీస్ సబ్‌ఇన్‌స్పెక్టర్ జి.లక్ష్మణరావు సిబ్బంది పాల్గొన్నారు.

# బంగారుమెట్ట-చింతగున్నలు రహదారికి అడ్డంగా పడిన పెద్ద పెద్ద బండరాళ్లు

## వాహన రాకపోకలు బంద్





పాడేరు, ఆగస్టు 1, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా మన్యంలో కురుస్తున్న భారీ వర్షాలు కారణంగా పాడేరు మండలం బంగారుమెట్ట, చింతగున్నాలు వెళ్లే రహదారి మధ్యలో పెద్దపెద్ద బండరాళ్లు అడ్డంగా పడిపోయాయి. దీంతో అటువైపుగా వెళ్ల నున్న వాహనప రాకపోకలు పూర్తిగా స్థంభించుకుపోయాయి. దీంతో చింతగున్నాలు, మాతికబంద గ్రామాలకు చెందిన గిరిజనులు రోడ్డుకడ్డంగా పడిఉన్న రాళ్ల తొలగించారు. అయితే పెద్ద పెద్ద బండరాళ్ల తొలగించడానికి వీలు లేకపోవడంతో రోడ్డు కడ్డంగానే బండరాళ్లు ఉన్నాయి. దీంతో అధికారులు స్పందించి రోడ్డుకడ్డంగా పడి ఉన్న బండరాళ్ల తొలగించి యధావిధిగా వాహనాలు రాకపోకలు జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆయాగ్రామాల గిరిజనులు కోరుతున్నారు.

# 3న జరగనున్న రాష్ట్ర మన్యం బంద్‌కు ఆదివాసీ వికాస్ పరిషత్ సంపూర్ణ మద్దతు



పాడేరు, ఆగస్టు 1, ప్రభాతవార్త

మణిపూర్ రాష్ట్రంలో ఆదివాసీలపై జరుగుతున్న సంఘటనలకు నిరసనగా ఈనెల 3వ తేదీన జరపతలపెట్టనున్న రాష్ట్ర మన్యం బంద్‌కు ఆదివాసీ వికాస్ పరిషత్ సంపూర్ణ మద్దతు తెలుపుతున్నామని ఆదివాసీ వికాస్ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు అడపా బొంజునాయుడు పేర్కొన్నారు. 3వ తేదీన జరగనున్న రాష్ట్ర మన్యం బంద్‌ను శాంతియుతంగా పార్టీలకు అతీతంగా నిర్వహించాలని బంద్ నిర్వాహకులను రాష్ట్ర అధ్యక్షులు బొంజునాయుడు కోరారు. బంద్ విజయవంతానికి అన్ని వర్గాలకు చెందిన ఆదివాసీలంతా విధిగా పాల్గొనాలని బొంజునాయుడు పిలుపునిచ్చారు. స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ బంద్ పేరుతో ఆదివాసీల కార్యకలాపాలకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా అంతరాయాలు లేకుండా బంద్ శాంతి యుతంగా జరగాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు బూడిదె చిట్టిబాబు, మహిళా ఉపాధ్యక్షురాలు జి.లక్ష్మికొండమ్మ, ఎస్.సావిత్రి, రూడి రమణమ్మ, జిల్లా కోశాధికారి కోడా విశ్వనాధం, జిల్లా ప్రధాన కార్యదర్శి బడంగి సూర్యకళ, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎల్, వేమరాజు పాత్రుడు తదితరులు పాల్గొన్నారు.

# అల్లూరి జిల్లాలో జోరుగా వ్యవసాయ పనులు

## అల్లూరి జిల్లాలో వర్షపాతం నమోదు వివరాలు

పాడేరు, ఆగస్టు 1, ప్రభాతవార్త



అల్లూరిసీతారామరాజు జిల్లా లో ఎడతెరిపి లేకుండా వర్షం పడుతునేఉంది. దీంతో ఖరీఫ్ సీజన్‌లో వ్యవసాయ పనులు అల్లూరి జిల్లా మన్యంలో జోరందుకున్నాయి. వర్షాలు కురుస్తుండటంతో గిరిజన రైతులుపంట పొలాల్లో వరినాట్లు వేసే పనుల్లో నిమగ్నమై ఉన్నారు. కొంత మంది పంట పొలాలను సదును చేయడం దుక్కు దున్నటం అలాగే వరినాట్లు వేయడానికి పెరిగిన నారును తీసే పనుల్లో రైతులు, మహిళలు బిజీబిజీగా గడుపుతున్నారు. ఖరీఫ్ వ్యవసాయానికి వర్షం నీరు అందుబాటులో ఉండటంతో రైతులు వ్యవసాయ పనులు ముమ్మరంగా చేస్తున్నారు. అల్లూరిసీతారామరాజు జిల్లా పరిధిలో ఉన్న 22 మండలాల్లో మంగళవారం నమోదు అయిన వర్షపాతం వివరాలు ఈవిధంగా ఉన్నాయి. అల్లూరి జిల్లా పరిధిలో పాడేరు మండలంలో 38.2 మిల్లీమీటర్లు వర్షపాతం నమోదు కాగా హుకుంపేట మండలంలో 25.4 మిల్లీ మీటర్లు వర్షపాతం నమోదు కాగా, పెదబయిలు మండలంలో19.8 మిల్లీమీటర్లు, వై.రామవరం మండలంలో 13.1 మిల్లీమీటర్లు, చింతపల్లి మండలంలో 11.6, మి.మీ, అరకువేలీ మండలంలో 10.3, గూడెంకొత్తవీధి మండలంలో 10.3, రాజవొమ్మంగి మండలంలో 9 మిల్లీమీటర్లు, ముంచంగిపుట్టు మండలంలో 8.9 మిల్లీమీటర్లు, కూనవరం మండలంలో 6.5, కొయ్యూరు మండలంలో 6.4, అడ్డతీగల మండలంలో 6.1, డుంబ్రిగుడ మండలంలో 4.8, మారేడుమిల్లి మండలంలో 3.5, ఎటపాక మండలంలో 2.2, చింతూరు మండలంలో 1.6, గంగవరం మండలంలో 1.6, అనంతగిరి మండలంలో 1.3, వరరామచంద్రపురం మండలంలో 0.9, దేవీపట్నం మండలంలో 0.4, జి.మాడుగుల మండలంలో 0.3, రంపచోడవరం మండలంలో 0.1 మిల్లీమీటర్లు వర్షపాతం నమోదు అయినట్టు అధికారులు పేర్కొన్నారు. అల్లూరిసీతారామరాజు జిల్లా వ్యాప్తంగా 182.3 మిల్లీమీటర్లు వర్షపాతం నమోదు కాగా యావరేజ్‌గా 8.3 వర్షపాతం నమోదు అయింది.

# నూతన అటవీ సవరణ బిల్లు ఆదివాసీల మనుగడకే ముప్పు

## 3న మన్యం బంద్‌ను విజయవంతం చేయండి : ఆదివాసీ జెఏసి నాయకులు వంతు బాలకృష్ణ, కమిటీ సభ్యులు

రాజవొమ్మంగి, అగష్టు 1, ప్రభాతవార్త



నూతన అటవీ సవరణ బిల్లు వలన ఆదివాసీయులు మనుగడకే ముప్పు అని రాజవొమ్మంగి మండల ఆదివాసీ జెఏసి నాయకులు వంతు బాలకృష్ణ ఆరోపించారు. మణిపూర్‌లో జరిగిన మారణహోమం, గిరిజన హక్కులకు జరుగుతున్న నష్టంపై 3తేదీ గురువారం తలపెట్టిన మన్యంబంద్‌లో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని ఆదివాసీ జెఏసి నాయకులు పిలుపు నిచ్చారు. అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలకేంద్రంలో మంగళవారం ఆదివాసీ జెఏసి సమావేశం జరిగింది. ఈసందర్భంగా జెఏసి నాయకులు బాలకృష్ణ మాట్లాడుతూ మణిపూర్‌లో 150 మందికిపైనే చనిపోతే అక్కడ ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమని, ప్రవేటు వ్యక్తులు చేతుల్లో ఎ.కె.47 తుపాకులు ఎలా వచ్చాయని బాలకృష్ణ ప్రశ్నించారు. అడవులనే నమ్ముకుని జీవిస్తున్న ఆదివాసీయులను అడవుల నుండి వెళ్ళగొట్టి మల్టీనేషనల్ కంపెనీలకు అడవులను అప్పగించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నూతన అటవీ సవరణ బిల్లు ప్రవేశ పెట్టారని, ఆబిల్లును వెనక్కి తీసుకోవాలన్నారు. ఆర్థిక, సామాజికంగా అన్ని విదాలుగా అభివృద్ధి చెందిన బెంతుఒరియా, బోయివాల్మీకిలను ఎస్టీలో చేర్చడం వలన గిరిజనులకు రిజర్వేషన్లలో కనీసస్థాయిని కోల్పోతారని బాలకృష్ణ ఆరోపించారు. మణిపూర్ ఘటనపై సమగ్ర దర్యాప్తు చేసి అందుకు బాధ్యులుపై కఠినంగా చర్యలు తీసుకోవాలన్నారు. పోడు సాగు చేసుకుంటున్న గిరిజనులకు హక్కుపత్రాలను ఇవ్వాలని, బోయివాల్మీకి, బెంతు ఒరియాలను గిరిజనుల్లో చేర్చే బిల్లును ఉపసంహారించుకోవాలని బాలకృష్ణ తెలిపారు. ఈవిషయంపై ఇప్పటికే ప్రభుత్వ కార్యాలయాలకు అర్జీలను ఇచ్చామని బాలకృష్ణ అన్నారు. జీవో నెంబరు 3ని అమలు చేయాలన్నారు. ఈకార్యక్రమంలో ఆదివాసీ నేతలు గంప నాగరాజు, ఈకా శ్రీనివాస్, తెడ్ల రాంబాబు, ఈరే రాజబాబు, రామకృష్ణ, వజ్రపు అప్పారావు, తాము సూరిబాబు పాల్గొన్నారు.

# విశాఖలో సీఎం జగన్మోహన్‌రెడ్డి పర్యటన దృశ్యాలు














## కోపరేటివ్ సొసైటీల్లో అవినీతికి చెక్ పెట్టాలి

### రాజ్యసభలో ప్రభుత్వానికి విజయసాయిరెడ్డి సూచన

విశాఖపట్నం, ఆగస్టు 1, ప్రభాతవార్త



అవినీతి అక్రమాల ఊబిలో కూరుకుపోతూ అనేక కోపరేటివ్ సొసైటీలు ఖాయిలా పడుతున్నాయని వీటిని అరికట్టేందుకు చట్టపరంగా పటిష్టమైన చర్యలు తీసుకోకపోతే సహకార స్ఫూర్తికే ముప్పు వాటిల్లుతుందని వైఎస్సార్సీపీ సభ్యులు వి. విజయసాయిరెడ్డి స్పష్టం చేశారు. మల్టీ స్టేట్ కోపరేటివ్ సొసైటీల సవరణ బిల్లుపై మంగళవారం రాజ్యసభలో జరిగిన చర్యలో పాల్గొంటూ ప్రభుత్వానికి ఆయన కొన్ని సూచనలు చేశారు. ఖాయిలా పడిన కోపరేటివ్ కోపరేటివ్ పునరావాస పునరి న్మాణ అభివృద్ధి నిధిని ఏర్పాటు చేయాలని ఈ బిల్లులో ప్రతిపాదించారు. దీనికోసం బడ్జెట్ గ్రాంట్ చేయడం లేదు లాభాల్లో ఉన్న కోపరేటివ్ సొసైటీల లాభాల నుంచి కొంత మొత్తం ఈ నిధికి జమ చేసేలా బిల్లులో నిబంధన రూపొందించారు. ఈ నిధి సక్రమ వినియోగాన్ని పర్యవేక్షించేందుకు ప్రభుత్వం ఒక పటిష్టమైన యంత్రాంగానికి రూపకల్పన చేయాలి బోర్డును ఏర్పాటు చేసి ఖాయిలా పడిన సొసైటీలకు సంబంధించిన ఆర్థిక లావాదేవీలను క్షుణంగా పరిశీలించాలి. పునరావాసం పునర్నిర్మాణం అభివృద్ధికి నిజంగా అర్హులైన సొసైటీలను గుర్తించి వాటికి మాత్రమే ఈ నిధి నుంచి ఆర్థిక సహాయం అందించాలని ఆయన సూచించారు. రాజకీయ జోక్యం అవినీతి అక్రమాలే సహకార సంఘాల ఖాయిలా పడటానికి ప్రధాన కారణాలు ఉదాహరణకు ఒక సొసైటీలో అధ్యక్షుడు బోర్డు కుమ్మక్కై సభ్యులకు మంజూరు చేసే రుణాల్లో 5 నుంచి 50 శాతం కిక్ బ్యాక్ కింద వసూలు చేస్తున్నారు ఈ విధంగా మంజూరు చేసిన రుణాలు ఎప్పటికీ వసూలు అయ్యే అవకాశమే లేదు. ఇలాంటి ధోరణులు మల్టీ స్టేట్ కోపరేటివ్ సొసైటీలలో జరగకుండా నిరోదించాలని విజయసాయిరెడ్డి ప్రభుత్వానికి సూచించారు అసెంబ్లీ, లోక్‌సభకు దీటుగా సొసైటీ ఎన్నికలు, కోపరేటివ్ సొసైటీ ఎన్నికలు అసెంబ్లీ లోకసభ ఎన్నికలకు దీటుగా జరుగుతున్నాయి. లాభాల్లో నడుస్తున్న కోపరేటివ్ సొసైటీలకు ఎన్నిక అయ్యేందుకు అభ్యర్థులు పెద్ద ఎత్తున డబ్బు ఖర్చు పెడుతున్నారు. గెలిచిన తర్వాత ఖర్చు చేసిన మొత్తాన్ని అక్రమమార్గంలో సొసైటీ నుంచి రాబట్టుకోవచ్చనన్నదే వారి ధీమా కోపరేటివ్ సొసైటీల్లో ఎన్నికల నిర్వహణ కసం ఈ బిల్లులో ప్రతిపాదించిన కోపరేటివ్ ఎలక్షన్ అధారిటీని ఏర్పాట్లు చేయాలని ప్రతిపాదించారు. కోపరేటివ్ ఎన్నికలలో ఇలాంటి అవాంఛనీయ రాజకీయ శక్తులు ప్రవేశించి తద్వారా సొసైటీలను అవినీతి అక్రమాలమయం చేయకుండా నిరోధించే బాధ్యతను ఈ ఎలక్షన్ అధారిటీకి అప్పగించాలని విజయసాయిరెడ్డి ప్రభుత్వాన్ని కోరారు.

## జగనన్న సురక్షలో జిల్లాలో 3.50 లక్షల సేవలు

### జిల్లా కలెక్టర్ రవిపట్టన్ శెట్టి

అనకాపల్లి, ఆగస్టు 1, ప్రభాతవార్త

జగనన్న సురక్ష ద్వారా జిల్లాలో 522 సచివాలయల పరిధిలో 5, 28,814 కుటుంబాలకు సంబంధించి 3లక్షల 59వేల951ధ్రువపత్రాలను జూలై నెలలో అందజేశారని జిల్లా కలెక్టర్ రవిపట్టన్ శెట్టి తెలిపారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలోనిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రోజుకు సగటున పదివేల పత్రాలను అందించడం జరిగిందన్నారు. ఈ ప్రక్రియలో ఆయ శాఖల జిల్లా అధికారులతోపాటు మండల గ్రామ సచివాలయం స్థాయి ఉద్యోగులను ఆయన అభినందించారు. ఈ క్రమంలో మూడు అంశాలను పరిష్కరించడం జరిగిందని వాటిలో మొదటిది అయిన ప్రభుత్వ పథకం అందుకోవడంలో మారుమూలగ్రామాల లబ్ధిదారులకు కూడా ప్రభుత్వం సంక్షేమ పథకాలన్నీ అందుతున్నట్లు గుర్తించామన్నారు. వితంతు పింఛను పథకంలో సామాజిక సాంకేతిక కారణాలవల్ల ఆలస్యం అవుతున్నట్లు గుర్తించారన్నారు. ఏ పథకానికైనా ధ్రువపత్రాం ప్రామాణికమని దానిపై ముందుగా దృష్టి పెట్టడం జరిగిదన్నారు. వివిధ శాఖల సిబ్బంది సమన్వయం తో పనిచేసి అర్హులకు ధృవపత్రాలు అందించడం విజయవంతంగా పూర్తి చేశారని ప్రశంసించారు 24మండలాల్లో తాసిల్దార్ల ఎంపీడీవోలు ప్రత్యేక అధికారులు నిబద్ధతతో పని చేశరన్నారు. సమస్యలు మిగిలి ఉన్నట్లయితే 1902 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేయాలన్నారు. ఈసందర్భంగా వివాహ ధృవపత్రం రిజిస్ట్రార్ కార్యాలయం జారీ చేసినది కావాంటున్నారని విలేకరులు చెప్పగా 60రోజుల వరకు సచివాలయ ధృవపత్రం పనిచేస్తుందని వివరించారు. జిల్లాలో మొత్తం 3లక్షల 61వేల 880 అభ్యర్థనలలో 3, 59,951 సేవా పరమైన వాటిలో 3,50,066 పరిష్కరిచడం జరిగిందని 3,330 తిరస్కరించగా 6,555 అపరిష్కృతంగా లో ఉన్నాయన్నారు. అర్ధ వార్షిక పరిశీలనలో భాగంగా జగనన్న సురక్ష కార్యక్రమంలో పరిశీలన జరిగిందని చెప్పారు. ఈసమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ స్మరణ్‌రాజ్, జివిస్ డబ్ల్యుఎస్ ప్రతే ్యక అధికారి మంజులవాణి తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి నాయకుడు శ్రీవత్సవను ఆప్యాయంగా పలుకరించిన సిఎం



జగదాంబ, ఆగస్టు 1, ప్రభాతవార్త

విశాఖ నగరానికి వివిధ కార్యక్రమాల్లో పాల్గొనడానికి విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహనరెడ్డిని స్వర్గీయ ఎమ్మెల్యే ద్రోణంరాజు శ్రీనివాస్ తనయుడు ద్రోణంరాజు శ్రీవత్స వ మర్యాద పూర్వకంగా కలిసారు. అనంతరం సిఎం వైఎస్‌జగన్మోహనరెడ్డి శ్రీవత్స వను ఆప్యాయంగా పలుకరించి, వారి కుటుంబ సభ్యుల యోగక్షేమాలు అడిగి తెల్సు కున్నారు.

## భారతి స్కూల్‌లో ఘనంగా యెల్లో డే వేడుకలు

ఆరిలోవ, జూలై 1, ప్రభాతవార్త



స్థానిక ఆరిలోవ సెక్టర్ - 2లో ఉన్న భారతి ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో మంగళవారం స్కూల్ అధినేత ఎం.వి. రావు ఆధ్వర్యంలో ఎల్‌కెజి, యుకెజి చిన్నారులు యెల్లో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు యెల్లో దుస్తులు ధరించి వివిధ రకముల ఆటపాటలతో అందరిని అలరించారు. ఈ సందర్భంగా ఎం.వి. రావు మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలు ద్వారా విద్యార్థుల యొక్క సృజనాత్మకత పెరుగుతుందని దానకి తల్లిదండ్రుల సహాకారం కూడా మాకు అందించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్ర మాలను ప్రోత్సహిస్తూ ఇంకా సంస్థను ముందుకు నడిపిస్తున్న కుమారి అఖిలతో పాటు ఉపాధ్యాయులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

## రాష్ట్ర ముఖ్యమంత్రికి ఘన స్వాగతం పలికిన అతిరథ మహారథులు

విశాఖపట్నం, ఆగస్టు 1, ప్రభాతవార్త




రాష్ట్ర ముఖ్య మంత్రి వైఎస్ జగన్మో హన్‌రెడ్డి మంగళ వారం విశాఖ విచ్చేసిన నేపథ్యంలో విశాఖ వైసీపీ అతిరథ మహారథులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ నేపథ్యంలో పోర్టు హాస్పిటల్ సమీపంలో ఈనార్బిట్ మాల్ శంకుస్థాపనకు పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభోత్స వ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఏం మల్లిఖార్జున, జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ, రాష్ట్ర డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు, మంత్రి అమర్నాథ్, మున్సి పల్ శాఖ మంత్రి ఆదిమూల సురేష్, నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి, విశాఖ ఎంపీ ఎంవివి సత్యానారాయణ, భీమిలి ఎమ్మెల్యే, మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఎమ్మెల్యే గాజువాక తిప్పల నాగిరెడ్డి, యలమంచిలి ఎమ్మెల్యే యువి కన్నబాబురాజు, పెందుర్తి ఎమ్మెల్యే ఆదీప్‌రాజ్, పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబూరావు, ఆయనకు విశాఖ ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్, వీఎంఆర్డిఏ చైర్‌పర్స న్ అక్కరమాని విజయనిర్మల, జీవీ, ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు, మాజీ బ్రహ్మణ కార్పొరేషన్ చైర్మన్ సీతంరాజు సుధాకర్, కె.కోటపాడు జెడ్‌పీటీసీ ఈర్ల అనురాధ తదితరులు సీఎం జగన్మోహన్‌రెడ్డికి ఘన స్వాగతం పలికారు.

## శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానంలో మన్యుసూక్త హోమం



విశాఖపట్నం, ఆగస్టు 1, ప్రభాతవార్త

విశాఖ నగరం మెయిన్‌రోడ్డు నందు పూర్ణామార్కెట్ దరి వేంచిసిన శ్రీ ఆంజనేయస్వామి వారి దేవస్థానంలో మంగళవారం శ్రావణ పౌర్ణమి సందర్భంగా ఉదయం 9 గంటలకు మను ్యసూక్త హోమం నిర్వహించారు. ఈ హోమం రుసుము రూ. 516/- సదరు హోమం ప్రతినెల పౌర్ణమి తిది నాడు జరుగునని, ఈ పూజా హోమం ఫలితం నరఘోష, శత్రుగోషా, రుణభాధ, గ్రహగోషానివారణ, కార్యసిద్ధి కలుగునని దేవాలయం కార్యనిర్వాహనాధికారి అల్లు జగన్నాధరావు ఒక ప్రకటనలో తెలిపారు.

## చిగుళ్ళ వ్యాధిని అశ్రద్ధ చేయివద్దు

### గీతం దంత కళాశాల ఆసుపత్రి నిపుణుల సూచన



విశాఖపట్నం, ఆగస్టు 1, ప్రభాతవార్త

శరీరానికి శక్తిని ఇచ్చే విధంగా వివిధ ఆహార పదార్థాలను నమిలి జీర్ణం కావడానికి సహకరించే దంతాల పట్ల ముఖ్యమంగా నోటి ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా వ్యవహరించాలని చిగుళ్ళవ్యాధి వంటి వాటిని అసలు అశ్రద్ధ చేయవద్దని గీతం దంత వైద్య కళాశాల ఆసుపత్రి వైద్య నిపుణులు సూచించారు నోటి పరిశుభ్రత దినోత్స వం సందర్భంగా మంగళవారం జరిగిన కార్యక్రమంలో ఆసుపత్రి పెరియోడాంటిక్స్ విభాగం అధిపతి డాక్టర్ డి త్రినాధ్ కిషోర్ మాట్లాడుతూ చిగుళ్ళలో నొప్పి, రక్తస్రావం దంతాల మధ్య ఖాళీలు ఏర్పడటం నోటి దుర్వాసన, దంతాలలో ఆహార పదార్థాలు ఇరుక్కుని ఉండటం సాధారణ దంత సమస్యలని పేర్కొన్నారు. ఆయా సందర్భంలలో తక్షణమే దంత వైద్యులను సంప్రదించి చికిత్స తీసుకోవాలన్నారు.నోటీలోకి బ్యాక్టీరియా చేరడంవల్ల చిగుళ్లు వాచి ఎర్రటి రంగులోకి మారడం బ్రష్ చేసుకునే సమయంలో రక్తం కారడం జరుగుతుందన్నారు. వీటి తీవ్రత పెరిగితే చిగుళ్ళతో ఉండే దంతాలు వాటి ఎముకలు అధారాన్ని కోల్పోతాయిని పేర్కొన్నారు. చిగుళ్ళ వ్యాధి తీవ్రతను బట్టి దంత వైద్యంలో పెరియోడాంటిష్ట్ నిపుణులు ప్రత్యేక చికిత్స అందిస్తారని తద్వారా రాబోయే నష్టాన్ని అరికట్టవచ్చునన్నారు. రోజుకు రెండు సార్లు దంతాలను శుభ్రం చేసుకోవడం ప్రతి ఆరు నెలలకు దంతవైద్యుని సంప్రదించడం ద్వారా నోటి ఆరోగ్యాన్ని సురక్షించుకోవచ్చునని తెలిపారు. తీపి పదార్థాలను దూరంగా ఉండటం చేయాలన్నారు. కార్యక్రమానికి గీతం దంత కళాశాల ఆసుపత్రి ప్రిన్సిపాల్ డా.విజయరామరాజు అధ్యక్షత వహించి నోటి ఆరోగ్యం ప్రాధాన్యతను వివరించారు.

## వైసీపీ ఎమ్మెల్యేలకు విశాఖ ఎయిర్‌పోర్టులో అనుమతి నిరాకరణ

విశాఖపట్నం, ఆగస్టు 1, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి మంగళవారం విశాఖలో పలు కార్యక్రమాల శంకుస్థాపనలకు వస్తున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి ఘనస్వాగతం పలకడానికి వచ్చిన వైసీపీ ఎమ్మెల్యేలకు విశాఖ ఎయిర్‌పోర్టులో అనుమతి నిరాకరణ జరిగిందని వారిలో విశాఖ ఎయిర్‌పోర్టు వైసీపీ ఎమ్మెల్యేలు భాగ్యలక్ష్మీ ముత్యాల నాయుడు, నేతల కోలా గురువులు, కిల్లి కృపారాణీలకు చుక్కెదరు సీఎంకి స్వాగతం పలికేందుకు వెళ్లగా ప్రోటోకాల్ లిస్ట్‌లో పేరు లేదని భద్రాత సిబ్బంది వెనక్కి పంపారు.

## గీతంలో తల్లి పాల వారోత్సవాలు ప్రారంభం




విశాఖపట్నం, ఆగస్టు 1, ప్రభాతవార్త

ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి తల్లి పాలు అత్యంత ఉపయోగకరంగా నిలుస్తాయని ఈ దృష్ట్యా తల్లి పాల సంస్కృతిని ప్రతి ఒక్కరూ ప్రోత్స హించాలని గీతం విశ్వవిద్యాలయం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ అండ్ రీసెర్చ్ (జిమ్‌సర్) ఆసుప త్రి ప్రాంగణంలో తల్లి పాల వారోత్స వాల సందర్భంగా మంగళవారం స్కూల్ ఆఫ్ నర్సింగ్ ప్రిన్సిపాల్ డా. టి లక్ష్మమ్మ తల్లి పాల వారోత్స వాలను ప్రారంభించారు. బిడ్డ పుట్టిన తరువాత తల్లి నుంచి మూడు రోజుల పాటు అందే తల్లి పాల చిక్కగా పోషక పదార్థాలతో ఉంటాయని వీటిని అందించడం తప్పనిసరి అని అన్నారు. తల్లి పాల వల్ల రోగ నిరోధక శక్తి పెరగటంతో పాటు జీర్ణాశయ సంబంధ సమస్యలు తక్కువగా ఉంటాయని వెల్లడించారు. ఉద్యోగం చేసేవారు సైతం తల్లి పాలు సంస్కృతిని విడనాడకుండా కొనసాగించాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో గీతం ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా. ఎ శ్రీనివాస్, గీతం స్కూల్ ఆఫ్ నర్సింగ్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డా.మాలతి మెడికల్ సూపరింటెండెంట్ రామాంజనేయులు, జ్యోతిరాణి, సైన్స్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామం ఆఫీసర్ డాక్టర్ సురేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు ఈసందర్భంగా నర్సింగ్ విద్యార్థులు తల్లిపాలు ప్రాధాన్యతను తెలిపే స్కిట్‌లను ప్రదర్శించారు.

## భీమిలి బీచ్లో వ్యర్ధాలను శుభ్రం చేసిన ఫార్మా డి విద్యార్థులు

విశాఖపట్నం, ఆగస్టు 1, ప్రభాతవార్త



ఎన్ఎస్ఎస్ కార్యక్ర మంలో భాగంగా భీమిలి బీచ్లో వ్యర్థాలను తొలగించే కార్యక్రమంను మంగళవారం అవంతి పార్మా డి విద్యార్థులు చేపట్టారు. బీచ్లో ఉన్న ప్లాస్టిక్ వ్యర్ధాలను విద్యార్థులు తొలగించారు. స్థానిక జాలరులకు సముద్ర పరిరక్షణ పై ఈ సందర్భంగా విద్యార్థులు అవగాహన కల్పించారు. ప్రకృతి నీ పరిరక్షిస్తూ ముందుకు వెళ్తే భావితరాలకు భవిష్యత్ ఉంటుందని ఉపదేశించారు. తీర ప్రాంతంలో ప్లాస్టిక్ వ్యర్థాలను వేయడం వల్ల కలిగే నష్టాలను వివరించారు. ఎప్పటికప్పుడు బీచ్ వ్యర్థాలను తొలగిస్తే సముద్ర జీవులకు హాని జరుగదని తద్వారా పరిశుభ్రమైన బీచ్‌లను చూడవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్మ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం బి వి రాజు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వి.ఉమాశంకర్ తదితరులు పాల్గొన్నారు.


**యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**
VEPZ బ్రాంచ్, విశాఖపట్నం. ✆ 0891-2546824

**బంగారు నగల వేలం ప్రకటన**

ఈ క్రింద ఉదహరించిన ఖాతాదారుడు మా బ్యాంకు నందు బంగారు నగలు తనఖా పెట్టి అప్పు తీసుకొని తిరిగి చెల్లించమని నోటీసులు పంపించినసూ, తిరిగి చెల్లించని కారణంగా బ్యాంకు నిబంధనల ప్రకారం **తేది. 04-08-2023 శుక్రవారం సా. 4.00 గం॥లకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా,** VEPZ బ్రాంచ్ ఆవరణలో బహిరంగ వేలం వేయబడును. వేలము వేసినా బకాయి సొమ్ముకు సరిపోనియెడల వారిపై చట్టరీత్యా తగుచర్యలు తీసుకొని మిగిలిన బకాయిలు వసూలు చేయబడును.ఈ దిగువ ఖాతాదారు మరణించిన యెడల వారి వారసులకు ఈ వేలము నోటీసు వర్తిస్తుంది. ఖాతాదారునికి ఎవరికైనసూ బ్యాంకు వారి నోటీసులు అందని యెడల లేదా నోటీసులు తిరస్కరించిన వారికి పత్రికాముఖంగా చివరిసారిగా ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

| ఖాతా నెంబరు | ఖాతాదారుని పేరు మరియు చిరునామా | స్థూల బరువు |
|---|---|---|
| 106616540000101 | శ్రీ వారధి రాజు, మంగళపాలెం, దువ్వాడ, విశాఖపట్నం. | 17.00 గ్రాములు |

**షరతులు:** (1) వేలంలో పాల్గొనువారు **04-08-2023** తేదీన ఉదయం 11.00 గంటలోపు ఆధార్ కార్డు, పాన్ కార్డు మరియు ఒక ఫోటో ఇచ్చి రూ.10,000/- ధరావత్తు సొమ్మును "VEPZ బ్రాంచ్" పేరున యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డి.డి. తీయవలెను. (2) వేలంలో ఆభరణములు పొందినవారు ధరావత్తు సొమ్ము మినహా మిగిలిన సొమ్మును వెంటనే చెల్లించి వెంటనే ఆభరణములను పొందవలెను. వేలంలో ఆభరణములు పొందని వారికి ధరావత్తు సొమ్ము వేలం అనంతరం తిరిగి చెల్లించబడును. (3) ఏ స్థితిలోనైనా వేలం నిలుపదల చేయుటకు గాని, నియమ నిబంధనలు మార్చుటకు గాని, బ్యాంకు వారికి పూర్తి అధికారం కలదు. (4) వేలంలో పాడిన సొమ్మును అంగీకరించుటకు లేదా తిరస్కరించుటకు బ్యాంకు వారికి పూర్తి అధికారం కలదు.

తేది:31-07-2023 సం/- బ్రాంచ్ మేనేజర్

**इंडियन बैंक ఇండియన్ బ్యాంక్ — గోపాలపట్నం శాఖ**
11-7 టు 11, మెయిన్ రోడ్డు, రామాలయం ఎదురుగా, గోపాలపట్నం, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్ - 530027.

**స్వాధీనత ప్రకటన**

(Appendix - IV) రూలు 8(1) ప్రకారం (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారము **ఇండియన్ బ్యాంక్** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 నందలి సెక్షన్ 13 (12)కు అనుబంధమైన రూల్స్ 8 మరియు 9 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీత(లు): శ్రీమతి నంబాల శశికళ,** భర్త : శ్రీ కోరాడ సురేష్, వారు మా **గోపాలపట్నం శాఖకు** చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.14,67,584/-** (అక్షరాల పద్నాలుగు లక్షల అరవై ఏడు వేల ఐదు వందల ఎనభై నాలుగు రూపాయలు మాత్రమే) నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **తేది.06-05-2023న డిమాండ్ నోటీసు** జారీ చేయబడినది.

ఋణగ్రహీత బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టములోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు రూల్సు నందలి రూల్సు 8 మరియు 9 ప్రకారము **తేది.27-07-2023న** దిగువ పేర్కొన్న ఆస్తిని **స్వాధీనత** తీసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవిలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.14,67,584/-** (అక్షరాల పద్నాలుగు లక్షల అరవై ఏడు వేల ఐదు వందల ఎనభై నాలుగు రూపాయలు మాత్రమే) + వడ్డీ మరియు ఇతర ఖర్చులు **ఇండియన్ బ్యాంక్** వారి ఛార్జీకి లోబడి వుండునని ఇందుమూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనల ప్రకారం ఋణగ్రహీతలు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవడానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించడమునకై శ్రద్ధ వహించవలెను.

**స్థిరాస్తి వివరములు**

**నివాస ఇంటి ఆస్తి :** సమాన తనఖాలో గల విశాఖపట్నం జిల్లా, ద్వారకా నగర్ రిజిస్ట్రేషన్ సబ్ డిస్ట్రిక్ట్, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, విశాఖపట్నం అర్బన్ - 530018, జివిఎమ్‌సి, మద్రిపాలెం, మాధవధార గ్రామం, హిమాలయ బార్ & రెస్టారెంట్ ప్రక్కన, పంజాబ్ హోటల్ జంక్షన్, రాజీవ్ నగర్ - ఎన్‌హెచ్-5, మాధవధార గ్రామ డి.నెం.39-26-70 వద్ద, సర్వే నెం.19/10బి/2 లోని 228.00 చ॥గ॥ల విస్తీర్ణంలో గల జి + 1 నివాస ఇంటి భవనం యావత్తు ఆస్తి. **ఆస్తి హద్దులు: తూర్పు:** ఖాళీ స్థలం, **దక్షిణం:** డి.నెం.39-26-71తో గల ఇల్లు, **పడమర :** రోడ్డు, **ఉత్తరం :** డి.నెం.39-26-69తో గల ఇల్లు.

తేది : 27-07-2023 సం/- అధీకృత అధికారి
ప్రదేశం : గోపాలపట్నం ఇండియన్ బ్యాంక్

**इंडियन बैंक ఇండియన్ బ్యాంక్ — గోపాలపట్నం శాఖ**
11-7 టు 11, మెయిన్ రోడ్డు, రామాలయం ఎదురుగా, గోపాలపట్నం, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్ - 530027.

**స్వాధీనత ప్రకటన**

(Appendix - IV) రూలు 8(1) ప్రకారం (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారము **ఇండియన్ బ్యాంక్** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 నందలి సెక్షన్ 13 (12)కు అనుబంధమైన రూల్స్ 8 మరియు 9 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీత(లు): శ్రీ ఉప్పాడ చలపతిరావు,** తండ్రి : శ్రీ ఉప్పాడ జగన్నాయకులు, వారు మా **గోపాలపట్నం శాఖకు** చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.4,92,701/-** (అక్షరాల నాలుగు లక్షల తొంభై రెండు వేల ఏడు వందల ఒక్క రూపాయి మాత్రమే) నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **తేది.06-05-2023న డిమాండ్ నోటీసు** జారీ చేయబడినది.

ఋణగ్రహీత బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టములోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు రూల్సు నందలి రూల్సు 8 మరియు 9 ప్రకారము **తేది.27-07-2023న** దిగువ పేర్కొన్న ఆస్తిని **స్వాధీనత** తీసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవిలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.4,92,701/-** (అక్షరాల నాలుగు లక్షల తొంభై రెండు వేల ఏడు వందల ఒక్క రూపాయి మాత్రమే) + వడ్డీ మరియు ఇతర ఖర్చులు **ఇండియన్ బ్యాంక్** వారి ఛార్జీకి లోబడి వుండునని ఇందుమూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనల ప్రకారం ఋణగ్రహీతలు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవడానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించడమునకై శ్రద్ధ వహించవలెను.

**స్థిరాస్తి వివరములు**

**నివాస ఇంటి ఆస్తి :** సమాన తనఖాలో గల విశాఖపట్నం జిల్లా, పెద గంట్యాడ రిజిస్ట్రేషన్ ఎస్ఆర్ఓ, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, విశాఖపట్నం జిల్లా, విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్, వడ్లపూడి గ్రామం, తిరుమల నగర్, ఎస్.నెం.59/2, ప్లాట్ నెం.90/పి, ఎల్.పి. నెం.23/36, లోని 200 చ॥గ॥ల మొత్తం విస్తీర్ణంలో 18.18 చ॥గ॥లు లేదా 15.20 చ॥మీ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటా విస్తీర్ణంతో "అమృత ఎన్‌క్లేవ్" 2వ అంతస్తు నందు 600 చ॥అ॥లు (కామన్ ఏరియాలతో సహా) మరియు స్టిల్ట్ ఫ్లోర్ నందు 10 చ॥అ॥ల స్కూటర్ పార్కింగ్‌తో, డి.నెం.30-82-89తో గల నివాస ఫ్లాట్ నెం.301 యావత్తు ఆస్తి. **ఆస్తి హద్దులు: తూర్పు:** ప్లాట్ నెం.91/పి లోని ఆర్‌సిసి ఇల్లు, **దక్షిణం:** ఫెర్రో హద్దు, **పడమర:** 33 అ॥ల వెడల్పు రోడ్డు, **ఉత్తరం :** ప్లాట్ నెం.90. **2వ అంతస్తు నందు గల ఫ్లాట్ నెం.301 హద్దులు: తూర్పు:** కామన్ కారిడార్ నివాస యూనిట్ నెం.302, **దక్షిణం:** ఓపెన్ టు స్కై, **పడమర :** ఓపెన్ టు స్కై, **ఉత్తరం :** ఓపెన్ టు స్కై.

తేది : 27-07-2023 సం/- అధీకృత అధికారి
ప్రదేశం : గోపాలపట్నం ఇండియన్ బ్యాంక్

**వార్త — రిపోర్టర్లు కావలెను**

విస్తృతమైన వార్తా సేకరణ యంత్రాంగం ఉన్న వార్త న్యూస్ నెట్‌వర్క్‌ను మరింత పటిష్టవంతంగా చేయాలనుకుంటోంది. పాఠకులకు మరింత తాజా వార్తలను అందించేందుకు విశాఖపట్నం జిల్లాలో విలేకరుల యంత్రాంగాన్ని విస్తృతపరచాలని నిర్ణయించింది. ఆసక్తివున్న యువకులకు న్యూస్ కంట్రిబ్యూటర్లయ్యే సదవకాశం కల్పిస్తోంది.

**అభ్యర్థులకు కావలసిన అర్హతలు**

- 35 ఏళ్ళ లోపు వయస్సు
- స్థానికంగా నివాసం
- ఇంటర్ లేదా డిగ్రీ
- ప్రజల జీవన స్థితిగతులపై అవగాహన

**రిపోర్టర్లు కావలసిన కేంద్రాలు**

చోడవరం ఆర్‌సి ఇన్‌చార్జి, బుచ్చియ్యపేట, రాంబిల్లి, దేవరాపల్లి, రావికమతం, చీడికాడ, కోటపాడు

అర్హులైన అభ్యర్థులు నాలుగు పాస్‌పోర్టు సైజ్ ఫోటోలతో 07-08-2023 సోమవారం ఉదయం 10 గంటలకు వార్త యూనిట్ కార్యాలయం, విశాఖపట్నంలో జరిగే రాత పరీక్ష, ఇంటర్వ్యూలకు, ఎస్.ఎస్.సి., ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్లతో హాజరుకాగలరు.

**'వార్త' కార్యాలయము**
ఎన్ఆర్ఐ వెనుక, సీతమ్మధార, విశాఖపట్నం
ఫోన్ : 8500297996

## జనసేన క్రియాశీలక సభ్యత్వం... కార్యకర్తల భవితవ్యం

### జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జ్ సూర్యచంద్ర



నర్సీపట్నం, ఆగస్టు 1, ప్రభాతవార్త

జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వం కార్యకర్తల భవిత వ్యం అని జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జ్ రాజాన వీరసూర్యచంద్ర అన్నారు. మంగళ వారం నర్సీపట్నం ఎస్టేట్ హోమ్‌లో జనసేన పార్టీ టౌన్ అధ్యక్షులు అద్దేపల్లి గణేష్ ఆధ్వర్యంలో జనసేన క్రియాశీలక సభ్యత్వ కిట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన సభ్యత్వం తీసుకున్న వారికి సూర్యచంద్ర చేతుల మీదుగా ఈ కిట్లను అందజేశారు. అనంతరం సూర్యచంద్ర మాట్లాడుతూ రేపటి తరాల భవిష్యత్తు కాంక్షించి, సమ సమాజ శ్రేయస్సుకు బాటలు వేస్తూ ఒక నిర్దిష్ట లక్ష్యంతో ఆశయాల బాటలో సిద్ధాంతాల సామాన్యులు సైతం రాజకీయం చేసేలా యువత కలలు సాకారం అయ్యేలా జనసేన పార్టీని పవన్ కళ్యాణ్ స్థాపించా రన్నారు. జనం కోసం మేమున్నాం అనే ధైర్యం నింపుతూ ఎన్నో ప్రజా సమస్యలపై గళమెత్తి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న జనసేనాని పవన్ కళ్యాణ్ అడుగుల్లో నడుస్తూ ఆశయాల ప్రయాణాన్ని సాగిస్తున్న తన సైన్యం ఎలాంటి ఆపత్కాలంలో ఇబ్బందులు పడకూడదని ఎంతో నిబద్ధతతో పార్టీ భావ జాల వ్యాప్తికి పార్టీ కార్యక్రమాలలో పాల్గొంటూ పార్టీ కొరకు అనుక్షణం శ్రమించే పార్టీ కార్యకర్తలను కుటుంబంగా భావించి వారి యోగ క్షేమాలు కాంక్షించి జనసేనాని చేపట్టిన మహా సంకల్పం ఈ క్రియా శీలక సభ్యత్వమన్నారు. నిరంతరం పార్టీ కొరకు శ్రమించే కార్యకర్తలకు 5 లక్షల బీమా సౌకర్యం అందిం చేలా ఈ కార్యక్రమం రూపొందించారన్నారు. సభ్యత్వం తీసుకొనే వారు నామమాత్రంగా కొద్దిపాటి రుసుము వారి వ్యక్తిగత బాధ్యతగా భావించి 500 చెల్లిస్తే ప్రమాదవశాత్తు మరణం సంభవిస్తే రూ.5 లక్షల బీమా కుటుంబ సభ్యులకు అందించడం జరుగుతుందన్నారు. అలాగే ఏదైనా ప్రమాదం జరిగితే రూ.50వేల ప్రమాద బీమాతో పాటు ప్రపంచంలో ఎక్కడైనా వైద్య సేవలు అందుకునే వెసులుబాటుతో. పాటు ఆరోగ్య బీమా అందిస్తారన్నారు. కావున జనసేన పార్టీ సభ్యత్వ నమోదు చేసుకోవాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టౌన్ నాయకులు మారిశెట్టి రాజా, 12వ వార్డు ఇన్చార్జ్ గూడెపు తాతబాబు, చిరంజీవి శ్రీను, పెనుబోతుల రాము, కొత్తకోట రామ శేఖర్, గొలుగొండ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు బోయిన చిరంజీవి, మాకవరపాలెం నాయకులు కర్రి సంతోష్, నాతవరం మండల నాయకులు వేగిశెట్టి శ్రీనివాస్, జైన మురళి, రామకృష్ణ, వాసం వెంకటేష్, జనసైనికులు పాల్గొన్నారు.

## రోడ్ల విస్తరణపై ఎమ్మెల్యే స్పష్టమైన వైఖరి తెలియజేయాలి

### జనసేన పార్టీ నర్సీపట్నం టౌన్ అధ్యక్షులు అద్దేపల్లి గణేష్



నర్సీపట్నం, ఆగస్టు 1, ప్రభాతవార్త

నర్సీపట్నం ప్రధాన రోడ్డు విస్తరణపై ఎమ్మెల్యే గణేష్ తన స్పష్టమైన వైఖరిని ప్రజలకు తెలియజేయాలని జనసేన పార్టీ నర్సీపట్నం టౌన్ అధ్యక్షులు అద్దేపల్లి గణేష్ డిమాం డ్ చేశారు. మంగళవారం జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జ్ రాజాన వీరసూర్యచంద్ర అధ్యక్షత న సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా టౌన్ అధ్యక్షులు గణేష్ మాట్లాడుతూ 100 అడుగుల రోడ్డు విస్తరణ చేస్తామని చెప్పి కౌన్సిల్లో తీర్మానం చేశారన్నారు. మళ్లీ 90 అడుగులు చేస్తామని ప్రకటించారని, రోడ్ల విస్తరణపై ఎమ్మెల్యే గణేష్ వైఖరి ఏంటో ప్రజలకు తెలియజేయాలన్నారు. 90 అడుగులకు రోడ్డు విస్తరణ చేస్తారంటే అప్పుడు 100 అడుగులకు కౌన్సిల్లో ఎందుకు తీర్మానం చేశారని ప్రశ్నించారు. ఇప్పుడు 90 అడుగులకు విస్తరణ చేస్తామంటే ప్రభుత్వ స్థలాల్లో 100 అడుగులు ఎందుకు కొట్టారన్నారు. నర్సీపట్నంలో ఎటువంటి అభివృద్ధి చేశారో ఎమ్మెల్యే ఆత్మవిమర్శ చేసుకోవాలన్నారు. నిన్న జరిగిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో గిరిజన కౌన్సిలర్ చెప్పుతో కొట్టుకునే పరిస్థితి తెచ్చారన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మున్సిపాలిటీలో తిరుగుతున్న ఎమ్మెల్యేకు ఇక్కడ సమస్యలు కనిపించలేదా అని ప్రశ్నించారు. టౌన్ నాయకులు మారిశెట్టి రాజా మాట్లాడుతూ నర్సీపట్నం రోడ్డు విస్తరణ నేపధ్యంలో ఎమ్మెల్యే మాట మార్చడం సరైంది కాదన్నారు. 100 అడుగులు అని చెప్పి ఇప్పుడు 90 అడుగులు రోడ్డు విస్తరణ చేస్తామని ప్రకటించారని, అయితే గతంలో 120 అడుగులకు రోడ్డు విస్తరణ చేయాలని నర్సీపట్నం అభివృద్ధి కమిటీ పేరుతో ర్యాలీలు, నిరసనలు తెలిపిన వారు ఇప్పుడు ఎక్కడున్నారని ప్రశ్నించారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే రోడ్డు విస్తరణపై స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో 12వ వార్డు ఇన్‌చార్జ్ గూడెపు తాతబాబు, చిరంజీవి శ్రీను, పెనుబోతుల రాము, కొత్తకోట రామశేఖర్, గొలుగొండ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు బోయిన చిరంజీవి, మాకవరపాలెం నాయకులు కర్రి సంతోష్ నాతవరం మండల నాయకులు వేగిశెట్టి శ్రీనివాస్, జైన మురళి, రామకృష్ణ, వాసం వెంకటేష్, జనసైనికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సిపిఐ సీనియర్ నాయకులు మాకిరెడ్డి దేవుడు అకాల మరణం



నర్సీపట్నం, ఆగస్టు 1, ప్రభాతవార్త

నర్సీపట్నం మండలం గబ్బాడ గ్రామానికి చెందిన సిపిఐ సీనియర్ నాయకులు మాకిరెడ్డి దేవుడు మంగళవారం అకాల మరణం చెందారు. సిపిఐ పార్టీలో ఎంతో సీనియర్ అయిన దేవుడు అకాల మరణం చెందడంతో సిపిఐ నాయకులు దిగ్భ్రాంతికి గురయ్యారు. ఎన్నో పోరాటాలు చేసి ఎంతమందికి భూ పోరాటాల ద్వారా భూములు కల్పించిన దేవుడు మృతితో గబ్బాడ గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## సిసి రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభం



నర్సీపట్నం, ఆగస్టు 1, ప్రభాతవార్త

నర్సీపట్నం మున్సిపాలిటీ పెదబొడ్డేపల్లి 12వ వార్డు దళిత వాడలలోని మట్టి రోడ్లకు మంగళవారం మున్సి పల్ వైస్‌చైర్మన్ బోడపాటి సుబ్బలక్ష్మి కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. ఇందిరా కాలనీలోని మూడు వీధులలో గల మూడు మట్టి రోడ్లను సిసి రోడ్లుగా చేయుటకు ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ ఆశీస్సులతో ప్రారంభించారు. ఎన్నో ఏళ్ల సిసి రోడ్ల కల నెరవేరనుండటం ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ వైస్ చైర్మన్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. వార్డు ప్రజలు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## మాడుగులలో నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత



మాడుగుల, ఆగస్టు 1, ప్రభాతవార్త

మాడుగుల విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో ఈనెల రెండో తేదీన పగటిపూట విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు వడ్డాది విద్యుత్ ఏడి ఈ అప్పలనాయుడు మాడుగుల ఏఈ తెలి పారు. సబ్ స్టేషన్‌లో నెలకొన్న సాంకేతికపరమైన సమ స్యలతో పాటు సుమారు 25 ఏళ్ల కిందట వేసిన బ్రేకర్లు పాత పడిపోవడంతో వాటిని కూడా మార్చుతున్నామని చెప్పారు. బుధవారం ఉదయం 8గం.ల నుంచి సాయంత్రం 6 గం.ల వరకు సబ్ స్టేషన్ పరిధిలో గల ఫీడర్ల ద్వారా వివిధ గ్రామాలకు సరఫరా జరుగుతున్న విద్యుత్ సరఫరా నిలుపు చేస్తున్నందున వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

## హోమియో వైద్యుడు హరి మృతి



మాడుగుల, ఆగస్టు 1, ప్రభాతవార్త

మాడుగులలో గల ప్రఖ్యాత హోమియో వైద్యుడు డా.ఎం.హరిప్రసాద్ మంగళ వారం తెల్లవారుజామున విశాఖలో మృతి చెందారు. ఈయన మృతికి పలువురు గ్రామ పెద్దలు ప్రజాప్రతినిధులు షిరిడీ సాయి సేవ ట్రస్ట్ సేవాదళ్ ప్రతినిధులు సంతాపం తెలియజేశారు. మాడుగులలో ఇంగ్లీష్ మందు అందుబాటులోకి రాని సమయంలో పూర్వం నుంచి కూడా ఈయన కుటుంబీలకు హోమియో వైద్యం చేస్తూ గ్రామస్తులకు ఎంతో సుపరిచితులుగా ఉన్నారు. ఈయన పినతండ్రి డాక్టర్ చిన్నయ్య అనబడే సోమేశ్వరరావు హోమియో వైద్యుడిగా ఎంతో పేరు ప్రఖ్యాతలు పొందారు. ఆయన అనంతరం డా.హరిప్రసాద్ ఆయన వారసుడిగా హోమియో వైద్యాన్ని అందిపుచ్చుకొని ఉచిత సేవలు అందిస్తు న్నారు. శ్రీ షిరిడి సాయిబాబా ట్రస్ట్ కూడా వీరి కుటుంబం ఆధ్వర్యంలోనే నిర్వహిస్తున్నారు. గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఈయన మంగళవారం తెల్లవారు జామున 5గం.కు మృతి చెందినట్టు తెలిపారు. ఈయన మృతితో ఇక మాడుగులలో హోమియో వైద్యానికి చెల్లు చీటీ చెల్లినట్టైనని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## ప్రకృతి వ్యవసాయ పద్ధతులను పరిశీలించిన మేఘాలయ బృందం



మాడుగుల, ఆగస్టు 1, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా ప్రకృతి వ్యవసాయ విభాగం రైతుసాధికార సంస్థ ఆధ్వర్యంలో మంగళ వారం మేఘాలయ స్టేట్ రూరల్ లైవ్లీహుడ్ సొసైటీ వారు మాడుగుల మండలం మాడు గుల, ఎం.కోడూరు గ్రామాల్లో ప్రకృతి వ్యవసాయ పద్ధతులను ఎల్.ఐ.జి వినిచేస్తున్న ఎం.కోడూరు శ్రీనివాసరావు పొలంలో పరిశీలించారు. రీజనల్ కో-ఆర్డినేటర్ అదిత్య సమక్షంలో మేఘాలయ బృందం సభ్యులు వరి పంట చూసి ఇక్కడ ప్రకృతి వ్యవసాయంలో అవలంబించిన పద్ధతులు తెలుసుకోవడం జరిగింది. వరిలో లైన్ షోయింగ్ ఎక్కడ పైరు అజోల్లా ఏ గ్రేడ్ మోడల్ గట్లు మీద ఎరపంటలు, రక్షకపంటలు, జీవామృతం చూసి తెలుసు కొన్నారు. మనరాష్ట్రంలో జరుగుతున్న పద్ధతులను తెలుసుకొని వారి మేఘాలయ రాష్ట్రంలో అమలు చేయదాని ఇక్కడ అని చేస్తున్న పద్ధతులను అడిగి తెలుసుకున్నారు. ఎం.కోడూరు గ్రామంలో ప్రకృతి వ్యవసాయ వనరులకేంద్రం వద్ద లభించే కషాయాలు ద్రావణాలు వాటి వివరాలు అడిగిలడ్ డిపిఎం ఆర్‌వి స్వామినాయుడు వారికి వివరించారు. ఎన్‌పిఎం షాపు యజమాని సేనాపతి లక్ష్మి కషాయాల ధరలు వాటి వివరాలు తెలిపారు. ఎం.కోడూరు రైతు భరోసా కేంద్రం వద్ద కూడా ప్రకృతి వనరుల కేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది. ఆర్‌బికె విఏఏ కమల మేఘాలయ టీమ్‌కి ఇక్కడ ప్రకృతి వ్యవసాయ వనరులకేంద్రం గురించి వివరించారు.

## ఉచిత లంపీ స్కిన్ వ్యాధి నిరోధక కార్యక్రమం



మాడుగుల, ఆగస్టు 1, ప్రభాతవార్త

మాడుగుల గ్రామంలోని గల్లా వారి కల్లాల వద్ద మంగళవారం ఉచిత లంపీ స్కిన్ వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం నిర్వహించారు. మొత్తం 95 పశువులకు టీకాలు వేసినట్లు మాడుగుల ఏరియా పశు వైద్య శాల సహాయ సంచాలకులు డా.వి.చిట్టినాయుడు తెలిపారు.

## ఆర్టిస్ట్, ఫ్లూట్ వాయుధ్యకారుడు మృతి



మాడుగుల, ఆగస్టు 1, ప్రభాతవార్త

మాడుగులకి చెందిన ఆర్టిస్ట్, ఫ్లూట్ వాయుధ్య కారుడు పుట్టా రాజేంద్ర ప్రసాద్ మంగళవారం మృతి చెందాడు. ఈతడు సబ్బవరం ఆసుపత్రిలో ఆరోగ్య కార్యకర్త పని చేస్తున్నాడు. చిన్న నాటి నుండి ఆర్టిస్ట్‌గా ఫ్లూట్ వాయిద్య కారుడుగా పేరు పొందాడు. అయితే హఠాత్తుగా అనారోగ్య సమస్యలు ఎదురవడంతో అతడు మృతి చెందాడు. దీంతో పలువురు ప్రముఖులు, మిత్రులు గ్రామస్తులు సంతాపం తెలుపుతూ ఆ కుటుంబానికి సానుభూతిని తెలిపారు.

## మ్యూజియం పనులు పరిశీలించిన ఐటీడీఏ పీవో అభిషేక్



చింతపల్లి, ఆగస్టు1, ప్రభాతవార్త

లంబసింగి గ్రామం వద్ద నిర్మిస్తున్న స్వాతంత్ర సమర యోధుల మ్యూజియం నిర్మాణం పనులను ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి వి.అభిషేక్ మంగళవారం పరిశీలిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. వారం వారం ప్రోగ్రెస్ పెరగాలని స్పష్టం చేశారు. నిర్దేశించిన ప్రకారం భవన నిర్మాణాలు పూర్తి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ ఈఈ డివిఆర్ఎం రాజు, డిఇ చాణక్య తదితరులు పాల్గొన్నారు.

## పంచాయితీ సర్పంచ్ బెటకారి పుష్పలమ్మ మృతి



హుకుంపేట, ఆగస్టు 1, ప్రభాతవార్త

హుకుంపేట మండలం బారామసి పంచాయితీ సర్పంచ్ బెటకారి పుష్పలమ్మ గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం తుది శ్వాస విడిచారు. విషయం తెలుసుకున్న తెలుగు దేశం పార్టీ అరకు నియోజకవర్గం ఇన్‌చార్జి మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ భారమాసి పంచా యితీ నీలంపుట్టు గ్రామానికి చేరుకుని సర్పంచ్ బెటకారి పుష్పలమ్మ భౌతిక్కయాన్ని పూలమాల వేసి ఘన నివాళి అర్పించిన అనంతరం మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ సర్పంచ్ బెటకారి పుష్పలమ్మ మరణించడం చాలా బాధాకరమని కుటుంబంలో ఒకరిని కోల్పోయిన బాధ కలుగుతుందని సర్పంచ్ కుటుంబన్ని ప్రగాఢ సానుభూతి సంతాపం తెలుపుతూ కుటుంబానికి అండగా ఉంటామని మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ భరోసా ఇచ్చారు. మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ వెంట మండల అధ్యక్షుడు తులసీరావు ప్రధాన కార్యదర్శి సూర్యకాంతం స్టేట్ ఎస్టీ సెల్ కార్యదర్శి సుబ్బారావు బాకురు సర్పంచ్ వెంకట రమణ రాజు తాడిపుట్టు సర్పంచ్ సత్యవతి బొడ్డాపుట్ సర్పంచ్ అత్చులమ్మ బాలన్న అందిభ సర్పంచ్ సత్యనారాయణ దారెల సర్పంచ్ పాండు రంగ స్వామి తదితరులున్నారు.

## ఎమ్మెల్యే ఎమ్మెల్సీలను కలిసిన ప్రజాప్రతినిధులు



ఎటపాక, ఆగస్టు 1, ప్రభాతవార్త

ఎమ్మెల్సీ అనంత బాబు ఎమ్మెల్యే ధనలక్ష్మి చింతూరు వరద ముంపు ప్రాంతాల్లో గోదావరి వరద బాధితుల కుటుంబాలకు సహాయక చర్యలకు సంబంధిత అధికారులతో చర్చించి నిత్యావసర సరుకులు అలాగే సహాయక చర్యలు చేపట్టాలని అన్నారు. అనంతరం వరద బాధితులకు నిత్యావసర సరుకులు కూరగాయలు పంపిణీ చేశారు. అలాగే ఎటపాక మండలంలోని గుండాల సచివాలయ పరిధిలో కన్నాయి గూడెం గ్రామంలో ఉన్న సమస్యలను గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి, కన్నాయి గూడెం ఎంపీటీసీ వర్షా బాలకృష్ణ, ఎమ్మెల్సీ దృష్టికి తీసుకువెళ్ళారు. సమస్యల పట్ల స్పందించినా ఆయన సమస్యలు పరిష్కరించేలా చూస్తానని హామీ ఇచ్చారు.

## సమ్మెబాటలో విద్యుత్తు ఉద్యోగులు

### నేటి నుంచి రిలే దీక్షలు.. భారీ ర్యాలీ నిర్వహించిన విద్యుత్తు ఉద్యోగులు



గూడెంకొత్తవీధి, ఆగస్టు 1, ప్రభాతవార్త

మండలంలో ఏపీ జెన్‌కో విద్యుత్తు ఉద్యోగులు తమ సమస్యలు పరిష్కారం కొరకు సమ్మెబాట పట్టను న్నారు. ఇందులో భాగంగా బుధవారం నుంచి రిలే దీక్షలు చేపట్టనున్నారు. ఇందులో భాగంగా సీలేరు, డొంకరాయి, మోతుగూడెంలలో విద్యుత్తు ఉద్యోగులు మంగళవారం భారీ ర్యాలీ నిర్వహించారు. ఈసంద ర్భంగా యాజమాన్యం తీరుకు నిరసనగా నినాదాలు చేశారు. ఈ సం దర్భంగా విద్యుత్తు ఉద్యోగుల ఐకాస నాయకులు మాట్లాడుతూ ఎపి జెన్కో, ట్రాన్స్‌కో, డిస్కామ్లలో పనిచేస్తున్న ఉద్యోగులు, కాంట్రాక్టు కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 2 నుంచి వివిధ రూపాల్లో ఆందోళన కార్యక్రమాలు, ఆగష్టు 10 నుంచి సమ్మెకు వెళ్తున్నట్లు తెలిపారు. విద్యుత్ ఉద్యోగుల సమస్యలు యాజ మాన్యం పరిష్కరించకుండా చర్చల పేరుతో కాలయాపన చేస్తుందే తప్ప ఉద్యోగులు, కార్మికుల సమ స్యలు పరిష్కరించే వాతావరణం కనబడలేదని మండిపడ్డారు. వేతన సవరణ గడువు ముగిసి 16 నెలలు దాటినా ఇప్పటివరకు కొత్త వేతన సవరణ ప్రకటించలేదని పేర్కొన్నారు. విద్యుత్ ఉద్యోగులకు 45 శాతం ఫిట్మెంట్తో పిఆర్సి ప్రకటించాలని డిమాండ్ చేశారు. చివరకు ఒకటో తారీఖున వేతనాలు కూడా ఇచ్చే పరిస్థితి లేదన్నారు. జీతాలు ఎప్పుడు అందుతాయో అంటూ ఉద్యోగులు ఎదురు చూడాల్సిరావడం దారు ణమన్నారు. సమస్యల పట్ల యాజమాన్యానికి ఎంత చిత్తశుద్ధి ఉందో అర్థం చేసుకోవాలన్నారు. ముఖ్య మంత్రి పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు విద్యుత్ కాంట్రాక్టు కార్మికులందరికీ పర్మినెంట్ చేయాలని, ఇపిఎఫ్ కింద ఉన్న ఉద్యోగులందరినీ జిపిఎఫ్కి మార్పు చేసి పెన్షన్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. డిమాండ్ల సాధన కోసం నిర్వహిస్తున్న సదస్సును జయప్రదం చేయాలని, చేపట్టబోయే ఉద్యమ కార్యాచరణకు ఉద్యోగులు, కార్మికులు కలిసి రావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో విద్యుత్తు ఉద్యోగ జేఏసీ నాయకులు కిరణ్, రత్నాకర్, చంద్రమోహన్, జయశంకర్, ఎం.శ్రీను పాల్గొన్నారు.

## గంజాయి పంటలకు ప్రత్యామ్నాయంగా మొక్కలు పంపిణీ

### గంజాయి పంట రహితమే అధికారుల లక్ష్యం : సిఐ అశోక్ కుమార్



గూడెంకొత్తవీధి, ఆగస్టు 1, ప్రభాతవార్త

మండలంలో గంజాయి పంట రహితమే అధికారుల లక్ష్యమని జికెవీధి సర్కిల్ ఇన్స్‌పెక్టర్ అశోక్ కుమార్ అన్నారు. గంజాయి పంటలకు ప్రత్యా మ్నాయ పంటలుగా 360 ఎకరాలకు గాను తీపి ఆరెంజ్ మొక్కలను మండ లంలో మారుమూల ప్రాంతాలైన వాడమామిడి, చిన్నఅగ్రహారం, పెద్దఅగ్ర హారం, కోతిగొంది, నిమ్మలపాలెం, పాములాయి గ్రామాలలో పంపిణీ చేశా రు. అధికారులు మాట్లాడుతూ ఆపరేషన్ పరివర్తనలో భాగంగా రైతులకు మొక్కలు పంపిణీ చేయడం జరుగుతుందని చట్టవ్యతిరేక పంటలైన గం జాయి సాగుకు రైతులు స్వస్తి పలకాలని అన్నారు. మండలంలో గంజాయి నిర్మూలనలో భాగంగా 1045 ఎకరాలలో పండ్ల మొక్కలు పంపిణీ చేయుటకు అధికారులు సంయుక్తంగా నిర్ణయం తీసుకోవ డం జరిగిందని చట్ట వ్యతిరేక పంటలకు రైతులందరూ దూరంగా ఉండాలని సిఐ అశోక్ కుమార్ అన్నారు. ఎంపీడీవో ఉమామహేశ్వరరావు, సబ్ ఇన్స్‌పెక్టర్ అప్పలసూరి, అల్లూరి జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు బొబ్బిలి లక్ష్మణ్, ఏపీఓ రాంప్రసాద్, ఇఓపిఆర్డి పాపారావు, వీఏఏలు, వీఆర్వీలు, మహిళ పోలీస్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## 2వ వార్డులో ఇంటింటికి ఓటరు వెరిఫికేషన్



భీమునిపట్నం, ఆగస్టు 1, ప్రభాతవార్త

జీవీఎంసీ 2వ వార్డు ఓటరు సర్వేలో భాగంగా ఇం టింటికి వెరిఫికేషన్ చేస్తున్న బిఎల్ఓ అధికారి సాయి వేణుగోపాల్‌కి ఓటరు వెరిఫికేషన్‌లో సహకరి స్తున్న రెండో వార్డు ప్రధాన కార్యదర్శి, సచివాల యం కన్వీనర్ చిప్పాడ వెంకటేష్, మాజీ కౌన్సిలర్ అనకాపల్లి వెంకట్రావు, రమ సత్యనారాయణ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ సరగడ నాగిరెడ్డి, బీసీ సెల్ సెక్రటరీ తెడ్లపు అప్పలరాజు, వికలాంగుల విభాగం అధ్యక్షుడు చేట్ల ఎల్లయ్య రెడ్డి, వైఎస్సార్ సీనియర్ నాయకులు కొండపు శ్రీనివాస్ రెడ్డి, బూత్ ఏజెంట్లు, చేట్ల చిన్నారెడ్డి, చేట్ల ఉదయేశ్వర్ రెడ్డి, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## నర్సీపట్నం వైఎస్సార్‌సీపీలో వర్గ విభేదాలకు ఫుల్ స్టాప్ పెట్టిన సీఎం జగన్ మోహన్ రెడ్డి

నర్సీపట్నం,ఆగస్టు 1, ప్రభాతవార్త

నర్సీపట్నంలో గత కొంతకాలంగా సన్యాసిపాత్రుడు, ఎమ్మెల్యే గణేష్ మధ్య విభేదాలు ఉన్న విషయం తెలిసిందే. విశాఖపట్నం వచ్చిన సీఎం జగన్మోహన్ రెడ్డి దగ్గర నర్సీపట్నం నాయకుల మధ్య పంచాయితీకి శుభం కార్డు పడిందనే చెప్పవచ్చు. సీఎం జగన్మోహన్ రెడ్డిని కలిసిన సన్యాసిపాత్రుడు, అదే సమయంలో ఎమ్మెల్యే గణేష్‌ని కూడా పిలిపించుకున్న సీఎం, మీ ఇద్దరి మధ్య విభేదాలు ఎందుకు వచ్చాయని ప్రశ్నించినట్టు సమాచారం. ఏదేమైనా వచ్చే ఎన్నికల్లో నర్సీపట్నంలో వైసిపి జెండా ఎగరాల్సిందే, అదే టార్గెట్ కాబట్టి మీ ఇద్దరూ ఏం చేస్తా రో నాకు తెలియదు. నర్సీపట్నంలో మనం గెలవాలి, కలిసి పని చేయండని సున్నితంగా ఇద్దరు నాయకులను హెచ్చరించినట్లు సమాచారం. అదే సమయంలో వై.వి. సుబ్బారెడ్డిని పిలిచి సన్యాసిపాత్రుడికి పార్టీలో సముచిత స్థానం కల్పించాలని సీఎం జగన్మోహన్ రెడ్డి సూచిన చేశారు. ఇది ఇలా ఉంటే సన్యాసిపాత్రుడి భార్య అనిత డిసిసిబి చైర్మన్ పదవిని ఏ పరిస్థితుల్లో తొలగించవలసి వచ్చిందో జగన్ మోహన్ రెడ్డి వివరించారు. ఏది ఏమైనా నర్సీపట్నం వైసిపిలో విభేదాలకు శుభం కార్డు పడిందని చెప్పవచ్చు. సీఎం ఆదేశాల మేరకు ఇద్దరూ కలిసి పని చేస్తారా? లేదా? అన్నది వేచి చూడాల్సిందే.

## నక్కపల్లి సెంటర్ వద్ద సిగ్నల్ ఏర్పాటు చేయండి: సీఐకు వినతి



నక్కపల్లి, ఆగస్టు 1, ప్రభాతవార్త

నిత్యం రద్దీగా ఉండే నక్కపల్లి ఆర్టీసీ కాంప్లెక్స్ నాలుగు రోడ్ల సెంటర్ వద్ద ట్రాఫిక్ నియంత్రించేందుకు సిగ్నల్ లైట్లు ఏర్పాటు చేయాలని నక్కపల్లి సర్కిల్ ఇన్స్‌పెక్టర్ అప్పన బాబుకు నక్కపల్లి ఉపసర్పంచ్ వీసం రాజు (అచ్చిరాజు) నక్కపల్లికి చెందిన కొల్లాటి వెంకట రమణలు వినతిపత్రం చేశారు. మంగళవారం ఐ.అప్పన్న బాబును కలిసిన వారు ఉదయకాల సమయంలో సాయంత్రంకాల సమయంలో విపరీతంగా రద్దీ ఉంటుంద ని, దీనివల్ల రోడ్లు దాటివాళ్ళు భయాందో ళనలతో రోడ్లు దాటాల్సి వస్తుందని, దీని వలన తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయ ని సీఐ ముందు ఆవేదన వ్యక్తం చేశారు. కాంప్లెక్స్ సెంటర్ వద్ద పలు గ్రామాలకు రహదారి మార్గం కూడా ఉండటం వల్ల ఈ వాహనాలు రద్దీ కారణంగా పలుసార్లు ప్రమాదాలు కూడా జరుగుతూ వస్తున్నా యని, దీని దృష్టిలో ఉంచుకొని తక్షణమే జిల్లా అధికారులతో మాట్లాడి సిగ్నల్ సెంటర్ ఏర్పాటు చేయాలని, ఆ వినతిపత్రంలో కోరారు. స్పందించిన ఆయన జిల్లా అధికారులు దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు.

## సీఐని కలిసిన పినపాత్రుని గణేష్



నక్కపల్లి, ఆగస్టు 1, ప్రభాతవార్త

నక్కపల్లి సర్కిల్ ఇన్స్‌పెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన జి.అప్పన్న బాబును వైకాపా ఎస్.రాయవరం మండలం యువ నాయకుడు పినపాత్రుని గణేష్ మర్యాదపూర్వకంగా మంగళవారం కలిశారు. మంచి అధికారి సర్కిల్‌కి రావడం సంతోషంగా ఉందని యువకుల తరఫున సహకారం ఎప్పుడూ ఉంటదని ఆయనతో అన్నారు.

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఆర్‌వో రామలక్ష్మి



నక్కపల్లి, ఆగస్టు 1, ప్రభాతవార్త

పాయకరావుపేట నియోజకవర్గం నక్కపల్లి మండలం లో ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు జరుగుతున్న ఓటరు జాబితాల పరిశీలన కార్యక్రమంలో భాగంగా మండలంలోని రాజయ్యపేటలో సింహాచల దేవస్థానం ల్యాండ్ డిప్యూటీ కలెక్టర్, నియోజకవర్గపు ఎన్నికల పరిశీలకులు తనిఖీలు నిర్వహించారు. ఏ మేరకు ఇంటింటి సర్వే పూర్తయింది ఎంతవరకు పూర్తి చేశారు అనేది తహశీల్దార్ అంబేద్కర్‌ని అడిగి తెలుసు కున్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఒక్కరు నిర్లక్ష్యంగా ఉన్నా క్షమించేది లేదని అనుకున్న సమయానికి పూర్తి కావాలని ఆదేశించారు. ఇది ఇలా ఉండగా రాజయ్యపేటలో 190 బూతుకు సంబంధించి రాజయ్యపేట శివారు బోయపాడులో ఏర్పాటు చేసేందుకు రాజకీయ పక్షాలు పిక్కి గంగరాజు, సిరిపిల్లి అప్పలరాజు లు కోరగా అనుకూలంగా ఉందా లేదా అనేది పరిశీలించారు. ఆమెతోపాటు సర్వేర్ మూర్తి, ఆర్ఐ శివ రెవెన్యూ కార్యదర్శి మూర్తి తదితరులు ఉన్నారు.

## సచివాలయంలో అభివృద్ధికి సహకరించండి : డిపిఓ శిరీష రాణి



నక్కపల్లి, ఆగస్టు 1, ప్రభాతవార్త

మండలంలోని సచివాలయాల అభివృద్ధికి అందరూ కలిసికట్టుగా సహకరిస్తే అన్ని విభాగాల్లో గ్రామాలు అభివృద్ధి చెందని జిల్లా పంచాయతీ అధికారి శిరీష రాణి అన్నారు. మంగళవారం నక్కపల్లి వచ్చిన సంద ర్భంగా మండలంలోని పలువురు పెద్దలను నక్కపల్లి సచివాలయంలో కలిశారు. ఈ సందర్భంగా సచివాల యాలకు సంబంధించి రాష్ట్ర పట్టణ మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ వీసం రామకృష్ణ తోపాటు అయినంపూడి మణి రాజు, పొడగట్ల పాపారావు, వీసం అచ్చిరాజు అల్లాడ కొండబాబు, గొడుగులు బంగార్రాజు లతోపాటు ఎండిఓ శ్రీనివాసరావు, ఏవో దెందుకూరు సీతారామరాజు, ఈవోపీఆర్డి వెంకట్ నారాయణ, పంచాయితీ కార్యదర్శి పివిపి రాజశేఖర్‌లు వివరించారు.

## చెత్త సంపద కేంద్రాలను పరిశీలించిన డిపిఓ శిరీష రాణి



నక్కపల్లి, ఆగస్టు 1, ప్రభాతవార్త

మండలంలోని పెద్ద బోధి గల్లం నక్కపల్లి చెత్త నుంచి సంపద తయారుచేసే కేంద్రాలను మంగళవారం జిల్లా పంచాయతీ అధికారి శిరీష రాణి పరిశీలించారు. ఈ మేరకు సచివాల యం పరిధిలో ప్రతిష్టాత్మక జరుగు తున్న గ్రామ కంఠలాల భూములు సర్వేకి సంబంధించి పెద్ద భోదిగల్లం గ్రామ సచి వాలయం మ్యాప్‌ను పరిశీలించారు. ఈ సర్వేకి సంబంధించి ఈఓపిఆర్డి వెంకట్ నారాయణ వివరించారు. నక్కపల్లి సంపద కేంద్రం నిర్వహణ విషయమై కార్యదర్శి పివిపి రాజశేఖర్ తెలియజేశారు. ఆమెతోపాటు ఎండిఓ శ్రీనివాసరావు ఉన్నారు.

## గిరిజన సమస్యలపై సీఎం వైఎస్ జగన్‌కు విన్నవించిన పాడేరు శాసనసభ్యులు కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి

### చెక్ డ్యాములు నిర్మించాలని వినతి -టిడిపి ప్రభుత్వంలో హౌసింగ్ పెండింగ్ బిల్లును విడుదల చేయాలని సిఎంను కోరిన భాగ్యలక్ష్మి -గిరిజన ప్రాంతానికి గృహ నిర్మాణ సౌకర్యం కల్పించాలని కోరిన ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి



పాడేరు, ఆగస్ట్ 1, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లాలో గిరిజనలు ఎదుర్కొంటున్న సమ స్యలు పరిష్కరించాలని కోరుతూ మంగళవారం విశాఖలోని ఇనా ర్బిట్ మాల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసేందుకు వచ్చిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని పాడేరు శాసన సభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి కలిసి విన్నవించారు. అల్లూరు జిల్లా లో మొదటి ఫేస్‌లో గిరిజనులకు కొందరికి ఇళ్ల పట్టాల మంజూరు చేయడం జరిగిందని, రెండో పేస్‌లో గృహ నిర్మాణాలకు ప్రాధాన్యత ఇవ్వాలని సిఎం జగన్ ఎమ్మెల్యే కోరారు. తెలుగుదేశం ప్రభుత్వంలో లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణం చేపట్టిన ప్రభుత్వం నుంచి అందాల్సిన బిల్లులను మాత్రం పెండింగ్‌లో ఉంచిందని బిల్లు మంజూరు చేసేందుకు కొందరికి రూ.10వేలు, రూ.20వేలు విడుదల చేసిందని మరికొందరికి కేవలం రూపాయి మాత్రమే అకౌంట్లో జమచేసి వదిలేసిందని ఈ బిల్లును మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని సిఎంను ఎమ్మెల్యే కోరారు.ఇందిరమ్మ గృహాలకు సంబంధించిన బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని ఎమ్మెల్యే తెలిపారు.

**చెక్ డ్యాములు నిర్మించండి.........**

గిరిజన ప్రాంతంలో రైతులంతా పూర్తిగా వ్యవసాయ ఆధారిత సాగు మీద మాత్రమే ఆధారపడుతుం టారని ఈ దశలో నీటిని నిలువ చేసుకొని పంటల పండించే మార్గాలను ఏర్పాటుకు ప్రభుత్వం కృషి చేయాలని కోరారు. పాడేరు నియోజకవర్గంలో కొన్ని చెక్ డ్యామ్‌లో నిర్మాణం జరిగితే ఒక్కొక్క చెక్ డాం పరిధిలో సుమారుగా 500 ఎకరాలకు పైగా రెండు పంటలు వేసుకునే అవకాశం ఏర్పడుతుందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కిభాగ్యలక్ష్మి వివరించారు. అలాగే చింతపల్లి మండలంలోని తాజంగి, కొమ్మంగి దగ్గర రవిరింతాడ, పులిగొంది, పెదబరడ, అంజలి శనివారం వద్ద నూతన చెక్ డ్యాములు (రిజర్వా యర్లు) నిర్మించాలని ముఖ్యమంత్రి జగన్‌ను ఎమ్మెల్యే కోరారు. ఈ చెక్ డ్యామ్‌ల నిర్మాణం చేపడితే సుమారుగా 2500 నుంచి 3000 ఎకరాలకు పైబడి భూములు సాగులోకి వచ్చే అవకాశం ఉందని భాగ్యలక్ష్మి సీఎంకు వివరించారు. వర్షాధారంపై పంటల పండిస్తున్న రైతులు ఇకనుంచి ఏటా రెండేసి పంటలు పండించేందుకు అవకాశం ఏర్పడుతుందని పేర్కొన్నారు. వీటికి సంబంధించిన రూ. 4.50 కోట్లతో కూడిన ప్రతిపాదనను కూడా ముఖ్యమంత్రి జగన్ ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి అందించారు. నూతన చెక్ డ్యాముల నిర్మాణంతో పాటు ప్రస్తుతం మరమ్మతులో ఉన్న చెక్ డాములు కూడా రిపేర్లు పూర్తి చేయాలని సందర్భంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి కోరారు.

## ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం ఏపీ ఓపెన్ స్కూల్ సొసైటీ 10వ, ఇంటర్ అడ్మిషన్లు



పాడేరు, ఆగస్టు 1,ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం ఏపీ ఓపెన్ స్కూల్ సొసైటీ (ఎపిఓఎస్ఎస్) గుంటూరు వారిచే నిర్వహించబడుతున్న పదో తరగతి, ఇంటర్మీడియట్ తరగతుల విద్యా సంవత్సరం 2023-24 నకు సంబంధించిన అడ్మిషన్ల ప్రక్రియ గత నెల 27వ తేదీ నుండి ప్రారంభ మయ్యాయి. ఈ సందర్భంగా చేపట్టిన అడ్మిషన్ డ్రైవ్ క్యాంపెయిన్‌లో భాగంగా మంగళవారం అల్లూరి సీతారామరాజు జిల్లా విద్యాశాఖాధికారి డా.ఎస్‌కె సలీం భాషా ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం ఏపీ ఓపెన్ స్కూల్ సొసైటీ వారి గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎడి అప్పారావు నాయుడు, ఓపెన్ స్కూల్ కో-ఆర్డినేటర్ నాగేంద్రబాబు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## చిప్పాడలో అవంతికి ఘన స్వాగతం



భీమునిపట్నం, ఆగస్టు 1, ప్రభాతవార్త

భీమిలి మండలం, చిప్పాడలో గడపగడపకు కార్యక్ర మంలో భీమిలి ఎమ్మెల్యే అవంతి శ్రీనివాసరావుకు ఘన స్వాగతం పలికారు. చిప్పాడ ప్రజలు భారీగా తరలి వచ్చి జై జగన్ జై అవంతి నినాదాలతో మార్మోగింది. సర్పంచ్ వెంపాడ సూరిబాబు, మాజీ సర్పంచ్ సరగడ రఘునాథరెడ్డి ఆధ్వర్యంలో రాత్రి ఎమ్మెల్యే అవంతి శ్రీనివాసరావు, ఎంపీపీ దంతులూరి వాసు రాజు, జడ్పిటిసి గాడు వెంకటప్పుడు, వైస్ ఎంపీపీ బోని బంగారు నాయుడు, పార్టీ అధ్యక్షుడు గాడు శ్రీను, దాట్ల పెద్దబాబు, గ్రామంలో గడపగడపకు కార్యక్ర మంలో పాల్గొన్నారు. చిప్పాడ సర్పంచ్ వెంపాడ రమావతి గ్రామంలో సమస్యలు అవంతి దృష్టికి తీసుకు రాగా వాటిని పరిష్కరించడానికి అప్పటికప్పుడే నిర్ణయం తీసుకున్నారు. ఎమ్మెల్యే అవంతి శ్రీనివాస రావు, ఎంపీపీ దంతులూరి వాసు రాజు ఎంతో ఓపికతో రాత్రి సమయంలో ప్రతి ఇంటికివెళ్లి వారి సమస్యలు తెలుసుకున్నారు. నియోజవర్గ ఇన్‌చార్జ్ మొత్తంశెట్టి మహేష్, సర్పంచులు గాడు వెంకటనారాయణ, పొట్నూరు చంద్రశేఖర్, శిరిగిడి ఈశ్వరరావు, దాకమర్రి ఎంపీటీసీ చెల్లూరు నాగేష్ బాబు, దుర్గారావు, తుపాకుల అప్పలరాజు, అధికారు లు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముందుగా 18 లక్షలతో నిర్మించిన భవనాన్ని ఎమ్మెల్యే అవంతి ప్రారంభించారు.

# ఘనంగా దామా సుబ్బారావు జన్మదిన వేడుకలు

విశాఖపట్నం, ఆగస్టు 1, ప్రభాతవార్త

రాష్ట్ర అదనపు కార్యదర్శి, 86వ వార్డు వైసీపీ ఇన్‌చార్జి దామా సుబ్బారావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా మంగళవారం ఆయన ఇంటి దగ్గర వార్డు అధ్యక్షులు వెలుగుల పరుశురాముడు (మెడికల్ బాబు) ఆధ్వర్యంలో ముఖ్య నాయకులు, అభిమానులు, కార్యకర్తలు సమక్షంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టి జన్మదినవేడుకలు నిర్వహించారు. అనంతరం వృద్ధులకు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో జెసిఎస్ మండల కన్వీనర్ వాడపల్లి రామచంద్ర రాజు, జిల్లా కార్యదర్శి చేగొండి శ్రీనివాసరావు, సోషల్ మీడియా కన్వీనర్ శ్రీనివాస్‌పట్నాయక్ మాటూరు శ్రీనివాసరావు వార్డు మహిళా అధ్యక్షురాలు నిర్మల కన్వీనర్లు బాలకృష్ణ , వరలక్ష్మి, ఖాసి ం, సత్యనారాయణ, మోహన్, పరదేశి, పత్తిపాటి శ్రీనివాసరావు నరేంద్ర పట్నాలరాజు ప్రసాద్ ఆనంద్ మూర్తి, దేవా, నజీమ్, లారా, సతీష్‌రాజు, హరీష్‌వర్మ, శంకర్, పండు నాయుడు, ఆర్మీ రాజు, సతీస్, రాము, బిపినాయుడు అపపన్న, మూర్తి శ్రీను, కనకరాజు గణేష్, సత్యనారాయణ తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

# ఏయూలో కొత్తగా హబ్ ఏర్పాటు

## రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి

విశాఖపట్నం, ఆగస్టు 1, ప్రభాతవార్త

ఆంధ్ర విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ విద్యార్థులకు ఆవిష్కర్తలుగా భవిష్యత్తు పారిశ్రామిక వేత్తులుగా తీర్చిదిద్దే వేదికగా ఆ హబ్ని తీర్చిదిద్దారని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. ఇంజనీరింగ్ కళాశాలలో 30వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో రూ. 21 కోట్ల వ్యయంతో దీనిని నిరి ్మంచారు. దీనిలో ఇప్పటికే 121 స్టార్టప్పు పనిచేస్తూ వీటిలో 114 వరకు ఆర్థిక వనరులను సృష్టించే స్థాయికి చేరుకున్నాయి. ఎలిమెంట్ ఫార్మ ఇంక్యుబేషన్ బయోలాజికల్ మానిటరింగ్ హబ్గా ఎలిమెంట్ను ఏర్పాటు చేశారు దాదాపు 55వేల చదరపు అడుగుల విస్తీర్ణంల ఫార్మ బయో జినోమిక్స్ ఇంకు ్యబేషన్ టెస్టింగ్ ల్యాబ్గా దీనిని దాదాపు 44 కోట్ల రూపాయలతో దీనిని ఏర్పాటు చేశారు. ఔషధ రంగాలలో స్టార్టప్ ఇన్నొవేషన్‌ని ప్రోత్సహించే విధంగా ఎలిమెంట్ ఏర్పాటు చేశారని సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పేర్కొన్నారు.

**అల్గారిధం......**

ఆంధ్ర విశ్వవిద్యాలయం డిజిటల్ జోన్, సా ్మర్ ్ట క్లాస్రూం కాంపెక్స్ని అల్గారిధంగా పేరు పెట్టారు ఇంజనీరింగ్ కళాశాలలో కంప్యూటర్ ఇంజనీరింగ్ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ కళాశాలలో కంప్యూటర్ సైన్ ్స ఇంజనీరింగ్ విభాగం ఎదురుగా సైన్ ్స ఇంజనీరింగ్ విభాగం ఎదురుగా 60వేల మంది చదరపు అడుగుల విస్తీర్ణంతో రూ. 35కోట్ల వ్యయంతో దీనిని నిర్మించడం జరిగింది. ఈ భవనంలో 250మంది కూర్చునే సామర్ధ్యం కలిగిన సెమినార్ హాళ్ళు 2, సా ్మర్ ్ట క్లాస్ రూమ్లు 15, ఆనైన్ పరీక్షల నిర్వహణకు ఉపయుక్తంగా 500కంప్యూటర్లతో కూడిన ఒక పూర్తి అంతస్ధును కలిగి ఉంది

**ఏయూ సిబ్...**

ఆంధ్రయూనివర్సిటీ స్కూల్ ఆఫ్ ఇంటర్నేషనల్ బిజినెస్ (ఏయూ సిబ్) ని ఏయూ అవుట్గేట్కి అనుకుని ఏర్పాటు చేశారు. 25వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఈ భవనం నిర్మాణానికి రూ. 5కోట్ల ఖర్చుచేశారు. ఐఐఎం విశాఖపట్నంతో అవగాహన ఒప్పందం చేసుకుని ఏయూ సిబ్ నుంచి ఎంబిఏ కోర్సును నిర్వహిస్తున్నారు. ఇంటర్నేషనల్ బిజినెస్ అనలటిక్స్ రంగాలలో బ్యాచిలర్ పీజీ కోర్సులకు ఈ కేంద్రంలో నిర్వహిస్తారు.

**ఏయూ అవంతి...**

బీచ్‌రోడ్డులో ఏయూ అవంతి ఆక్వాకల్చర్ ఇన్నోవేషన్ అండ్ స్కిల్ హబ్‌ని 12వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఏర్పాటు చేశారు. తొలి దశలో దాదాపు రూ. 11కోట్ల వ్యయంతో దీనిని ఏర్పాటు చేశారు. అవంతి ఫౌండేషన్తో చేసుకున్న అవగాహన ఒప్పందంలో భాగంగా మెరైన్ ఫార్మింగ్ రగంలో నైపుణ్య శిక్షణ ఎంటర్ప్యానర్షిప్పుప్రోత్సహించే దిశగా ఈ కేంద్రం సేవలు అందిస్తుంది.

# తెలంగాణ విద్యుత్ బకాయిలను వసూలు చేస్తాం

## రాజ్యసభలో విజయసాయిరెడ్డి ప్రశ్నకు మంత్రి జవాబు

జగదాంబ, ఆగస్టు 1, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి చెల్లించాల్సిన 6 వేల కోట్లకుపైగా విద్యుత్ బకాయిలను తెలంగాణ నుంచి వసూలు చేసేందుకు చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నట్టు కేంద్ర విద్యుత్ శాఖ మంత్రి ఆర్‌కె సింగ్ ప్రకటించారు. రాష్ట్ర విభజన అనంతరం కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ సరఫరాచేసిన విద్యుత్ చార్జీల కింద ఆరువేల కోట్ల రూపాయలకు పైగా తెలంగాణ ప్రభుత్వం బకాయిపడింది. ఏపికి బకాయిలు చెల్లించకుండా తెలంగాణ ప్రభుత్వం ఏళ్ళ తరబడి జాప్యం చేస్తూ వస్తుంది. విద్యుత్ చార్జీల బకాయిలు చెల్లించేలా చూడాలంటూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేసిన విజ్ఞప్తుల మేరకు కేంద్ర ప్రభుత్వం పలు దఫాలు తెలంగాణ ప్రభుత్వంతో జరిపిన చర్చలు ఫలప్రదం కాలేదు. ఈ నేపథ్యంలో కేంద్రప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర వాటాకింద విడుదలచేసే కేంద్ర పన్నుల నుంచి మినహాయించి తమకు చెల్లించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేసిన విజ్ఞప్తిని కేంద్ర విద్యుత్, ఆర్థిక శాఖలు పరిగణలోకి తీసుకున్నాయా... తీసుకుంటే ఈ బకాయిల చెల్లింపు ఎప్పటిలోగా జరుగుతుందని మంగళవారం రాజ్యసభ ప్రశ్నోత్తరాల కార్యక్రమంలో విద్యుత్ శాఖ మంత్రి ఆర్‌కె సింగ్‌ను విజయసాయిరెడ్డి ప్రశ్నించారు. దీనికి మంత్రి జవాబిస్తూ రాష్ట్ర విభజన అనంతరం విద్యుత్ ఉత్పత్తికేంద్రాలు అత్యధికంగా ఆంధ్రప్రదేశ్ పరిధిలోకి వెళ్ళాయి. ఫలితంగా కొత్తగా ఆవిర్భవించిన తెలంగాణ రాష్ట్రం తీవ్ర విద్యుత్ కొరతను ఎదుర్కొంది. పునర్విభజన చట్టంలో పేర్కొన్న నిబంధనలను అనుసరించి కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకుని తెలంగాణ రాష్ట్రానికి విద్యుత్ సరఫరా చేయాల్సిందిగా ఏపిని ఆదేశించిందని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ సరఫరా చేసిన విద్యుత్ నిమిత్తం కొంతకాలం సక్రమంగానే చార్జీలను చెల్లించిన తెలంగాణ ప్రభుత్వం తదనంతరం చెల్లింపులను నిలిపివేసింది. ఫలితంగా తెలంగాణ చెల్లించాల్సిన విద్యుత్‌చార్జీల బకాయిలు 6 వేలకోట్లకుపైగా పేరుకుపోయాయి. బకాయిల చెల్లింపుపై కేంద్రప్రభుత్వం ఉభయ రాష్ట్రాల అధికారులతో పలుమార్లు చర్చలు జరిపింది. కేంద్ర ఆదేశాల మేరకే ఆంధ్రప్రదేశ్ విద్యుత్ సరఫరా చేసినందున తెలంగాణ ప్రభుత్వం బకాయిలు చెల్లించేలా చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత కూడా కేంద్ర ప్రభుత్వంపైనే ఉందని మంత్రి చెప్పారు. ఒక రాష్ట్రం బకాయిలు చెల్లించకుండా మొండికేసిన సందర్భంలో బకాయి చెల్లింపుకోసం కేంద్రం అనుసరించాల్సిన విధి విధానాలపై న్యాయమంత్రిత్వ శాఖతోను, ఆర్థిక మంత్రిత్వశాఖతోను చర్చలు జరుపుతున్నాం. రాష్ట్ర పన్నులలో వాటాకింద తెలంగాణకు ఇచ్చే నిధుల నుంచి ఈ బకాయిల మొత్తాన్ని మినహాయించుకోవాల్సిందిగా రిజర్వుబ్యాంకును కోరే ప్రయత్నం చేస్తున్నామని మంత్రి ఆర్‌కె.సింగ్ తెలిపారు.

# మార్పా.. కొనసాగింపా..!

7వ పేజీ తరువాయి

ప్రసిద్ధిగాంచిన టిటిడికి చైర్మన్ లేదా పాలకమండలి సభ్యులుగా పనిచేయడమే గొప్ప వరంగా భావిస్తారు. ఏ పార్టీ అధికారంలో ఉన్నా ఈ పదవులకు విశేషమైన పోటీ ఉంటుంది. ఆధ్యాత్మిక భావాలు ఉన్న నేతలు ఒక్కసారి టిటిడి చైర్మన్‌గా చేస్తే జన్మధన్యమని భావిస్తారు.

సాధారణంగా రెండేళ్ల కాలానికి చైర్మన్‌ను నియమించడం రివాజు. అలాంటిది ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక తన బాబాయ్ అయిన వైవీ సుబ్బారెడ్డికి రెండుసార్లు చైర్మన్‌గా అవకాశం కల్పించారు. ఈ పదవికి చాలామంది ఆశావహులు ఉన్నప్పటికీ వారందర్నీ కాదని రెండోసారి కూడా సుబ్బారెడ్డికే పదవి కట్టబెట్టడం అనేకమందికి మింగుడుపడలేదు.

అయితే ఉత్తరాంధ్ర పార్టీ సమన్వయకర్తగా రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి స్థానంలో గత ఏడాది వైవీ సుబ్బారెడ్డిని నియమించినప్పటి నుంచి సుబ్బారెడ్డి చైర్మన్ గిరి మారుస్తారని ప్రచారం నడుస్తూనే ఉంది. కానీ రెండోసారి పూర్తికాలం వైవీనే కొనసాగించాలని జగన్మోహన్‌రెడ్డి నిర్ణయించుకోవడంతో ఆ ప్రచారం నిజం కాదని తేలిపోయింది. ప్రస్తుత పదవీ కాలం ఇంకో 9 నెలలే ఉన్నందున సుబ్బారెడ్డినే కొనసాగిస్తారని ఆయన సన్నిహితులు కొందరు చెబుతున్నప్పటికీ, సాంకేతికంగా రెండుసార్లు మించి వరుసగా కొనసాగరాదని నిబంధనలు అంగీకరించవని మరో వాదన కూడా నడుస్తోంది. ఇంకోవైపు సుబ్బారెడ్డి తన చైర్మన్ పదవి కొనసాగింపు గురించి అంత పట్టుపట్టడం లేదు. ఉత్తరాంధ్రలో పార్టీ బలోపేతంపై దృష్టి పెట్టడానికి టిటిడి చైర్మన్‌గా తప్పుకోవడానికి సిద్ధంగా ఉన్నట్టు సన్నిహితులతో చెబుతున్నారు. అయితే ఈసారి ఒంగోలు ఎంపీ టికెట్ తన కుమారుడికి ఇవ్వాలని ముఖ్యమంత్రిని కోరుతున్నారని అంటున్నారు. ఆగస్టు 12వ తేదీతో రెండో టర్మ్ గడువు కూడా పూర్తి కానుండడంతో కొత్త నియామకంపై ముఖ్యమంత్రి దృష్టి పెట్టాల్సి వచ్చింది. టిటిడి చైర్మన్ పదవిపై ఆశలు పెట్టుకున్న నేతలు ప్రయత్నాలు చేస్తున్నారు. జగన్మోహన్‌రెడ్డి కొత్త చైర్మన్‌గా తనకు ఎంతో నమ్మకస్తుడైన బీసీ వర్గానికి చెందిన జంగా కృష్ణమూర్తిని ఎంపిక చేస్తారని విస్తృత ప్రచారం జరిగింది. అయితే మొదటి నాలుగేళ్ళు సొంత మనిషికి పదవి కట్టబెట్టి ఆఖరి 9 నెలల కాలానికి బీసీని నియమిస్తే ఆ వర్గాలకు తప్పుడు సంకేతాలు ఇచ్చినట్లవుతుందని ఆయన ఆలోచనలో పడినట్టు సమాచారం. ఇలాంటి సమయంలో ఆధ్యాత్మికతకు భక్తి శ్రద్ధలతో కట్టుబడి ఉండే ఆర్యవైశ్యులు ఈసారి చైర్మన్ పదవి తమకు ఇవ్వాలని ముఖ్యమంత్రిని విజ్ఞప్తి చేస్తున్నారు. తెలుగుదేశం ప్రభుత్వంలో ఈ వర్గానికి చెందిన శిద్దా రాఘవరావు అయిదేళ్ళు మంత్రిగా కొనసాగారు. వైసీపీ మొదటి రెండున్నరేళ్ళు వెల్లంపల్లి శ్రీనివాస్‌కు అవకాశమిచ్చినప్పటికీ, ప్రస్తుత కేబినెట్‌లో ఆ సామాజిక వర్గానికి చోటు దక్కని కారణంగా టిటిడి చైర్మన్ పదవి తమ వర్గానికి కేటాయించాలని అడుగుతున్నారు. మొదటినుంచి వైసీపీకి వెన్నంటి ఉన్న ఆర్యవైశ్యులకు ఇప్పటివరకు ఒక్కసారి కూడా టిటిడి చైర్మన్ పదవి దక్కలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అలాగే టిటిడి మాజీ చైర్మన్, తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డి, టిటిడి సభ్యుడు, చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి కూడా చైర్మన్ పదవికి తమ పేర్లను కూడా పరిశీలనలోకి తీసుకోవాలని ముఖ్యమంత్రిని కోరుతున్నారు. అయితే మూడోసారి కూడా రెడ్డి సామాజిక వర్గానికి టిటిడి చైర్మన్ పదవి కట్టబెట్టే అవకాశాలు తక్కువని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి.

# విశాఖలో పర్యటించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి

## కైలాసపురంలో ఇనార్బిట్ మాల్ నిర్మాణ పనులకు భూమిపూజ

విశాఖపట్నం, ఆగస్టు 1, ప్రభాతవార్త

ఇనార్బిట్ మాల్ శంకుస్థాపన కార్యక్రమాల్లో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పాల్గొని మాట్లాడుతూ ఆణియుత్యం లాంటి ప్రాజెక్టు దేవుడి దయతో మరో మంచి కార్యక్రమం ఇక్కడ ప్రారంభమవుతుంది. విశాఖ అభివృద్ధికి మరింత దోహదం చేస్తూ విశాఖపట్నంలో ఆణిముత్యంగా నిల్చిపోయే మంచి ప్రాజెక్టుకు శంకుస్థాపనతో శ్రీకారం చుట్టాం 17 ఎరాల స్థలానికిగాను 12-13 ఎకరాల పెద్ద విస్తీర్ణంలో మాల్ రావడం అన్నది కొన్ని చోట్లే ఉంటుంది. ఇదే రహేజా గ్రూపు హైదరాబాద్లో ఇనార్బిట్ మాల్ను 7-8 ఎకరాల్లోనే కడితే మనం 12-13 ఎకరాల విస్తీర్ణంతో పెద్ద మాల్కు ఇక్కడ శంకుస్థాపన చేసుకున్నాం ఈ కార్యక్రమాన్ని సాధ్యమయ్యేలా చేసిన నీల్ రహేజాకు సీఈఓ రజనీష్ మహాజన్కు సీఓఓ శ్రావణ్‌కుమార్తో పాటు మిగిలిన అందరికి రాష్ట్ర ప్రభుత్వం తరపున నా తరుపున హృదయ పూర్వకకృతజ్ఞతలు మారునున్న విశాఖ రూపురేఖలు ఈ రోజు ఇక్కడ కడుతున్న మాల్ నిర్మాణం ద్వారా విశాఖ మారడమే కాకుండా దక్షిణ భారతదేశంలోనే పెద్ద మాల్ కానుంది రూ. 600 కోట్ల పెట్టుబడితో ఇంత పెద్ద విస్తీర్ణంలో మాల్ నిర్మాణం వల్ల... 8వేల మందికి ప్రత్యక్షంగా పరోక్షంగా ఉద్యోగాలు లభిస్తాయి. ఫేజ్-2 లో ఐటీ స్పేష్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్ 12 నుంచి 13 ఎకరాల్లో మాల్ నిర్మాణం పూర్తయిన తర్వాత మిగిలిన భూమిలో రాబోయే రోజుల్లో రెండు దశ ప్రాజెక్టులో భాగంగా ఇక్కడ రెండున్నర లక్షల ఎస్ఎఫ్టీతో ఐటీ స్పేష్ కూడా రాబోతుంది. అంతర్జాతీయ స్థాయిలో ఒకకన్వెన్షన్ సెంటర్ను కూడా నిర్మించనున్నారు. వీటన్నింటి ద్వారా ఇంకా ఉద్యోగ అవకాశాలు మెరుగవుతాయి, 2.50 లక్షల ఎస్ఎఫ్టీతో ఐటీ స్పేష్ రావడం వల్ల మరో 3వేల మందికి ఉద్యోగ అవకాశాలు కూడా రానున్నాయి. ఇవన్నీ రాబోయే రోజుల్లో విశాఖపట్నం అంతర్జాతీయ స్థాయి నిలబెట్టే కార్యక్రమాలు ఇంతకు ముందు వచ్చినప్పుడు ఆదానీ గ్రూపు ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న డేటా పార్కు ఐటీ స్పేస్కు శంకుస్థాపన చేసుకున్నాం అదేరోజు భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయ పనులకు కూడా శంకుస్థాపన చేశాం. అంతకన్నా ముందు శ్రీకాకుళంలో ఉత్తరాంధ్ర రూపురేఖలు మార్చే విధంగా మూలపేటలో పోర్టు నిర్మాణానికి శంకుస్థాపన చేసుకున్నాం ఇవన్నీ ఉత్తరాంధ్ర అభివృద్ధి రూపురేఖలను మార్చే గొప్ప అడుగులు ఇనార్బిట్ మాల్ కూడా అలాంటిదే. అదేవిధంగా హిందూపుర్లో కూడా 350ఎకరాల్లో ఎలక్ట్రానిక్స్ సంబంధించిన పార్కు రాబోతుంది. దానివల్ల మరో 15వేల ఉదో ్యగాలు వచ్చే అవకాశం ఉందని చెప్పారు. మీ అందరి ద్వారా రహేజా గ్రూపు అధ్యక్షుడు నీల్కు చెప్తున్నాను మేము మీకు ప్రతి అడుగులోనూ తోడుగా ఉంటాం కేవలం ఒక్క ఫోన్కాల్ దూరంలోనే మీకు అందుబాటులో ఉంటాం. తదుపరి ఏయూలో 130 రూ. కోట్లతో హై అండ్ ఇంక్యుబేషన్ సెంటర్తో పాటు పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవ కార్యక్రమాలు చేస్తున్నాం ఇవన్నీ రాబోయే రోజుల్లో విశాఖ అభివృద్ధికి దోహదపడతాయి అని ముఖ్యమంత్రి ప్రసంగం ముగించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు, జిల్లా ఇన్‌చార్జి మంత్రి రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజని, రాష్ట్ర మంత్రులు ఆదిమూలపు సురేష్‌బాబు, గుడివాడ అమర్నాథ్, టీటీడీ చైర్మన్ వై.వి సుబ్బారెడ్డి, జిల్లాపరిషత్ అధ్యక్షులు జె సుభద్ర, నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి, జిల్లా కలెక్టర్ మల్లికార్జున, కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ, ఎమ్మెల్సీ వరదు కళ్యాణి, ఎమ్మెల్సీ వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్, శాసనసభ్యులు ఆదీప్ రాజు, ముత్తంశెట్టి శ్రీనివాసరావు, ఉమాశంకర్ గణేష్, భాగ్యలక్ష్మి, రెడ్డి శాంతి, నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు, డిసిసిబి చైర్మన్ కోలా గురువులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ముఖ్యమంత్రికి ఘనస్వాగతం పలికిన ఆడారి

విశాఖపట్నం, ఆగస్టు 1, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి విశాఖ పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఏపిఎంఎస్ఎంఈడిసీ చైర్మన్ ఆడారి ఆనంద్‌కుమార్ 25వేల మందితో విమానాశ్రయం నుంచి ఆర్ అండ్ బి కూడలి వరకు ఆడారి ఆనంద్‌కుమార్ ఆధ్వర్యంలో మానవ హారంగా ఏర్పడి స్వాగతం పలికారు. విశాఖ పర్యటనకు మంగళవారం ఉదయం విశాఖ చేరుకున్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి ఘన స్వాగతం పలికారు. ముందుగా పశ్చిమ నియోజకవర్గంలోని 25వేల మంది ప్రజలు అభిమానులు నాయకులు, కార్యకర్తలు, రహదారికి ఇరువైపులా మానవహారంగా ఉండి జై జగన్ అంటూ ఆడారి ఆనంద్‌కుమార్ ఫ్లెక్సీలతో స్వాగతం సీఎం సార్ అంటూ ఆడారి ఆనంద్‌కుమార్ స్వాగతం పలికారు.

# రాష్ట్ర ప్రభుత్వం చేసిన అప్పులపై శ్వేతపత్రం ఎందుకు విడుదల చేయడం లేదు

## బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి

జగదాంబ, ఆగస్టు 1, ప్రభాతవార్త

జగన్‌ప్రభుత్వం చేసిన అప్పులకు, తప్పులకు మల్లగుల్లాలు పడుతుందని దీనిపై రాష్ట్రప్రభుత్వం చేసిన అప్పులపై శ్వేతపత్రం ఎందుకు విడుదల చేయడం లేదని బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి పేర్కొన్నారు. జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత లక్షా 77 వేల 21 కోట్లు అని తెలుస్తుందన్నారు. గతంలో నేను ఎపి అప్పులు పది లక్షల కోట్లు ఉంటే ఏడు కోట్లు జగన్ ప్రభుత్వంచేసినట్టు చెప్పడం జరిగిందన్నారు. ఎఫ్ఆర్‌బిఎం పరిధిలో మాత్రమే లక్షా 77 వేల కోట్లు అని నిర్మలాసీతారామన్ చెప్పారు. మరిప్రభుత్వం ఆస్తులు తనఖా పెట్టి, మద్యం ఆదాయం చూపిఅప్పులు చాలా ఉన్నాయి. ఇవన్నీ కలిపి పది లక్షల కోట్లు అప్పు ఉందన్న మాటకు ఇప్పటికి కట్టుబడి ఉన్నాను. వీటిని వివరిస్తూ నిర్మలా సీతారామన్‌కు రాతపూర్వకంగా ఇచ్చానని, కోవిడ్ వల్లనలబైవేలకోట్లు అప్పు చేసుకునే అవకాశం రాష్ట్ర ప్రభుత్వానికి వచ్చింది. ఇతరవనరులు ద్వారా అదనంగా అప్పులు చేసారు. రాష్ట్రానికి ఎటువంటి పరిశ్రమలు రాలేదని, పదిహేను లక్షల కోట్ల ఆదాయం ఆర్‌బిఐకి ఎలా చూపించారు. వాటిపై రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు సమాధానం చెప్పాలని పురందేశ్వరి డిమాండ్‌చేసారు. ఈవిధంగా చాలా అంశాలకు రాష్ట్రప్రభుత్వం ప్రజలకు సమాధానం చెప్పాలని, ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం చేసిన అప్పులుపై శ్వేతపత్రం ఎందుకు విడుదల చేయడం లేదని పురంధేశ్వరి ప్రశ్నించారు.

# జగన్‌రెడ్డికి శంకుస్థాపన మీద ఉన్న ఆరాటం అభివృద్ధి మీద లేదు

## బుద్ద నాగజగదీష్



అనకాపల్లి, ఆగస్టు 1, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి 2019లో అధికారంల చేపట్టి నాలుగు సంవత్సరాలు పూర్తియిన అనేక పర్యాయాలు విశాఖ నగరానికి వచ్చి వెళ్లిన ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉందని ఈయన శంకుస్థాపన ముఖ్యమంత్రి తప్ప ప్రారంభోత్స వాలకు నోచుకోలేదని తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో చేసిన అభివృద్ధి తప్ప ప్రారంభోత్స వాలకు నోచుకోలేదని తెలుగుదేశం ప్రభుత్వంహయాంలో చేసిన అభివృద్ధి తప్ప విశాఖలో ఒక్క అభివృద్ధి ప్రారంభోత్స వాలకు నోచుకోలేదని జగన్ రెడ్డి విశాఖపట ్నం వచ్చి వెళ్లడం తప్పవిశాఖ జిల్లా కు ఒరిగేదేమీ లేదని తెలుగుదేశం పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు మాజీ శాసనమండిలి సభ్యులు బుద్ధ నాగజగదీశ్వరరావు ముఖ్యమంత్రి జిల్లా మంత్రులు గుడివాడ అమర్నాథ్ బూడి ముత్యాలనాయుడు పై విరుచుకుపడ్డారు విశాఖ మహానగరంలో అతి విలువైన భవనాలు భూములను కుదువపెట్టడం తద్వారా బ్యాంకుల నుంచి అప్పులు తీసుకోవడంలో ఉన్న శ్రద్ధ సంపద సృష్టించడం చేతకాదనిదానికి మంత్రులు వత్తాసు పలకడం సిగ్గుచేటని ఏహ్యమైన చర్యని అన్నారు విశాఖలో ఎప్పటినుంచో ఉన్న పంచ గ్రామాల సమస్యను జగన్‌రెడ్డి అనేక సర్యాయాలు ఎన్నికల సమయంలో హామీ ఇచ్చి వాటిని తుంగలో తొక్కి సింహాచలం భూములు మానస్స ట్రస్ట్ భూములను దొంగలించడానికి కుటిల కుతంత్రాలు పండినప్పటికీ కుటిల కుతంత్రాలు పండినప్పటికీ కోర్టులో అడ్డుకోవడంతో వీరి ప్రయత్నాలు ఆగిపోయాయని వైసీపీ ప్రభుత్వం దోచుకోవడం దాచుకోవడం తప్ప అభివృద్ధి చేతకాదని ఎద్దేవా చేశారు. ఐటీ పరిశ్రమలు విశాఖ వస్తే ప్రభుత్వం తరపున ప్రోత్స హాలు ఇస్తామని బీరాలు పలికిన ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి ఆ దిశగా ఏ ప్రయత్నం నెరవేర్చలేదని దీనివల్ల ఐటీ పరిశ్రమలు ఇతర ప్రాంతాలకు తరలిపోయేయని నిరుద్యోగ యువతీ యువకుల ఆశలు నీరుగారి పోయాయని నాగజగదీష్ ఆవేదన వ్యక్తం చేశారు. విశాఖ పోర్టు ట్రస్ట్ భూములను కేంద్ర రహేజా సంస్థకు చెందిన మాల్‌కు కారు చైకగా కట్టపడితే రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి అడ్డుకోకుండా శంకుస్థాపన కు రావడం అతను అవినీతికి అక్రమాలకు దర్పణం అవుతుందని నాగజగదీష్ అన్నారు. గంగవరం పోర్టు రాష్ట్ర ప్రభుత్వం వాటాను 646 కోట్లకు ఎందుకు అమ్మవలన వచ్చిందో ముఖ్యమంత్రి ఈనాటికి ప్రకటన చేయలేదని అలాగే 900రోజులుగా స్టీల్‌ప్లాంట్ పరిరక్షణ కోసం కార్మికులు ఉద్యోగులు ప్రజానీకం రాజకీయ పార్టీలు ప్రజా సంఘాలు ఐక్య కార్యాచరణగా పోరాడుతుంటే ఒక్కరోజు కూడా వైసీపీ పార్లమెంట్ సభ్యులు పార్లమెంట్లో నోరు ఎత్తలేని పరిస్థితిలో ఉన్నారని ముఖ్యమంత్రి విశాఖ పర్యటన కు వచ్చిన స్టీల్ ప్లాంట్ వైపు కన్ను ఎత్తి చూపలేదని స్టీల్‌ప్లాంట్ ప్రవేటీకరణ కాకుంటా కేంద్రంపై ఒత్తిడి తేవలేదని రాష్ట్రంలో ఎక్కడ వైసీపీ తరపున ఉద్యమాలు గాని కేంద్రాన్ని ప్రశ్నించిన దాకాలు లేవని నాగజగదీష్ మండపడ్డారు. ఐటీ రంగం అభివృద్ధి ఒక్క సంవత్స రం లోపు పూర్తి చేస్తామని చెప్పిన జగన్‌రెడ్డి వాటి కోసం కృషి చేయలేదని రిషికొండలో ఐటీ హిల్స్ పై ఇంకా అనేక సంస్థల కోసం స్థలం ఖాళీగానే ఉంచారని నడుస్తున్న ఐటీ సంస్థలకు ఇన్సెంటివ్ సమస్య కూడా ఈ ప్రభుత్వంలో పరిష్కారానికి నోచుకోకపోవడంతో కొత్త కంపెనీలు రావడంలేదని మీలినియం టవర్ ఖాళీ అయిపోయిందని ఇక అనకాపల్లి జిల్లాలో అనేక సమస్యలు సాగునీటి, తాగునీటి చక్కెర పరిశ్రమలు బాబు జగ్జీవన్‌రామ్ సృజల స్రవంతి పోలవరం ఎడమకాలవ వంటి ముఖ్యసమస్యలు జిల్లా మంత్రులకు ముఖ్యమంత్రికి పట్టవా? ఈ సమస్యలపై ముఖ్యమంత్రి ఏనాడూ అనకాపల్లి జిల్లాలో పర్యటించలేదని ఇది ముమ్మాటికి సిగ్గుచేటని నాగజగదీష్ అన్నారు. ముఖ్యమంత్రి విశాఖపట్నం ఎన్నిసార్లు పర్యటన చేస్తే ప్రయోజనం ఏమిటి అని శంకుస్థాపన తప్ప అభివృద్ధికి నోచుకోలేని ముఖ్యమంత్రిగా జగన్‌రెడ్డి మిగిలిపోతారని వ్యాఖ్యానించారు. విలేకరుల సమావేశంలో కొట్ని రామకృష్ణ బోడి వెంకటరావు, కుప్పిలి జగన్, దాడి పెంటారావు తదితరులు పాల్గొన్నారు.

# సేవలు అందించడమే ప్రధాన లక్ష్యం : హెటిరో ప్రతినిధులు

## జిల్లా పంచాయితీ కార్యాలయానికి కంప్యూటర్ల వితరణ.. అభినందించిన డిపిఓ

నక్కపల్లి, ఆగస్టు 1, ప్రభాతవార్త

గ్రామీణ ప్రాంతంలో సేవలు అందించే దృక్పథంతో హెటిరో పనిచేస్తుందని ప్రతినిధులు జి.సుబ్బారెడ్డి, ఎస్.కుల్లయ్య రెడ్డి, రాజారెడ్డిలు అన్నారు. నక్కపల్లి సచివాలయం వద్ద మంగళవారం జిల్లా పంచాయితీ కార్యాలయానికి కంప్యూటర్లు అందజేసిన కార్యక్రమంలో వారు మాట్లాడారు. చైర్మన్, రాజ్యసభ సభ్యులు, టిటిడి బోర్డు సభ్యులు డా.బండి పార్థసారథి రెడ్డి ఆధ్వర్యంలో ఆయన సూచనల మేరకు సేవా కార్యక్రమాలను అవసరమైన మేరకు చేపట్టడం జరుగుతుందని అన్నారు. జిల్లా కలెక్టర్ రవి పట్టాన్ శెట్టి సూచనల మేరకు కంప్యూటర్లను అందజేయడం జరిగిందని అన్నారు. చైర్మన్ బండి పార్థసామిరెడ్డి ఇప్పటికే నక్కపల్లి మండలమే కాకుండా ఉమ్మడి జిల్లాగా ఉన్నప్పుడు ప్రస్తుతం జిల్లాలో అనేక సేవా కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని, క్షయ వ్యాధిగ్రస్తులకు పోషకాలతో కూడిన ఆహార పదార్థాల కిట్లు అందజేయడం జరిగిందని అన్నారు. విద్యా వైద్యం త్రాగునీరు పేద విద్యార్థులకు సహకారం ఈ విధంగా హెటిరో ముందడుగు వేస్తూ నడుస్తుందన్నారు. ప్రధానంగా గ్రామీణ రహదారులు అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నామని సుబ్బారెడ్డి కుల్లాయి రెడ్డి తెలిపారు. పరిశ్రమను అనుకొని ఉన్న కొన్నిచోట్ల బస్సు సెంటర్లు కూడా ఆ గ్రామ ప్రజలకు ఉపయోగపడేందుకు పెద్దలు సూచనల మేరకు ఏర్పాటు చేశామని చెప్పారు. ఈ సందర్భంగా జిల్లా పంచాయతీ అధికారి ఆర్ శిరీష రాణి మాట్లాడుతూ యాజమాన్యం అందిస్తున్న సహకారం ఎంతో గొప్పదని మరింతగా గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి సహకరించాలని కోరారు. హెటిరో సేవలను అభినందించారు. రాష్ట్ర పట్టణ మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ వీసం రామకృష్ణ మాట్లాడుతూ నక్కపల్లి మండలంలో హెటిరో అందించే సేవలకు వెలకట్టలేమని అన్నారు. చాలా పాఠశాలలకు వాలంటీర్లను నియమించేవారని ఈసారి కూడా కొనసాగించాలని కోరారు. సచివాలయాలకు డైస్ అవకాశం ఉన్న మేరకు అందజేయాలని దానివల్ల కొన్ని సేవలు అందించడానికి ఉపయోగపడుతుందని రామకృష్ణ చెప్పారు. అనంతరం జిల్లా పంచాయతీ అధికారి శిరీష రాణికి హెటిరో జిఎంలు జి.సుబ్బారెడ్డి ఎస్.కొల్లాయి రెడ్డి, జిఎం రాజారెడ్డిలా చేతుల మీదుగా వీసం రామకృష్ణ ఎండిఓ శ్రీనివాసరావు, ఏవో దెందుకూరు సీతారామరాజు, ఈవో పి ఆర్ డి వెంకట్, నారాయణ, కార్యదర్శి పివిపి రాజశేఖర్‌ల సమక్షంలో సుమారు నాలుగు లక్షలు విలువచేసే కంప్యూటర్లను అందజేశారు. సర్పంచ్ నేతల జయ రత్నకుమారి, ఉప సర్పంచ్ వీసం రాజు, అయినంపూడి మనిరాజు, పొడగట్ల పాపారావు, అల్లాడ కొండబాబు, గొడుగుల బంగార్రాజు, కొల్లాటి నానాజీ, సీనియర్ అసిస్టెంట్ కుమార్ స్వామి ఉన్నారు.

# వీధి దీపాలు వెలగక రోజూ అమావాస్య..

## నిర్వహణ అస్తవ్యస్తం.. పట్టించుకోని అధికారులు

నర్సీపట్నం, ఆగస్టు 1, ప్రభాతవార్త

నర్సీపట్నం గుర్రాలరోడ్డు నుంచీ అయ్యన్న కాలనీకి వెళ్లే రహదారిలో వీధి దీపాలు వెలగకపోవడంతో వాహనాల వెలుతురులో ప్రజలు రాకపోకలు సాగిస్తున్నారు. లైట్ పోయినా, మరమ్మతులకు గుర్రైనా, కొత్తగా ఏర్పాటు చేసే పరిస్థితి లేదు. అధికారులకు మొర పెట్టుకుంటున్నా పట్టించుకున్న వారే కరువయ్యారు. స్థానిక సచివాలయం మౌళిక వసతులపై దృష్టి పెట్టకపోవడంతో నర్సీపట్నం పురపాలక సంఘం 28వ వార్డులో వీధి దీపాలు వెలగక రోజూ అమావాస్య చీకట్లే కనిపిస్తున్నాయి. వీటి నిర్వహణ అస్తవ్యస్తంగా మారింది. మొత్తం రాత్రి వేళల్లో ముఖ్య కూడళ్లు, ప్రధాన రహదారులు, వీధుల్లో వీధి దీపాలు వెలగడం లేదు. నెలలు తరబడి పట్టించుకోకపోవడంతో ప్రజలు చీకట్లో రాకపోకలు సాగిస్తూ అవస్థలు పడుతున్నారు. రోజు ఉదయం రైతులు తమ పండించిన కూరగాయలను అమ్ముకోవడానికి వచ్చినపుడు ప్రధాన రహదారి చీకట్లు కమ్మడంతో వచ్చి పోయే వాహనాల వెలుగుల్లో వ్యాపారాలు కొనసాగిస్తున్నారు. అసలే వర్షా కాలం కావడంతో రోడ్డుకు ఇరు ప్రక్కల నీరు నిలుస్తున్నాయి. నీరు నిలవడం వలన రోడ్డు మీద గుంతలు ఏర్పడ్డాయి. వీధి దీపాలు వెలగకపోవడం వల్ల సైకిల్ మిధ వెల్లేవాళ్ళతోపాటూ నడిచివేల్లే వాళ్ళు కూడ తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. ఇప్పటికైనా సమస్యలపై దృష్టి సారించి వెంటనే పరిష్కరించాలని ప్రజలు అధికారులను కోరుతున్నారు.

# గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు





భీమునిపట్నం, ఆగస్టు 1, ప్రభాతవార్త

భీమిలి నియోజకవర్గం భీమిలి మండలం చిప్పాడ సచివాలయం కోడ్ 10390239 మంగళవారం ఆశపాలెం, సిటీ కోలనీ, సిటీ నగర్, కోసవానిపాలెం, నమ్మివానిపాలెం, కంచరపాలెంలో పర్యటనలో భాగంగా 1273 ఇళ్ళు గడప గడపకు తిరిగి నాలుగేళ్ళు నాలుగేళ్లలో వైసిపి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు అమలు కోసం మహిళలకు వివరించడం జరిగింది. ముందుగా చిప్పాడ గ్రామంలో రూ. 17.50లక్షలతో ఆరోగ్య కేంద్రం ప్రారంభించారు. సమస్యలు ఏమైనా ఉన్నాయా అని అడగగా అవంతి దృష్టిలో సిటీ నగర్‌లో పైప్‌లైన్ మరమత్తులు చేపట్టాలని స్థానిక యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని, చిప్పాడ పంచాయతీ 1,2,4, వార్డులో అనుసంధానం చేస్తూ పెద్ద డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చెయ్యమని అడగగా సమస్యలు పరిష్కారం చేస్తానని అవంతి స్థానికులు ఉపాధి అవకాశాలు కల్పించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రభుత్వ అధికారులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ముఖ్యనాయకులు సచివాలయం కన్వీనర్లు గృహ సారథులు కార్యకర్తలు సచివాలయం సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.

# కార్పొరేషన్ ద్వారా తెచ్చిన అప్పులను దాచేశారు...

## - మద్యం మీద తెచ్చిన అప్పులు దాచేశారు... - ప్రభుత్వ భూములు, ఆస్తులు తాకట్టులోను, ఇతర మార్గాల ద్వారా తెచ్చిన అప్పులు దాచేశారు

## - రాష్ట్రాన్ని అప్పుల సుడిగుండంలో నెట్టేసిన మీరు గడచిన నాలుగున్నరేళ్ళలో ఏ ఒక్క నెలలోనైనా అప్పు చెయ్యని నెల ఒక్కటైనా ఉందా చెప్పండి జగన్‌మోహన్‌రెడ్డి గారు..?

## : ట్విట్టర్ వేదికగా ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు

జగదాంబ, ఆగస్టు 1, ప్రభాతవార్త

రాష్ట్రంలో పరిమితికి మించి అడ్డదారుల్లో ఆర్థిక అవకతవకలకు పాల్పడి 10 లక్షల కోట్లు పైగా రుణాలు, బకాయిలు చేసి ఇప్పుడు 4 లక్షల కోట్లుగా మీ ప్రభుత్వం చూపిస్తుంది...రాష్ట్రం 'ఎఫ్ఆర్‌బిఎం'లో చెప్పిన లెక్కలు, రిజర్వుబ్యాంక్ రూపొందించిన రాష్ట్ర 'జిఎస్‌డిపి'లో 32.95 శాతం రుణాలు మాత్రమే నిర్మలా సీతారామన్ పార్లమెంట్‌లో తెలిపారు... వాస్తవంగా ఎఫ్ఆర్‌బిఎం చట్టఅమలును రాష్ట్ర శాసనవ్యవస్థనే పృవేక్షిస్తుంది. దీనిని తప్పులు తడకలుగా రూపొందించి కేంద్రానికి పంపింది ఈ గారడి ప్రభుత్వం...కారొ ్పరేషన్ల ద్వారా, మద్యం ద్వారా, ప్రభుత్వం ఆస్తుల తాకట్టు ద్వారా తెచ్చిన అప్పులను లెక్కలు చెప్పడంలేదంటూ నాలుగేళ్ళుగా 'కాగ్' మొత్తుకుంటూనే ఉంది. అయినా ఈ అడ్డదారుల అప్పుల లెక్కలను రాష్ట్ర ప్రభుత్వం 'కాగ్'కు చూపించలేదు... సామాన్యులకు సైతం అర్థమయ్యేలా కనిపిస్తన్నాయి. మీ అప్పుల తప్పుల తడకలుకానీ మీ బ్లూ మీడియా ఆం ధ్రప్రదేశ్ ప్రభుత్వం పరిమితులకు లోబడే అప్పులు చేస్తున ్నట్టు కేంద్రం సర్టిఫికేట్ ఇచ్చినట్టుగా...రెండు రోజులుగా సెల్ఫ్ డబ్బా కొట్టుకోవడం మీకు మాత్రమే సాధ్యం జగన్మోహనరెడ్డిగారు...మీకు నిజంగా నిజాయితీ చిత్తశుద్ధి ఉంటే, కార్పొరేషన్ ద్వారా, మద్యం మీద, ప్రభుత్వ భూములు, ఆస్తులు తాకట్టు ద్వారా అప్పులు తీసుకురాలేదని చెప్పగలరా...? ఇవన్నీ వాస్తవాలు కాదనిచెప్పగలరా...? ఇవన్నీ అప్పులు కాకా మరేమంఅరో మీరే చెప్పండి...? ఎందుకు మీరు ప్రతి దానిని మసిపూసి మారేడికాయ చేస్తూ. అవాస్తవాలు చెప్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు...మీరు చేస్తున్న ప్రతి అవినీతి, చెబుతున్నా అవాస్తవాలు ప్రజా కోర్టులో నిరూపితమై దోషిగా నిలబడే రోజులు దగ్గరలోనే ఉన్నాయి జగన్మోహనరెడ్డిగారు

# అనాథ పిల్లల మధ్య జన్మదిన వేడుకలు జరుపుకోవడం అభినందనీయం

## మాజీ ఎమ్మెల్యే పీలా గోవిందసత్యనారాయణ

జగదాంబ, ఆగస్టు 1, ప్రభాతవార్త



సమాజానికి సేవ చేయాలనే దృక్పథంతో బుద్ధశివాజీ ప్రేమ సమాజంలో అనాథలు పిల్లల మధ్య జన్మదిన వేడుకలను జరుపుకోవడం అభినందించదగ్గ విషయమని అనకాపల్లి మాజీ ఎమె ్మల్యే పీలాగోవింద సత్యనారాయణ కొనియాడారు. నగరంలోని ప్రేమసమాజంలో మంగళవారం సాయంత్రం ప్రేమ సమాజం నూతన అధ్యక్షుడు బుద్ధశివాజీ జన్మదినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిధిగా విచ్చేసిన మాజీ ఎమె ్మల్యే పీలా గోవింద సత్యనారాయణ మాట్లాడుతూ ఎటువంటి పదవీ లేకుండా సమాజానికి మొదట నుండి శివాజీ పలుసేవా కార్యక్రమాలు చేస్తున్నారన్నారు. బుద్ధశివాజీ తన సేవాకార్యక్రమాలతో అందరికీ ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. రైటర్స్ అకాడమి చైర్మన్ వివి రమణమూర్తి మాట్లాడుతూ బుద్ధ శివాజీ తనప్రతి జన్మదినం ప్రేమసమాజంలో జరుపుకుంటు, ప్రేమసమాజం ప్రేమకోసం నిరంతరం తపిస్తుంటారన్నారన్నారు. సహాయానికి ముందుండే వ్యక్తి శివాజీ అన్నారు. శివాజీ, అతని కుటుంబంతో తనకుఎంతో కాలంగా అనుబంధం ఉందని, ఎన్నో పలదవులు వరించినా, సున్నితంగా బయటికి వచ్చారని తెలిపారు. ప్రేమసమాజం అధ్యక్షపదవికి ఆహ్వానిస్తే సేవా దృక్పదంతో బాధ్యతలు చేపట్టి, సమాజానికి సేవచేస్తున్నారని కొనియాడారు. ప్రేమ సమాజంలోని అనాథలు, పిల్లల మధ్య జన్మదినం జరుపకోవాలని ఆకాంక్ష ఉన్న వ్యక్తి శివాజీ అన్నారు. శివాజీ నిండు నూరేళ్ళు ఆరోగ్యంతో ఉండి సమాజానికి మరింత సేవలు చేయాలని ఆకాంక్షించారు. ఎండోమెంట్ అధికారి శిరీష మాట్లాడుతూ ప్రేమసమాజంలో ఎన్నో సేవా కార్యక్రమాలున్నాయని, సేవా తత్పరుడు శివాజీ జన్మదిన వేడుకలకు తాను పాల్గొనడం ఆనందంగా ఉదన్నాఉ పలుసేవలు చేస్తున్న శివాజీ ప్రేమసమాజం అధ్యక్షుడిగా రావడం గొప్ప విషయం అన్నారు. నూతన అధ్యక్షుడు బుద్ధశివాజీ మాట్లాడుతూ తనసేవా కార్యక్రమాలు నిరంతరం ఉంటాయన్నారు. ఇంతమంది పెద్దలు విచ్చేసి ఆశీర్వదించడం పూర్వజన్మ సుకృతమన్నారు. ఈ సందర్భంగా పలువురు అతిధులు, ప్రముఖులు తదితరులు శివాజీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సభాధ్యక్షులు విశ్వేశ్వరరావు నేతృత ంలో జరిగిన ఈ వేడుకల్లో అనకాపల్లి మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద్ టిడిపిజివిఎంసి ఫ్లోర్‌లీడర్ పీలా శ్రీనివాసరావు, ప్రేమ సమాజం సెక్రటరీ హరిమోహన్, నరసింహమూర్తి, ఆడారి లచ్చప్పారావు, మల్లబలరాం, మల్లరాంప్రసాద్ వేగి సత్యనారాయణ, బొద్ద అప్పారావు, కొణతాల శ్రీను, ఎస్ఎస్ నారాయణ, ప్రేమసమాజం కమిటి సభ్యులు పాల్గొన్నారు.

## పేదలకు అందని ద్రాక్షలా నిత్యావసర వస్తువులు : టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు



భీమునిపట్నం, ఆగస్టు 1, ప్రభాతవార్త

ప్రజల అవసరాలకు ప్రభుత్వ తీరుకు ఎటువంటి సంబంధం లేని విధంగా రాష్ట్రంలో వైకాపా పాలన సాగుతుందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, పెందుర్తి నియోజకవర్గం పరిశీలకులు గంటా నూకరాజు దుయ్యభట్టారు. నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలపై గంటా నూకరాజు మాట్లాడారు. రాష్ట్రంలో ఎన్నడూ లేనివిధంగా, దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా నిత్యావసర వస్తువుల ధరలు భగ్గుమంటున్నాయని అన్నారు. ప్రజలు నిత్యం ఉపయోగించే నిత్యావసర వస్తువుల ధరలను అదుపు చేయలేని ప్రభుత్వానికి పాలించే అర్హత ఉందా? అని ప్రశ్నించారు. టమోటా కేజీ రూ.180 అయ్యిందని, అల్లం రూ.200, పచ్చిమిర్చి కేజీ రూ.120 అయిందని అన్నారు. ఇలా బియ్యం, కందిపప్పు, కాయకూరలు అన్నింటిపై విపరీతంగా ధరలు ఆకాశాన్నంటాయని అన్నారు. వైకాపా అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్రంలో ఉపాధి అవకాశాలు లేక బ్రతుకుతెరువు కోసం ఇతర రాష్ట్రాలకు వలసలు వెళుతున్న పరిస్థితులు రాష్ట్రం లో ఉన్నాయని అన్నారు. ఉపాధి అవకాశాలు కల్పించక, వలసలను ఆపలేక, నిత్యావసర ధరలను అదుపు చేయలేక మరెందుకు ఈ రాష్ట్ర ప్రభుత్వం ఉందని నిలదీశారు. ప్రజా సంక్షేమం అంటే ఇదేనా..? అని అన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి లేదని లక్షల కోట్ల రూపాయలు అప్పులు చేసి ప్రజల నెత్తిన అప్పుల కుంపటి పెడుతున్న ఈ వైకాపా ప్రభుత్వానికి స్వస్తి పలకాలని రాష్ట్ర ప్రజలకు గంటా నూకరాజు పిలుపునిచ్చారు.

## వీర సైనికులతో ఢిల్లీ జంతర్-మంతర్‌లో నిరసన కార్యక్రమం

భీమునిపట్నం, ఆగస్టు 1, ప్రభాతవార్త




దేశరాజధానిలో వీర సైనికులతో ఢిల్లీ జంతర్ -మంతర్‌లో నిరసన కార్యక్రమం జరిగినది. అందులో సుమారు 100 మంది హానరరీ ఆఫీసర్స్ పాల్గొని కొంత మంది మాట్లాడుతూ మాకు ఎం.ఎస్.పి ఆఫీసర్స్‌తో సమానంగా వస్తూ ఉన్నా సరే మేము రావటానికి కారణం మేము సిపాయి నుండి వచ్చాం గనకా ఓవర్స్, జె.సి.ఒలకు కూడా రావాలనీ, దేశంలో ఆఫీసర్స్‌కి, హానరరీ ఆఫీసర్స్‌కి శాసించే పదవులు అసోసియేషన్స్‌లలో ఇవ్వాల్సిన పనిలేదనీ గౌరవప్రద పదవులు మాత్రమే ఇవ్వాలనీ సూచించారని, ఇక చిల్ల వెంకటరెడ్డి మాట్లాడుతూ దక్షిణ భారతావని నుండి ఒక్క హానరరీ ఆఫీసర్ రాకపోవటం బాధగా ఉందనీ, తదుపరి నిరసనలో వారు రాకపోతే ఉత్తరాంధ్ర హానరరీ ఆఫీసర్స్ ఎక్కడెక్కడా శాసించే పదవులు చేస్తున్నారో వారిని గౌరవప్రద పదవులకు మాత్రమే పరిమితం చేస్తా అనీ ఉత్తరాంధ్ర ప్రెసిడెంట్‌గా శపథం చేస్తున్నా అనీ చెప్పినట్లునూ ఈ కార్యక్రమంలో నేషనల్ డిఫెన్స్ వెటరన్స్ ఆర్గనేజేషన్ ప్రెసిడెంట్ కె రామస్వామి (తమిళనాడు) జనరల్ సెక్రటరీ ఎన్.శ్రీనివాసులు (ఆంధ్రప్రదేశ్) సుబేదార్ ఎమ్.సతీష్ (తెలంగాణ) నేషనల్ ఫెడరేషన్ ఆర్గనైజర్ సెక్రటరీ గోపాలకృష్ణ (కేరళ) హానరరీ కెప్టెన్ సత్యప్రకాశ్ (హర్యానా) హానరరీ కెప్టెన్ డి.కె సిన్హా (ఉత్తరప్రదేశ్) సుబేదార్ మేజర్ హర్దీప్ సింగ్ (పంజాబ్) నాయబ్ సుబేదార్ జస్వీర్ సింగ్ (హిమాచల్ ప్రదేశ్) ఎస్ గణేశ్వరరావు, కె రామిరెడ్డి (ఆంధ్రప్రదేశ్) తదితర సుమారు 50 వేల మంది వీర సైనికులు పాల్గొన్నారనీ, అల్లూరి ఉత్తరాంధ్ర ప్రెసిడెంట్ చిల్ల వెంకట రెడ్డి తెలియజేసారు.

## స్వర్గీయ పోతిన వరం 3వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళి



పీఎం పాలెం, ఆగస్టు 1, ప్రభాతవార్త

మధురవాడ ప్రాంత సీనియర్ నాయకులు కీశే పోతిన వరం 3వ వర్ధంతి సందర్భంగా చంద్రంపాలెం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో చంద్రంపాలెం బాపూజీ కళా మందిరం వద్ద వరం చిత్రపటం ఏర్పాటు చేసి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సింహాచలం దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యులు పిల్లా కృష్ణమూర్తి పాత్రుడు, పోతిన వరం కుమారులు పోతిన జోగి, సోదరులు పోతిన వెంకటరమణ, 7వ వార్డు వైఎస్సార్ కాంగ్రెసు పార్టీ నాయకులు పిల్లా లక్ష్మణ, పిల్లా సూరిబాబు, పిల్లా చంద్రశేఖర్, కుడితి రామారావు, పిల్లా పోతురాజు, జగుపిల్లి అప్పారావు, పిల్లా అప్పన్న, జగుపిల్లి నరేష్, పోతిన అచ్చియ్య పాత్రుడు, పిల్లా రామారావు, పిల్లా అప్పారావు, జగుపిల్లి సాయి కుమార్, పిల్లా సూరి పాత్రుడు, పోతిన రాంబాబు, బొల్లు అప్పారావు, పిల్లా రమణ, పిల్లా సన్యాసిరావు, పిల్లా శ్రీను, జనసేన నాయకులు జగుపిల్లి నాని, గ్రామస్తులు పిల్లా శ్రీనివాసరావు తదితరులు పాల్గొని ఘనంగా నివాళులు అర్పించారు. పిల్లా కృష్ణమూర్తి పాత్రుడు, పిల్లా సూరిబాబు, కుడితి రామారావు తదితరులు మాట్లాడుతూ పోతిన వరం మధురవాడ ప్రాంత అభివృద్ధి కోసం స్థానిక నాయకులతో కలిసి అభివృద్ధికి దోహద పడ్డారని కొనియాడారు. విశాఖ జిల్లా నగరాలు కుల అధ్యక్షులుగా పని చేసి నగరాలు కుల సంఘం ను సమన్వయ పరిచి రాష్ట్ర నగరాలు కుల పెద్దలతో కలిసి అప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి ద్వారా బిసి కేటగిరీ కల్పించడంలో ఎంతో కృషి చేశారని కొనియాడారు. అదే విధంగా విశాఖ పరిసర ప్రాంతాల్లో పలు దేవాలయాలు నిర్మాణాలకు ఎంతగానో కృషి చేశారని కొనియాడారు. పూర్వం నుండి కాంగ్రెసు పార్టీలో పని చేసి ఆ పార్టీ అన్ని ఎన్నికల్లోనూ ఆ పార్టీ విజయానికి కృషి చేశారని, తరువాత 2019 సంవత్సరంలో వైఎస్సార్ కాంగ్రెసు పార్టీ చేరి 2019 సంవత్సరంలో జరిగిన అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ముత్తంశెట్టి శ్రీనివాసరావు, ఎం.వి.వి. సత్యనారాయణ విజయానికి ఎంతో కృషి చేశారని, చంద్రంపాలెం గ్రామంలో ఒక పెద్దగా ఉండి గ్రామంలో జరిగే కార్యక్రమాల్లో ముందు ఉండి నడిపించే వారని కొనియాడారు. చంద్రంపాలెం శ్రీ దుర్గాలమ్మ అమ్మవారి గుడి నిర్మాణంలోను, కొమ్మాది జంక్షన్‌లో ఉన్న త్రిశక్తి (బంగారమ్మ అమ్మవారి గుడి) ఆలయం నిర్మాణంలోను ముందు ఉండి నిర్మాణాలు చేయించారని కొనియాడారు. పోతిన వరం లేని లోటు చంద్రంపాలెం గ్రామానికి, మధురవాడ ప్రాంతానికి, నగరాలు కుల సామాజిక వర్గానికి, వైఎస్సార్ కాంగ్రెసు పార్టీకి తీరని లోటని కొనియాడారు.

## తల్లిపాల వారోత్సవాల గోడపత్రిక విడుదల

పీఎం పాలెం, ఆగస్టు 1, ప్రభాతవార్త




జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.పి.జగదీశ్వర రావు, ప్రోగ్రాం అధికారులు జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి వారి కార్యాలయంలో తల్లిపాల వారోత్సవాల గోడపత్రికను విడుదల చేశారు. డా.పి.జగదీశ్వర రావు మాట్లాడుతూ ఈ తల్లిపాల వారోత్సవాలు ఈనెల 1 నుండి 7 వరకు జరుగుతాయని తెలిపారు. తల్లిపాలు సరిగా ఇవ్వడానికి తగిన సూచనలు పుట్టిన గంటలోపే శిశువుకు తల్లిపాలు అందించాలని, తల్లిపాలు త్రాగడం వలన శిశువుకు వ్యాధినిరోధక శక్తి పెరుగుతుందని కనుక తల్లిపాలు కచ్చితంగా ఇవ్వాలని శిశువు ఆరోగ్యంగా పెరగడానికి ఉపయోగపడుతుందని, ముర్రుపాలను తాగడం వలన శిశువుకు వ్యాధి నిరోధక శక్తి పెరగడమే కాకుండా తల్లికి, బిడ్డకి బంధం ఏర్పడుతుందని తెలియ చేశారు. ఉద్యోగస్తులైన తల్లితండ్రులు తమ పిల్లలకు తల్లిపాలు కొనసాగించేందుకు సహకరించాలని అవే విధంగా ప్రజల్లో అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ హెల్త్ క్లినిక్స్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో, గర్భవతులకు, శిశువులకు వారి కుటుంబీకులకు, పాలిచ్చే తల్లులు పని చేస్తున్న చోట్ల పాలివ్వడానికి సౌకర్యం కల్పించాలని తెలిపారు. ప్రతీ ఆశా, అంగన్వాడి ఏఎన్ఎంలు విస్తృత ప్రచారం చేస్తూ పుట్టిన వెంటనే పాలు ఇవ్వాలని చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ ముర్రుపాలు బిడ్డ పుట్టిన వెంటనే ఇవ్వడం వలన వ్యాధి నిరోధక శక్తి పెరగడం కాకుండా పిల్లలకు ఆరోగ్య పరంగా అనేక వ్యాధులనుండి రక్షణ కలుగుతుందని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాధినిరోధక టీకాల అధికారి, డా.ఎస్.జీవన రాణి, డా.ఎన్.రమా రెడ్డి, డా.సమత, బి.నాగేశ్వర రావు, డా.హీనా దీక్షిత్, మనోరమ, సయ్యద్ బేగం, శశిభూషణ్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ నూతన అటవీ సంరక్షణ చట్టాన్ని రద్దు చేయాలి

### ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా వారోత్సవాల ప్రారంభ సభలో డిమాండ్

### -ఆగస్టు 3న రాష్ట్ర మన్యం బంద్ జయప్రదం చేయాలని పాడేరులో బైక్ ర్యాలీ

పాడేరు, ఆగస్టు 1, ప్రభాతవార్త



కేంద్ర ప్రభుత్వ నూతన అటవీ సంరక్షణ చట్టాన్ని రద్దు చేయాలని ఆదివాసీ గిరిజన సంఘం జాతీయ కార్యవర్గ సభ్యుడు పి.అప్పల నర్శ డిమాండ్ చేశారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవం ఆగస్టు 9 సందర్భం గా పాడేరు పి.ఎం.ఆర్.సి సమావేశం మం దిరంలో నిర్వహించిన ఆదివాసీ హక్కుల దినోత్సవం రాష్ట్ర సదస్సులో గిరిజన సంఘం జాతీయ కార్యవర్గ సభ్యుడు పి.అప్పల నర్శ మాట్లాడుతూ ఆదివాసీ హక్కుల దినోత్సవంలో భాగంగా ఆగస్టు 1నుండి 10 తేదీ వరకు గ్రామ స్థాయి నుండి జాతీయ స్థాయి వరకు వివిధ రకాల కార్యక్రమాలతో ఆదివాసీ హక్కుల దినంగా నిర్వహించాలని ఆదివాసీలకు కోరారు. మోడీ ప్రభుత్వం తెచ్చిన నూతన అటవీ సంరక్షణ చట్టం అమలైతే ఆదివాసీ గ్రామ సభకు ఉన్న అధికారం కలరాయబడుతుంది. అడవులు నుండి ఆదివాసీలను గెంటివేయా బడుతారని విమర్శించారు. కార్పొరేట్ కంపెనీలకు అడవులను కట్టబెట్టేందుకు మోడీ ప్రభుత్వం ఈ చట్టాన్ని తెచ్చిందని అన్నారు. ఆదివాసీ వనరులు దోచుకోవడానికి మోడీ ప్రభుత్వం ఇటువంటి నిర్ణయాలు చేస్తుందని అన్నారు. చట్ట సవరణలో పార్లమెంట్ స్టాంటింగ్ కమిటీ సిఫార్సు కూడ పరిగణలోకి తీసుకోలేదని, కనీసం జాతీయ ఎస్టీ కమిషన్, కేంద్ర గిరిజన సంక్షమ శాఖ వారి అభిప్రాయం కూడ తీసుకోలేదని అన్నారు. ఏకపక్షంగా నూతన అటవీ సంరక్షణ చట్టాన్ని పార్లమెంట్ సమావేశాల్లోనే బిల్లు ఆమోదం పొందుతుందని, మోడీ ప్రభుత్వం మణిపూర్ ఘటనపై అవిశ్వసానికి సంబంధించిన అంశంపై పార్లమెంట్ స్పీకర్ వద్ద పెండిం గ్‌లో ఉండగా పార్లమెంట్‌లో మోడీ ప్రభుత్వం చట్ట సవరణ చేయడం రాజ్యాంగ దిక్కరణగా మారిందని అన్నారు. ఆదివాసీల హక్కుల భంగం కలిగించే చట్ట సవరణపై రాష్ట్ర అధికార, ప్రతి పక్ష పార్టీల ఎంపి మోడీ ప్రభుత్వానికి పార్లమెంటులో మద్దతు ఇచ్చి ఆదివాసీ ద్రోహులుగా మారారని అన్నారు. రాష్ట్ర కార్యదర్శి కె.సురేంద్ర మాట్లాడుతూ మణిపూర్ ఘటనపై ఖండించాలని కోరారు. తెగల మధ్య గొడవల పెట్టే బి.జె.పి రాజకీయాలను వ్యతిరేకించాలని కోరారు. మణిపూర్ ఆదివాసీలపై కార్పొరేట్, మతోన్మాద శక్తులు మారణహోమం ఆపాలని నిర్వహించే మన్యం బంద్ ఆగస్టు 3న జయప్రదం చేయాలని పాడేరులో బైక్ ర్యాలీ పాడేరు అర్.టి.సి కంపెల్స్ నుండి మెయిన్ రోడ్ మీదగా పాత బస్ స్టాండ్ వరకు సాగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ఎస్.ధర్మాన పడల్, కార్యదర్శి పి.బాల్ దేవ్, జిల్లా నాయకులు కె.నర్సయ్య, చిట్టిబాబు, సర్బ నాయుడు,కుమారి, సుందర రావు తదితరులు పాల్గొన్నారు.

## అల్లూరి జిల్లాలో సర్వే యాత్ర



పాడేరు, ఆగస్టు 1, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నూతనంగా ఏర్పడిన అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరులో గల వివిధ మండలాల పర్యటనలో భాగంగా శ్రీ మోద ఉమా నీలకంఠేశ్వర ఎలక్ట్రిషన్ అండ్ ప్లంబర్స్ అసోసియేషన్ చేపట్టిన ఈ జిల్లాలో ఉండే ప్రతి ఎలక్ట్రిషన్ అండ్ ప్లంబర్ సంక్షేమం కొరకు జిల్లా సర్వేయాత్రను త్వరలో ప్రారంభించనునట్లు అలాగే అన్ని మండలాల సభ్యులు సహకరించాలని కోరుకుంటూ గౌరవ అధ్యక్షులు, రాష్ట్ర ప్రచార కమిటీ సభ్యులు కొట్టగుల్లి రామారావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో యూనియన్ అధ్యక్షులు పి.బబ్లు, ప్రధాన కార్యదర్శి సందడి దామోదరం, గౌరవ సభ్యులు మట్టం స్వామి నాయుడు, శేఖర్ పట్నాయక్, బి.ప్రకాష్ రావు, ఏ.మధు, కే.సత్యరావు, బి.శ్రీనివాసరావు, బి.నగేష్, కే.రాజా, జి.యశోద, ఎండి ప్రసాద్, పి.శంకర్, పి.కిరణ్, పి.సుధాకర్, ఎం.రాంబాబు, ఎస్.ప్రసాద్, ఏ.నితిన్ కుమార్, ఎన్.కార్తీక్ సభ్యులందరూ హాజరయ్యారు.

## ఒడిస్సాలో బాలుడి నరబలి సంఘటనకు బాధ్యులను కఠినంగా శిక్షించాలి : భా.నా.స డిమాండ్

మాధవధార, ఆగస్టు 1, ప్రభాతవార్త

ఒడిస్సాలో అనుగుల్ జిల్లా సబర్దాపూర్ గ్రామానికి చెందిన బాలుడు (14) సంచిత్ ఆరోగ్యం బాగాలేదని తల్లి బసంతి మంగళకోం ఆలయానికి 22న తీసుకొని వెళ్లగా మరుసటి రోజు నుంచి కనిపించలేదని తల్లి పోలీసులకు ఫిర్యాదు చేసింది. 28న అటవీ ప్రాంతంలో చెట్టుకు ఉరివేసి ఉన్న బాలుని మృతదేహం గాయాలతో ఉండటం స్థానికులు గుర్తించారు. మంగళకోం ఆలయ పూజారి గీతాంజలి ఆమె ముగ్గురు కుమారులను పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించగా నేరం అంగీకరించారని తెలిసింది. ఆలయాన్ని, ఆస్తులను, స్వాధీనం చేసుకొని వలసింది గాను నిందితులను కఠినంగా శిక్షించాలని, మూఢనమ్మకాల నిర్మూలనకు చట్టం చేయాలని కోరుచున్నామని రాష్ట్ర అధ్యక్షుడు టి.శ్రీరామమూర్తి, జిల్లా అధ్యక్షుడు వై.నూకరాజు తెలిపారు.

## పదకొండు వసంతాలు పూర్తి చేసుకున్న సీతం ఇంజనీరింగ్ కళాశాల

మాధవధార, ఆగస్టు 1, ప్రభాతవార్త



తింటే గారెలే తినాలి వింటే భారతం వినాలి చదివితే సీతం కాలేజీలోనే చదవాలి అనే నానుడికి వత్తాసు పలుకుతూ పలువురు పత్రికా ప్రముఖులు చేసిన హర్షాతిరేకాలమధ్య సీతం పదకొండు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సంబరాలు పత్రికా విలేఖరుల తదితర మీడియా ప్రతినిధుల సమక్షంలో జరుపుకుంది. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ డా.మజ్జి శశిభూషణ రావు ప్రసంగిస్తూ గత పదకొండు సంవత్సరాల వ్యవధి మరువలేనిదనీ, ఎన్నో ఆటు పోట్లు తట్టుకొని నిలబడగలగడం మరెన్నో విజయ బావుటాలను రెపరెప లాడుతూ చూడడం ఎంతోఆనందదాయకమైన విషయమనీ, నాక్ గుర్తింపు పొందడం, జెఎన్‌టియుజివితో శాశ్వత అనుబంధం పొందడం, యుజిసి ద్వారా 2(బి) గుర్తింపు పొందడం, అతి ప్రముఖమైన సివిల్, మెకానికల్, ఎలక్ట్రికల్, ఇసిఇ, కంప్యూటర్ కంపెనీలలో అత్యధిక సంఖ్యలో విద్యార్థులకు ప్రాంగణ ఎంపికలు సాధించడం గణనీయమైన విజయాలను ఉపాధ్యాయ ఉపాధ్యాయేతర సిబ్బంది సహాయ సహకారాలతో సాధించగలిగామనీ తన ఆనందాన్ని వెలిబుచ్చారు. గత పది సంవత్సరాల వ్యవధిలో రిసెర్చ్ రంగంలోనూ, కొత్త సాంకేతిక పద్దతులలో బోధన సాగించడంలోనూ సీతం ముందు ఉంటోందని డీన్ రిసెర్చ్ డా.నరేంద్ర పేర్కొన్నారు. విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి సీతం ఎల్లప్పుడూ పాటు పడుతూ ఉంటుందని సీతం ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డా.డివి.రామమూర్తి అన్నారు. ఈ కళాశాలతో అనుబంధం కలిగి ఉండడం తనకెంతో ఆనందదాయకం అని ఈ సంస్థకు అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తూ ఉంటాననీ బాలల హక్కుల సంఘం అధ్యక్షులు కేసలి అప్పారావు హామీ ఇచ్చారు. దాదాపు 50 మంది ప్రముఖ పాత్రికేయులు, మీడియా ప్రతినిధుల సమక్షంలో అట్టహాసంగా ఈ సభ ముగిసింది.

## 4న జరిగే శాంతి ర్యాలీని జయప్రదం చెయ్యండి : పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు డేవిడ్ రాజు



చింతపల్లి, ఆగస్టు 1, ప్రభాతవార్త

మండల కేంద్రములో మణిపూర్ గిరిజనలపై జరుగు తున్న దాడులకు నిరసనగా 4న శాంతి ర్యాలీ నిర్వహి స్తున్నామని పాస్టర్ ఫెలోషిప్ అధ్యక్షుడు డేవిడ్‌రాజు తెలిపారు. మంగళ వారం ఆయన మాట్లాడుతూ గత మూడు నెలల నుండి మణిపూర్‌లో జరుగుతున్న పరిణామాలు తీవ్ర భయాందోళన లు కలిగిస్తున్నాయని, కేంద్రం ఆ రాష్ట్ర ప్రభుత్వం స్పందించి తక్షణమే ఆ రాష్ట్రంలో శాంతి నెలకొల్పె లాగున కృషి చెయ్యాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. రాష్ట్రం శాంతి యుతంగా ఉండాలనే ఉద్దేశ్యంతో చింతపల్లిలో శాంతి ర్యాలీ చెపట్టామని క్రైస్తవులందరు తప్పక హాజరుకావాలని తెలిపారు. ఇప్పటికె స్థానిక పోలీస్ స్టేషను నుండి ఈ ర్యాలీ కోసం అనుమతి తీసుకోవడం జరిగిందిని తెలిపారు. అందరూ శాంతియుతంగా ఈ ర్యాలీలో పాల్గొవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాస్టర్స్, కాలేబు,చెల్లారావు తదితరులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ బలోపేతానికి సంసిద్ధులుకండి : ఉల్లి సీతారామరామ్



చింతపల్లి, ఆగస్టు 1, ప్రభాతవార్త

అల్లూరి ఏజెన్సీ ప్రాంతంలో జనసేన పార్టీ బలోపేతా నికి కార్యకర్తలు, యువతీ, యువకులు సంసిద్ధులు కావాలని మండల కమిటీ జనసైనికుడు ఉల్లి సీతారాం అన్నారు. మంగళవారం మండలంలోని పలు గ్రామాల ను సందర్శించి రాష్ట్ర ప్రభుత్వం ప్రజలపై మోపుతున్న భారాన్ని మా ప్రశ్నకు బదులేది అనే కరపత్రాలు ముద్రించినవి పంపిణీ చేస్తూ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలకు మేలు జరగాలంటే మార్పు ముఖ్యమన్నారు. మార్పు కోసమే జనసేన పార్టీ రాష్ట్రంలో ఏర్పడిందని, 2024 సార్వత్రిక ఎన్నికలలో మార్పు ఖచ్చితంగా వస్తుందన్నారు. ఆ మార్పుకు ప్రజలందరూ కంకణం కట్టుకుని ముక్తకంఠంతో వైసీపీ ప్రభుత్వానిక తగిన గుణపాఠం చెప్పాలన్నారు. పేద, బడుగు బలహీన వర్గాల ప్రజల ఆశాజ్యోతి పవన్ కళ్యాణ్ అన్నారు. ఇక్కడ పేదవాడు ఉంటే అక్కడే ప్రత్యక్షమై ఆ సమ స్యలు అక్కడికక్కడే పరిష్కరించే నాయకుడు పవన్ కళ్యాణ్ అని కొనియాడారు. అనంతరం కొయ్యూరు మండలం గదభపాలెం పంచాయితీ పరిధిలోని కొత్తూరు గ్రామానికి చెందిన వైసిపి కార్యకర్తలు మంగళ వారం మండలంలోని మడిగుంట గ్రామంలో యువత ఉల్లి ప్రసాద్, ఉల్లి మహీంద్ర, ఉల్లి దశరథ్, ఉల్లి గణేష్, కూడ రాజు జన సైనికులు సీతారాం, అబ్బాయి దొరల సమక్షంలో జనసేన తీర్థం పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో జనసైనికుడు, మడిగుంట వార్డు సభ్యుడు కూడ అబ్బాయి దొర పాల్గొన్నారు.

## క్రమశిక్షణతో కూడిన విద్యను అందించండి : జెడ్పీటీసీ బాలయ్య

చింతపల్లి, ఆగస్టు 1, ప్రభాతవార్త



పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులకు మంచి క్రమశిక్షణతో కూడిన విద్యను అందించాలని జెడ్పిటిసి పోతురాజు బాలయ్య అన్నారు. మండలంలోని బెన్నవరం పంచాయితీ, కొలంబంద గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను మంగళవారం గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ కొండలరావు, ఎటిడబ్ల్యూఓ నాగ జయ లక్ష్మి, మండల విద్యాశాఖాధికారి పనసల ప్రసాద్‌లు సందర్శిం చారు. విద్యార్థుల వర్కు బుక్స్ పరిశీలించి ఉపాధ్యాయుల పనితీరును, విద్యార్థుల క్రమశిక్షణ తీరను మెచ్చుకున్నారు. విద్యార్థులు యూనిఫాంతో చూడముచ్చటగా ఉన్నారని, ఏ విద్యార్థినికి ఏ ప్రశ్న అడిగినా వెంటనే జవాబు చెబుతున్నారన్నారు. మధ్యాహ్న భోజనం రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులందరూ వీరిలా పనిచేస్తే మండలంలో విద్యా ప్రమాణాలు పెరిగి, విద్యార్థులు ఉన్నతమైన స్థాయిలో ఉంటారని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులందరూ ఆదిశగా ఆలోచనలు చేసి పనిచేయాలని వారు కోరారు. ఉపాధ్యాయుల పనితీరుకు శాలువలతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి వసతి గృహ నిర్వాహకుడు పసుపులేటి వినాయక రావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మణిపూర్ రాష్ట్రంలో శాంతి నెలకొల్పాలంటూ అడ్డతీగలలో శాంతి ర్యాలీ

అడ్డతీగల, ఆగస్టు 1, ప్రభాతవార్త



మణిపూర్ రాష్ట్రంలో యావత్ భారతదేశం సిగ్గుపడే విధంగా మహిళలను నగ్నంగా ఊరేగించి అత్యా చారం చేసిన హింసాత్మక ఘటనను నిరసిస్తూ మణి పూర్ రాష్ట్రంలో శాంతి నెలకొల్పాలని అడ్డతీగల మం డల కేంద్రంలో మంగళవారం స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నుండి తహశీల్దార్ కార్యాలయం వరకు శాంతి ర్యాలీని నిర్వహించి దేవి గుడి సెంటర్ వద్ద మానవహారంగా ఏర్పడినట్లు అల్లూరి సీతారామరాజు జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు ఎం.నిస్సీ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా నిస్సీ కుమార్ మాట్లాడుతూ మణిపూర్ రాష్ట్రంలో అత్యంత దారుణ మైన సంఘటన స్త్రీలను వివస్త్ర చేసి ఊరేగించడం, అనేక మందిని హత్య చేయడం వంటి దుచ్చర్యలను ఖండిస్తున్నామని దేశంలో మరెక్కడా ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని దీని కొరకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని కోరారు. ఆదివాసీ సంఘ నాయకులు సమర్త కృష్ణ, జి.కృష్ణ మాట్లాడుతూ భారతదేశంలోని అన్ని మతాలవారు కలిసిమెలిసి జీవించాలని సమానత్వం పెంపొందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిఐటియు నాయకులు బి.నిర్మల మాట్లాడుతూ దేశంలోని స్త్రీలకు రక్షణ లేకుండా పోయిందని ఏ మతమైనా స్త్రీలకు అధిక ప్రాధాన్యతనిస్తుందని స్త్రీలను గౌరవించినప్పుడే దేశానికి గౌరవం అని అన్నారు. ఫెలోషిప్ నాయకులు మాట్లాడుతూ రాజ్యాంగపరమైన క్రైస్తవ హక్కులను కాపాడి మతసామరస్యతను పెంపొందింపచేయాలని కోరారు. అనంతరం మండల తహశీల్దార్ తాతారావుకు, అడ్డతీగల సీఐ రాంబాబుకు వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్నాల గోపాల కృష్ణ, యోసేపు రాజు, జాన్‌పాల్, జాషువా, సూరిబాబు, బాబ్జి, అర్జున్, సమర్పణ కుమార్, ఆదివాసీ నాయకులు అంజిరెడ్డి, పలు యూనియన్ల నాయకులు గొల్లల సురేష్, ఐవి రమణ, రాజు, దంగేటి సత్తిబాబు, కుప్పాల జయరాం, చోళ్ళ కృష్ణారెడ్డి, ముస్లిం మత పెద్దలు అధిక సంఖ్యలో ప్రజలు ఈ శాంతి ర్యాలీలో పాల్గొన్నారు.

## జే.ఏ.సి పిలుపు మేరకు డొంకరాయిలో విద్యుత్ ఉద్యోగులు నిరసనలు



మోతుగూడెం, ఆగస్టు 1ప్రభాతవార్త

ఏ.పి.విద్యుత్ ఉద్యోగుల జే.ఏ.సి. పిలుపు మేరకు ఆరవ రోజు మంగళవారం లోయర్ సీలేరు డొంక రాయిలో విద్యుత్ ఉద్యోగులు ఇంజనీర్స్ కార్మికులు, కాంట్రాక్ట్ కార్మికులు కలసి, ఏ.పి.జెన్ కో కెనాల్ పవర్ హౌజ్ ఆవరణలో ప్రభుత్వం తమకు న్యాయం చేయాలని, పి.ఆర్.సి. 2022ను అమలు చేయాలని, డి.ఏ., బకాయిలు చెల్లించాలని, కాంట్రాక్ట్ కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయాలని, ఇ.పి.ఎఫ్ నుండి జి.పి.ఎఫ్ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ నినాదాలు చేశారు. డొంక రాయి ఎక్జిక్యూటివ్ ఇంజనీర్స్ సివిల్ ఓ అండ్ ఎం డివిజన్ వరకు పెద్ద ఎత్తున ర్యాలీ చేశారు. మార్కెట్ జంక్షన్‌లో మానవహారం నిర్వహించారు. అనంతరం డివిజన్ ఆఫీస్ వద్ద పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో జే.ఏ.సి నాయకులు కె.చంద్రమోహన్ ఏడిఇ, జయశంకర్ ఏడిఇ విజయకుమార్ ఏఇ వాసంసెట్టి రామ్‌కిరణ్ 1104, యూనియన్ బ్రాంచ్ కార్యదర్శి ఎస్.వెంకటరావు, వై.వి.రమణ సి.ఐ. ఆర్టి.ఆర్. కుమార్ ఎం.శ్రీను ఐ.ఎన్. టి.యు.సి, పి.సూరిబాబు సి.ఐ.టి.యు, రమణమూర్తి ఐ.ఎన్.టి.యు.సి, ఏ.జోగారావు 1104, తదితర నాయకులు పాల్గొన్నారు.

## హెటిరో ప్రతినిధులకు ఘనసత్కారం

నక్కపల్లి, ఆగస్టు 1, ప్రభాతవార్త



హెటిరో సౌజన్యంతో జిల్లా పంచాయితీ కార్యాలయానికి కంప్యూటర్లు అందజేసిన కార్యక్రమ సందర్భంగా నక్కపల్లి సచివాలయంలో హెటిరో ప్రతినిధులు జి.సుబ్బారెడ్డి, ఎస్.కొల్లాయి రెడ్డి, హెచ్ ఆర్ డిపార్ట్మెంట్ సీనియర్ జిఎం రాజా రెడ్డిను వీసం రామకృష్ణ సమక్షంలో ఎండిఓ శ్రీనివాసరావు, ఏవో దెందుకూరు సీతారామరాజు, ఈవో పిఆర్‌డి వెంకట్ నారాయణ, కార్యదర్శి పివిపి రాజశేఖర్‌లు కలసి ఘనంగా సత్కరించారు. వారు అందిస్తున్న సేవలను కొనియాడారు. అయినంపూడి మనిరాజు, పొడగట్ల పాపారావు, వీసం రాజు, కొప్పిశెట్టి హరిబాబు, గంటా తిరుపతిరావు, గొడుగుల బంగార్రాజు, అల్లాడ కొండబాబు, సీనియర్ అసిస్టెంట్ కుమార్ స్వామి తదితరులు ఉన్నారు.

## అరకు ఎమ్మెల్యే పోటీకి మొదలైన ఆశావాహుల ప్రయత్నాలు

అరకులోయ, ఆగస్టు 1, ప్రభాతవార్త

2024లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి అరకులోయ నియోజకవర్గంలో అన్ని పార్టీల నుండి ఆశావాహులు తమ ప్రయత్నాలను ఇప్పటి నుండే మొదలుపెట్టారు. అరకులోయ నియోజకవర్గ నుండి శాసనసభ్యునిగా పోటీ చేసేందుకు ఎవరి ప్రయత్నాలు వారు ప్రారంభించారు. అధికార పార్టీ, ప్రతిపక్ష పార్టీల తరఫున ఎమ్మెల్యేగా పోటీ చేసేందుకు లోలోపుల ప్రయత్నాలను జరుగుతున్నట్లు తెలుస్తోంది. దీనిలో భాగంగా వైసిపి పార్టీ నుండి స్థానిక ఎమ్మెల్యే చెట్టి పాల్గుణకు టికెట్ ఒకవైపు ఖరారైనట్లు ఆయన వర్గీయులు సంబరాలు జరుపుకుంటుండగా, మరోవైపు వైసిపి పార్టీ టికెట్ కోసం నియోజక వర్గానికి చెందిన పలువురు నాయకులు ఎవరి ప్రయత్నాలు వారు చేస్తున్నట్లు వినిపిస్తోంది. దీనిలో భాగంగా వైసిపి మాజీ సమన్వయకర్త, అరకు మాజీ ఎంపీపీ కార్తీకో అరుణ కుమారి, ఆమె భర్త శెట్టి అప్పాలు 2024లో జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో అరకు అసెంబ్లీ నుండి పోటీ చేయడానికి విశ్వ ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగానే ఇటీవల కాలం నుంచి వైసీపీ పార్టీ పెద్దలతో శెట్టి అప్పాలు కలసి విన్నవిస్తున్నట్లు ఇక్కడ జోరుగా ప్రచారం జరుగుతుంది. దీనికి తోడు పార్టీ అధిష్టానం తమ సేవలను గుర్తించి టికెట్ ఇస్తే పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు వారు పెదవి విప్పుతున్నారు. 2011లో వైఎస్ జగన్ చేపట్టిన ఓదార్పు యాత్రలో శెట్టి అప్పాలు దంపతులు పాల్గొని ఆయా ప్రాంతాల్లో జగన్ వెంట నడవడం, గతంలో వైసిపి పార్టీ గెలుపుకు తీవ్రంగా కృషి జరపడం, కొన్ని కారణాల వలన కొంత కాలం పాటు పార్టీని వీడి బయటకు వెళ్లి ఇటీవల పార్టీ మీద అభిమానంతో తిరిగి వైసీపీలో చేరడం తమకు కలిసి వచ్చే అంశాలుగా వారు భావిస్తున్నారు. ఏది ఏమైనాప్పటికీ రాబోయే ఎన్నికలకు సంబంధించి అన్ని పార్టీల నుండి ఆశావాహులు తమ ప్రయత్నాలు ముమ్మరం చేయడంతో ఇక్కడ రాజకీయ వాతావరణం వేడెక్కుతుంది.

## సచివాలయ హెల్త్ సెక్రెటరీలకు ఆశ్రమ పాఠశాలలో బాధ్యత అప్పగించొద్దు : సిఐటియు డిమాండ్



అరకులోయ ఆగస్టు 1, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం గ్రామ సచివాలయ హెల్త్ సెక్రటరీలకు ఆశ్రమ పాఠశాల విద్యార్థుల ఆరోగ్య బాధ్యత ను అప్పగించాలన్న ఆలోచనలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని, తక్షణం దీన్ని ఉపసంహరించుకోవాలని సిఐటియు డిమాండ్ చేసింది. ఈ మేరకు మంగళ వారం అరకులోయ గిరిజన సంఘం కార్యాలయంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వి.ఉమా మహేశ్వరరావు విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే గిరిజన ప్రాంతంలో ఆరోగ్యం అందక అనేక ఇబ్బందులు పడుతున్నారని, ప్రస్తుతం సచివాలయ హెల్త్ సెక్రటరీల కు వివిధ యాప్ ద్వారా పని ఒత్తిడి పెరుగుతుందని అన్నారు. గతంలో ఆశ్రమ పాఠశాలలో హెల్త్ వాలంటీర్లు ఉండేవారిని తక్షణమే పాఠశాలలో హెల్త్ వాలంటీర్లు నియమించాలని డిమాండ్ చేశారు. గిరిజన ప్రాంతం భౌగోళికంగా అనేక ఇబ్బందులు ఉన్నాయని దీని దృష్టిలో పెట్టుకొని సచివాలయ హెల్త్ సెక్రటరీలకు పని భారం తగ్గించాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిఐటియు అల్లూరి జిల్లా ఉపాధ్యక్షులు సొనభారికి పోతురాజు, అరకువేలి మండల కార్యదర్శి జెన్నీ భగత్ రాం పాల్గొన్నారు.

## మణిపూర్‌లో గిరిజన క్రైస్తవులపై జరుగుతున్న దాడులను ఆపాలి

అరకులోయ, ఆగస్టు 1, ప్రభాతవార్త



మణిపూర్ రాష్ట్రంలో గిరిజన క్రైస్తవులపై జరుగుతున్న దాడులను తక్షణమే ఆపాలని కోరుతూ మంగళవారం భారతీయ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ అల్లూరి సీతారామరాజు జిల్లా అధ్యక్షులు రెవరెండ్ సోనాధర్ బెంజిమెన్ బృందం స్థానిక తహశీల్దార్‌ను వినతిపత్రం ద్వారా కోరింది. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు మాట్లాడుతూ మణిపూర్ రాష్ట్రంలో జరుగుతున్న మారన కాండను తక్షణమే ఆపాలన్నారు. గిరిజన క్రైస్తవులపై జరుగుతున్న దాడులను ఆపేలా తక్షణమే చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. కాగా మణిపూర్‌లోని గిరిజన క్రైస్తవుల ధన, మాన, ప్రాణ, ఆస్తులను కాపాడవలసిందిగా స్థానిక తహశీల్దారుకు మెమోరండం అందించి భారతీయ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ కోరింది.

## జె.నాయుడుపాలెం గ్రామాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ రవి పటాన్ శెట్టి



నర్సీపట్నం, ఆగస్టు 1, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా రోలుగుంట మండలం జె.నాయుడు పాలెంలో హైస్కూలును సందర్శించిన జిల్లా కలెక్టర్ రవి పటాన్ శెట్టి మంగళవారం జె.నాయుడుపాలెం గ్రామంలో జిల్లా పరిషత్ హై స్కూల్‌ను, అంగన్వాడి సెంటర్ రైతు భరోసా కేంద్రాలను సందర్శించారు. జిల్లా పరిషత్ హై స్కూల్‌లో విద్యార్థులను ప్రభుత్వం అందిస్తున్న యూనిఫామ్ బ్యాగులు కిట్టు అన్ని అందరికీ అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. పిల్లలు చదువు పట్ల చూపిస్తున్న శ్రద్ధను గూర్చి తెలుసుకున్నారు. అనంతరం అంగన్వాడి పాఠశాలను సందర్శించి పిల్లలు తక్కువగా ఎందుకు ఉన్నారని అంగన్వాడీ టీచర్‌ను అడిగారు. నలుగురు పిల్లలు ఉన్నారు మిగతావారు కాన్వెంట్‌కు వెళ్ళిపోతున్నారని ఆమె సమాధానమిచ్చింది. గర్భిణీలకు, బాలింతలకు పౌష్టికాహారం ఎలా పంపిణీ చేస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. ఈ గ్రామంలో రెండు సెంటర్లు ఉన్నాయని రెండు ప్రైవేటు భవనంలోనే నడుపుతున్నారని ఈ విషయాన్ని ఐసిడిఎస్ పిఓకు రావికమతం తెలియజేశామన్నారు. అలాగే ఆర్‌బికే కేంద్రాన్ని పరిశీలించారు. గ్రామ ఎంపీటీసీ బి.నరేష్ ఆధ్వర్యంలో వైన్ షాప్ మధ్యదూరం దేవాలయమునకు పాఠశాలకు దగ్గరలో ఉందని వారు పిటిషన్ ఇవ్వడం జరిగింది. 2018-19లో నిర్మించిన బాలికల హాస్టల్ బిల్డింగ్ గూర్చి గ్రామస్తులు తెలిపారు. 8వ తరగతి నుండి ఇంటర్ వరకు చదువుకునే విద్యార్థులకు హాస్టల్ బిల్డింగ్ తెలుగుదేశం ప్రభుత్వంలో నిర్మించారని దాని గూర్చి గ్రామస్తులు విన్నవించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో జయరాం డిఎండిడిఈ ప్రసాద్ తహశీల్దార్ కే.వరహాలు, అన్ని శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కరించాలని ఆందోళన

నర్సీపట్నం, ఆగస్టు 1, ప్రభాతవార్త



మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కరించాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యద్శి జి.కోటేశ్వరరావు డిమాండ్ చేశారు. మంగళవారం నర్సీపట్నం మున్సిపాలిటీ కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ కార్మికుల సమస్యల పరిష్కారం కొరకు పెదబొడ్డేపల్లి సెంటర్ నుండి మున్సిపల్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి కార్యాలయం వద్ద బైటాయించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కోటేశ్వరరావు మాట్లాడుతూ మున్సిపాల్ కార్మికులు అనేక ఏళ్ళగా కనీస వేతనాలు, ఉద్యోగ భద్రతా లేకుండా పని చేస్తు న్నారన్నారు. కరోనా కష్టకాలంలో ప్రాణాలకు తెగించి పని చేసినా ప్రమాదబీమా అమలు కాలేదన్నారు. ఎన్నికలలో మున్సిపాల్ కార్మికులను పర్మినేట్ చేస్తామని జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీ అమలు చేయా లని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా యూనియన్ గౌరవ అధ్యక్షులు అడిగర్ల రాజు మాట్లాడుతూ మున్సిపాలిటీలో పెరిగిన జనాభా తగ్గట్టుగా పారిశుద్య కార్మికులు లేరన్నారు. ఉన్న కార్మికులలో కొంత మందిని పారిశుధ్య హేతర పనులు అప్పగిచడంతో కొద్దిపాటి కార్మికులపై పని భారం పెరిగిందన్నారు. పనిముట్లు సరిపడా లేక, ఉన్నవి మరమ్మత్తులకు గురయ్యాయన్నారు. మూడేళ్ళుగా సబ్బులు కొబ్బరి నూనెలు ఇవ్వలేదన్నారు. హెల్త్ అలవెన్సు, ఎరియర్స్ బకాయిలు చెల్లించలేదన్నారు. జనాభా తగ్గట్టుగా పారిశుధ్య కార్మికులను నియయమించాలని డిమాండ్ చేశారు. కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఈరెల్లి చిరంజీవి, యూనియన్ చాయకులు బి.శ్రీనివాసరావు, కె.రాజు, రాజు, ప్రసాద్ పాల్గొన్నారు.

## గిరిజనుల సంక్షేమానికి- హక్కుల పరిరక్షణకు ప్రాధాన్యం

**-రాష్ట్ర ఎస్టీకమీషన్ చైర్మన్ డాక్టర్ డివిజీ. శంకరరావు**



విజయనగరం, ఆగస్టు 1ప్రభాతవార్త

రాష్ట్రంలోని గిరిజనుల సంక్షేమానికి, హక్కుల పరిరక్షణకు ప్రాధాన్యం కల్పిస్తూతన కర్తవ్యాన్ని, భాద్యతలను నిర్వర్తిస్తానని రాజ్యాంగాస్పూర్తిని కాపాడుతూ వారిలో చైతన్యం నింపుతానని రాష్ట్ర ఎస్టీ కమీషన్ చైర్మన్ డాక్టర్ డివిజి శంకరరావుఅన్నారు. దీర్గకాలిక సమస్యల పరిష్కారానికి కృసిచేస్తానని గిరిజన ప్రజల నాగరికతకు, అభివృద్ధికి కృషి చేస్తూ మరింత చేరువ చేస్తాన్నరు.రాష్ట్ర ఎస్టీ కమీషన్ చైర్మన్గా బాద్యతలు తీసుకొన్నతొలి సారిగా విలేకర్లసమావేశంలో మాట్లాడారు.గిరిజన ప్రజలు దీర్ఘకాలిక సమస్యలు హక్కులు,చట్టాలపై అమలుపై వారిలో చైతన్యం కల్పిస్తామని అన్నారు. కమీషన్తరుపున రాష్ట్రంలో అన్ని గిరిజన ప్రాంతాలలో విస్తృతంగా పర్యటిస్తానన్నారు.రాష్ట్రప్రభుత్వం గిరిజన సంక్షేమానికి ఇప్పటికే అనేక పథ కాలు అమలు చేస్తుందని అన్నారు.ప్రభుత్వ పాలసీవిధానాలు రూపకల్పనలో భాగస్వాం అవుతూ, నిష్పక్ష పాతంగా సేవలు అందిస్థానినిఅన్నారు. ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తు గిరిజన సమస్యలుపై ప్రభ త్వానికి నివేదిస్తాన్నారు.పరిష్కారంకు కృషిచేస్తామన్నారు. చట్టాల ఉల్లంగన జరగకుండా చూస్తానని అన్నారు. ఎస్టీలకు కులధృవీకరణపత్రాలు, డోలీకష్టాలు,బోయకులస్తులను ఎస్టీజాబితాలో చేర్చుట, విజయన గరం జిల్లా ,మన్యం జిల్లా గిరిజన ప్రాంతాల అబివృద్ధికి కృషి చేస్తాన్నారు.

## సంక్షేమ పథకాలే మాపార్టీకి అదరణ

బొబ్బిలి: ఆగస్టు1ప్రభాతవార్త



సంక్షేమ పధాకాలే మాపార్టీకు ఆధరణ చూపుతాయని ఎమ్మెల్యే శంబంగి వెంకటచినప్పలనాయుడు అన్నారు. మంగళవారం మండలంలో కమ్మువలస గ్రామంలో గడప గడపకు కార్యక్రమంలో బాగంగా గ్రామ ప్రజలతో ప్రతీ ఇంటికివెళ్ళి ప్రభుత్వం అందించిన పధకాలతో కూడిన పత్రాన్ని చదివి వినిపించారు. పార్టీలకు అతీతంగా సంఓఏమప పథకాలు అర్హులందరికి అందిస్తు న్నామన్నారు. ఇంటింటికి తాగునీరు, సింమెంటు రోడ్లు కావలు నిర్మాంస్తూన్నామన్నారు. మరోసారి సిఎం గా జగన్మోనరెడ్డిని గెలిపించాలని కోరారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే సోదరులు శంబంగి వేణుగోపాలనాయుడు, ఎంపిడిఒ రవికుమార్, ఇఒఆర్డి అల్లుబాస్కరరావు తదిరులు పాల్గొన్నారు.

## నేను నారు వేయగలను!

**పారపట్టగలను!! -దుక్కు దున్నగలను!!! -వ్యవసాయమే నాకు ప్రధానం : రొంగలి**

శృంగవరపుకోట, ఆగస్టు 1 ప్రభాతవార్త



నేను నారు వేయగలను.. పారపట్టగలను... దుక్కుదున్నగలను... వ్యవసాయమే ముందు నాకు ప్రదానం. ఈ మాటలు అనన్నది ఎవరో కాదు స్వయంగా వైఎస్సార్పార్టీ రాష్ట్ర కార్యదర్శి, యలమంచిలి నియోజకవర్గ పార్టీ పరిశీలకులు రొంగలి జగన్నాథం. ఎప్పుడూ పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనడమే కాదు ముందు మన అన్నదాతైన వ్యవసాయరంగంపై కూడా దృష్టి పెట్టాలి వ్యవసాయమే ముందు నాకు ప్రదానం. ఆతరువాత రాజకీయాలని ఆయన అన్నారు. ఎస్.కోటలోని రొంగలి తన వ్యవసాయ క్షేత్రంలో వ్యవసాయ పనులు నిర్వహణలో ఆయన నడుం బిగించారు. రైతన్నకు తోడుగా రొంగలి వ్యవసాయ పనులు చేపట్టారు. నేనే రైతు కుటుంబంలోనే జన్మించానని వ్యవసాయ పనులు చేయడంతో పాటు వాటిపై నాకు పూర్తిగా అవగాహన ఉందని రొంగలి తెలిపారు. ఈ రోజు రైతు సంక్షేమం వారి అభివృద్ధి కోసం ఏ రాష్ట్రంలో అమలు చేయని సంక్షేమ పథకాలను మన రాష్ట్రంలో ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్రెడ్డి అమలు చేసి చూపించారని రొంగలి జగన్నాథం స్పష్టం చేశారు. వారేవా మొత్తం మీద రొంగలి జగన్నాథం ఇటు వ్యవసాయ రంగంలోనూ అటు రాజకీయ రంగంలోనూ దృష్టి సారిస్తుండటం విశేషమే కదా మరి.

## గిరిజనుల సంక్షేమానికి హక్కుల పరిరక్షణకు ప్రాధాన్యం

**ఎస్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్ డి.వి.జి శంకరరావు**

విజయనగరం, ఆగస్టు 1 ప్రభాతవార్త



రాష్ట్రంలో గిరిజనుల సంక్షేమానికి, హక్కుల పరిరక్షణకు ప్రాధాన్యం కల్పిస్తూ తన కర్తవ్యాన్ని, బాధ్యతలను నిర్వర్తిస్తానని.. రాజ్యాంగ స్పూర్తిని కాపాడుతూ వారిలో చైతన్యం నింపుతానని రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్ డివిజి శంకరరావు అన్నారు. దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ గిరిజన ప్రజలను నాగరితనం, అభివృద్ధికి మరిత చేరువ చేసేందుకు కమిషనర్ తరపున తగిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. రాష్ట్ర ఎస్టీ కమిషనర్ చైర్మన్గా బాధ్యతలు చేపట్టిన తరువాత తొలిసారిగా మంగళవారం ఆయన స్థానిక జిల్లా పరిషత్ అతిథి గృహంలో విలేకర్లతో మాట్లాడుతూ గిరిజన ప్రజల దీర్ఘకాలిక సమస్యలు, హక్కులు పరిరక్షణ, చట్టాల పర్యవేక్షణ, సంక్షేమ పథకాల అమలు తదితర అంశాలపై మాట్లాడారు. కమిషన్ తరపున రాష్ట్రంలోని అన్ని గిరిజన ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటిస్తామని, వారి హక్కులు, చట్టాలు అమలుపై వారిలో చైతన్యం నింపుతామని ఉద్ఘాటించారు. రాష్ట్ర ప్రభుత్వం గిరిజనుల సంక్షేమానికి ఇప్పటికే పలు పథకాలను అమలు చేస్తోందని గుర్తు చేశారు. వారి అభ్యున్నతికి, ఉన్నత లక్ష్యాల సాధనకు కమిషన్ ఎప్పుడూ అండగా నిలుస్తుందని చైర్మన్ పేర్కొన్నారు. ప్రభుత్వ పాలసీ విధానాల రూపకల్పనలో బాగస్వామ్యం అవుతూ, నిష్పక్షపాత సేవలు అందించేందుకు కమిషన్ ప్రధాన పాత్ర పోషిస్తుందన్నారు. ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తూ గిరిజనుల సమస్యలపై ప్రభుత్వానికి నివేదిస్తామిన, పరిష్కారానికి కృషి చేస్తామని చెప్పారు. చట్టాల ఉల్లంఘనలు జరగకుండా పూర్తిస్థాయిలో బాధ్యతగా వ్యవహరిస్తూ గిరిజన ప్రజలకు అన్ని విధాల అండగా నిలుస్తామన్నారు. అన్ని విభాగాలు, ముఖ్యంగా మీడియా సహకారం తీసుకుని గిరిజన ప్రాంతాల్లో ప్రత్యేక అవగాహన శిబిరాలు నిర్వహిస్తామని, గిరిజన చట్టాలు, హక్కులు తదితర అంశాలపై అవగాహన కల్పిస్తామని ఎస్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్ డివిజి శంకరరావు పేర్కొన్నారు. ఎస్టీ కుల ధృవీకరణ పత్రాల జారీ, డోలీ కష్టాలు, బోయ కుస్తులను ఎస్టీ జాబితాలో చేర్చుట, విజయనగరం జిల్లాలో ఐటిడిఎ ఏర్పాటు, గిరిజన ప్రాంతాల్లో రోడ్ల సదుపాయాలపై విలేకర్ల ప్రశ్నలు అడుగుగా క్షేత్రస్థాయి పర్యటనలు చేసి పరిశీలించి పూర్తిస్థాయి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని బదులిచ్చారు.

## పకడ్బందీగా డిపార్ట్మెంటల్ పరీక్షలు

**జిల్లా రెవెన్యూ అధికారి ఎం.గణపతిరావు**


విజయనగరం, ఆగస్టు 1 ప్రభాతవార్త




ఈ నెల 2 నుంచి ప్రారంభం కానున్న డిపార్ట్మెంటల్ పరీక్షల నిర్వహణకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని వివిధ శాఖల అధికారులను జిల్లా రెవెన్యూ అధికారి ఎం.గణపతిరావు ఆదేశించారు. పరీక్షల నిర్వహణపై తన చాంబర్లో మంగళవారం వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్ఒ మాట్లాడుతూ అన్ని శాఖలు సమన్వయంతో వ్యవహరించి, పరీక్షలను విజయవంతంగా నిర్వహించాలని, అభ్యర్థులకు ఎటువంటి లోటుపాట్లు రాకుండా చూడాలని కోరారు. విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా చూడా లని, తగిన పోలీసు బందోబస్తును ఏర్పాటు చేయాలని తాగునీటిని అందుబాటులో ఉంచాలని, ప్రాథమిక చికిత్సా కేంద్రాన్ని కూడా ఏర్పాటు చేయాలని సూచించారు. ఎపిపిఎస్సి సెక్షన్ ఆఫీసర పి.డిల్లీశ్వరరావు మాట్లాడుతూ పరీక్షల నిర్వహణ విధి విధానాలను వివరించారు. ఈ పరీక్షలు ఎపిపిఎస్సి ఆధ్వర్యంలో ఈ నెల 2వ తేదీ నుంచి 7వతేదీ వరకు ఆరు రోజులపాటు, స్థానిక సీతం కళాశాలలో జరుగుతాయని చెప్పారు. అబ్జెక్టివ్ పరీక్ష ఉదయం 10 గంటలు నుంచి 12 వరకు మధ్యాహ్నం మూడు గంటల నుంచి ఐదు గంటల వరకు జరుగుతుందని, డిస్క్రిప్టివ్ పరీక్ష ఉదయం 10 నుంచి ఒంటి గంట వరకు, మధ్యాహ్నం మూడు నుంచి ఆరు గంటల వరకు జరుగుతుందని తెలిపారు. విబిన్న ప్రతిభావంతులు పరీక్ష రాసేందుకు అబ్జెక్టివ్ పరీక్షకు అదనంగా 40 నిముషాలు డిస్క్రిప్టివ్ పరీక్షకు యాభై నిముసాలు ఇవ్వాలని, వీలైనంత మేరకు గర్భిణీలకు కింద అంతస్తులోనే పరీక్ష రాయించాలని సూచించారు. పరీక్ష నిర్వహించిన తరువాత, జవాబు పత్రాల ప్యాకింగ్లో తగిన జాగ్రత్తలను తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో కలెక్టరేట్ సూపరింటెండెంట్ దేవ ప్రసాద్, సిఇ గోపాలనాయుడు, ఎలక్ట్రికల్ డిఇ దర్మరాజు, ఎపిపిఎస్సి అసిస్టెంటక్ష సెక్షన్ ఆఫీసర్ జెచందరరావు,వివిధ శాఖల ప్రతినిధులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపై సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

కొత్తవలస, ఆగస్టు 1 ప్రభాతవార్త



వియ్యంపేట పిహెచ్సి సిబ్బందికి, ఆశ కార్యకర్తల పనితీరుపై నెలవారి సమీక్ష సమావేశం నిర్వహించినట్లు పిహెచ్ఎన్ జగదాంబ తెలిపారు. తెలిపారు. వర్షాకాలంలో సీజన్లో వ్యాధులు డెంగీ, మలేరియా, టైఫాయిడ్, పచ్చకామెర్లు,డయేరియా వంటి వ్యాధులు ప్రభలే అవకాశం ఉంది. కాబట్టి సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, డైలీ జ్వరాలపై సర్వే చేసి డైలీ రిపోర్ట్ ఇవ్వాలని, పరిసరాలు శుభ్రంగా ఉండేటట్లు చూడాలని స్కూల్, హాస్టల్స్ విజిట్ చేసి రిపోర్ట్ ఇవ్వాలని తెలిపారు. ప్రతీ సచివాలయంలో నీటి వనరులు బ్యాంకు, వెల్స్ 15 రోజులుకి ఒకసారి క్లినింగ్ అయ్యేటట్లు, డైలీ క్లోరినేషన్ జరిగేటట్లుపంచాయతీ సిబ్బందతో సమన్వయంతో పనిచేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఈఒలు నరసింగరావు, తిరుపతిరావు, హెచ్.వి.పద్మావతి, హెచ్.ఎస్.ఈశ్వరరావు, ఎంఎల్హెచ్పిలు, ఎ.ఎన్.ఎంలు, ఆశవర్కర్స్ పాల్గొన్నారు.



## కళా వెంకటరావును కలిసిన విరేశ్దేవ్

కురుపాం, ఆగస్టు 1 ప్రభాతవార్త

తెలుగుదేశంపార్టీ సీనియర్ నేత, పొలిట్బ్యూరో సభ్యుడు కిమిడి కళావెంకటరావును వైరిచర్ల విరేశ్ చంద్రదేవ్ సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. విరేశ్దేవ్ పార్టీలో చేరిన అప్పటి నుంచి జిల్లాలో ముఖ్యనాయకు లను కలుసుకున్నారు. ఈ సందర్భంగా కురుపాం నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి గురించి, ఇతర సమస్యలపై చర్చించినట్లు తెలుస్తుంది

## మన్యం బంద్ను జయప్రదం చేయండి

**మాజీ ఎమ్మెల్యే కోలక లక్ష్మణమూర్తి**

కురుపాం, ఆగస్టు 1 ప్రభాతవార్త

మణిపూర్లో ఆదివాసీలపై జరుగుతున్న దమనకాండకు నిరసనగా ఆదివాసీ సంఘాలు పిలుపు మేరకు ఆగస్టు 3న జరుగు రాష్ట్ర మన్యం బంద్కు ఆదివాసీ హక్కుల పరిరక్షణ వేదిక సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని మాజీ ఎమ్మెల్యే కోలక లక్ష్మణమూర్తి ఒక ప్రకటనలో తెలిపారు. అభివృద్ధి చెందిన కులమైన మైత్రీయిలను ఎస్.టి హోదా కల్పిస్తూ నిర్ణయం చేయడం అక్కడ ఆదివాసీలుగా ఉన్న కుకి, నాగలు దానికి వ్యతిరేకంగా నిరసన తెలియజేయడం దానిని సంహించలేని బీజేపీ ముసుగులో ఉన్న ఆర్.ఎస్.ఎస్ మూకలు పాశివికంగా దాడులు చేసి హత్యలు చేయడం మహిళలను నగ్నంగా ఊరేగించడానికి పురుగొల్పుతుందన్నారు. వెలుగు చూడని అనేక నిజాలు సోషల్ మీడియా ద్వారా బయటకు రావడంతో జాతీయ మానవహక్కుల కమిషన్, సుప్రీంకోర్టు సుమోటోగా స్పందించిన తరువాత యావత్తు ప్రపంచం ఖండించిన తరువాత ప్రదాని ప్రకటన చేయాల్సి వచ్చిందన్నారు. మానవ హక్కుల ప్రజాస్వామ్యం విదేశాల్లో ఉపన్యాసాలు చేసి ప్రదాని పార్లమెంటులో విపక్షాలు డిమాండ్ చేస్తుంటే ఎందుకు మౌనం వహిస్తున్నారు. నైతిక విలువలున్న మణిపూర్ ముఖ్యమంత్రి అయితే బాధ్యత వహించి పదవికి రాజీనామా చేయాలి, వీటిన్నింటికి నిరసనగా జరుగు మన్యం బంద్కు ప్రజలంతా సహకరించాలని కోరారు.

## ఆల్తి ఆశయ సాధనకు కృషి చేస్తాం



గజపతినగరం, ఆగస్టు 1 ప్రభాతవార్త

దివంగత కామ్రేడ్ ఆల్తి అప్పలనాయుడు ఆశయ సాధనకు కృషి చేస్తామని సిపిఐ జిల్లా కార్యదర్శి ఒమ్మి రమణ అన్నారు. మంగళవారం ఆల్తి ద్వితీయ వర్థంతి పురస్కరించుకుని ఆల్తి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఆల్తి సేవలను కొనియాడారు. కార్యక్రమంలో సిపిఐ నేతలు శ్రీనివాసరావు, రాము నాయుడు, ఆల్తి సతీమణి వరలక్ష్మి, కుమారులు రాజేశ్వరరావు, అజయ్, కోడలు తేజస్విని పాల్గొన్నారు.

## మున్సిపల్ ఆఫీస్ ముట్టడించిన కార్మికులు

సాలూరు, ఆగస్టు 1 ప్రభాతవార్త



సాలూరు పట్టణ మున్సిపల్ కార్యాలయాన్ని మంగళవారం ఉదయం మున్సిపల్ పెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి ఎన్.వై.నాయుడు ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికులు, అవుట్సోర్సింగ్ కార్మికులు ముట్టడించి తమ సమస్యలు పరిష్కరించాలని పెద్దఎత్తున ఆందోళన చేపట్టి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నాయుడు మాట్లాడుతూ సీఎం జగన్ కార్మికులకు ఇచ్చిన హామీలన్నీ మరచిపోతున్నారని అందుకే మున్సిపల్ ఫెడరేషన్ రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టిందన్నారు. జగన్మోహన్రెడ్డి ఏ హామీలు ఇచ్చి అధికారం పొందారో అవి అమలు చేయనప్పుడు పోరాటానికి వెనుకాడకూడదన్నారు. ఇప్పటికైనా కార్మికుల సమస్యలు పరిష్కరించకపోతే ఆందోళన మరింత ఉధృతం చేస్తామన్నారు. ఇది ఇలా ఉండగా నిరసన కార్యక్రమంలో పోలీసులు రంగ ప్రవేశం చేసి కార్మికులను అరెస్టు చేసి టౌన్స్టేషన్కు తరలించారు. టి.రాముడు, శంకర్, ఇందు, శ్రీను, సంతోష్నాయుడు, రవి తదితరులు పాల్గొన్నారు.

## ఆశాడే కార్యక్రమం నిర్వహణ

పార్వతీపురం, ఆగస్టు 1 ప్రభాతవార్త

మాతా, శిశు ఆరోగ్య కార్యక్రమాలు పూర్తిస్థాయిలో నిర్వహించి, వారి ఆరోగ్య శ్రేయస్సుకై కృషి చేయాలని జిల్లా ఇమ్యునైజేషన్ అదికారి (డిఐఒ) డాక్టర్ టి.జగన్మోహనరావు అన్నారు. జిల్లా ఆసుపత్రిలో ఉన్న పిపి యూనిట్లో పట్టణ పరిధిలో ఉన్న ఆరోగ్య సిబ్బందికి వైద్యాధికారి డాక్టర్ వై.విజయమోహన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆశాడే కార్యక్రమాన్ని మంగళవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా డాక్టర్ జగన్మోహనరావు మాట్లాడుతూ గర్భిణీలకు, శిశువులకు ఆశాకార్యకర్తలు అందజేసిన వైద్య సేవలను ఎప్పటికప్పుడు ఇ -ఆశా యాప్లో నమోదు చేయాలన్నారు. ఇందులో ముఖ్యంగా గర్భిణీలను త్వరగా గుర్తించడం, ఆశావద్ద గర్భ నిర్థారణ పరీక్షలు అందుబాటులో ఉంచడం,నవజాత శిశువుల గృహ సందర్శనలో పరిశీలించిన ఆరోగ్య వివరాలు, పిల్లలకు ఇచ్చే ఐరన్, విటమిన్ ఎ ద్రావణాలు, అదేవిధంగా ప్రతి నెలా పట్టణ ఆరోగ్య పారిశుద్ధ్య పోషకాహార కమిటీలు, కార్యక్రమాలు నిర్వహించడం తదితర వాటిని విధిగా నిర్వహించి వివరాలు నమోదు చేయాలన్నారు. ఈ నెల మొదటివారం తల్లిపాల వారోత్సవాలు సందర్బంగా బిడ్డకు తల్లిపాల అవశ్యకతపై అవగాహన కల్పించడం తద్వారా బిడ్డ ఎదుగుదలకు నీటి ప్రాముఖ్యతను వివరించాలన్నారు. అదేవిధంగా ఈ నెల 7 నుంచి 12మధ్యలో నిర్వహించబోయే మిషన్ ఇంద్ర దనష్ ప్రోగ్రాంకు సర్వేలో గుర్తించిన టీకా అర్హులు అందరినీ కొత్తగా చేర్చబడిన యూవిన్ పోర్టల్లో ననమోదు వైద్య సిబ్బంది త్వరగా పూర్తిగా చేయాలని డిఐఒ ఆదేశించారు. అదేవిదంగా లెప్రసీసర్వే, ఎన్సిడిసర్వే,ఫీవర్ సర్వే తదతర కార్యక్రమాలపై దృష్టిసారించి పూర్తిస్థాయిలో ప్రజలకు వైద్యసేవలు అందజేసే నివేదికలు పురోగతి సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ పి.లావణ్య, సూపర్వైజర్స్ బి.పుష్ప, జయగౌడ్, భారతి, తదితరులు పాల్గొన్నారు.

## స్వామి వారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలి : మాజీ ఎమ్మెల్యే

శృంగవరపుకోట, ఆగస్టు 1 ప్రభాతవార్త



అభయాంజనేయస్వామి ఆశీస్సులు ఎల్లప్పుడూ మనకి ఉండాలని మాజీ ఎమ్మెల్యే కోళ్ళ లలితకుమారి తెలిపారు. మంగళవారం మండలంలోని వీరనారాయణం గ్రామంలో గ్రామ ప్రజలు సహకారంతో నిర్మిస్తున్న అభయాంజనేయస్వామి ఆలయాన్ని మాజీ ఎమ్మెల్యే కోళ్ల సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులకు కోళ్ళ లలితకుమారి 20 వేల రూపాయలు, ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా మాజీ ఎమ్మెల్యే కోళ్లకు ఆలయ కమిటీ సభ్యులు శాలువ కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ళ రాంప్రసాద్, మండల టీడీపీ పార్టీ అధ్యక్షుడు జీ.ఎస్.నాయుడు, మాజీ వస్ ఎంపిపి నానిగిరి రమణాజీ, మల్లేశ్వరరావు, పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విజయంతమైన జగనన్న సురక్ష కార్యక్రమం

పార్వతీపురం, ఆగసు 1 ప్రభాతవార్త

జిల్లాలో జగనన్న సురక్ష కార్యక్రమం విజయవంతంగా నిర్వహించామని జిల్లా కలెక్టర్ నిశాంత్కుమార్ తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా ప్రతినిధులు సమావేశంలో జిల్లా కలెక్టర్ జగనన్న సురక్ష కార్యక్రమం వివరాలు వెల్లడించారు. 350 గ్రామ, వార్డు సచివాలయాల పరిధలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించామని ఆయన పేర్కొన్నారు. ప్రతి మండలంలో రెండు బృందాలు ఏర్పాటు చేశామని, ప్రతి రోజు రెండు చొప్పున శిబిరాలను నిర్వహించామని ఆయన చెప్పారు. జిల్లాలో అన్ని కుటుంబాలను వాలంటీర్ ఇతర సిబ్బంది సర్వే చేసి, ప్రభుత్వ పథకాలను వివరించారని ఆయన చెప్పారు. వాలంటీర్ల దరఖాస్తులు అందగా 133684 వాటికి టోకెన్లను జారీ చేశామని, నిర్దేశిత సమయంలో 122392 దరఖాస్తులను పరిష్కరించామని చెప్పారు. నిర్దేశిత సమయం తరువాత 3989 దరఖాస్తులు మాత్రమే ఉనానయని, 1084 దరఖాస్తులను తిరస్కరించడం జరిగిందని కలెక్టర్ వివరించారు. శిబిరాల్లో 96 శాతం సేవలు అందించడం జరిగిందని వివరించారు. దీంతో ప్రజల్లో సంతోషం, సంతృప్తి కలిగిందని ఆయన పేర్కొన్నారు. ఒక మిషన్ మోడ్లో జగనన్న సురక్ష కార్యక్రమం జరిగి ప్రజలకు అవసరమగు సేవలు, దృవీకరణ పత్రాలు అందజేయడం జరిగిందన్నారు. శిబిరాల నిర్వహణకు వారం రోజులు ముందుగానే దరఖాస్తుల స్వీకరణ చేయడం జరిగిందని ఆయన చెప్పారు.

## ఇంటింటి సర్వేపై ఆర్డీవో పరిశీలన



గజపతినగరం, ఆగస్టు 1 ప్రభాతవార్త

మండలంలోని గజపతినగరం పట్టణంలో ఓటరు జాబితాపై చేపడుతున్న ఇంటింటి సర్వేను విజయనగరం ఆర్డీఓ, ఈఆర్ఒ ఎం.వి. సూర్యకళ మంగళవారం పరిశీలించారు. 96వ నెంబర్ పోలింగ్ స్టేషన్ పరిధిలో చేపడుతున్న ఇంటింటి సర్వేను ఆమె క్షుణ్ణంగా తనఖీ చేశారు. పలు అంశాలపై ఓటర్లను ప్రశ్నించారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయ ఆవరణలో రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహించారు. ఉన్న ఓటర్లను తొలగించకుండా, లేనివారి పేర్లను అన్ని పార్టీల సమక్షంలో చర్చించి తొలగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఎం.అరుణకుమారి, ఎన్నికల ఉప తహశీల్దార్ సతీష్, బిఎల్ఒ రాజేష్, గజపతినగరం, బొండపల్లి, దత్తిరాజేరు, గంట్యాడ, జామి మండలాలకు చెందిన అన్ని రాజకీయ పార్టీల మండల అధ్యక్షులు పాల్గొన్నారు.

## ఇంటింటి ఓటర్ల జాబితాలో తప్పులు లేకుండా చూడాలి

తెర్లాం, ఆగస్టు 1 ప్రభాతవార్త



ఇంటింటికి వెళ్ళి సరైన వివరాలు సేకరించి ఓటర్ల జాబితాలో నమోదు చేయాలని బొబ్బిలి రెవెన్యూ డివిజనల్ అధికారిణి శేషశైలజ అధికారులను ఆదేశించారు. మంగళవారం మండల పరిధిలోని కునాయవలస గ్రామంలో జరుగుతున్న ఇంటింటి ఓటరుసర్వే కార్యక్రమాన్ని ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 18 సంవత్సరాలు వయస్సు దాటిన ప్రతి ఒక్క యువతి, యువకులకు ఓటుహక్కు కల్పించాల్సిన బాధ్యత మనందరిదన్నారు. అలాగే ఓటరు జాబితాలో ఉన్న చిరునామా ఏమైనా తప్పుగా ఉంటే, సరైన ఇంటి నెంర్ తీసుకుని చిరునామాను సరి చేయాలన్నారు. అలాగే ఓటరు కార్డుకు ఆదార్ అనుసంధానం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమం రెవెన్యూ ఇన్స్పెక్టర్ రామారావు, ఎ.ఎస్.ఒ నారాయణరావు, బూత్ లెవెల్ అధికారి తదితరులు ఉన్నారు.

పార్వతీపురం మన్యం విజయనగరం వార్త 25 Glorious years



## మంచినీరు పైపులైన్స్కు శ్రీకారం

భోగాపురం, ఆగస్టు 1 ప్రభాతవార్త

మండలంలో రామచంద్రపేట పంచాయతీలో ఇంటింటికు మంచినీరు కొళాయిలు పైప్లైన్స్ నెల్లిమర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పల నాయుడు సహకారంతో శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపిపి ఉప్పాడ అనూష, వైఎస్సార్సిపి మండల కన్వీనర్ ఉప్పాడ సూర్యనారాయణరెడ్డి, జడ్పీటీసీ భాను ప్రకాష్, బైరెడ్డి ఎర్రాప్పలనారాయణరెడ్డి, గ్రామ సర్పంచ్ దుక్కా రమణ తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాలే బిడ్డకు ఆరోగ్యం



దత్తిరాజేరు, ఆగస్టు 1 ప్రభాతవార్త

తల్లిపాలే బిడ్డకు ఆరోగ్యాన్ని ఇస్తుందని వైద్యాధికారి డాక్టర్ ఆనంద్కుమార్ అన్నారు. మండల కేంద్రమైన ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశ వర్కర్లతో మంగళవారం ర్యాలీ చేశారు. తల్లిపాలు వారోత్సవాలు వారం రోజులు అంగన్వాడీ కేంద్రంలో జరపాలని ఆశ వర్కర్లకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా ఉండాలంటే తల్లిపాలు ఎంతో అవసరమని పుట్టిన వెంటనే బిడ్డకు ముర్రుపాలు పెట్టాలని ఆరు నెలల వరకు తల్లిపాలు అవసరమన్నారు. శిశువు ఆరోగ్యకరమైన పెరుగుదల అభివృద్ధికి తల్లిపాలు చాలా ముఖ్యమైనవి దీనివల్ల బిడ్డ తల్లి ఆరోగ్యంగా ఉంటారని క్రమం తప్పకుండా పిల్లలకు తల్లిపాలు ఇవ్వాలన్నారు. ఆగస్టు ఒకటో తేదీన ప్రతీ సంవత్సరం ప్రపంచ తల్లిపాలు వారోత్సవాల్ని ఘనంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ క్యాక్రమంలో సిహెచ్ ఒ శ్రీనివాసరావు హాస్పటల్ సిబ్బంది ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## పదకొండు వసంతాలు పూర్తి చేసుకున్న సీతం ఇంజనీరింగ్ కళాశాల



విజయనగరం టౌన్, ఆగస్టు 1 ప్రభాతవార్త

తింటే గారెలు తినాలి... వింటే భారతం వినాలి.... చదివితే సీతం కాలేజీలోనే చదవాలనే నానుడికి వత్తాసు పలుకుతూ పలువురు పత్రికా ప్రముఖులు చేసిన హర్షాతిరేకాల మధ్య సీతం పదకొండు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సంబరాలు పత్రికా విలేకర్ల సమక్షంలో జరుపుకున్నది. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ డాక్టర్ మజ్జి శశిభూషణరావు ప్రసంగిస్తూ గత పదకొండు సంవత్సరాల వ్యవధి మరువలేనిదని, ఎన్నో అటు పోట్లు తట్టుకుని నిలబడగలగడం మరెన్నో విజయ బావుటాలను రెపరెపలాడుతూ చూడటం ఎంతో ఆనందదాయకమైన విషయమని, నాక్ గుర్తింపు పొందడం, జెఎన్టియు జీవితో శాశ్వత అనుబంధం పొందటం, యుజిసి ద్వారా 2(బి) గుర్తింపు పొందడం, అతి ప్రముఖమైన సివిల్, మెకానికల్, ఎలక్ట్రికల్, ఇసీఇ, కంప్యూటర్ కంపెనీలలో అత్యధిక సంఖ్యలో విద్యార్థులకు ప్రాంగణ ఎంపికలు సాధించడం గణనీయమైన విజయాలను ఉపాధ్యాయ ఉపాధ్యాయేతర సిబ్బంది సహయ సహకారాలతో సాధించగలిగామని తన ఆనందాన్ని వెలిబుచ్చారు. గత పది సంవత్సరాల వ్యవధిలో రెసెర్చ్ రంగంలోనూ, కొత్త సాంకేతిక పద్ధతులలో బోధన సాగించడంలోనూ సీతం ముందు ఉంటోందని డీన్ రీసెర్చ్ డాక్టర్ నరేంద్ర పేర్కొన్నారు. విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి సీతం ఎల్లప్పుడూ పాటు పడుతూ ఉంటుందని సీతం ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.వి రామమూర్తి అన్నారు. ఈ కళాశాలతో అనుబంధం కలిగి ఉండటంత తనకెంతో అనందదాయకమని ఈ సంస్థకు అన్ని రకాల సహయ సహకారాలు అందిస్తూ ఉంటారని బాలల హక్కుల అధ్యక్షుడు కేసలి అప్పారావు హామీ ఇచ్చారు. దాదాపు 50 మంది ప్రముఖ పాత్రికేయులు మీడియా ప్రతినిధులు సమక్షంలో అట్టహాసంగా ఈ సభ ముగిసింది.

## ప్రాజెక్టుల నిర్మాణంలో వైకాపా విఫలం : డాక్టర్ కె.ఎ.నాయుడు

గజపతినగరం, ఆగస్టు 1 ప్రభాతవార్త

ఉత్తరాంధ్రలో సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణంలో అధికార వైకాపా ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి డాక్టర్ కె.ఎ.నాయుడు అన్నారు. మంగళవారం ఆయన స్థానిక పార్టీ కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడుతూ తమ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు సాగునీటి ప్రాజెక్టుల కోసం 21,445 కోట్లు ఖర్చు చేయగా, ప్రస్తుత వైకాపా ప్రభుత్వం 44.45 కోట్లు మాత్రమే ఖర్చు చేసిందని వివరించారు. ఈ లెక్కలు బట్టి వైకాపా ప్రభుత్వం సాగునీటి ప్రాజెక్టు పట్ల ఎంత నిర్లక్ష్యవైఖరి ప్రదర్శిస్తుందో అర్థమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ బండారు బాలాజీ, రాష్ట్ర టీడీపీ నాయకులు పి.వి.వి.గోపాలరాజు, మండల పార్టీ అధ్యక్షుడు అట్టాడ లక్ష్మునాయుడు, లంక బంగారునాయుడు, రాంజీ రాజు తదతరులు పాల్గొన్నారు.

## పట్టుబడ్డ నాటుసారా

గరుగుబిల్లి, ఆగస్టు 1 ప్రభాతవార్త



మండలంలో కొత్తూరు కోదుల గుమడ సరిహద్దు ప్రాంతంలో అందిని సమాచారం మేరకు గరగుబిల్లి పోలీసులు దాడి చేయగా వంగర మండలం కోదుల గుమడ గ్రామానికి చెందిన బొత్స మన్యాల దగ్గర 15 లీటర్ల నాటుసారా కవర్లు అలాగే కొమరాడ మండలం ఆర్తాము గ్రామానికి చెందిన రాగోలు సురేష్ దగ్గర పది లీటర్ల నాటుసారా కవర్లు వీరివురు వద్ద 25 లీటర్లు నాటుసారా స్వాదీనం చేసుకున్నారు. అనంతరం పోలీస్ కష్టాల్లోకి తీసుకుని అరెస్టు చేసి పార్వతీపురం సబ్జెక్లుకు పంపారు. ఈ కేసు ఎస్.ఐ ఎం.రాజేష్ ఆధ్వర్యంలో దర్యాప్తు చేయడం జరిగింది. ఈ సంఘటనలో ఎ.ఎస్.ఐ బి.రవికుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పాత్రో నియామకంపై పలువురు నేతలు హర్షం

గుమ్మలక్ష్మీపురం, ఆగస్టు 1 ప్రభాతవార్త



గరుగుబిల్లి మండలంలో గల తోటపల్లి శ్రీ వెంకటేశ్వరస్వామి దేవస్థానం టిటిడి ట్రస్టుమెంబర్గా జియ్యమ్మవలస మండలం చినమేరంగి గ్రామానికి చెందిన గౌరీ శంకరపాత్రో నియామకంపై పలువురు నేతలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గుమ్మలక్ష్మీపురం మండలం ఎంపిపి కె.దీనమయ్య జడ్పీటీసీ ఎం.రాధిక, వైస్ ఎంపిపిలు, నిమ్మక శేఖర్, లక్ష్మణరావు, బీసీ కార్పొరేషన్ రజక సంఘ డైరెక్టర్ జి.గిరిబాబు, అరుకు పార్లమెంటరీ నాయకులు ఎస్.గోపాల్తో పాటు గుమ్మలక్ష్మీపురం, ఎల్విన్పేట గ్రామ సర్పంచ్లు బి.గౌరీశంకర్, ఆర్.ఎస్.చైతన్య స్రవంతి ఓ ప్రకటనలో అబినందనలు వ్యక్తం చేశారు. అలాగే మండలంలోని వైసిపి ఎంపిటిసిలు, సర్పంచ్లు, గ్రామ సచివాలయ కన్వీనర్లు, ఈ నియామకపై హర్షం వ్యక్తం చేశారు.


## చీపురుపల్లి అభివృద్ధి దేశం హయాంలోనే

గరివిడి, ఆగస్టు 1 ప్రభాతవార్త



చీపురుపల్లి నియోజకవర్గ అభివృద్ధి తెలుగుదేశం పార్టీ హయాంలో జరిగిందని ఆ పార్టీ నేతలు స్పష్టం చేశారు. వైకాపా నేతలు ఎవరో చేసిన అభివృద్ధిని తాము చేసినట్లుగా చెప్పుకోవడం సిగ్గు చేటుగా వారు అబివర్ణించారు. కిమిడి నాగార్జున ఎదుగుదల చూసి ఓర్వలేక వైకాపా నేతలు దుష్ప్రచారం చేస్తున్నారని వారు ధ్వజమెత్తారు. గరివిడి మాజీ ఎంపిపి పైల బలరాం, మాజీ రెస్కో చైర్మన్ దన్నాన రామచంద్రుడు, మెరకముడిదాం మాజీ ఎంపిపి తాడ్డి సన్యాసినాయుడు, గరివిడి మండల టీడీపీ అధ్యక్షుడు సారేపాక సురేష్కుమార్లు పాత్రికేయులతో మాట్లాడుతూ మాజీ మంత్రి కిమడి మృణాళిని హయంలో అనేక ప్రాజెక్టులు మంజూరయ్యాయని వారు గుర్తు చేస్తూ మృణాళిని కృషిని తమ గొప్పతనంగా వైకాపా నేతలు పేర్కొనడం సిగ్గు చేటని వారు విమర్శించారు. టీడీపీ హయాంలో జరిగిన అభివృద్ధిపై చర్చకు సిద్ధమని వారు పేర్కొన్నారు. మృణాళిని హయాంలో వందకోట్లతో పశువైద్యకశాశాల, డిగ్రీ కళాశాలతో పాటు అడుగడుగునా అభివృద్ధి జరిగిందన్నారు. రాబోయే ఎన్నికల్లో ఓటమి భయంతో వైకాపా నేతలు అంతర్మదనంలో పడి తప్పుడు విమర్శలు చేస్తున్నారని దేశీయులు ఆక్షేపించారు. సమావేశం ఆ పార్టీ నాయకులు గవిడి నాగరాజు, హరతి సాహు, సారిక మోహన్, చల్లా శ్రీరామ్, మీసాల నవీన్, బుంగ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# డబుల్‌చిన్‌ను తగ్గించుకోవాలంటే..



అందం విషయంలో ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా.. కొన్ని చిన్న చిన్న సమస్యలు ముఖ వర్చస్సును దెబ్బతీస్తుంటాయి. డబుల్ చిన్ కూడా అలాంటిదే. గడ్డం దగ్గర అదనపు లేయర్‌లా కనిపించే ఈ సమస్యతో నలుగురిలోకి వెళ్లడానికి కూడా ఇబ్బంది పడుతుంటారు అమ్మాయిలు. అయితే కొన్ని ఇంటి చిట్కాల ద్వారా డబుల్‌చిన్‌ను సులభంగా తగ్గించుకోవచ్చంటున్నారు నిపుణులు. అవేంటో తెలుసుకుందాంరండి..

**ఎందుకిలా?**

డబుల్ చిన్ రావడానికి ముఖ్యంగా 3 కారణలున్నాయని చెబుతున్నారు నిపుణులు.

- అధిక బరువు–ఒకేసారి బరువు పెరగడం లేదా తగ్గడం వల్ల ఈ సమస్య వస్తుంది. బరువు పెరిగినప్పుడు గడ్డం దగ్గర కొవ్వులు పేరుకుపోవడం, తగ్గినప్పుడు అక్కడి చర్మం వదులుగా మారడమే ఇందుకు కారణం.
- వంశపారంపర్యంగా – డబుల్ చిన్ రావడానికి జన్యుపరమైన కారణాలూ ఉన్నాయంటున్నారు నిపుణులు.
- వయసు పైబడడం–వయసు పెరుగుతున్న కొద్దీ ముఖ కండరాలు దృఢత్వాన్ని కోల్పోవడం, తద్వారా గడ్డం కింద కొవ్వు పేరుకుపోవడం, అక్కడి చర్మం వదులవడం వల్ల కూడా డబుల్ చిన్ వస్తుందట.



**ఇలా తగ్గించుకోవచ్చు.....**

**బాగా నమలండి... !** ... డబుల్ చిన్ సమస్యతో బాధపడే వారు ఆహారాన్ని బాగా నమిలి మింగాలి. ఇలా చేయడం వల్ల ముఖ కండరాలకు వ్యాయామం అంది పటిష్టంగా తయారవుతాయి. దీనివల్ల అదనపు కొవ్వులు పేరుకుపోకుండా చక్కటి ముఖ వర్చస్సును సొంతం చేసుకోవచ్చు. అలాగే మార్కెట్లో లభించే షుగర్ ఫ్రీ చూయింగ్ గమ్స్ నమలడం కూడా మంచిదే. తద్వారా దవడల దగ్గర పేరుకున్న కొవ్వు సులభంగా కరుగుతుంది.

**తెల్లసొనతో...** రెండు గుడ్లలోని తెల్లసొన ఒక టేబుల్‌స్పూన్ పాలు, కొద్దిగా తేనె–నిమ్మరసం.. ఇవన్నీ బాగా కలిపి ఈ మిశ్రమాన్ని డబుల్ చిన్ ఉన్న చోట ప్యాక్‌లా అప్లై చేసుకోవాలి. అలా 30 నిమిషాలు ఆరనిచ్చి తర్వాత గోరువెచ్చని నీటితో కిగేసుకోవాలి. తెల్లసొన చర్మాన్ని బిగుతుగా



మారుస్తుంది. ఇలా తరచూ చేయడం వల్ల డబుల్ చిన్ క్రమంగా తగ్గుముఖం పడుతుంది. గుడ్డు వాసన నచ్చని వారు ఈ మిశ్రమంలో కొన్ని చుక్కల ఏదైనా ఎసెన్షియల్ ఆయిల్ కూడా వేసుకోవచ్చు.

**గ్రీన్ టీ....** గ్రీన్ టీ శరీరంలోని జీవక్రియలను వేగవంతం చేస్తుంది. చెడు కొవ్వును కరిగిస్తుంది. కాబట్టి కాఫీ, టీలకు బదులుగా గ్రీన్ టీని డైట్‌లో చేర్చుకుంటే డబుల్ చిన్‌ను క్రమంగా తగ్గించుకోవచ్చు.

**విటమిన్ 'ఇ'.....** మనం రోజూ తీసుకునే ఆహారంలో విటమిన్ 'ఇ' ఎక్కువగా ఉండేలా చూసుకోవాలి. బ్రౌన్ రైస్, ఆకుకూరలు, పాల ఉత్పత్తులు, స్వీట్ కార్న్, యాపిల్, సోయా బీన్స్, పప్పు దినుసులు.. ఇలాంటి వాటిల్లో విటమిన్ 'ఇ' ఎక్కువగా లభిస్తుంది. కాబట్టి వీటిని తప్పకుండా ఆహారంలో చేర్చుకోవాలి.

**నీళ్లు ఎక్కువగా...** రోజుకు కనీసం 8 నుంచి 10 గ్లాసుల నీళ్లు తాగడం వల్ల శరీరంలో ఉండేకొవ్వుతో పాటు దవడ, గడ్డం కింద పేరుకున్న అనవసరం కొవ్వులు కూడా కరిగిపోతాయి. అలాగే నీటి శాతం ఎక్కువగా ఉండే పండ్లను కూడా ఆహారంలో చేర్చుకోవాలి.

**ఈ వ్యాయామాలతో....** ఎక్కువగా నవ్వడం, మాట్లాడటం వల్ల కూడా ముఖ కండరాలకు చక్కని వ్యాయామం అందుతుంది. తద్వారా డబుల్ చిన్ సమస్యను తగ్గించుకోవచ్చు.

- మెడ గుండ్రంగా, నెమ్మదిగా కొద్ది సమయం పాటు తిప్పం, పైకి–కిందకు కదిలించడం.. మొదలైన చిన్న చిన్న వ్యాయామాల ద్వారా కూడా ఫలితం ఉంటుంది.
- అలాగే క్యాలరీలు, కొవ్వులు లేని ఆహార పదార్థాల్ని మెనూలో చేర్చుకోవాలి. ❑

# ముంబయిని రంగులతో తీర్చిదిద్దుతోంది..




**ముంబయి అంటే మెరిసే మేడలేకాదు.. మురికివాడలూ కనిపిస్తాయి. వాటిని రంగులతో తీర్చిదిద్దుతోంది సంగీత. అవే కాదు.. నగరగోడలు, రద్దీ ప్రదేశాలన్నీ ఆమె చిత్రాలతో నిండిపోతున్నాయి. దేశంలో జి20 సదస్సు జరగనున్న సందర్భంగా ముంబయి కార్పొరేషన్ ఈ పనిని ఆమెకు అప్పగించింది. ఇంతకీ ఎవరీమె?**

సవాళ్లను స్వీకరించడమంటే సంగీతా బబానీకి చాలా ఇష్టం. బాంద్రా అండర్‌పాస్ గోడలపై 15 అడుగుల మ్యూరల్‌ని అయిదు రోజుల్లో పూర్తిచేయడం, మిలాన్ సబ్‌వే ఫ్లైఓవర్‌పై చారిత్రక కట్టడాలు. ఇవన్నీ ఆమెలో పోటీతత్వానికి చిహ్నాలే ఇవేకాదు.. దీనిపైనా చిత్రాలు గీయొచ్చా అని ఆశ్చర్యపోయేలా చేసిన సందర్భాలెన్నో. స్కై, స్క్రేపర్స్, కార్లు, వాహనాలు.. ఇలా ఎన్నో ఆమె కాన్వాసులుగా మారాయి. సంగీత పుట్టి పెరిగిందంతా స్పెయిన్‌లో పెళ్లయ్యాక ముంబయిలో స్థిరపడ్డారు. చిన్నతనం నుంచీ బొమ్మలు గీయడం, ఆకృతుల తయారీపై ఆసక్తి, దానిలోనే డిగ్రీ పట్టా అందుకొని ఆర్టిస్ట్‌గా కొనసాగుతున్నారు. తన చిత్రాలు, ఆకృతులతో ఎగ్జిబిషన్లూ నిర్వహిస్తుంటారు. 2016లో పిరమల్ గ్రూప్ కోసం 18 అడుగులు ఎత్తులో పల్లాడియం మాల్‌లో వృథా వస్తువులు, బాటిల్ మూతలు టైప్‌రైటర్ మొదలైన వాటితో ఓ ఆకృతిని తయారుచేసి అందరి దృష్టీ ఆకర్షించారు. తర్వాత అలాంటి ఎన్నో అవకాశాలు అందుకున్నారు ఆమె టాటా సహా ఎన్నోకార్ల కంపెనీలతోనూ పనిచేశారు. టాటా తమ నానోకారు ప్రచారంలో భాగంగా కెమెరా ముందు ధైర్యంగా పెయింట్ చేయగల ఆర్టిస్ట్ కోసం చూసింది. అప్పుడు సంగీత ముందుకొచ్చారు. అలా 2012లో తొలిసారి నానో కారుపై చిత్రాలు వేసినామె తర్వాత బిఎండబ్ల్యూ , జీప్, బెంజ్, ఆడి వంటివాటిపైనా తన ప్రతిభను ప్రదర్శించి ఎన్నో పురస్కారాలూ అందుకున్నారు. ఆర్ట్ గొప్పదనాన్ని వివరించేలా 'అల్ఫాజ్ పేరుతో లఘుచిత్రాన్ని రచించి, తీసినామె ఆర్ట్‌తో సోలో షోలనూ నిర్వహించారు. దాత కూడా. క్యాన్సర్ రిసెర్చ్‌కోసం నిధుల సమీకరణ కార్యక్రమాలను నిర్వహిస్తుం టారు. ఇవే ఆమెను ముంబయి మున్సిపల్ కార్పొరేషన్ దృష్టిలో పడేలా చేశాయి. రూ.100 కోట్ల బ్యూటిపై ముంబయి ప్రాజెక్టులో భాగస్వామిని చేసింది.



నిజానికి గతంలోనూ సంగీత ఈ సంస్థతో కలిసి పనిచేశారు. ప్రతి ప్రాజెక్టుకీ ఓ పేరు పెడతా. దానివెనుక అర్థమూ ఉండేలా చూసుకుంటాననే సంగీత ముంబయి బాంద్రాలోని రద్దీ ప్రదేశాలు, అండర్‌పాస్‌లు, ఎక్స్‌ప్రెస్ హైవేలన్నింటినీ భిన్న చిత్రాలతో నింపేస్తున్నారు. ముంబయి ల్యాండ్ మార్క్స్ పేరుతో.. మిలాన్ ఫ్లైఓవర్‌కి



గేట్‌వే ఆఫ్ ఇండియా, తాజ్‌మహల్ హోటల్, వాంఖడే స్టేడియం వంటి చిత్రాలు వేస్తానంటే నా భర్తతో సహా అందరూ చాలా కష్టం అన్నవారే. నాకేమో చేయలేవు అనగానే పట్టుదల వచ్చేస్తుంది. అందుకే 15 రోజులు గడువు పెట్టుకొని మరీ పూర్తిచేశాననే సంగీత గత ఏడాది నుంచి ఈ పనిలో ఉన్నారు. 38 డిగ్రీల వేడి, తాజా వర్షాల్లోనూ పనిచేస్తూ శెభాష్ అనిపించుకుంటున్నారు. ❑

# చినుకు పడినా చెదరకుండా..

ఎంత చక్కగా మేకప్ వేసుకుంటే ఏం లాభం. చినుకులకుకరిగి పోవాల్సిందేగా! ఈ చిట్కాలు పాటిస్తే.. తాజాగా ఉండే మేకప్‌ని సొంతం చేసుకోవచ్చు.



- మేకప్‌కు ముందు మ్యాటీ ప్రైమర్ రాయండి. ఇది చర్మాన్ని మేకప్‌కి అనువుగా మారుస్తుంది. అదనపు నూనెలుత్పత్తిని అడ్డుకుని, జిడ్డు రాకుండా చేస్తుంది. ఎక్కువ సేపు తాజాగానూ ఉంచుతుంది.
- . లైట్ వెయిట్, వాటర్‌ప్రూఫ్ ఫౌండేషన్‌ని ఈ కాలంలో ఎంచుకోవాలి. ఇది మేకప్‌ని కరిగిపోకుండా చేస్తుంది.
- . వీలైనంతవరకూ తక్కువ మేకప్ వేసుకోవడం మేలు. అయితే, ఆ భావన రాకుండా ఉండేందుకు కళ్లు, పెదాలను హైలైట్ చేయడం మంచిది. వాటర్ రెసిస్టెంట్ ఐషాడో, ఐలైనర్, మస్కారాలు మీ కళ్లను అందంగా కనిపించేలా చేస్తాయి.
- ఈ కాలంలో పెదాలకు బోల్డ్ షేడ్స్ బాగుంటాయి. మరీ కాంతిమంతంగా కనిపిస్తాయనుకుంటే సెమీ మ్యాటీ లిప్‌స్టిక్‌లను వాడండి. వర్షపు చినుకులకు పాడవకుండా స్మడ్జ్ ప్రూఫ్ రకాల్ని ఎంచుకోవాలి.
- ఈ కాలంతో తేమ ఎక్కువగా ఉంటుంది. ఇది చర్మంపై ఉన్న నూనె మెరిసేలా చేస్తుంది. దీన్ని అడ్డుకోవడానికి టాల్కం పౌడర్ వాడితే సరిపోతుంది. చివరగా మేకప్ ఎక్కువ సేపు తాజాగా ఉండేందుకు సెట్టింగ్ స్ప్రే చల్లండి. అలాగే జిడ్డుగా ఉన్నప్పుడు బ్లాటింగ్ పేపర్‌తో అద్దుకుంటే చాలు. ❑

# చేతుల అందానికి జాగ్రత్తలు



- ఒక స్పూన్ రోజ్‌వాటర్‌లో రెండుచుక్కలు గ్లిజరిన్ కలిపి స్నానం చేసిన తర్వాత చేతులకు మర్దన చేసుకుంటే నలుపుపోయి నున్నగా, తెల్లగా ఉంటాయి.
- పెదాలు పగిలి నల్లగా వుంటే ఒక చుక్క గ్లిజరిన్ వేలుమీద వేసుకొని పూసారంటే (పెదాలమీద) పగుళ్లుపోయి గులాబీలాగా ఉంటుంది.
- గులాబీరేకుల రసాన్ని ముక్కుల్లో పిండినచో తల నొప్పి తగ్గుతుంది.
- రాత్రినిద్రపోయేటప్పుడు ఒక పువ్వురేకులను తింటే మోషన్ ఫ్రీగా అవుతుంది. శరీరానికి కండరాలకు శక్తిని కలగజేస్తుంది.
- నేలమీదగానీ, ఇంకెక్కడైనాకాని నూనె ఒలికితే చేతులు జిడ్డులు జిడ్డులుగా ఉండకుండా ఉండాలంటే, ఆ నె ఒలికినచోట టేబుల్‌సాల్టును చల్లండి. పది, పదిహేను నిమి షాలు పాటుంచి, తర్వాత తుడిస్తే నూనె మరకలు కన్పించవు.
- మీ బంగారునగలు క్లీన్ చేయాలంటే, ఒక స్టీలు గిన్నెలో ఒక చిటికెడు పసుపు, కొద్దిగా బ్లూ డిటర్జెంట్ పౌడర్ సరిపడ నీరు పోసి దానిలో నగలు వేసి, బాయిల్ అయ్యాక టూత్‌బ్రష్‌తో బ్రష్‌చేస్తే కొత్త వాటిలా తళతళలాడ్తాయి.
- కరేపాకు నిల్వ ఉండాంటే ఒక సీసాలో వేసి మూతపెట్టే ఉంటుంది. ❑

# మీ మీద బెంగ పెట్టుకున్నారేమో !

పిల్లల్ని పెంచడం అంటే మాటలేం కాదు. ఒకప్పటిలా ఇంటిల్లిపాదీ.. వారిని గమనిస్తూ.. మంచి చెడులు చెప్పే రోజులు కావివి. దాంతో ఆ పసి మనసులు తల్లి దండ్రుల చూపు తమవైపు తిప్పుకోవాలని రకరకాల ప్రయత్నాలు చేస్తుంటారు. దాన్ని గుర్తించి సరిదిద్దకపోతే వారిలో ఆత్మ న్యూనత, అభద్రతా పెరిగిపోతాయి. అవేంటో తెలుసుకుందాం...



**మిమ్మల్ని వదిలిపెట్టడం లేదా?..** పిల్లలు కొన్నిసార్లు అమ్మ చంక దిగరు. నాన్న కనిపించకపోతే ఏడుస్తారు. మీరు చేసే పనుల్ని అనుకరించడం, మీ వెనకాలే తిరగడం వంటివీన్నీ అభద్రతవల్లే అని గుర్తించండి. వారితో నాణ్యమైన సమయాన్ని గడిపి చూడండి. ఆపై కొత్త ఆటలు, పాటల్ని అలవాటు చేయండి. కచ్చితంగా ఆ ఒత్తిడి నుంచి బయటపడతారు.

**తమని గుర్తించాలని..** కొందరు గడుగ్గాయిలు.. అమ్మానాన్నల దృష్టిని మరల్చడానికి అల్లరిని ఆయుధంగా మలచుకుంటారు. బొమ్మలు విసరడం, విరగొట్టడం, గట్టిగా అరవడం, ఇతరుల్ని కొట్టడం.. వంటివన్నీ ఈ తరహావే. రోజంతా అలసిపోయి ఇంటికి వచ్చాక.. పిల్లల ఆటలూ, ముచ్చట్లను పట్టించుకునే తీరిక లేకపోవడమే ఇందుకు కారణం. అందుకే, ఏ కాస్త తీరిక దొరికినా.. లేదు, కాదు తర్వాత అని వారు చెప్పే విషయాలని వాయిదా వేయకండి. మీ ఆలుమగలిద్దరూ కలిసి మీమీ సమయాలను బట్టి వారితో గడిపే సమయానికి ప్రణాళిక వేసుకోండి. అప్పుడు ఈ సమస్య నుంచి బయట పడగలరు.

**అవన్నీ ఆకర్షించేందుకే..** తల్లిదండ్రుల దృష్టిని ఆకర్షించేందుకు పిల్లలు కొన్ని జిమ్మిక్కులు కూడా చేస్తుంటారు. అవసరం లేకపోయిన సాయం అడగటం. సొంతంగా పనులు చేసుకోగలిగినా కూడా తల్లిదండ్రులే చేయాలని మంకు పట్టడం వంటివన్నీ ఈ తరహానే. ఇలా చేస్తుంటే.. వారిని కొట్టడం, తిట్టడం చేయొద్దు గట్టిగా హత్తుకుని.. వారితో ఓ పది నిమిషాలైనా హాయిగా గడిపేయండి. కచ్చితంగా వారికి

# టమాటా కీమా బాల్స్..



**కావలసినవి** : కీమా–పావు కీలో (మెత్తగా ఉడికించుకోవాలి) టొమాటో –3 (మిక్సీ పట్టుకోవాలి జ్యూస్‌లా ) నిమ్మరసం–1 టేబుల్ స్పూన్, పచ్చిమిర్చి ముక్కలు– 1 టీస్పూన్, ఉల్లిపాయ ముక్కలు– 2 టేబుల్ స్పూన్లు, క్యారెట్, బీట్‌రూట్ తురుము–2 టేబుల్ స్పూన్ చొప్పున, మసాలా, అల్లం వెల్లుల్లి పేస్ట్, కారం–1 టీస్పూన్ చొప్పున. బ్రెడ్ స్లైసెస్–సుమారుగా 10 (నాలుగు వైఉలా ంచుల కట్‌చేసి పెట్టుకోవాలి) పాలు–కొద్దిగా, ఉప్పు–తగినంత, నూనె–డీప్ ఫ్రైకి సరిపడా.

**తయారీ :**

- . ముందుగా టేబుల్ స్పూన్ నూనెలో ఉల్లిపాయ ముక్కలు, పచ్చిమిర్చి ముక్కలు, క్యారట్ తురుము, బీట్‌రూట్ తురుము ఒకదాని తర్వాత ఒకటి వేసుకోవాలి.
- వీటిని దోరగా వేయించుకుని.. మసాలా, అల్లం వెల్లుల్లి పేస్ట్ కారం కూడా వేసి.. కలపాలి.
- కాసేపు మూతపెట్టి చిన్న మంట మీద ఉడికించుకోవాలి.
- ఇందులో కీమా వేసుకుని,
- నిమిషాల పాటు గరిటెతో బాగా కలిపి టమాటో జ్యూస్, నిమ్మరసం వేసుకుని దగ్గరపడేవరకూ చిన్న మంట వీదుంచాలి.
- దగ్గరపడిన తర్వాత స్టవ్ ఆఫ్ చేసుకోవాలి.
- తర్వాత ప్రతిబ్రెడ్ స్లైడ్‌ని పాలలో ముంచి రెండు చేతుల మధ్య పెట్టి, పాలు లేకుండా గట్టిగా ఒత్తుకోవాలి.
- అందులో కొద్దికొద్దిగా కీమా మిశ్రమం పెట్టుకుని ఉండల్లా చేసుకోవాలి.
- అనంతరం నువ్వుల్లో ఆ బాల్స్‌ని దొర్లించి.. వాటిని నూనెలో డీప్ ఫ్రై చేసుకుంటే సరిపోతుంది. ❑

**చెలి చిట్కా**

పంచ దార పాకం పట్టాక అయిదారు చుక్కల నిమ్మరసం కలపండి .

# శిక్షకాదు - శిక్షణ

ఒకనాడు రాజుగారు తన పరివారంలోని ఒకనిని తన చెంతకు పిలిచి 'రేపు ఈయన్ను నా మంత్రిగా నియమ ఇంచబోతున్నాను' అని నిండు సభలో ప్రకటించాడు. సభలోని వారందరూ కరతాళధ్వనులతో హర్షాన్ని వెలిబుచ్చారు. ఆ వ్యక్తి తన ఇంటికి వెళ్లి తన భార్యాపిల్లలకు ఆ విషయాన్ని తెలిపాడు. అందరూ ఎంతో సంతోషంగా ఆ రాత్రి గడిపారు. మరుసటి రోజు ఉదయమే ఆ వ్యక్తి స్నానపానాదులు ముగించి సభకు వెళ్లటానికి సిద్ధపడుతున్న సమయంలో కొందరు భటులు వచ్చి మిమ్మల్ని బంధించి, చేతులకు సంకెళ్లు వేసి సభకు తీసుకొని రావలసిందిగా రాజుగారు ఆజ్ఞాపించారు అని చెప్పారు. అందరికీ ఆశ్చర్యం, దుఃఖం కల్గింది. భటుల వెంట సభకు వెళ్లాడాయన. రాజుగారు అందరి సమక్షంలో వీడొక దేశ ద్రోహి, వీనిని సాయంత్రం వరకు కొరడాలతో కొట్టి సూర్యాస్తమయం తర్వాత వీనిని ఉరితీయండి' అని భటులకు ఆజ్ఞ ఇచ్చాడు. మహారాజా! అని అతడు ఏదో చెప్పబోయాడు. నీవు చెప్పవలసింది, నేను వినవలసింది ఏమీ లేదు అని రాజుగారు సభ నుండి వెళ్లాపోయారు. భటులు అతనిని తీసుకెళ్లి చిత్రహింసలు పెట్టారు. సూర్యాస్తమయమైన తర్వాత అతన్ని ఉరికంబానికి ఎక్కించారు. సరిగ్గా ఉరితీయబోతున్న సమయంలో రాజుగారు అక్కడికి వచ్చి ఇతన్ని దించండి, మేలైన ఆహారాన్ని దుస్తులను ఇచ్చి సభామంటపానికి తీసుకరండి అని ఆజ్ఞపించాడు. వారు అలాగే చేశారు. మేళ తాళాలతో రాజు ఎదురొచ్చి, అతనిని మెడలో పూలహారం వేసి వేదికపైకి తీసుకెళ్లి నేటినుంచి ఈయన మంత్రిగా వ్యవహరిస్తాడు అని ప్రకటించాడు. ఆనందం నుంచి తేరుకొని ఆ వ్యక్తి 'మహారాజా! ఇంతకూ అంత ఘోరమైన శిక్ష ఎందుకు వేసినట్లు?' అని అడిగాడు. అప్పుడు రాజుగారు మహామంత్రీ! అది శిక్షకాదు, శిక్షణ. సరైన విచారణ జరుపకుండా శిక్షను ఏ వ్యక్తికైనా ఇస్తే ఆ వ్యక్తి పడే బాధ ఎలాంటిదో అనుభవ పూర్వకంగా మీకు తెలుసుంటే మంచిదని అలా చేశాను' అన్నాడు. ఉన్నత పదువులను అలంకరింపబోయే వారికి ప్రజల కష్టాలు అంటే ఎలా ఉంటాయో తెలిసుంటే మంచిదే. విధి నిర్వహణలో జాగ్రత్త వహిస్తారు.

– రాచమడుగు శ్రీనివాసులు

ఆధ్యాత్మికం

# బాలింతలకు పాలు పడాలంటే !

పసిపిల్లలకు తల్లిపాలు ఎంతో ఆరోగ్యకరం, పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలకు, రోగనిరోధక శక్తి పెంచడానికి ఇవి ఎంతో దోహదం చేస్తాయి. కానీ కొంతమంది తల్లుల దగ్గర పిల్లలకు సరిపడా పాలు ఉండవు. అలాంటివారు ఈ ఆహార పదార్థాలకు తీసుకోండి అంటున్నారు నిపుణులు.



**ఓట్స్ :** తల్లిపాల వృద్ధికి ఇవి చక్కగా ఉపయోగపడతాయి. ప్రసవానంతరం జరిగే రక్తస్రావం వల్ల ఐరన్ శాతం తగ్గుతుంది. తద్వారా ఎనీమియా వచ్చే అవకాశం ఉంటుంది. ఓట్స్ దీనిని అడ్డుకుంటాయి. వీటిని పాలతో కానీ, తేనెతోకానీ కలిపి తీసుకుంటే చక్కగా పాలు పడతాయి. ఓట్స్ బిస్కెట్లు తిన్నా కూడా ప్రయోజనం ఉంటుంది.

**కమలా పండు ..** రోజుకు ఒక గ్లాసు ఆరెంజ్ జ్యూస్ తీసుకోవడం మంచిది. తల్లి విటమిన్ సి ఎక్కువగా ఉండే ఆహార పదార్థాలు తీసుకోవడం వల్ల, బిడ్డకు ఇచ్చే పాలల్లో అది సమృద్ధిగా లభిస్తుంది. తద్వారా పిల్లల్లో రోగనిరోధక శక్తి పెరుగుతుంది. జలుబు వంటి వాటి నుంచి ఉపశమనం లభిస్తుంది.

**బ్రౌన్ రైస్ ..** దీనిలో ఫైబర్, న్యూట్రియెంట్స్ ఎక్కువ. రోజుకి ఒక కప్పు బ్రౌన్‌రైస్ తీసుకోవడం వల్ల తల్లీబిడ్డలకి కావాల్సిన కార్బోహైడ్రేట్స్ లభిస్తాయి. వీటిని రెండు గంటల ముందు నానపెట్టి వండాలి.

**పాలకూర..** దీనితో పాటు మిగిలిన ఆకుకూరలు బాలింతలకు మంచిదే. ఇది ముఖ్యంగా సిజేరియన్ ద్వారా బిడ్డని కన్న వారికి ఎంతో మేలు చేస్తుంది.

**నట్స్ ..** జీడిపప్పు, వాల్‌నట్స్, బాదం పప్పులు పాలిచ్చే తల్లులకు బాగా ఉపయోగపడతాయి. వీటిలో ఉండే ప్రొటీన్, ఫైబర్, మినరల్స్, విటమిన్లు, కాల్షియం, యాంటీ ఆక్సిడెంట్లు తల్లీబిడ్డలకు ఎంతో మేలు చేస్తాయి. రోజుకు ఐదు బాదం గింజలను నానబెట్టి తింటే చక్కని ఫలితం ఉంటుంది.

**గుడ్లు..** ప్రొటీన్, విటమిన్‌లు డి, బి12 ఉంటాయి. ఇవి చిన్నపిల్లల్లో మెదడు ఎదుగుదలకు తోడ్పడతాయి. బాలింతలు రోజుకి కనీసం రెండు గుడ్లు ఉడికించి లేదా ఆమ్లెట్ రూపంలో తిన్నా మంచిదే.

**క్యారెట్..** గర్భిణులు, బాలింతలకు విటమిన్ 'ఎ' చాలా అవసరం. క్యారెట్‌లో ఉండే బీటా కెరటిన్‌తో ఎ విటమిన్ లోపం రాకుండా ఉంటుంది. సూప్, సలాడ్, జ్యూస్ రూపాల్లో తీసుకోవచ్చు.

**చేపలు..** ఇవి గర్భిణిలు, బాలింతలకి మంచి పోషకాహారం. వీటిలో 'డి' విటమిన్ పుష్కలంగా ఉంటుంది. ఇది పిల్లల నరాల వృద్ధికి ఉపయోగపడుతుంది. వారానికి రెండు సార్లు చేపలు తినడం వల్ల ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్‌లు లభిస్తాయి. ఇవి కాకుండా వెల్లుల్లి, బార్లీ, జీలకర్ర వంటి వాటిని ఆహారంలో తీసుకోవడం వల్ల కూడా బిడ్డకి సరిపడా పాలు పడతాయి. ❑

## ట్రాఫిక్ నిబంధనలు తప్పక పాటించాలి : ఎస్ఐ కె రాము

కవిటి,ఆగష్టు1ప్రభాతవార్త



ట్రాపిక్ నిబందనలు తూచా తప్పక పాటించాలని లేకుంటే చట్టపరమైన చర్యలు తీసకోబడతాయని కవిటి ఎస్ఐ కె రాము అన్నారు. ఈమేరకు మంగళవారంనాడు కవిటి కొత్త బస్టాండ్‌నందు ఆటో డ్రైవర్స్‌తో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ ప్రతి డ్రైవర్‌కు లైసెన్స్ తప్పనిసరి అలానే వాహనానికి సంబందించిన అన్ని పత్రాలు ఉండాలని అన్నారు. వాహనాలు వేగం తగ్గించాలని పరిమితికి మించి ప్రయాణీకులును వాహనాల్లో ఎక్కించరాదని అలా జరిగితే అటువంటి వారిపై చర్యలు తప్పవని ఘంటాపథం చెప్పారు. ప్రతి వావానానికి ఇన్సూరెన్స్‌లు తప్పనిసరిగా చేయించుకోవాలని తెలిపారు.

## తృటిలో తప్పిన పెను ప్రమాదం



కవిటి,ఆగష్టు1ప్రభాతవార్త

కవిటి–ఈదుపురం రోడ్డులో కొరికానపుట్టుగ గ్రామ సమీపంలో కారు డీకొనడంతో విధ్యుత్ స్థంబం నేలకొరిగింది. కవిటినుంచి ఈదుపురం వెళ్తున్న కారు కొరికానపుట్టుగ గ్రామ సమీపంలో మలుపు వద్ద విధ్యుత్ స్థంబాన్ని డీకొంది. ఆ సమయంలో విధ్యుత్ సరఫరా కొనసాగుతుంది. అయితే రోడ్డుపై విధ్యుత్ వైర్లుతో స్థంభం నేలపై పడింది. స్థానికలు, ఆరోడ్డుపై వచ్చే వారు విధ్యుత్ అదికార్లును సమాచారం అందించి విధ్యుత్ సరఫరాను నిలుపదల చేసారు. దీంతో పెద్ద ప్రమాదం తప్పిందని స్థానికులు ఊపిరి పీలుక్చున్నారు. ఈ విషయంపై విధ్యుత్ అధికారి కారు డీకొనడంతో కారు డ్రైవరునుంచి అపరాద రుసుము వసూళ్ళు చేసి సరఫరాను పునరుద్ధరించారు. ఈ విషయంఐ పోలీసులు కూడా సంఘటన స్థలానికి చేరి ఎటువంటి ప్రమాదం లేకపోవడంతో వెనుదిరిగారు.

## మహిళా పోలీసులను హోంశాఖలోనే కొనసాగించాలి

కవిటి,ఆగష్టు1ప్రభాతవార్త



హోంశాఖ పోలీసు మాతృసంస్థలోనే తమను కొనసాగించాలని మహిళాసంఘం పోలీసులు ముక్తకంఠంతో కోరారు. ఈమేరకు మంగళవారంనాడు బల్లిపుట్టుగ గ్రామములో జిల్లాపరిషత్ చైర్మన్, అలానే ఇచ్ఛాపురం నియోజకవర్గ సమన్వయకర్త పిరియా విజయసాయిరాజుకు నియోజకవర్గానికి చెందిన పలువురు మహిళా పోలీసుల బృందం వినతిపత్రం అందిస్తూ మేమంతా సచివాలయాల పరిధిలో సచివాలయాల సేవలతోపాటు ఎన్నికలు విధులు, ఐసిడిఎస్ విధులు, అలానే పోలీసుశాఖ విధులు, గ్రామ సంరక్షణ విధులువంటి నిర్విరామముగా చేస్తున్నామని తెలిపారు. మహిళాసాదికారితే ధ్యేయంగా పనిచేస్తున్నామని తెలిపారు. అయితే మాలో కొంత స్వార్ధపూరిత రాజకీయాలతో మమ్మల్ని పోలీసుశాఖ విధులునుంచి తప్పించడం కోసం కోర్టుల్లో కేసులు వేసి మాకు అన్యాయం చేయడానికి ప్రయత్నిస్తున్నారని అన్నారు. కనుక ప్రభుత్వం వారు మాకు పోలీసుశాఖ విధుల్లోనే కొనసాగేలా కృషిచేయాలంటూ కోరారు. ప్రతినిధులు షేక్ మధర్బీ సూర్యకుమారి, ఉషారాణి, యామని, శ్రీదేవి, శారధ, సుశీలతో పాటు మహిళాపోలీసు ప్రతినిధులు, అభ్యర్ధులు పాల్గొన్నారు.

## వాలంటీర్ శాంతి సేవలు మరువలేనివి

సోంపేట, ఆగస్టు 1 ప్రభాతవార్త



సోంపేట మండలంలో సిరిమామిడి పంచాయతీ ఎర్రముక్కాం గ్రామంలో వాలంటీర్‌గా పని చేస్తున్న పొట్టి శాంతి సేవలు మరువలేనివని పలువురు ప్రముఖులు ప్రశంసించారు. ప్రతి నెల 1వ తేదీ ప్రభుత్వం ఇచ్చే పింఛన్‌ను వాలంటీర్ శాంతి పంపకాలు చేయగా గ్రామంలో ఉన్న కోనేటి సరస్వతి మరియు చిడిపల్లి దమయంతి అనారోగ్యం పాలై తమ కుమార్తెల దగ్గర ఉన్నారని శాంతి తెలుసుకుని వర్షాన్ని కూడా లెక్క చేయకుండా తన సొంత డబ్బులతో సరస్వతమ్మ తన కుమార్తె దగ్గర రామయ్యాపట్నంలో ఉందని, అదే విధంగా దమయంతమ్మ వజ్రపుకొత్తూరు మండలం మెట్టూరులో తన కుమార్తె దగ్గర ఉందని శాంతి తెలుసుకుని వారి యొక్క కుటుంబ సభ్యుల సమక్షంలో ప్రతి నెల 1వ తేదీన వచ్చే జనగనన్న పింఛను అందజేసింది. శాంతికి పంచాయతీ సర్పంచ్ బైపల్లి ఈశ్వరి, ఎంపీటీసీ పుక్కల్ల సరోజినితో పాటు గ్రామపెద్దలు మరియు యువకులు అభినందించారు. ఈకార్యక్రమంలో శాంతిని కొనియాడుతూ మెట్టా గ్రామపెద్దలు మీ సేవలు మరువలేనివని కొనియాడారు.

## కిడ్నీ బాధితుడుకు యువజన సంఘం ఆర్థిక సాయం

సంతబొమ్మాళి, ఆగస్టు 1 ప్రభాతవార్త



మండల కేంద్రం సంతబొమ్మాళి గ్రామంలో గత కొన్ని రోజులుగా కిడ్నీ వ్యాధితో బాధ పడుతున్న అట్టాడ వేణు అనే వ్యక్తికి స్థానిక యువజన సేవా సంఘం మంగళవారం ఆర్థిక సహాయం అందించారు. నిరుపేద కుటుంబానికి చెందిన వేణు కిడ్నీ వ్యాధికి గురై రెండు రోజులకు ఒకసారి డయాలసిస్ చేయించుకోవల్సి ఉంది. ఈ విషయం సంతబొమ్మాళి యువజన సేవా సంఘం దృష్టికి వెళ్లగా వారు స్పందించి 10,500 రూపాయలు సేకరించారు. ఈ సాయాన్ని బాధితుని ఇంటికి వెళ్లి సంఘం ప్రతినిధులు ఆయనకు అందించారు. యువజన సంఘం సాయం చేసిన నేటికీ ఆరేళ్లు పూర్తి అయిన సందర్భంగా పలువురు సహకారంగా నిలుస్తున్న యువజన సంఘం ప్రతినిధులు ఈ సందర్భంగా పలువురు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘ ప్రతినిధులు అట్టాడ సాయికుమార్, కూచెట్ల భానుప్రకాష్, కొన్న రాము, పృథ్వి భీమారావు, నారాయణ, గణపతి తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ పాఠశాలను ఎం‌ఈఓ ఆకస్మిక తనిఖీ

సంతబొమ్మాళి, ఆగస్టు 1 ప్రభాతవార్త




సంతబొమ్మాళి ఆదర్శ పాఠశాలను ఎంఈఓ అర్జునుడు మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ముందుగా పాఠశాల రికార్డులు, హాజరు పట్టీలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఫార్మేటివ్ అసెస్మెంట్ 1 (ఎఫ్‌ఏ 1) పరీక్షల నిర్వహణ ఏ విధంగా జరుగుతుంది మరియు పాఠశాలలో ఉపాధ్యాయులు ఏ విధంగా పరీక్షలు నిర్వహిస్తున్నారు అనే విషయాన్ని మండల విద్యాశాఖ అధికారి అర్జునుడు సంతబొమ్మాళి ఆదర్శ ప్రాథమిక పాఠశాలలను ఆకస్మికంగా సందర్శించి పరిశీలించారు. పాఠశాలలో ఉపాధ్యాయుల హాజరు, వివిధ రికార్డులు పరిశీలించి సంతృప్తి వ్యక్తపరిచారు. ప్రశ్నాపత్రాలు విద్యార్థులకు తగ్గట్టు పాఠశాలకు చేరాయా లేదో విచారించి తెలుసుకున్నారు. విద్యార్థులు ఏ విధంగా సిబిఏఎస్ పరీక్షలు రాస్తున్నారు పరిశీలించి తెలుసుకున్నారు. ఈ పరిశీలనలో ఎంఈఓతో పాటు ప్రధానోపాధ్యాయులు డాక్టర్ అంగూరు రామారావు, ఉపాధ్యాయులు ఎల్.వెంకటరమణ, పావని, వెంకటరమణ పాల్గొన్నారు.

## పేద ప్రజల అభ్యున్నతే సిఎం ధ్యేయం

**ఇంటింటికి మంచినీటి పథకం ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఏపీ స్పీకర్ తమ్మినేని సీతారాం**

ఆమదాలవలస, ఆగస్టు 1 ప్రభాతవార్త



పేద ప్రజల అభ్యున్నతే ధ్యేయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పలు సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రజలకు అందిస్తున్నారని ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి తమ్మినేని సీతారాం పేర్కొన్నారు. ఆమదాలవలస మండలం పరిధిలోని సుమారు 64 లక్షల నిధులతో మునగవలసలో సుమారు 61 లక్షలతో దన్నాపేటలో, సుమారు 47.37 లక్షల నిధులతో సంత కొత్తవలస గ్రామంలో జలజీవన్ మిషన్ ద్వారా ఇంటింటికి మంచినీటి కొళాయి కార్యక్రమానికి మంగళవారం స్పీకర్ తమ్మినేని సీతారాం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు, డీఈఈ సూర్యనారాయణ, ఏఈ చంద్రమౌళి, ఎంపీడీఓ వాసుదేవరావు, రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవినాగ్, పిఏసిఎస్ అధ్యక్షులు గురుగుబిల్లి శ్రీనివాసరావు, స్థానిక సర్పంచ్ రాయి చిన్నారావు, స్థానిక నాయకులు దన్నాన సత్యన్నారాయణ, దన్నాన రవి, బూరి రామినాయుడు, తదితర వైఎస్సార్ పార్టీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రైతాంగానికి చేయూతగా నిలుస్తున్న సీఎం

**తొగరాం సర్పంచ్ తమ్మినేని వాణి సీతారాం**

ఆమదాలవలస, ఆగస్టు 1 ప్రభాతవార్త



అతి ప్రధానమైన రంగాల్లో ప్రాథమిక రంగంగా గుర్తింపు పొందిన వ్యవసాయ రంగానికి వెన్నెముక వారైనటువంటి రైతన్నకు వ్యవసాయ సాగుకు కొత్త పుంతలు తొక్కిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నేతృత్వంలో వైఎస్సార్ సర్కార్ యావత్ రైతాంగానికి అండగా నిలవాలని తొగరాం సర్పంచ్ తమ్మినేని వాణి సీతారాం అన్నారు. మంగళవారం ఆమదాలవలస మండలం తొగరాం గ్రామంలో రైతు భరోసా కేంద్రం వద్ద పలువురు రైతులకు సబ్సిడీతో కూడిన ఎరువులను పంపిణీ చేసే కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత నాలుగేళ్ల రాష్ట్రంలో సాగు విస్తీర్ణం క్రమేపీ పెరిగిందన్నారు. పంట దిగుబడులు కూడా క్రమంగా మెరుగయ్యాయన్నారు. వ్యవసాయ రంగాన్ని నమ్ముకున్న రైతాంగానికి అన్ని విధాలుగా ఆదుకుంటూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రతి ఒక్క రైతు గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ తమ్మినేని శ్రీరామ్మూర్తి, స్థానిక రైతులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## మండల విద్యాసంక్షేమ అధికారికి సన్మానం

**ఉత్తమ సేవలకు చక్కని సత్కారం**

ఆమదాలవలస, ఆగస్టు 1 ప్రభాతవార్త



గతంలో మండల విద్యాశాఖ అధికారులుగా ఉత్తమ సేవలు అందించిన అధికారులకు చక్కని సత్కారం చేసి వీడ్కోలు చెప్పారు. ప్రస్తుతం విద్యాశాఖ అధికా రులు రాజేంద్రప్రసాద్, రంగరాజులు ఆధ్వర్యంలో ఎంపీడీఓ అధ్యక్షతన మండల విద్యాశాఖ అధికారిగా విశేష సేవలందించిన దుప్పల రామారావు, పదోన్నతిపై విశాఖపట్నం జిల్లా సీతమ్మధారకు బదిలీ అయ్యారు. గతంలో ప్రభుత్వం మండల విద్యాసంక్షేమాధికారిగా ఎపీఎంలను నియమించి నాన్ అకడమిక్ యాక్టివిటీస్‌పై, నాడు నేడు పాఠశాలల అభివృద్ధి, జగనన్న గోరుముద్ద, జగనన్న విద్యాకానుకలు, అమ్మఒడి, డ్రాప్స్‌ను తిరిగి పాఠశాలలో చేర్పించుట, తదితర కార్యక్రమాలపై మండలంలో చక్కగా పని చేసి విద్యాశాఖకు సేవలందించిన మండల విద్యాసంక్షేమాధికారి పైడి కూర్మారావును మండల మున్సిపల్ ఉపాధ్యాయులు పుష్పగుచ్ఛం అందించి దుశ్శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా శ్రీకాకుళం విద్యాశాఖ అధికారి కృష్ణారావు గతంలో ఆమదాలవలసలో ఇన్‌చార్జ్‌గా వ్యవహరించినందున అతనిని కూడా ఉపాధ్యాయులు పుష్పగుచ్ఛం అందించి దుశ్శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా శ్రీకాకుళం విద్యాశాఖ అధికారి కృష్ణారావు గతంలో ఆమదాలవలసలో ఇన్‌చార్జ్‌గా వ్యవహరించినందున అతనిని కూడా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అన్ని ఉపాధ్యాయ సంఘాలు, ఎమ్మార్సీ సిబ్బంది, సిఆర్‌పిలు, ప్రధానోపా ధ్యాయులతో పాటు మున్సిపల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆ క్రీడా మైదానం ఎర్రముక్కాం ఉన్నత పాఠశాలకు చెందినదే : మంత్రి సీదిరి

మందస, ఆగస్టు 1 ప్రభాతవార్త



గత కొన్నాళ్లుగా ఎర్రముక్కాం గ్రామం ఉన్నత పాఠశాలకు చెందిన ఆట స్థలంపై నెలకొన్న సందిగ్ధతను మంత్రి అప్పలరాజు పటాపంచలు చేస్తూ విద్యార్థులు ఆడుకునే ఆట స్థలం ఎల్లప్పుడూ ఆ ఉన్నత పాఠశాలకే చెందుతుందని హామీ ఇచ్చారు. సిరిమామిడి పంచాయతీలో ఉన్న ఎస్సీ కుటుంబాలకు న్యాయం జరుగుతుందని ఆయన హామీ ఇచ్చారు. ఆట స్థలాలు ద్వారానే విద్యార్థుల్లో మానసిక, శారీరక ఉద్దేశం కలిగి ఉత్తమమైన పౌరులుగా తీర్చిదిద్దే అవకాశాలు ఉన్నందున అటువంటి ఆట స్థలాలపై ఎటువంటి ఆక్రమణాలు జరగకుండా చూసుకునే బాధ్యతను తమపై ఉందని తెలిపారు. ఆట స్థలం వివాదంలో తక్షణ చర్యలుగా గ్రామంలో ఉన్న వివిధ సంఘాలు, ఎంపీటీసీలు సహకారంతో వివాదం ఇంతటితో సద్దుమణిగిందని సిరిమామిడి సరపంచ్ బైపల్లి కామేశ్వరరావు తెలిపారు. అదే విధంగా సర్పంచ్ మాట్లాడుతూ క్రీడా మైదానం అన్ని హక్కులు కూడా ఉన్నత పాఠశాల ఎర్రముక్కాం గ్రామానికి ఉన్నాయని మంత్రికి వివరంగా తెలియజేశారు. గతంలో జరిగిన తప్పులు పునరావత్రృతం కాకుండా తోడ్పడిన అన్ని వర్గాల ప్రజలకు ధన్యవాదాలు తెలియజేశారు. గ్రామస్తులు మంత్రి అప్పలరాజుకి ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు పుక్కల కూర్మారావు, గ్రామ సంఘ అధ్యక్షులు పొట్టి సూర్యనారాయణ, గోవింద మేఘనాథం, బైపల్లి పాపారావు, అంబటి రాజారావు, పాఠశాల తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ బి.పాపారావు, యువజన సంఘ సభ్యులు దుమ్ము నవీన్ శివ తదితరులు పాల్గొన్నారు.

## పేదల ప్రభుత్వం ఇది

**పలు అభివృద్ధి పనుల్లో ధర్మాన ప్రసాదరావు -పేదలకు ఇళ్ల పట్టాల పంపిణీ**

**-రెవెన్యూ శాఖా మంత్రి ధర్మాన ప్రసాదరావు**

శ్రీకాకుళం, ఆగస్టు 1 ప్రభాతవార్త



శ్రీకాకుళం నగర పాలక సంస్థకు చెందిన 270 మంది లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేశారు. ఇందుకు సంబంధించి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి ధర్మాన మాట్లాడుతూ నియోజకవర్గం మొత్తం మీద 20వేల పట్టాలు ఇచ్చాము. ఇందుకు రూ.500 కోట్లు ఖర్చు చేశాము. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 12వేల కోట్లు ఖర్చు చేసి 31 లక్షల మందికి ఇంటి పట్టా ఇచ్చి వారి సొంత ఇంటి కల నెరవేర్చిన ఘనత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంది. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం పేద ప్రభుత్వం. మీ అవసరాలు తెలుసుకుని వాటిని పరిష్కరించే దిశగా ఈ నాలుగేళ్లు ముందుకు వెళ్లాము. ఎవరి దగ్గర మోకరిల్లకుండా దర్జాగా బతికెల గడిచిన నాలుగేళ్లలో పౌరుల జీవన ప్రమాణాలను సమున్నతంగా తీర్చిదిద్దాము. సమాజంలో ఉన్న అన్ని వర్గాల వారి జీవన ప్రమాణాలు పెరిగిన నాడే అభివృద్ధి అని అంటారు. ఇంతకు ముందు పని చేసిన నాయకులు, పాలన చేసిన నాయకులు ఎందుకు ప్రజల జీవన ప్రమాణాలు పెంచలేదు? అని ప్రశ్నిస్తున్నాను. ఎందుకు వారి కనీస అవసరాలు తీర్చలేదని ప్రతిపక్షాలను ప్రశ్నిస్తున్నాను. ఇవి చేయొద్దు అన్నవారికి మళ్లీ అధికారం ఇస్తే చేస్తారా? ఒక్కసారి ఆలోచించండి. మేలు చేసే ప్రభుత్వానికి మద్ధతు ఇవ్వండి. ఇళ్ల విషయంలో ఒక్క పైసా ఖర్చు చేయని చంద్రబాబుకు పేదల ఇళ్ల కోసం ప్రభుత్వం చేస్తున్న మంచి గురించి మాట్లాడే అర్హత లేదని అన్నారు. ప్రజాధనం వృధా చేస్తున్నారని ప్రతిపక్ష నాయకులు ఆరోపణలు చేస్తున్నారు. కానీ రాజ్యాంగంలో చెప్పిన దాని ప్రకారం అన్ని అవకాశాలు అందరికీ అందాలి. ఆ విధంగానే ముందుకు వెళ్తున్నాము. ప్రజల స్థాయిని పెంచుతున్నాం. ఇంకా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఏడాది అధికారంలో ఉంటుంది. ఒక్కరూ కూడా సొంత ఇళ్లు లేకుండా ఉండకూడదు అనే తపన మాలో ఉంది. ప్రభుత్వం ఇస్తున్నది సెంటు భూమి అని ప్రతిపక్షం అంటుంది. గడచిన పాలనలో ఎందుకు ఆ సెంటు భూమి అయినా ఇవ్వలేదు అని నేను ప్రశ్నిస్తున్నాను. పేదల కోసం విపక్ష నేత చంద్రబాబు ఏనాడైనా ఎకరా భూమి అయినా కొన్నారా? లేదు కదా! ఇంకా ప్రజలను మోసం చేయాలని చూస్తున్నారని మంత్రి ధర్మాన పేర్కొన్నారు. తహాశీల్దార్ వెంకటరావు, వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షులు సాదు వైకుంఠరావు, చల్ల అలివేలు మంగ తదితరులు పాల్గొన్నారు.

## మహోన్నత లక్ష్యంతో జగనన్న సురక్ష కార్యక్రమం

**జిల్లాలో జగనన్న సురక్ష ద్వారా 3,27,343 ధృవపత్రాలు ఉచితంగా పంపిణీ -జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్**

శ్రీకాకుళం, ఆగస్టు 1 ప్రభాతవార్త




అర్హత ఉండి కూడా ఎవరూ ప్రభుత్వ పథకాలు అందకుండా ఉండకూడదన్న మహోన్నత లక్ష్యంతో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని జూలై 1న లాంఛనంగా ప్రారంభించిందని జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ పత్రిక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ పాఠశాలలు, కాలేజీల ప్రారంభం, అడ్మిషన్ల నేపథ్యంలో విద్యార్థులు ఎవరూ ఇబ్బందులు పడకూడదని సురక్ష శిబిరాల్లో వివిధ ధృవీకరణపత్రాలను కూడా మంజూరు చేయడం జరిగిందన్నారు. వివిధ శాఖలు జారీ చేసే 11 రకాల ధృవీకరణపత్రాలను ఎటువంటి యూజర్ చార్జీలు లేకుండా అక్కడికక్కడే ప్రజలకు అందజేయడం జరిగిందన్నారు. అయితే ఈకార్యక్రమం ప్రారంభమైన మొదటి రోజు నుంచే ప్రజల దగ్గర నుంచి విశేషమైన స్పందన లభించిందన్నారు. జూలై 31వ తేదీ నాటికి మొత్తం 732 సచివాలయాల పరిధిలో ఉన్న 7,33,037 కుటుంబాల నుంచి 3,27,343 వినతలు వస్తే అక్కడికక్కడే పరిష్కారమయ్యాయన్నారు. మొత్తం 12,503 మంది వాలంటీర్లు జగనన్న సురక్ష శిబిరాల కోసం తమ క్లస్టర్లలోని 6,75,707 ఇళ్లలో సర్వే నిర్వహించారన్నారు. అంతేకాదు అధికారులు రెవెన్యూ 3,04,023, ఆధార్ 19,705, పౌరసరఫరాలు 2392, గ్రామ వార్డు సచివాలయ 527, వైద్య ఆరోగ్యం మరియు కుటుంబ సంక్షేమం శాఖ 314, వ్యవసాయశాఖ 162, రిజిస్ట్రేషన్ మరియు స్టాంపులు 116, గ్రామీణాభివృద్ధి 70, పురపాలక పరిపాలన 19, కార్మిక శాఖ 6, ఎపిడిసిఎల్ 5, పోలీస్ 4 శాఖల ద్వారా సర్టిఫికేట్లు జారీ చేయడం జరిగిందన్నారు. ప్రజలు రోజుల తరబడి ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగి పనులు కాక ఇబ్బందులు పడే రోజులు పోయాయని అధికారులతో పని ఉన్నా సులభంగా పూర్తవుతున్నాయని ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు. అంతే కాదు ఇంకా ఎవరైనా అర్హత ఉండి కూడా పథకాలు అందకపోతే వెంటనే స్థానికంగా ఉన్న వాలంటీర్‌ను కానీ, గ్రామ, వార్డు సచివాలయాల అధికారులను గాని సందర్శించి అర్హత కలిగిన లబ్ధిదారులు పథకాలు పొందాలన్నారు.

## ఏసీబీకి చిక్కిన మున్సిపల్ ఆర్ఐ

**-రూ.20వేలతో ఫిర్యాద ఇంటి వద్ద చిక్కిన ఉద్యోగి**

శ్రీకాకుళం, ఆగస్టు 1 ప్రభాతవార్త



నగరపాలక సంస్థ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ ఐతం గౌరీశంకర్‌ను రూ.20వేలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. ఏసీబీ డిఎస్పీ మూర్తి కథనం మేరకు బలగ హడ్కో కాలనీలోని భరత్ నగర్‌కు చెందిన తమ్మినేని పురుషోత్తమరావు తన భార్య పేరుతో ఉన్న 293 చదరపు అడుగుల ఖాళీ స్థలంలో ఇల్లు నిర్మాణానికి నిర్ణయించారు. ఇందుకు ప్లాన్ రావాలంటే ముందుగా ఖాళీ స్థలానికి వేకెంట్ ల్యాండ్ టాక్స్ చెల్లించాల్సి ఉండడంతో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ గౌరీశంకర్‌ను 15 రోజులు క్రితం కలిసి ధరఖాస్తు చేసుకున్నారు. ధరఖాస్తును పరిశీలించిన గౌరీశంకర్ మొదట రూ.30వేలు డిమాండ్ చేశారు. లంచం ఇవ్వకుండా ఫైల్ క్లియరెన్స్ చేయడం కుదరదని చెప్పడంతో పురుషోత్తమరావు రూ.20వేలు ఇవ్వడానికి అంగీకరించి ఏసీబి అధికారులకు సమాచారం చేరవేశారు. పురుషోత్తమరావు ఇటీవల కంటికి శస్త్రచికిత్స చేయించుకోవడంతో విఎల్‌టీ క్లియరెన్స్ కోసం రూ.20వేలు సిద్ధం చేసి హడ్కో కాలనీలో ఉన్న నివాసానికి రావాలని ఆర్ఐ గౌరీశంకర్‌కు సమాచారం పంపించారు. పురుషోత్తమరావు నుంచి గౌరీశంకర్ లంచం తీసుకుంటుండగా అప్పటికే అక్కడ మాటు వేసిన ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. అనంతరం ఆయన నివాసంలోను, కార్పోరేషన్ కార్యాలయంలోను సోదాలు నిర్వహించారు. ఈ దాడిలో సీఐలు హరి, భాస్కరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

## అన్నా క్యాంటీన్‌లకు రూ.20వేలు వితరణ

కోటబొమ్మాళి, ఆగస్టు 1 ప్రభాతవార్త



టెక్కలి, కోటబొమ్మాళిలో నిర్వహిస్తున్న అన్నా క్యాంటీన్‌లకు టెక్కలి నియోజకవర్గం శాసనసభ్యుడు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు చిన్న నాటి మిత్రుడు, నరసన్నపేటకు చెందిన సూరపు భీమారావు, వైశ్యరాజు కృష్ణంరాజులు క్యాంటీన్‌లకు కావల్సిన సామాగ్రి నిమిత్తం 20వేల రూపాయలు స్థానిక టీడీపీ కార్యాలయానికి అందజేశారు. అలాగే వారిరువురు అచ్చెన్నాయుడును మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. వారి కుటుంబ సభ్యులకు నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

శ్రీకాకుళం వార్త 25 Glorious years

## క్రియాశీల సభ్యత్వ కిట్లు పంపిణీ

మెళియాపుట్టి, ఆగస్టు 1 ప్రభాతవార్త



రట్టిని గ్రామంలో మంగళవారం జనసేన పార్టీ క్రియాశీల సభ్యత్వం తీసుకున్న వారికి కిట్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. గ్రామంలో సుమారు 120 మంది జనసేన పార్టీ క్రియాశీల నమోదు చేయించుకున్నారు. వారికి పవన్‌కళ్యాణ్ ఆదేశాల మేరకు గ్రామంలో క్రియాశీల సభ్యత్వం కిట్లు పంపిణీ చేపట్టారు. కార్యక్రమంలో జనసైనికులు మరియు వీరమహిళలు పాల్గొన్నారు. సహాయం చేసి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా జనసేన పార్టీ తరపున ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో చింతల ప్రశాంత్, శంకర్, సింహాచలం, రాము, తేజేశ్వరరావు, సునీల్, చరణ్, తదితరులు పాల్గొన్నారు.

## పాతపట్నం గ్రామాల్లో గడపగడపకు మన ప్రభుత్వం

పాతపట్నం, ఆగస్టు 1 ప్రభాతవార్త



పాతపట్నం మండల కేంద్రంలో రెండవ సచివాలయంకు చెందిన దుర్గమ్మ కాలనీ రెండవ లైన్, టీచర్స్ కాలనీలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాతపట్నం శాసనసభ్యురాలు రెడ్డి శాంతి పాల్గొని ప్రతి ఇంటికి వెళ్లి జగనన్న పథకాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం, ప్రజా సంక్షేమం కోసం అనునిత్యం కష్టపడుతున్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి అందరూ ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల పార్టీ అధ్యక్షుడు సవిరిగాన ప్రదీప్, ఎఎంసి చైర్మన్ కొండాల అర్జునరావు, జెసిఎస్ కన్వీనర్ ఏనుగుతల సూర్యం, సర్పంచ్‌లు నల్లి జగదీశ్వరరావు, డి.చిన్నారావు, ప్రతినిధులు సవిరిగాన శ్రీనివాసరావు, పణుకు మోహనరావు, ఎం.తాతయ్య మాస్టారు, కర్రి లక్ష్మీనారాయణ, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి గోకవలస రాము, మజ్జి వరదరాజు, అందవరపు రాజు, తూర్పుకాపు జిల్లా నాయకులు టంకాల సుధాకర్, కమిటీ సభ్యులు పడ్డ నేతాజీ, సవిరిగాన కృష్ణారావు, పోలుబోతు బుడ్డు, కనకల బైరాగి, కనకల నీలకంఠం, నడిమింటి నారాయణరావు, మండలస్థాయి అధికారులు, సచివాలయం సిబ్బంది, కన్వీనర్లు, గృహ సారధులు, సచివాలయ వాలంటీర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## సచివాలయం వ్యవస్థ దేశానికే ఆదర్శం

ఇచ్ఛాపురం, ఆగస్టు 1 ప్రభాతవార్త



సచివాలయం వ్యవస్థ దేశానికే ఆదర్శమని జిల్లాపరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ అన్నారు. లొద్దపుట్టి పంచాయతీలో 40లక్షల ఉపాధి హామీ నిధులతో నిర్మించిన గ్రామ సచివాలయం భవనాన్ని ప్రారంభించారు. ఐసిడిఎస్ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌సి నర్తు రామారావు, రెడ్డిక కార్పోరేషన్‌చైర్మన్ దుక్క లోకేశ్వరరెడ్డి, ఎంపిపి బోర పుష్ప, జెడ్పీటీసీ ఉప్పాడ నారాయణమ్మ, సర్పంచ్ ఆశి సులోచన, ఎంపీటీసీ పిట్ట హేమలత, ఆశి మందాకిని, కారంగి మోహనరావు, ఉప్పాడ రాజారెడ్డి, ఆశి పురుషోత్తం, పిట్ట మామయ్య, పాతిర్ల రాజశేఖర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## మున్సిపల్ కార్యాలయం ముట్టడి

ఇచ్ఛాపురం, ఆగస్టు 1 ప్రభాతవార్త

మున్సిపల్ పారిశుధ్య కార్మికులు మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడించారు. కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గేట్ వద్ద బైఠాయించి అధికారులను, సిబ్బందిని అడ్డుకున్నారు. సమాన పనికి సమాన వేతనం, ఆప్‌కాస్ రద్దు, ఉద్యోగుల క్రమబద్ధీకరణ తదితర అంశాలపై డిమాండ్ చేశారు. సంక్షేమ పథకాలు అమలు చేయాలని, కార్మికులకు రక్షణ కల్పించాలని, హెల్త్ కార్డులు మంజూరు చేయాలని కోరారు. యూనియన్ నాయకులు రమేష్ పట్నాయక్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో టౌన్ ఎస్సై గోవిందరావు పాల్గొని సిబ్బందికి సర్దిచెప్పి కమిషనర్ ఎన్.రమేష్‌ను, అధికారులను విధులకు హాజరయ్యేలా చేశారు.

## మున్సిపల్ కార్మికులు మెరుపు దాడి!

రాజాం, ఆగస్టు 1 ప్రభాతవార్త



మున్సిపాలిటీ పరిధిలో కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు కార్యాలయంపై మెరుపుదాడి చేసి కమిషనర్‌తో పాటు ఇతర ఉద్యోగస్తులను ఎవరినీ కూడా కార్యాలయం లోపలికి వెళ్లకుండా దిగ్బంధం చేశారు. వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఎన్నికల ముందు పాదయాత్రలో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కార్మికులతో వెట్టిచాకిరి చేయిస్తున్నారని సిఐటియు నాయకులు రామ్మూర్తినాయుడు ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. తక్షణమే ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చకపోతే ఈ నెల 7న కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తామని, అక్కడ కూడా సమస్య పరిష్కారం కాకపోతే 26న జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో ఛలో విజయవాడ కార్యక్రమాన్ని తలపెట్టి ధర్నాలు చేపడతామని, అక్కడ కూడా మా సమస్యలు పరిష్కారం కాకపోతే రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో సమ్మెకు దిగుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా కార్యదర్శి సిహెచ్ రామ్మోహన్ నాయుడు, మున్సిపల్ ఒప్పంద, పొరుగు సేవలు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ సర్పంచ్‌ల ధర్నా విజయవంతం చేయండి

రేగిడి, ఆగస్టు 1 ప్రభాతవార్త



ఆగస్టు 10వ తేదీన ఏలూరులో బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి నాయకత్వంలో జరగనున్న గ్రామ సర్పంచ్‌ల ధర్నాను పార్టీలకు అతీతంగా ప్రతి గ్రామ సర్పంచ్ హాజరై విజయవంతం చేయాలని రాజాం పట్టణశాఖ బిజెపి అధ్యక్షుడు మిత్తిరెడ్డి మధుసూదనరావు కోరారు. ఈ మేరకు ఆయన ఉంగరాడమెట్ట వద్ద స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలు అనే ఉద్దేశ్యంతో కేంద్ర ప్రభుత్వం గ్రామాలకు మౌళిక సదుపాయాలు అభివృద్ధి కొరకు 14, 15 ఆర్థిక సంఘం నిధులు ఇస్తున్నారని కానీ రాష్ట్ర ప్రభుత్వం ఆ నిధులను ఏ గ్రామ సర్పంచ్‌కు తెలియకుండా దారి మళ్లిస్తుందని దుయ్యబట్టారు. ఆ విధంగా దారి మళ్లించి చేయవల్సిన అభివృద్ధి పనులకు ఆటంకం కలిగించే విధంగా చేస్తుందని అన్నారు. కావున బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి నాయకత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ సర్పంచ్‌లకు మద్ధతు ఇస్తూ ఆగస్టు 10వ తారీఖున ఏలూరులో భారీ ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని కావున పార్టీలకు అతీతంగా ప్రతి గ్రామ సర్పంచ్ హాజరై ఈ ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈయనతో పాటు బిజెపి నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## మళ్లీ గ్రామంలోకి ఏనుగులు యధాతధం

రేగిడి, ఆగస్టు 1 ప్రభాతవార్త



మండలం సరసనపల్లి గ్రామంలోకి శుక్రవారం ప్రవేశించిన ఏనుగులు రెవెన్యూ, పోలీస్, ఫారెస్ట్ అధికారుల చొరవతో ప్రజలను అప్రమత్తం చేసి ఊపిరి తీసుకునేలా చొరవ తీసుకున్న మాట తెల్సిందే. కానీ అధికారులకు మళ్లీ శాపంలా మారింది. సోమవారం రాత్రి మరలా గ్రామంలోకి యధాతధంగా ఏనుగులు మళ్లీ ప్రవేశించాయి. గ్రామస్తులకు మరల కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నాయి. అదే గ్రామానికి చెందిన రైతు పైల దామోదరరావు వరి కోత మిషన్‌పై ఏనుగులు దాడి చేశాయని విఆర్వో రామకృష్ణ తెలిపారు. తహాశీల్దార్ టి.కళ్యాణ్ చక్రవర్తి స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ మరలా గ్రామంలోకి ఏనుగులు ప్రవేశించాయని గ్రామంలో స్థానిక సిబ్బందిని ఉంచడం జరిగిందని గ్రామంలో అప్రమత్తం చేయడం జరుగుతుందని తెలిపారు. స్థానిక ఎస్సై శ్రీనివాస్ మాట్లాడుతూ యధాతధంగా 144 సెక్షన్ ఏనుగులు పూర్తిస్థాయిలో రేగిడి మండల పరిసర ప్రాంతాల నుంచి వెళ్లినంత వరకు 144 సెక్షన్ గ్రామంలో అమలులో ఉంటుందని తెలిపారు. ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని ఎటువంటి సమస్య ఉన్నా తక్షణమే తమకు తెలియజేయాలని తహాశీల్దార్ కళ్యాణ్‌చక్రవర్తి, ఎస్సై శ్రీనివాసులు తెలిపారు.

## సెప్టెంబర్‌లో సిఎం జగన్ పాతపట్నంలో పర్యటన

పాతపట్నం, ఆగస్టు 1 ప్రభాతవార్త

పాతపట్నం నియోజకవర్గంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సెప్టెంబర్ నెలలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవం చేపడతారని స్థానిక ఎమ్మెల్యే రెడ్డి శాంతి ప్రకటనలో పేర్కొన్నారు. వంశధార నిర్వాసితుల నష్టపరిహారం పూర్తిగా చెల్లించడం జరుగుతుందని ఆమె అన్నారు.

ఎన్నికల నేపథ్యంలో..

# శ్రీలంక లేదా యుఎఇల్లో వచ్చే ఐపిఎల్ సీజన్!

**న్యూఢిల్లీ:** ఇండియన్‌ప్రీమియర్‌లీగ్ 2024 సీజన్ దేశం బయట జరిగే అవకాశాలే ఎక్కువ ఉన్నాయి. ఓవైపు లోక్‌సభ ఎన్నికలు, మరోవైపు 2024 టి20 ప్రపంచకప్ షెడ్యూలు నేపథ్యంలోఐపిఎల్ 2024 సీజన్‌నిర్వహణ బిసిసిఐకి కొంతతలనొప్పులు తెస్తోంది. ఐపిఎల్‌సహజంగానే మార్చి చివరి వారంలోప్రారంభం అయి మే చివరిలో ముగుస్తుంది. అయితే జూన్4నుంచి టి20ప్రపంచకప్ 2024 నిర్వహిస్తామని ఐసిసివెల్లడించింది. దాంతోప్రపంచకప్‌కోసం ఆదేశాల ఆటగాళ్లు 30 రోజులు ముందుగానేఐపిఎల్‌ను వీడాల్సి ఉంది. భారత జట్టు కూడా కనీసం 20 రోజులముందు సన్నద్ధతను మొదలు పెట్టాలి. ఇప్పటికే ఐపిఎల్‌కారణంగా భారత జట్టు ఐసిసి టోర్నీలు గెలవడంలేదనే విమర్శలున్నాయి.




ఈక్రమంలోనే ఐపిఎల్ 2024 సీజన్ నిర్వహణ బహుశా శ్రీలంకలో జరిపే వీలును పరిశీలిస్తున్నట్లు సమాచారం. ఐపిఎల్ సీజన్ ముందుకు జరుపుదామంటే ఇంగ్లండ్‌తో ఐదు టెస్టులసిరీస్‌ను భారత్ జనవరి 25నుంచి మార్చి 11వరకూ ఆడాలి. ఈ టెస్ట్ సిరీస్‌నేపత్యంలో మార్చి మూడోవారంలోనే ఐపిఎల్‌ను ప్రారంభించే పరిస్థితులున్నాయి. లోక్‌సభ ఎన్నికల షెడ్యూలు విడుదలయితే మ్యాచ్‌లకు అనుమతులుఇవ్వరు. ఈ సారి కూడా యుఎఇ లేదా శ్రీలంక వేదికగా ఐపిఎల్ నిర్వహణకు బిసిసిఐ పెద్దలు ఆలోచనచేస్తున్నారు. ఐపిఎల్ 56 రోజులు జరుగుతుంది. కానీ 45రోజుల్లోనే టోర్నీని ముగించేందుకు ప్లాన్‌చేస్తుఃన్నారు. డబుల్ హీడర్‌మ్యాచ్‌లు ఎక్కువ నిర్వహించేందుకు యోచిస్తోంది. అక్టోబరులో జరిగే వన్డే ప్రపంచకప్ తర్వాతనే ఐపిఎల్ 2024 పై ఆలోచనచేస్తామని బిసిసిఐ అధికారి ఒకరు తెలిపారు. ఈ ఏడాది డిసెంబరులో ఐపిఎల్ 2024 మినీ వేలం జరుగుతుంది. గతంలో లోక్‌సభ ఎన్నికలు జరిగినపుడు కూడా విదేశాల్లోనే ఐపిఎల్ నిర్వహించారు. ఈసారి కూడా లోక్‌సభఎన్నికలు పూర్తయ్యేవరకూ మ్యాచ్‌లను యుఎఇ లేదా శ్రీలంక వేదికలుగా నిర్వహిస్తేనే మేలని బిసిసిఐ ఆలోచిస్తున్నట్లు సమాచారం.




# చివరి అంతర్జాతీయ మ్యాచ్‌లో బ్రాడ్ చివరి సిక్సర్!

## యాషెస్ సిరీస్ సమం

**లండన్:** యాషెస్ 2023 సిరీస్‌ను ఎట్టకేలకు ఇంగ్లండ్ సమం చేయగలిగింది. ఐదో టెస్టులో గెలిచి సిరీస్‌ను సమంచేసింది. చివరి అంతర్జాతీయ టెస్టుమ్యాచ్ ఆడుతున్న స్టువర్ట్ బ్రాడ్‌కు ఘనంగా సెండాఫ్ ఇచ్చింది. యాషెస్ సిరీస్‌కు ఎందుకంత క్రేజో మరోసారి ఇంగ్లండ్‌నిరూపించింది. నువ్వానేనా అన్నట్లు సాగిన ఈ సిరీస్‌లో చివరికి ఆస్ట్రేలియా, ఇంగ్లండ్, రెండు జట్లూ 2:2తో సమ ఉజ్జీలుగా నిలిచాయి. యాషెస్ ఐదో టెస్టులో 49 పరుగుల తేడాతో విజయం సాధించి సిరీస్‌ను 2:2తో సమంచేసింది. సిరీస్‌లోభాగంగా తొలిరెండు టెస్టుల్లో ఓడి 0-2తో వెనకబడిన ఇంగ్లండ్ క్రమేపీ పుంజుకుంది. మూడో టెస్టు, ఐదో టెస్టులో గెలిచి సొంతగడ్డపై సిరీస్‌ను సమంచేసింది. ఈమ్యాచ్‌లో తన చివరి బంతిని సిక్సర్‌గా మలిచిన స్టువర్ట్‌బ్రాడ్ తానువేసిన చివరిబంతికి వికెట్‌తీసుకుని ఘనంగా అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికాడు.

క్రికెట్‌చరిత్రలోనే మరిచిపోలేని ఘనతను సొంతంచేసుకున్నాడు. 249 పరుగుల లక్ష్యంతో ఆసీస్ పది వికెట్లు తీయడమే లక్ష్యంగా ఇంగ్లండ్ జట్లు ఐదో రోజు ఆటను ప్రారంభించాయి. 3894 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించేక్రమంలో 135/0 ఓవర్‌నైట్ స్కోరు వద్ద చివరిరోజు ఆటను ప్రారంభించిన ఆసీస్ తొలి సెషన్‌లోనే షాక్ తిన్నది. ఈదశలో స్మిత్ 54, ట్రావిస్ హెడ్ 43 పరుగులతో జట్టును కొంత ఆదుకున్నారు. లంచ్ బ్రేక్‌కు ఆసీస్ 238/3గా నిలిచింది. వర్షంతో ఆటకు అంతరాయం కలిగింది. ట్రావిస్ హెడ్‌తర్వాత స్వల్ప వ్యవధిలోనే స్మిత్, మిచెల్‌మార్ష్, మిచెల్ స్టార్క్‌లు వెనుదిరిగారు. మిగిలిన బ్యాటర్లుకూడా ఇంగ్లండ్ బౌలింగ్‌కు తలవంచారు. దీనితో 334 పరుగులకు ఆసీస్ ఆలౌట్ అయింది. గత సీజన్‌ను యాషెస్ సొంతంచేసుకున్న ఆసీస్ ఈసీజన్‌లో సిరీస్‌డ్రాగా ముగియడంతో యాషెస్ నిలబెట్టుకుంది. రెండో ఇన్నింగ్‌లో నాలుగు వికెట్లు తీసిన క్రిస్‌వోక్స్ ఇంగ్లండ్ జట్టు విజయంలో కీలకం అయ్యాడు. మొయిన్ అలీ మూడు, స్టువర్ట్‌బ్రాడ్ రెండు వికెట్లు తీసాడు. కాగా ఈమ్యాచ్‌తో రిటైర్ అయిన స్టువర్ట్‌బ్రాడ్ అంతర్జాతీయ కెరీర్‌లో 167 టెస్టుమ్యాచ్‌లు ఆడాడు. 604 వికెఁట్లు తీసాడు. అందులో 20సార్లు ఐదు వికెట్లు, మూడుసార్లు పది వికెట్లు తీసిన రికార్డు ఉంది. వన్డేల్లో 121 మ్యాచ్‌ల్లో కొనసాగి 178 వికెట్లు తీసాడు. టి20ల్లో 56 మ్యాచ్‌ల్లో 65 వికెట్లుతీసాడు. వీడ్కోలు సందర్భంగా ఇంగ్లండ్, ఆస్ట్రేలియా క్రికెటర్లు మొత్తం ఆతనికి అభినందనలు తెలిపారు.

# డ్వేన్‌బ్రావోతో టీమిండియా అలయ్‌బలయ్

**ట్రినిడాడ్:** విండీస్‌తో మూడో వన్డేకోసం టీమిండియా జట్టు మొత్తంట్రినిడాడ్‌చేరింది. ఈక్రమంలోనే ఆదేశ మాజీ దిగ్గజం డ్వేన్‌బ్రావోను కలిసారు. టీమిండియా సభ్యులకు ట్రినిడాడ్‌లోబ్రావో ఆహ్వానం పలికాడు. టీమం సభ్యులంతా బ్రావోతో నవ్వుతూ ముచ్చట్లు సాగించారు. కొందరు అయితే బ్రావోకుమారుడితోకూడా మాట్లాడారు. ఐపిఎల్‌లో ఒకే ఫ్రాంచైజీకి చెందిన రుతురాజ్ గైక్వాడ్, డ్వేన్‌బ్రావోలు చాలా సంతోషంగా గడిపారు. బ్రావో కుమారుడితోకూడా రుతురాజ్‌ముచ్చట్లు పెట్టాడు. జడేజా కూడా ఇదే ఫ్రాంచైజీ ప్లేయర్ కావడంతో బ్రావోతో స్నేహపూర్వక సంభాషణ కొనసాగించాడు.



ఇందుకు సంబంధించిన విడియోను బిసిసిఐ విడుదలచేసింది. మనం ట్రినిడాడ్‌లో ఉన్నపుడు అనే శీర్షికతో విడియోపోస్టు చేసింది. ఇక్కడి బ్రియాన్ లారా స్టేడియంలో భారత్, వెస్టిండీస్ మూడో వన్డేలో పోటీపడుతున్నాయి. తొలి వన్డేలో కష్టపడి నెగ్గిన భారత జట్టు రెండో వన్డేలో అనూహ్యంగా ఓటమి పాలయింద.ఇ దీనితోమూడో వన్డే ఈసిరీస్‌లో కీలకంగా మారింది. వెస్టిండీస్‌నుంచి వచ్చిన బెస్ట్ ఆల్‌రౌండర్లలో డ్వేన్‌బ్రావో ఒకడు.

తన దేశం తరపున 40 టెస్టులు, 164 వన్డేలు, 91 టి20లు ఆడాడు. అన్ని ఫార్మాట్లలో బ్యాటింగ్, బౌలింగ్, పీల్డింగ్ విభాగాల్లో సత్తాచూపించాడు. తర్వాత ఐపిఎల్‌లో కూడా ఒక లెజెండ్‌గా కొనసాగాడు. చెన్నై సూపర్‌కింగ్స్ బౌలింగ్‌కోచ్గఆ కూడా బాధ్యతలు తీసుకున్నాడు. చెన్నై ట్రోఫీ నెగ్గడంలో కీలక పాత్రపోషించాడు




# బుమ్రా కెప్టెన్సీపై భిన్నస్వరాలు

**న్యూఢిల్లీ:** టీమిండియా స్టార్‌పేసర్ జస్‌ప్రీత్‌బుమ్రా పునరాగమనంతోనే కెప్టెన్సీ బాధ్యతలు కట్టబెట్టి బిసిసిఐ కీలకనిర్ణయం ప్రకటించింది. సుమారు ఏడాది తర్వాతమైదానంలోకి వస్తున్న బుమ్రాపై అదనపు ఒత్తిడిపెట్టినట్లుగా ఉందని క్రికెట్ నిపుణులు చెపుతున్నారు. ఐర్లాండ్‌తో ఆగస్టు 18నుంచి జరిగే టి20 సిరీస్‌కు కెప్టెన్‌గా నియమిస్తున్నట్లు బిసిసిఐప్రకటించిన సంగతి తెలిసిందే. వన్డే ప్రపంచకప్ ఉన్న తరుణంలో బుమ్రాపై అనవసర ఒత్తిడి ఎందుకు పెడుతున్నారన్న వాదన తెరపైకి వచ్చింది. కెప్టెన్‌గా భారత జట్టుకు వ్యవహరించడం బుమ్రాకు ఇది రెండోసారి. గతంలో ఇంగ్లండ్‌తో ఐదో టెస్టును భారత్ బుమ్రానాయకత్వంలోనే ఆడింది. బుమ్రా సన్నద్ధతకోసం బిసిసిఐ ఐర్లాండ్‌ను వేదికచేసుకుందని క్రికెట్‌మాజీలు చెపుతున్నారు. ఏడాది తర్వాతమైదానంలోకి వస్తున్న బుమ్రా ఆసియకప్‌కు ముందే తన బౌలింగ్ లయను అందుకోడానికి ఐర్లాండ్ సిరీస్‌ను వినియోగించుకోవాల్సి ఉంది. కెప్టెన్‌గా ఆతడిపై ఎలాంటి అదనపు ఒత్తిడి ఉండబోదని అంచనా. ఇప్పటికే ఇంగ్లండ్ వంటి జట్టుపైనే కెప్టెన్‌గా కొనసాగిన అనుభవం ఉందని బుమ్రా రాణించగలడని మరికొందరు చెపుతున్నారు. ప్రస్తుతం వెస్టిండీస్‌తో టి20 సిరీస్ కెప్టెన్ హార్ధిక్ పాండ్యనే ఐర్లాండ్‌కు కొనసాగించాలని ముందు భావించినా తర్వాత బిసిసిఐ నిర్ణయం మార్చుకుంది. బుమ్రాను ఎంపికచేసింది. ఈసారి బుమ్రా తనకు గాయాలు కాకుండాజాగ్రత్తలు తీసుకోవాలి. అలాగే ఫిట్‌నెస్‌తోపాటే బౌలింగ్ సత్తాను కూడా నిరూపించుకోవాలి. మెగా టోర్నీలకు ముందు బుమ్రాకు కెప్టెన్సీ అప్పగించడం సరైన నిర్ణయం కూడా కాదని అంచనా. అదనంగా ఒత్తిడిపడుతుందని వెల్లడి అవుతోంది. బుమ్రా బౌలింగ్ ఎలా ఉంటుందో తెలియాలంటే మరికొన్ని రోజులు ఆగాలని బుమ్రా చివరిసారిగా జింబాబ్వేతో గత ఏడాది ఆగస్టులో వన్డే మ్యాచ్ ఆడాడు. ఆ తర్వాత క్రీజులో కనిపించలేదు.ప్రస్తుతంఎన్సీలో పూర్తిస్థాయి శిక్షణ పొందిన బుమ్రా ఏకంగా కెప్టెన్‌గానే మళ్లీ రీ ఎంట్రీ ఇవ్వడంపై భిన్నస్వరాలు వినిపిస్తున్నాయి.



# నేను కానీ బిసిసిఐ చీఫ్ అయితే!

## బోర్డును కూడా వదలని కపిల్ విమర్శల బాణి

**న్యూఢిల్లీ:** టీమిండియా కూర్పుపై భారీ విమర్శలుచేసిన క్రికెట్ మాజీ దిగ్గజం కపిల్‌దేవ్ ఇపుడు బిసిసిఐపైనా విమర్శలు సంధించాడు. రోహిత్‌షేన ప్రపంచకప్‌లో ఉత్తమ ప్రదర్శనచేసి టీమిండియా పదేళ్లగా ఎదురుచూస్తున్న ఐసిసి ట్రోఫీ కొరతను తీర్చాలని అభిమానులు ఎదురుచూస్తున్నారు. అయితే బిసిసిఐ ఈ మెగా టోర్నీకోసం కఠిన షెడ్యూలును రూపొందించిందని కపిల్ విమర్శించారు. మీరు బాగాచేస్తే దాన్ని సరైన బోర్డు అని అంటారు. సరైన బోర్డుకూడా మెరుగుపడాల్సిన అవసరం ఉంది. ఇక వరల్డ్‌కప్ షెడ్యూలుచూస్తే భారత్ 11 మ్యాచ్‌లు ఆడనుంది. ఈ షెడ్యూలు ప్రకారం టీమిండియా ఎక్కువగా ప్రయాణం చేయాల్సి ఉంటుంది. అసలు దీన్ని ఎవరు రూపొందించారు? ధర్మశాలకు వెళ్లాలి. ఆ తర్వాత బెంగళూరు దాని తర్వాత కోల్‌కత్తా ఇలా తొమ్మిది వేరువేరుప్రదేశాల్లో భారత్ ఆడనుంది. దీనిగురించి నన్ను ఒకరు అడిగారని, నేనే బిసిసిఐ అధ్యక్షుడినైతే నా టీమ్‌కు ఛార్టర్డ్ విమానం ఉండేదని చెప్పానని కపిల్ వెల్లడించాఈడు. మైదానంలో వారు మంచి ప్రదర్శన చేయాలని ఆశిస్తున్నానని, ఇవి బోర్డుచేయాల్సిన పనులు అంటూ కపిల్ చెప్పుకొచ్చాడు. వన్డేప్రపంచకప్ వచ్చే అక్టోబరు ఐదున ప్రారంభం అవుతుంటే భారత్ తన తొలిమ్యాచ్ 8న చెన్నైలో ఆస్ట్రేలియాతో తలపడింది.

# భారత్ 5జి నెట్‌వర్క్ వరల్డ్ నంబర్ 2

**న్యూఢిల్లీ, ఆగస్టు 1:** 5జి విజయంపై కేంద్ర టెలికం మంత్రి అశ్విని వైష్ణవ్ కీలక ప్రకటన చేశారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ దూరదృష్టి కారణంగా బిఎస్ఎన్ఎల్ త్వరలో 4జి, 5జిలను ప్రారంభించనుంది. టెలికం రంగంలో భారత్ నిరంతరం ముందుకు సాగుతోందన్నారు. ముఖ్యంగా మొబైల్ టెక్నాలజీలో భారత్ గత 9 యేళ్లలో పెద్ద విజయాన్ని సాధించింది. ప్రపంచంలోని ప్రత్యేక దేశాల్లో భారత దేశం కూడా ఒకటిగా మారింది. ఇది 5జి మొబైల్ టెక్నాలజీని సొంతంగా ప్రారంభించింది. ఇప్పుడు 6జిని ప్రారంభించే దిశగా కృషి చేస్తోంది. చాలా కాలం తర్వాత మొబైల్ టెక్నాలజీ భారతదేశంలోకి వచ్చినప్పుడు ఇది. అంతకుముందు ఈ టెక్నాలజీ ఆసియా, యూరప్, అమెరికాకు వచ్చి అక్కడ ప్రజలు పెద్ద ఎత్తున ఉపయోగిస్తున్నారు. కాబట్టి మొబైల్ ఫోన్ టెక్నాలజీలో భారతదేశం సాధించిన తాజా విజయం అని ట్వీట్ చేశారు కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్. మోడీ ప్రభుత్వంలో కమ్యూనికేషన్ వ్యవహారాల శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ 5జి సాధించిన విజయంపై తాజా డేటాను విడుదల చేశారు. మొబైల్ టెక్నాలజీ 5జి సాంకేతికత సాంద్రత ఇప్పుడు దేశంలోని అన్ని ప్రదేశాలలో పనిచేస్తుంది. కేంద్ర మంత్రి వైష్ణవ్ అందించిన సమాచారం ప్రకారం, 5జి ప్రారంభించిన తర్వాత అంటే 10 నెలల్లో భారత దేశంలోని 3 లక్షల ప్రదేశాలలో ప్రజలు ఈ ఆధునిక కమ్యూనికేషన్ టెక్నాలజీని ఉపయోగించడం ద్వారా ప్రయోజనం పొందుతున్నారు. టెలికం కంపెనీలు కేవలం 10 నెలల్లో ఇంత పెద్ద సంఖ్యలో 5జి మొబైల్ సేవలను ప్రారంభించి, ప్రపంచంలోని అగ్రగామి దేశాలలో చేరడానికి అద్భుతమైన పనిని చేశాయి. 5జి ప్రారంభించిన 5 నెలల్లో ఒక లక్ష ప్రదేశాలలో, 8నెలల్లో 2 లక్షల ప్రదేశాలలో దాని సేవ అందుబాటులో ఉందని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ ట్వీట్‌లో వెల్లడించారు. ప్రభుత్వ సంస్థ బిఎస్ఎన్ఎల్ కూడాత్వరలో 4జి, 5జి సేవలను ప్రారంభించబోతోంది. బిఎస్ఎన్ఎల్ 4జి సేవ ఈ సంవత్సరం సెప్టెంబర్ నాటికి దేశవ్యాప్తంగా ప్రారంభించబడుతుందని భావిస్తున్నారు. అదే సమయంలో 5జి సేవలను ప్రారంభించడానికి మోడీ ప్రభుత్వం వచ్చే యేడాది మొదటి త్రైమాసికం వరకు బిఎస్ఎన్ఎల్ సమయం ఇచ్చింది. నష్టాల్లో ఉన్న బిఎస్ఎన్ఎల్ 4జి, 5జి సేవలను ప్రారంభించేందుకు, మోడీ ప్రభుత్వం దానిలో గణనీయమైన మొత్తంలో పెట్టుబడి పెట్టింది. బిఎస్ఎన్ఎల్ సేవ ప్రారంభించిన తర్వాత 5జి ప్రాంతంలో ధరలు మరింత తగ్గుతాయని భావిస్తున్నారు.




# మస్క్‌కు శాన్‌ఫ్రాన్సిస్కో షాక్

**శాన్‌ఫ్రాన్సిస్కో, ఆగస్టు 1:** ట్విట్టర్‌ను ఓ సూపర్ యాప్‌గా మార్చే క్రమంలో దాని పేరును ఎక్స్‌గా మార్చారు ఎలాన్ మస్క్. దీంతో ట్విట్టర్ పిట్ట స్థానం ఎక్స్ లోగో వచ్చి చేరింది. ఇందులో భాగంగా లు ఫిర్యాదు చేయడంతో శాన్‌ఫ్రాన్సిస్కో నగర యంత్రాంగం లోగోను తొలగించింది. ఎక్స్ లోగో డిస్‌ప్లేలో అమర్చిన ప్రకాశవంతమైన లైట్ల కారణంగా రాత్రిళ్లు ఆ కాంతి నేరుగా తమ ఇళ్లలోకి పడుతుందని, దానివల్ల నిద్రకు భంగంకలుగుతోందని 24 మంది స్థానికులు ఫిర్యాదు చేయడంతో లోగోను తొలగించినట్లు శాన్‌ఫ్రాన్సిస్కో సిబ్బంది తెలిపారు. 'ఎక్స్ లోగోపై మాకు 24 మంది ఫిర్యాదు చేశారు. ఆ లోగోను అనుమతిలేకుండా ఏర్పాటు చేయడమే కాకుండా, దాని నుంచి వెలువడే కాంతి వల్ల రాత్రిళ్లు తమకు తీవ్ర ఇబ్బంది కలుగుతుందని ఫిర్యాదులో పేర్కొన్నారు. స్థానికుల ఫిర్యాదుతో మా బృందం లోగో ఏర్పాటును సమీక్షించి, నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేసినట్లు నిర్ధారించింది. దీంతో దాన్ని తొలగించాలని ఆదేశాలుజారీచేశాం' అనిశాన్‌ఫ్రాన్సిస్కో భవనాల తనిఖీ విభాగం అధికారి పాట్రిక్ హన్నన్ తెలిపారు. అంతకుముందు ఎక్స్ లోగో ఏర్పాటుపై శాన్‌ఫ్రాన్సిస్కో నగర యంత్రాంగం కూడా విచారణకు ఆదేశించింది. ఒక సంస్థ లోగో గుర్తును మార్చాలనుకున్నప్పుడు డిజైన్, భద్రత కారణాల దృష్ట్యా ముందుగా అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. ఎక్స్ సిబ్బంది ఎలాంటి ముందస్తు అనుమతి తీసుకోకుండా లోగో శాన్‌ఫ్రాన్సిస్కోలోని ప్రధాన కార్యాలయంపై ఎక్స్ లోగోను ఏర్పాటు చేశారు. అయితే దీనిపై స్థానికు ఏర్పాటు చేయడం, దానిపై స్థానికుల నుంచి ఫిర్యాదులు రావడంతో తొలగించారు.




# క్షీణించిన స్టాక్ సూచీలు

**ముంబై, ఆగస్టు 1:** దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం స్వల్ప నష్టాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్లలో సానుకూల పరిణామాలతో ఉదయం లాభాల్లో ట్రేడైన సూచీలు, ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణకు మొగ్గు చూపడంతో ఒడుదుడుకులు ఎదుర్కొన్నాయి. ఈడీ సోదాల నేపథ్యంలో హీరో మోటోకార్ప్ షేర్లు క్షీణించాయి. 66,532.98 పాయింట్ల వద్ద ఫ్లాట్‌గా ప్రారంభమైన సెన్సెక్స్ తర్వాత లాభాల్లోకి వెళ్లింది. చివరికి సెన్సెక్స్ 68.36 పాయింట్లు క్షీణించి 66,459.31 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 20.25 పాయింట్లు నష్టపోయి 19,733.55 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ 82.25 రూపాయలుగా ఉంది. ఎన్‌టిపిసి, టెక్ మహీంద్రా, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, మహీంద్రా అండ్ మహీంద్రా, టిసిఎస్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, బజాజ్ ఫిన్‌సర్వ్, ఇండస్ ఇండ్ బ్యాంకు, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, మారుతి సుజుకి వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి.




# 'సంతకాలేమీ చేయలేదు'.. తమిళనాడుతో ఒప్పందంపై ఫాక్స్‌కాన్!

**చెన్నై, ఆగస్టు 1:** తైవాన్‌కు చెందిన ఎలక్ట్రానిక్స్ తయారీ సంస్థ ఫాక్స్‌కాన్ తమిళనాడులో రూ.1,600 కోట్లతో మొబైల్ ఫోన్ విడిభాగాల తయారీ ప్లాంట్‌ను నెలకొల్పనుందని సోమవారం తమిళనాడు ప్రభుత్వం వెల్లడించింది. అయితే ఫాక్స్‌కాన్ అనుబంధ సంస్థ మంగళవారం అందుకు విరుద్ధంగా స్పందించినట్లు తెలుస్తోంది. ఆ తరహాలో ఎలాంటి ఒప్పందంపై సంతకాలు జరగలేదని వెల్లడించిందని తెలిసింది. ఫాక్స్‌కాన్ ఛైర్మన్ యంగ్ లియు సోమవారం తమిళనాడు సిఎం స్టాలిన్‌తో భేటీ అయ్యారు. అప్పుడే తాజా పెట్టుబడులకు సంబంధించిన ఒప్పందం జరిగిందని తెలిసింది. ఫాక్స్‌కాన్ ఇంటర్నేషనల్ ఇంటర్నెట్ (ఎఫ్ఐఐ) ఆధ్వర్యంలో కాంచీపురం జిల్లాలో కొత్త ప్లాంట్‌ను నెలకొల్పనుందని వాటి సారాంశం. కానీ ఇప్పుడు అలాంటిదేమీ లేదని ఎఫ్ఐఐ వెల్లడించినట్లు కథనాలు వెలువడడం విశేషం. కొద్ది రోజుల క్రితం ఫాక్స్‌కాన్ సంస్థ, దేశీయ వ్యాపార దిగ్గజం వేదాంతాతో కలిసి ఏర్పాటు చేయాలనుకున్న సెమీ కండక్టర్ జాయింట్ వెంచర్ నుంచి వైదొలుగుతున్నట్లు ప్రకటించింది. గుజరాత్‌లో రూ.1.5 లక్షల కోట్ల పెట్టుబడితో ఫాక్స్‌కాన్, వేదాంతా కలిసి సెమీ కండక్టర్, డిస్‌ప్లే తయారీ కర్మాగారాన్ని నెలకొల్పేందుకు రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం చేసుకున్నాయి.




# 'హీరో' ఛైర్మన్ నివాసంలో ఈడీ సోదాలు!

**న్యూఢిల్లీ, ఆగస్టు 1:** దేశీయ అతిపెద్ద ద్విచక్ర వాహన తయారీ సంస్థ హీరో మోటోకార్ప్, ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ పవన్ ముంజల్ నివాసంపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) దాడిచేసింది. డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్(డిఆర్ఐ) మనీ లాండరింగ్ కేసులు పరిగణలోకితీసుకున్న ఈడీ మంగళవారం ఆయన నివాసంలో సోదాలునిర్వహించింది. పవన్‌ముంజాల్ సన్నిహితుల్లో ఒకరు ఇటీవల తగిన పత్రాలులేకుండా విదేశీ కరెన్సీని తరలిస్తున్న క్రమంలో డిఆర్ఐ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. అందులో భాగంగానే సోదాలు చేపట్టినట్లు ఈడీ అధికారులు తెలిపారు. గతంలోనూ హీరోమోటోకార్ప్ కార్యాలయాలు, ఛైర్మన్ నివాసంలో ఈడీ సోదాలు చేసింది. గత యేడాది మార్చిలో ఆదాయపు పన్ను శాఖ సంస్థకు చెందిన 25 కార్యాలయాల్లో పన్ను ఎగవేతకు సంబంధించిన అంశంపై సోదాలు నిర్వహించింది. ఇది సాధారణ ప్రక్రియలో భాగంగానే సోదాలు జరిగాయని కంపెనీ వివరణ ఇచ్చింది. ఈ యేడాది ప్రారంభంలోనూ ఢిల్లీ-ఎన్‌సిఆర్‌లోని హీరో మోటోకార్ప్ కార్యాలయంలో ఆదాయపు పన్ను శాఖ దాడులు నిర్వహించిన విషయం విదితమే. తాజాగా మరోసారి సోదాలు జరగడంతో మంగళవారం కంపెనీ షేర్లు దాదాపు 4 శాతం మేర క్షీణించాయి.

# వాణిజ్యం

# ఎల్‌అండ్‌టి సిఇఒకే ఎక్కువ వేతనం

**ముంబై, ఆగస్టు 1:** దేశంలో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్టులు నిర్వహించే ప్రముఖ వ్యాపార సంస్థ లార్సెన్ అండ్ టూబ్రో. సంస్థ మార్కెట్ విలువ 3.72 లక్షల కోట్లకు పైమాటే. ఆ సంస్థ సిఇఒ మరియు మేనేజింగ్ డైరెక్టర్ శేఖరిపురం నారాయణన్ సుబ్రహ్మణ్యన్. ఈ కంపెనీ నిర్వహణ బాధ్యతను చేపట్టడంతో ఆయన ఇండియాలో అత్యధిక జీతం తీసుకుంటున్న సిఇఒగా రికార్డు సృష్టించారు. గత ఆర్థిక సంవత్సరంలో సుబ్రహ్మణ్యన్ వేతనం 61.27 కోట్లు. అంటే రోజుకి దాదాపు 16.70 లక్షలన్న మాట. అంతకుముందు యేడాదితో పోలిస్తే ఆయన జీతం 115శాతం పెరగడంతో ఈ ఫీట్ సాధించారు. జులై 1. 2017న కంపెనీ సిఇఒ బాధ్యతలు చేపట్టారు. ఎల్‌టిఐ, ఎల్‌అండ్‌టి మెట్రో రైల్ లిమిటెడ్ ఛైర్మన్‌గా కూడా పని చేస్తున్నారు. కంపెనీకి ఎండి కాకముందు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ బిజినెస్ డిప్యూటీ ఎండిగా, ప్లానింగ్ ఇంజినీర్‌గా విధులు నిర్వహించారు. బెంగళూరులో విమానాశ్రయం, హైదరాబాద్‌లోని హైటెక్ సిటీ వంటి ప్రాజెక్టులను చేపట్టి విజయవంతంగా పూర్తిచేశారు. 2021లో కన్‌స్ట్రక్షన్ వీక్ పవర్ 100 ర్యాంకింగ్‌లో 11వ స్థానంలో నిలిచారు. ఎస్ఎన్ సుబ్రహ్మణ్యన్ చెన్నైకి చెందినవారు. ఆయన ఎన్ఐటి కురుక్షేత్ర కళాశాల నుంచి సివిల్ ఇంజినీరింగ్‌లో పట్టా పొందారు. తర్వాత పుణెలోని సింబయాసిస్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ బిజినెస్ మేనేజ్‌మెంట్‌లో ఎంబిఎ పూర్తిచేశారు. ప్రసిద్ధ లండన్ బిజినెస్ స్కూల్‌లోనే సీనియర్ మేనేజ్‌మెంట్‌లో విద్యను అభ్యసించారు.



# తగ్గిన వాణిజ్య సిలిండర్ ధర

**ముంబై, ఆగస్టు 1:** ప్రతి నెలా మొదటి రోజున దేశంలోని చమురు కంపెనీలు ఎల్‌పిజి సిలిండర్ ధరలను ప్రకటిస్తుంటాయి. ఈ క్రమంలో ధరల్లో మార్పులు చేర్పులు చేస్తుంటాయి. ఈ క్రమంలో ఆగస్టు 1న కమర్షియల్ సిలిండర్ ధరలు తగ్గించాయి. వివరాల్లోకి వెళితే దేశంలో విక్రయించే 19 కిలోల కమర్షియల్ గ్యాస్ సిలిండర్ల ధరలను కంపెనీలు వరుసగా తగ్గిస్తున్నాయి. గత నెలలో అత్యంత స్వల్పంగా రేటును తగ్గించిన కంపెనీలు వాణిజ్య సిలిండర్ల ధరను మంగళవారం రూ.99.75 మేర తగ్గించాయి. దీంతో ఇప్పటికే ధరల భారంతో వ్యాపార నిర్వహణలో ఇబ్బందిపడుతున్న హోటళ్లు, ఇతర వ్యాపారులకు ఇది స్వల్ప ఊరటను అందిస్తుందని తెలుస్తోంది. కొత్త ధరలు వచ్చిన తర్వాత కమర్షియల్ సిలిండర్ ధర ఢిల్లీలో రూ.1,680, ముంబైలో రూ.1,640, కోల్‌కతాలో రూ.1,802, చెన్నైలో 1,852 రూపాయలు, హైదరాబాద్‌లో 1,918 రూపాయలుగా కొనసాగుతున్నాయి. అయితే ఆగస్టు నెలలో కూడా డొమెస్టిక్ వినియోగదారులకు ఎలాంటి ఊరట లభించలేదని చెప్పుకోవాలి. గృహ వినియోగ సిలిండర్ ధర హైదరాబాద్‌లో 1,155 రూపాయలుగా కొనసాగుతోంది. ఇవి మార్చి నెలలో పెరిగిన తర్వాత ఎలాంటి మార్పులు లేకుండా స్థిరంగా ఉన్నాయి.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.